[illegible]
[illegible]

First Edition 1929
Second Edition 1947

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No 4673/1947

పీఠిక

ప్రస్తుత భాషాప్రపంచమున నగ్రగణ్యత వహించిన ఆంగ్లము ప్రసిద్ధి నొందని సమయమున, ఫ్రెంచిభాష యనేక శాస్త్రవేత్తప్రభువుల సమధికాదరణముతో మహోన్నతదశను గాంచెను. తత్ఫలముగ పూర్వపు మన సంస్కృతవాఙ్మయమునుం బోలినదాయెను. నేటి ఆంగ్ల వాఙ్మయమును గూడ నీ ఫ్రెంచిభాషయందు నానవ్యతనై వెలిసి శాఖోపశాఖలతో వాంగి అనేక వినూత్న సుమధుర రచనలను సృష్టింపజేసినది. అట్టి ప్రసిద్ధిభాషకు జెందిన యొక రసవంతమగు నవలయే యీ గ్రంథమునకు మాతృక. కథావిషయములుకూడ ఫ్రెంచిసీమకు చెందినవే. ఫ్రెంచిరచనలయందు సహజములగు విచిత్రకల్పనలు, వింత పోకడలు ఆంధ్రపాఠకలోకమునకు పరిచయము గానర్పవలెనను నా తలంపు దీనివలన సఫలమైన కృతకృత్యుండను.

ఆశాంతము నాయెడల నవ్యాజవాత్సల్యమును జూపుచు, నా ప్రయత్నములందు దోడ్పడుచు, పెక్కుతెఱంగుల నన్ను బ్రోత్సహించు సుహృద్వరులగు దీని ప్రకాశకు లెంతయు వందనీయులు.

కలకత్తా
23 - 8 - 29.

సుజనవిధేయుడు
జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

* * * కృతి సమర్పణము * * *

చిఱుతప్రాయమునఁ గడలేనియిడుములకుఁ బాల్పడియుఁ జి_ శాంతిని గోల్పడక, సహనకవచము ధరించి, ధైర్యాసిఁ జేఁబూ జీవితసంగ్రామమున మొక్కవోని పరాక్రమమునఁ బోరి విజయో పేతులై, మేడన్ (Madan), బటోక్రిష్టపాల్ (Butto Kristo Pa టాటా (Tata), బసివిరెడ్డి (Basiv Reddi), లెస్లీ (Leslie ప్రభృతులకైవడి ఉన్నతోద్దేశసిద్ధివడసి, వాణిజ్యమునకు వన్నెఁదెచ్చి సర్వసంపదసంపన్నులై, సకలసద్గుణసంశోభితులై, పూతచారిత్రులై అర్థిజనకల్పకములై, పెక్కేడులు కర్మవీరులై మనుగడఁగడపి దేవ గతులైన శ్రీశ్రీ అద్దేపల్లి చన్నయ్యనాయఁడుగారి పవిత్రస్మృతి కీకృ ప్రసవము సమర్పితము.

* * *

ఛిన్నహస్తము

మాసము గడచిపోయెను. ఆ దినాలలోను కంకణ మపహరించిన కాంత జాడగాని, ఇయుట్లా వోరసాని జాడగాని మేక్సిమునకు తెల్లము కాలేదు. సుందరి తెలుంగెటిగిరంతని అతేండిగవుదు యువకులనంప, నా రమణీయుండు నెలవున నేరుమంతేరని వారు వాక్రుచ్చిరి. యువకుడు స్వయముగా నా తావులమున కరిగి, ఆ వాల్గాండని గుఱించి వాకవు చేసెను. ఒకలేకును నెఱుంగకుండ సంగడీలవోకొని ఆ సెలంత ఎందేని పలాయిత యాయెనని ఇరుగుపొరుగువారు పలికిరి. మేక్సిము తోడనే పోలీసుల సత్త్రావునకు పోవించి మెడయింటియు కలయ వెదకించెను. కాని సందియమునకు తావు వస్తువు లేమియు నందుం గానరాలేదు. అచట ద్రవ్యము లంకంయం బడియుండెను. మేడ బాడుగ మూండు నెలలకునకు ముందే ముట్టినందున నింటి యొడయుండు నిశ్చింతుండై యుండెను. అపరిచితయైన నా సుందరి మాఱుపేరు పెట్టుకొని, తనపాలినుండి కంకణము నపహరించ నింతపని సలిపి కృతకృత్యయై అంతర్హిత యాయెననియు, చోరాంగన తన ఛిన్నహస్తమును, చేతి కంకణమును నిజహస్తగత మొనరించుకొని పలాయితయైనందున, నింకామెను పట్టంజాలుట కల్లయనియు యువకుండూహించెను.

నిజపరాజయమునకు హతాశుండయ్యు, ఇంక చేరవేమియు లేనందున యువకుండు మనసు కుదుటంబఱచుకొనెను. కాని అతని చిత్తమంతయు నియుట్లా దేవియెడ హత్తియుండెను. రుగ్ణయైన ఆ రమణి చికిత్సకుని యత్నమున నారోగ్యవతి యాయెను. కాని వైద్యుని అనుమతి లేనిదే ఆమెను జూచుట నిషేధమగుటను, తదనుమతికోసరమై యాతండు ప్రతీక్షింపసాగెను. ఆసీమంతినీశకుంతకమును దలంచినకొలంది యువకుని హృదయ మనురాగస్పర్శచే సంజీవితము కాందొడంగెను!

ఈమాసములోపున వజ్రస్సు గృహవిషయములు కూడ చాలా వఱకు మాఱిపోయెను. విగ్నరీ ఎలిసుల వివాహమునకు వలయు నైయ్యము జనింపనెంచిన వృద్ధుడు శిథిలకాయుడు కాలేదు. పరిణయమున కించుక గడువుమాత్రమే యాతఁడు వేచియుండెను. మఱియుఁగన నామాటికిఁ జూచి సంకోచించి రాబర్టు కన్యాలాయములోయూ, వారి కల యిక కంటిలివెట్టి మేక్సి మామెతో సరలించుచుయుండఁగూడ నెఱిఁగి, ఇఁక నచిరకాలములో విగ్నరీసో తన జామాత కాఁగలఁడని వృద్ధుఁ డుప్పొంగఁదొడఁగెను!

చోదని కోసస్సై ఇఁక యుద్ధింప వలసినదని వజ్రస్సు బొరిపక్షులు నిశ్చయించుకొనిరి. సగలవేటిక నిక్కముకై వాస వదలుకొని, ఎలిసు శాపికల్యాణమును మాత్రమే యపేక్షించుచు, వేతేమియు నూహింపక దారమిన్నకుండెను.

వజ్రస్సు నిలయమున మఱియొక మార్పు చూపట్టెను. జర్రెటుస్థానమున సివు డింపోక బాలుఁడు పనిచేయుచుండెను. ఎలనో జర్రెటు శిరమున గాఢమైన గాయము తగిలెను. ఒకచేయి ఖండముగ విఱిగిపోయెను. ఈవార్తఁ దెలుపుచు, పాలి పితామహ వజ్రస్సునకు జాబువ్రాయుచు, మేనల్లుని కోల్పోవని వృద్ధుఁడు బాలుఁడున్నయెడ కరిగి అతని దుస్థితికి మిగులఁ బరితపించి, వానిఁజూడఁ బిగాఁడెఱచుగ మేక్సిను నచటికిఁ బంపుచుండెను. దెబ్బ మెదడునకు బలముగ దగిలినందున బాలుఁడు స్మృతిశక్తిఁ గోలుపోయి, తనకాగాయము మేల తగిలెనో చెప్పఁజాలకుండెను.

ఇయ్యట్లా దేవిని గుఱించిన యోచన తర్క వితర్కాగల తలఁపుల నన్నిఁటి తన మనసునుండి తొలగింప నెంత యత్నించినను, చార్యోదంత మవిరామముగ నాతని జ్ఞప్తికి రాసాగెను. ఒకనాఁటి నిశీథిని అతఁడు డావలినుండి యారుదెంచుచుఁ గోశాధిపతి గాలయముఁ జొచ్చెను. సమ్ముఖద్వారమునుండి లోపలఁ బ్రవేశించి కోశప్రాంగణముఁ జొరక

మున్ను చౌర్యము జరిగిననాటి రాత్రిని సంగతి అతనికి జ్ఞప్తికి వచ్చెను. ఆరాత్రి నెవ్వరిం గూడ, అతఁడు తత్త్రావునుండి రాత్రిపోవుటకు జనుల కా ద్వారపురుషు లందు నిలిచి, ముంగలదీపము లెరుఁగుచుండినంతనే అవ్వలకు దాటిపోయిరి కదా! "ఆ యంతఃపురిలో నొకడు పురుష వేషము ధరించిన చోరాంగనయై యుండవలెను. ఎట్టి ప్రవీణయో గాని నటించినను ఆమె జాడ తెలియుటలేదు. బాగుగ యోచించినగూడ రెండవనాఁటి సుందరి దండ నామె మేడమీఁదనుండు వికారాకారునిపై యుంచినట్లు తోఁచుచున్నది. కాని చోరమానిని సుందరియని తోఁచుటలేదు. ఏలనన నామె ఛిన్న హస్త కాదు. పరీక్షించినగూడ నామెచేతులు రెండును సరిగ నేయున్నవి. ఒకవేళ నాయిరువురు చౌర్యము నొనరించినజాణ కనుచరులై యుందురు. ఆజాణజాడ కానఁజాలుట యిసుమునఁ దైలముఁ దీయుటయని తోఁచుచుండెను! వికారాంగుఁడు ప్రథమమున చౌర్యోద్యోగమునకై కోశపతి సౌధమునకుఁ గూడఁ గొనివచ్చిన చేతియే తన చెడుచెయిదమున చేయి కోలుపోయియుండును. రెండవనాఁడు, చౌర్యము సఫలమైన నిశీధిని వింతమానిసి మరల వచ్చియుండు గాని, హస్తహీనయైన మానిని వచ్చియుండదు. ఇదంతయు మాయోపాయమున కంకణమును హస్తగత మొనరించుకొన నిశ్చయించి వింతమానిసి సుందరిసాయము నపేక్షించి, ఆమెను సింహద్వారప్రాంగణమున కనిపి యుండును. కాని, ఆనాఁటి రజని నే నత్త్రావునకుఁ జనునని ఆతని కెట్లు తెల్లమాయెను? తక్కుంగల అన్ని విషయముల వలె నిదికూడ రహస్యమయమైయున్నది! ఆరహస్యమెట్టి దైనను, వింతమానిసి ప్రేతమైన నుండఁగనే ఆనాఁటియామిని గాథ తమసమున నన్నుఁ దఱుముకొనివచ్చు నని మనసునకు గట్టిగఁ దట్టుచుండెను. వికారపురుషుఁడు చోరాంగనకుఁ గుడిభుజమై వర్తించుచుండ వచ్చును! బలపూర్వకముగ దుండగుల సహాయమున నా విభావరి కంకణము నాకడనుండి అపహరింప వారు నిశ్చయించియుందురు. కాని ఆయుపాయము

మున గృహకృత్యములు గానేరక వారు వేఱుకొఱవ నూహించిరి. రెండవ తూరి నారొక్కిన నాగరకమున దప్పులొక్క నిపాతింపు!" అని మేస్సిము విశిక్షింప వోడగెను.

తోరణద్వారము దాటుచేతి ద్వారపాలకుని గదిత్ట్టుగ దృష్టి నిక్షేపించెను. గదిలు మినుక తెనువబడియుండెను. దానినడుమ నిప్పుల పొంతే జలిగాచుచు దానిచెరిగి కూరుచుని మూవురు పురుషులు ప్రసంగించుకొనుచుండిరి. ఒక్కరుడు ద్వారపాలుడు. రెండవయాతడు క్రొత్తగ పనిలో జేరిన కత్తుడు! మూడవవాడు పరిచితుడైన పనివాడు. నిశిసమయమున నిర్భీకమున వారట్లు ప్రసంగించున దేమో విన కౌతుకపడి యువకుడు దాపున నిల్చెను.

బాలకుడు - కార్యకర్త్రి కార్యము నిర్గోపించాని పలుమారులు నొక్కి వక్కాణింపగలను.

ద్వారపాలుడు నిమ్మకుండెను.

మూడవవాడు — అట్లైన నాతడు పలాయన మొనరించెనేల ?

"తనను నాతనికొసగి పెండిలి సేయుటకు వృద్ధుడియ్యకొనలేదు గాన నాతడు వెడలిపోయెను. ఆనుపపెట్టినాతడు ముట్టలేదని నాకుడి చేయి పందెముగ నొడ్డిచెప్పగలను!"

ఈ నుడువులను విని మేస్సి మాశ్చర్యాన్వితుడాయెను. "చౌర్యోదంతము జనించియుంచ నెంతయుత్తించినను, నది ఎల్లరకు దెల్ల మాయెను! శౌరిపతి సముపస్థితుల కై పడి కుమారి ప్రణయకాంక్షి వీరలు విశ్లేషణ మొనరించుచుండిరి!" అని యచ్చెరువడి, కినుక ననుచుకొని వారలిక నేమిచెప్పకొందురో విన నాతడుత్కర్ణుడై అందు నిలిచెను.

ద్వారపాలుడు — కాదంగ కార్యదక్షుడే యని నిశ్చయించుకొనిన వీరలాతని వెతకి పట్ట పోలీసులను నియోగింపకుండుట కాక

యాశ్చర్యము కాదా?

బాలుఁడు — మానవుని అంత తొందర పడువాఁడు కాఁడు. క్రౌర్యమునకు బూనినవాఁడు, తన తనూభవ నంత కంత ముండఁగని ఆతఁడు గ్రహించెను. రాబర్ట్సు మీఁద కుమారి అనురక్తయై యుండెనని ఎల్లరెఱుంగుదురు. ఉత్తమపాత్రు నెన్నుకొనుటయందామె బుద్ధి కుశలత తేటపడియెను! ఆవి గాంభీర్యముఁ జూచు విగనరీకంటె నా యువకుఁడు వేఱు మెుండగు లెక్కుడుగఁ బ్రియకర్ముఁడై కాని నడుపున కడ్డువచ్చి గంభీరస్వరమున పబ్రాఁడవయాతఁ డిట్లనెను. "ప్రియకర్ముఁడైన అనాధకుఁడు నిర్దోషియే యగుచో, అయినతని జాడగాని లేక అతఁ డేల అట్లు అంతర్ధానమైపోయెను!"

బాలకుఁడు — కొందఱు కొందరి కాతని కబురు తెలిసియే యుండెను. కాని, సుమారు నెదినములనుండి ఎవరికిని, ఆతని జాడ తెలియరాలేదు [illegible] నేనొక కారణ మూహించుచుంటిని. ఎవరైన నాతని నెందైన బంధించియుందురు గాని లేక ఆతని ఉసుఱులఁ దీసియైన నుందురు.

ద్వారపాలుఁడు — ఒకవేళ ఆతఁడు అమెరికా కరిగియుండును. అంతియ కాని దొంగ అతఁడని నేను కూడ తలఁపను. ఆ చెడుపనిచేసిన దెవరో వింటిరా? ఇచ్చట నింతకాలము పనిచేయు బుడుతనిదే ఆపని!

"ఎవరు! — జగ్గెటా? — అట్లని నేను నమ్మను. పంచమాలు నన్ను విసిగించువాఁడగుటచే అతఁడన నాకించుక అయిష్టమే యయ్యె, ఇనుప పెట్టెపై ఆతఁడు చేయి పెట్టెనని నమ్మఁజాలను. ఆఱుగంటలు కొట్టినంతనే పాప మాతఁ డావలికి పోవువాఁడు కాదా."

ద్వారపాలుఁడు — అవు నామాట నిజమే. బుడుతఁడు కడు దుండగుఁడు. — "మూఁడు నెలలకు మున్ను నేనాతని మేజాపై, బరుండియుండుటఁ జూచితిని. రాత్రియంతయు అతఁడు కచేరీగదిలో నిద్ర

రించెను. పని పోవునుకొన్నదిని నేనావిషయము నెవరికిని తెలుపకుంటిని.”

బాలకుడు — అట్లే యిట్లు పడుచున్నంత తనకోసమై యుండెను. ఎవరి ముఖమును జూచినను [illegible] ఆతని దుఃఖకారణము [illegible] ఆగియుండుట. ఇటీవల నగరమునందున్న అవస్థ [illegible] రాజకుమారి తెరవు గానుంచబడియుంటె ఎటుం గునా? [illegible] బాలకుని [illegible] వసకట్టి ఎవరో ఊపవనిచేసి యుందురు!

ద్వారపాలుడు — ఇంతటి రహస్యమేమో తెలియుట లేదు.

మూడవవాడు — జ్యోతిష్యమునకై నేనేమియు జెప్పజాలను. అయితే శాస్త్రా! నీకెన్నో [illegible] తెలియుచుండును. కుమారి ఎలిసు పరిణయము నిశ్చయమాయెనా?

“రాబోవు ఫిబ్రవరి మాసములో పరిణయమగునని తోచుచున్నది. కాని, కుమారికాండు పెండ్లికుమారివాలెక యేమియు గానిపించుట లేదు. పెండ్లి చాలించుకొనజాలనని ఆమె నోరు తెరచి చెప్పలేక పోవుచుండెను కాని, రాత్రియందామె వెక్కి వెక్కి ఏడ్చుచుండునని పరిచారిక వాళ్లతో పలుమార్లు చెప్పుచుండెను.

ద్వారపాలకుడు — అచిరములో నామె కూజట కలుగకపోదు. విగతరికే [illegible], ను! ఇచటకి వచ్చినపుడు దాతనిచేత కాసైన లేదు. ఇపుడాతడొక్క మాఱుగ కోటీశ్వరుడై పోయెను!

బాలకుడు — కోటీశ్వరుడైననేమి? ఆతడు వట్టిలోభి! మన యజమానియో దానకోటిని, ఇతడు దాతల తల దాటిపోయెను!

నేన్తకాని [illegible] వర్ణనమునకు కడు కినలి, గది జొచ్చి [illegible] క్రోధము ప్రసారింప మేక్రి నూహించెను. కాని, ఇంచుక యోచించి ఆత్మసంవరణ మొనరించుకొని మెల్లగా నాతఁ డందుండి వెడలిపోయెను. పరిచారకుల పలుకులు కొన్ని తన చిత్తమును నిక్కుటముగా విచలిత మొనరింప నాతఁ డిట్లని వితర్కింపఁదొడఁగెను.

"రాబర్టు దోషి యను సందియము పరిహరింపఁ [illegible] తైన యాధారములు లేవు. నిర్హేతుకముగ — అన్యాయముగ నాతనిపై దోష మారోపింపబడెనని యెల్ల రూహించుచుండిరి. ఒకవేళ నాకు తెలిసినదే సత్యమై యుండవచ్చును! అది సత్యమైన నే నేపొరపడియుంటిని. తన కేలు బట్టఁ జూచిన రాబర్టునకు క్షమ నపరాధియని కనువారికిఁ జెప్పుట నా మొదటి దోషము! దుండగుఁడగు బుడుతకుఁ గ్షమయు నొసఁగనిచ్చుట నా రెండవదోషము! కాని, పరిచారకు లూహించినది యథార్థము కాదేమో! క్రొత్తగఁ బనిలోఁ జేరిన బాలికకు [illegible]పైఁగల భక్తి మెండు. రాబర్టుపైఁగూడ నాతని కెక్కువ ప్రేమ! అందుచే నాతఁ డిట్లూహించియుండును. జర్జటు దుండగుఁడే కావచ్చును. కాని చోరకృత్యమునం దాతని కెట్టి సంబంధము లేదని నా దృఢవిశ్వాసము. ఇయ్యది దేవిసిఁ గలిసికొని వాని గొనము లెట్టివో యడిగి చూచెదనుగాక!"

మఱునాఁడు మేక్సిము గౌరీలోనికి మరలనరిగి విగసరీ గదిఁ జొచ్చెను. గదియం దన్యోద్యోగులుకూడ పని చేయుచుండిరి. మిత్రునిఁ జూచి విగసరీ మిక్కిలి సంతస పడెను. కాని తోడి యుద్యోగుల ప్రేమాలఁ దన యానందముఁ బ్రకాశింపక నెచ్చెలిని దోకొని అతఁడు వాచకగ్రంథాగారమునఁ బ్రవేశించెను. ఆగదియం దంతకుమున్న కాగితములు గుట్టగఁ బడియుండెడివి. ఇపుడది పరిశుభ్రముగ నమర్పఁబడెను.

"నీ వింక నచిర కాలములో నలినునకు పతి వయ్యెదవు కాఁబోలు!"

"నీ కావిషయము నెట్లు తెలిసెను?"

"ఇంతవఱకేమేమి జరిగెనో యెఱుఁగను — కాని నీ మొగమున వివాహ చిహ్నములు చూచి నే నట్లూహించితిని!"

"సోదరా! నేనింక సుఖవంతుఁడను కాఁబోవుదును"

"ఏమేమి జరిగెనో నా కంతయు విప్పి చెప్పుము."

"నిన్న నాకు మంచి తరుణము లభించెను. ఒకర్తుకయుండ నేనా

దాపునకుఁ జని, నా మనసునందలి కోరికఁ దెలుప నుంకించితిని. కాని ఆ నెలంత యేమి పలుకుటకు నా కవకాశ మీయక యిట్లనెను! "మీరు నన్ను ప్రేమించుచుంట నేనెఱుఁగుదును. మీ సద్గుణములను నేను గ్రహింపజాలితిని. హతభాగ్యురాలనైన నెయ్యారి పట్ల ననుకంపించి మీరు మీమహాత్త్వమును ప్రకాశ మొనరించితిరి. దానం జేసి మీయెడ నేను భక్తిమెయి వర్తించుచుంటిని. మీకును నాకును పెండిలి కావలెనని జనకుఁ డపేక్షించుచుండెను. అతని ప్రేమోల మీరు నా కేలు నొసఁగ కోరుకొనవచ్చును."

"మంచిది నీ వామె యనుమతిఁ బడసితివిగాని అది యంత మనః పూర్వకమైనది కాదు. అట్లని యామె వచింప నీ వేమి యుత్తర మొసఁగితివి? ఆమె యనినట్లు నిశ్చయముగ నీ వాచరించి యుందువు!"

"ఇంకనందు సంశయ మేమున్నది!"

"కాన నీ వట్లొనరించితివని నేఁ దలఁతును. నీవు బుద్ధిమంతుఁడవు. బుద్ధిమంతునివలెనే నీ వాచరించియుందువని నా గట్టినమ్మకము!"

"నీమఱదలు కడు సుందరి. ఆమెయెడ నేను కడు ననురక్తుఁడనై యుంటిని. కాని ఆవిషయమున నీ రెండేండ్లనుండి నేను వెల్లడి గావింప లేదు. పెల్లుబ్బు నాయనురాగమును నాయంతరంగమందే యడఁచికొంటిని!"

"నీవు కాక ఆమె ప్రేమకు పాత్రుఁడైనవాఁ డింకొకఁ డుండెనను విషయము నీ వెఱుంగుదువా?"

విగనరీ కన్నులును, మొగమును ఎఱ్ఱబాఱిపోయెను. మేక్సి మున్నదును తలంపునఁ దాంచి మాటలాడువాఁడు కాఁడు. నెయ్యారి నుద్దేశించి యతఁడిట్లనెను. "నన్ను నిరుత్సాహుఁ గావింప నేను వాంఛింపను. కాని, ఈవిషయమున నే యోజించినదేమో నీకుఁ దెలుపు టుచితము కదా! 'నీయెడ భక్తి కలిగి, భవిష్యమున నన్ను పెండ్లి గావించుకొనుట కియ్యకొందు' నని ఆమె తెలిపెఁగదా! ఆ పె నుడువుల భావమేమి! కాలక్రమమున తాను నన్ను ప్రేమింపఁజాలునని యూహించియో ఆమె

యట్లనెను. హృదయపూర్వకముగ నాకు మఱొక్కరుని ప్రేమించెనని నీవెఱుంగుట యుచితము. పరుకురూపమున నాతఁడు పడకయున్న యెడల, నిక్కముగ నాకు ... కీవఱలోనే వృద్ధాంగనయై యుండెడిది."

"అట్లని నే నెఱుంగుదును."

"నీమనసులో నెట్టి యనుమానమేని నే నెఱుంగను. కాని, ఇంచుక తడిసిన మేలుకదా—రాబర్టుపై నిర్హేతుకముగ నేర మారోపింపఁబడెనని తలంపవా?"

విగ నరీయాననము వివర్ణమైపోయెను. మృదుస్వరమున నాతఁ డిట్లనెను. "నిర్దోషియైనయెడల, అతఁ డింతకుమున్నే తిరిగి వచ్చియుండును."

"ఒకవేళ నాతనికి మరణమాసన్నమైయుండెనేమో!"

"మరణమా! యిట్టితలఁపు నీమనసున నేలతట్టెను?"

"నిన్నరేయి కోటప్రాంగణమున ప్రవేశించుచుండ, తమగదియందు పరిచారకులాడికొనుమాటలను వింటిని. ద్వారపాలుఁడును, క్రొత్తగఁ బనిలోచేరిన బాలకుఁడును కార్యదర్శి హంతకుఁడై యుండునని యనుకొనుచుండిరి!"

"అతఁడు హంతకుఁడై యుండఁడు. ఫ్రాన్సు రాష్ట్రమువిడి యెందేని చనియుండును."

"అట్లని నిశ్చయముగ నెఱుంగుదువా? దొంగతనము జరిగిన మఱునాఁడు నాతఁడు పేసువీథినుండెను. బడిమండి ఆతఁడు చనుచుండుట నాకన్నులతో నేఁజూచితిని. పదంపడి అతఁడకాత్తుగ నంతర్హితుఁడాయెను. ఆతని యాచరణము నాకుఁ గడు నబ్బురముగఁ దోఁచుచుండెను."

"ఇందబ్బురమేమియు లేదు. రాబర్టు మొదట తనయూరున కరిగెను. అందు రెండుమూఁడుదినము లున్నపిదప అతఁడు పెరిసు నగరమునకు మరలివచ్చెను. ఇందులకు బొరిషప్ దొర ఋజువొసఁగఁ గలఁడు."

"నే నాదారి నంతగా నమ్మవలెను. నీవాతని బాగుగ నెఱుంగుదువా?"

"ఎఱుంగుదును. ... సలిపినవాఁడు ... ఆతనికిని చాలసఖ్యము కలదు. రాజకీయవిషయమై ... విశేషయోచన సల్పుచుందురు. సోదరా! చర్యయంతయు చూచుచుంటివికదా! ఇందు నీయభిప్రాయమేమి?"

"నా ... దుర్గ్రాహ్యమైయున్నది. నిక్కంపుదొంగ ఎవరో ఇంకను తెల్లముకాలేదు. నాచేతినుండి కంకణ మెట్లపహరింపఁబడెనో ఎఱుంగరాదు. ... ఘోరరహస్యజాలమున నావృతమైయున్నది. జడ్జిగారువిషయమై మన మేమియు సందేహపడలేముకదా! అతని కీచౌర్యసంఘటనముతో సంబంధముండెనని పరిచారకులందఱూహించుచుండిరి."

"ఏమి! అటులనా? వారినేకదా నీ వానాఁడెంతో ప్రశంసించితివి!!"

"పరిచారకుల పల్కుల నేనంతగ పాటించుటలేదు. కాని, ఈకలహమందుండువారిలో నెవరో దొంగ చేర్పబడిన నుండునని మొదటినుండి నే ననుమానించుచుంటిని. జడ్జిగారన్నివేళల నీగేహమున విచ్చలవిడిగాఁ దిరుగుచుండును. ద్వారపాలకుని పడుచుండలి లోటుల నాతఁడు బాగుగ నెఱుఁగును. ఈబిలమున నెందేనిల డాఁగియుండి, తరుణమును గనుపెట్టి దొంగలకు బుద్ధితఁడు తలుపు తెరచియుండును."

"కాని, అతఁడు డాఁగియుండుటకు తావేది? ఈచిన్నగదికిక్క నడఁగియుండుట కాతనికిచోటులేదు. దొంగతనము జరిగినపుడీగది యంతయు కాగితపుగుట్టచే నిండియున్నందున నెవడుగాని ఇందు నిలుచుటకు తావు లేదు. ఈవిషయ మిట్లుండ, పెండ్లిమాట యేమందువు?"

"శుభవార్త విని నీవు మిగుల సంతసపడుదువని నేను తలంచితిని.

కాని, అందులకుబదులుగ నీవు రాజద్రుహివనుచు మెత్తుచుంటివి ! చాలినంత కాలము సేవాపక్షమును సమర్థించితిని. ఇక నాకా సమయముగాని రాదని నిశ్చయించి, నేనిక కల్యాణము నపేక్షించుచుంటిని. ఇట్టు లపేక్షించు టనుచితమా?

"సోదరా! నాకేమియు తెలియదు. క్షమింపుము. నీవు నాకంటె వేయి మడుంగు లధికుండవు నే నిక నా స్వార్థపరత్వము నీకడ దలపెట్టను."

గౌరీపతి గృహమువీడి మెక్సిను శస్త్రచికిత్సకుని చూడబోయెను. ఇంచుక తడసినంతనే వైద్యునిదగ్గఱకు వచ్చెను. అతని ముఖమున చింతారేఖలు చూచినట్లు, సందేహాస్పదుడై యువకుడు "దేవికీడ మరల నధిక మాయెనా యేమి?" అని వాని బ్రశ్నించెను.

వైద్యుడు — ఆమెకు క్రమక్రమముగ గుణము గానపించుచునే యున్నది. మృత్యువునోటినుండి ఆమె దాటెను !

"ఇట్లని విని మిగులసంతోషపడుచుంటిని. కాని, మీరాయాననము చూచి నంతనే నాకు భీతి — "

"గుణము గానుపించుచున్నను, ఆమెనుగూర్చిన భీతియింకను నా చిత్తమునుండి తొలంగిపోలేదు."

"మెలకువతో మెలగి మీరా నెలంతను హెచ్చరింపుడు. మీమాట నామానిని పాటింపదా?

"నేడేఇలువీడి, బండిమీఁద షికారునకై చన నామె సిద్ధపడెను. వలదని పలుమాఱులు నేను వారింప నామె చన విరమించెను. ఎల్లప్పుడామె ఏదియో చింతించుచుండును! ఆమె కావించు నాలోచన యేమో నావంతైన బోధపడుటలేదు. మీనాటియుత్సవమెడ కార్యదర్శి అనురక్తుడైయున్నట్లును, ఆమెలానాఁటకూడ నాపై ననురాగవృష్టులు వఱపినట్లును, దానంజేసినే కార్యదర్శి తన యుద్యోగమునుండి తొలంగింపఁబడినట్లును, మీవలన నామె వినియుండును"

"నే నీయుదంతము నాకాంతకుఁ దెలుపలేను. ఇయుల్లాదేవియే మొదట నీప్రసంగమును దెచ్చెను. ప్రసంగమును మాఱుప నేను ప్రయత్నించితిని."

"కాని, ఆమె మొదట స్త్రీప్రణయచారిత్రము గాఢముగ నాటుకొని పోయెను! నిర్దేశకుఁడగు నా ... కీర్తి కాంక్షించుచుండెనని ఆమె మోహించుచుండెను. అయుపకారి జనకుఁడు దేవికి నెట్టువాఁడై యుండువాఁడు. అందుచే నామె ఆతని పక్షమును సమర్థించుచుండెను. పరస్పరానురాగబద్ధులై, మహాత్ములైన ఎడసి బాలబాలికలకు సుఖమొనఁ గూర్చ నామె నిశ్చయించెను."

"కుమారి తన పూర్వప్రణయకాహిని విస్మరించి, మహాలోకని కేలుఁ బట్ట సమకట్టెను. ఒక రాత్రి నా దురవస్థను విని, ఇయుల్లాదేవి విచలిత చిత్తయగుచుండెను. ఈసంగతులన్నియు నామెకుఁ దెలిపినవాఁడు జగ్గెటని మీరూహించియే యుందురు."

"ఇఁక నాకేఁకేమియుఁ దెలుపఁజాలఁడు. పాపము బుడుకెనికి మతి చలించిపోయినది. జ్ఞాపకశక్తి పూర్తిగ పోయెను!"

"ఏమి! ఎన్నఁడును నతఁడిట్టి స్థితిలో నేయుండునా?"

"ఉండునని తో అడలుచుంటిని. బాలికకొఱకై మిక్కిలి చింతించుచుంటిని. నాప్రార్థన మొకటి మన్నింతురా?"

"అదేమి?"

"దేవితో ప్రసంగించునెడల, ఉత్తేజనకరమగు నేదో యనియుండఁ దిగఁబోకుఁడు. ఈ ప్రణయచరిత్రము నామె చర్చింప దొరకొనవచ్చును. కాని, అట్టి ప్రసంగమును మీరు త్రుంచివేయుఁడు."

"మంచిది. మీ మనుష్యుల తెలుఁగునుబట్టి నా కనతి కాలములో నా తలోదరిదర్శనము కలుగునని తోఁచుచుండెను!"

"అనుదినము మీరామెకుశల మరయుచున్నందుల కామె మిగుల సంతసించెను. మిమ్ము మాఁడ నా సరోజాక్షి యాకాంక్షించుచుండెను.

వలదని మిమ్ము వారింపఁ దలంచితిని కాని ఉత్తేజనకరమగు ప్రసంగమునకుఁ దావీయనని మాట యిచ్చియుంటిరేగాన మిన్నకుంటిని."

"మేము ప్రసంగించుకొంటె మీకుకూడ బాధయగునుకదా?"

"ఉండదు. ఇన్నినాళ్లనుండి అనారోగ్యుండనై జూడనైనలేను. నేఁడొక పర్యాయము వారినిఁ జూచిరా నిశ్చయించితిని. ఇదిగ్గాక, ఏకాంతమున మీతో మాటలాడ నాకాంత వాంఛించుచుండెను!"

మేక్సిమునుఁ దోకొని చికిత్సకుఁడు నిహాల్బా శేవియున్న యెడ కరిగెను. యువకుఁడు గడిసారకముకన్న 'నేఁజెప్పినది మఱువకుముసుఁడీ' అని భిషగ్వరుఁడు హెచ్చరించెను. విచిత్రాలంకార సంశోభితంబై, నానావిధ ప్రసవమాలావిరాజితమైన ఒక యాగారమున యువకుఁడు ప్రవేశించెను. కడుంగడు సుందరమైన యొక తల్పముపై నిహాల్బాదేవి యొరగియున్నం డెను. వీనినుండిలేచినది కావున నాపడఁతి మొగమించుక వివర్ణమై యుండెను. కోమలస్వరమున నాకోమలాంగి "దయచేయుఁడు. మీయాగమనమే పరీక్షించుచుంటిని" అనెను.

"మిమ్ముఁజూచినంత నేనాకు కలిగిన ఆనందమింతింతని తెలుపఁజాలను"

"వైద్యుఁడు నిషేధింపక నేయున్న యెడల, ఇంతకుమున్నే మిమ్ము రావించియుండుదానను. ఎన్నిమాఱులో అంతరంగమున చికిత్సకుని దూషించితిని."

"మీప్రాణములు నిలిపి మిమ్ముఁ గాపాడినందులకై నేనాతనియెడ సదా కృతజ్ఞుఁడనై యుందును."

"నిక్కముగ నేనుమరణాపన్ననై పోతిని. కాని, కాలమురానిదే ఎట్టిరోగులైన నట్టిచేటు కలిగింపలేదు. దైవానుగ్రహమున నేనిపుడు సంపూర్ణారోగ్యవతినై యుంటిని."

"అట్లని చికిత్సకుఁడుకూడ చెప్పియుండెనా!"

"ఇంకనుకొంతకాల మెవరినిగాని జూడవలదని అతఁడు వారించి

యుండెను. కాని, నేనాతనివంటి తెలివిని పాటింపలేదు. పాటించినయెడల, నేఁడు నాకు మీపరిచయ భాగ్యము కలుగకనేయుండును.”

మీకిప్పు డాసీనుఁడైయుండెను. ప్రాకేమి ప్రసంగింపవలయునని అతఁడూహించుచుండ, దేవియిట్లనెను. “మీనాయనగారిచ్చిన మొదలు నా బ్రతుకును గురించి నేనెన్నడో లోఁగఁదలఁచితిని! ఈవిధమున జీవనమతివాహింపవలసి వచ్చుట కష్టము! ఇఁక గ్రొత్తతెరువుఁ బట్టుటుచితమని యోచించితిని!”

“ఇందుండి వెడలిపోవ నమకట్టుచుంటిరా?”

“లేదు. అట్టియనుమానమునకుఁ హృదయమున చోటీయకుఁడు. ఒకవేళనొండు తావునకు చనినను, నత్వరమే తిరిగివత్తును. విచ్చలవిడిబ్రతుకున నాకేమియు సుఖము గానుపించుటలేదు. సాధారణ గార్హస్థ్యజీవనమే తృప్తికరమును సుఖకరమును అని తలంచుచుంటిని! ఒక ఇంటిదాన నగుట ఏకాంతమున తపించుచుంటిని!”

మందస్మితవదనుండైన, యువకుఁడు “సంసారసుఖమేమో మీరెఱుఁగరు కాఁబోలు” ననియెను.

ఎఱుఁగని దాననగుటచేతనే ఎఱుఁగఁ గుతుకపడుచుంటిని. నేఁజరించు తెగవారు కేవల మామోదమును మాత్రమభిలషించుచుందురు. ఉచ్ఛృంఖలచారిత్రులై మెలంగుచుందురు. ఇఁక నేనట్టిజీవనము నపేక్షింపను. నాకిపుడు తాము తోడుపడితిరేని, వారితోఁగల నాసంబంధశృంఖలమును భిన్న మొనరించుకొనఁగలను!”

జవ్వనినుడువులు యువకు నాశ్చర్యాన్వితుఁ గావించివైచెను. అతఁడు పాలుఁడు కాఁడు. ఏదేని నిర్జనస్థానమునఁ దనతో నా బిసరుహాక్షి హాయిగఁ గాలముఁ బుచ్చ వాంఛించుచుండెనని అతఁడు గ్రహించెను.

యువకుని ఆననమున అబ్బురపుచిన్నెలను విలోకించి, లేనవ్వు వదన వనజమునఁదోఁప యువతి ఇట్లనెను. “నావాక్యములను మీరు హృద

సాంగము కొనసాగించుకొనఁజాలకున్నాఁడు చుండెను. మోహిల మీరిపుడు చూచుచున్న దీపములో విశ్వలవిడిగఁ బడుచు ముచ్చటించితిని కాను. గృహస్థ మహిళ ... దేశ్మి వసించు ... భ్యాసమవనూటి ! ... మీతో నేల ప్రసంగించుచుంటినో గ్రహించిరేమో ... మీవంటి సద్వంశోద్భవుల సంబంధము నపేక్షించిరేమో శ్లాఘించుచుంటిని!"

ప్రఫుల్లవదనుఁడై యువకుఁడామె సౌందర్యమును కన్నులారఁగ్రోలఁ దొడఁగెను.

"మీమాతులసంపదపై నాకనురాగము లేదు. ఆ కుచెలిమిని వాంఛించుచుంటిని."

"మీకంతెనా కొంపెన్న."

"అవును. నాకిమదిలో ... దేశమున్నది. ... బదేసులు పెద్దవాని. నాచెల్లెలిగ నాయెడ ప్రేమింతును. ఇత్తటి ఆమెతో నొక పర్యాయము ప్రసంగింపవాంఛించుచుంటిని."

"అందుకామె మిక్కిలిసంతసపడును. అచిరకాలములో నామె పరిణీత కాఁగలదు."

"కార్యదర్శిని జామాతఁగావించుకొన నీమాతుల నిశ్చయించెను కాఁబోలు."

చికిత్సకునొద్ద నిట్టిప్రసంగముపకుఁ దాపింపనని మాట యిచ్చినను, అడిగినప్రశ్నమున కుత్తరమీయకుండు టనుచితమని యోచించి యువకుఁ డిట్లనెను. "వరుఁడు కార్యదర్శి కాఁడు. నాసెయ్యుఁడు విగనరీ. మామగారి సోత్తునందొక యంశమున కాతఁడధిపతి యగును."

"కుమారి రాబర్టును ప్రేమించెనని మీరు వచించియుంటిరిగదా!"

"వందొమ్మిదేడుల వడువు మొదట బ్రమఁబడవచ్చుఁగదా!"

యువకునిహృదయమందలి యంశముల నెఱుఁగఁ బతించులాగున దేవియాతనిఁ దేఱిచూచి యిట్లనెను. "సుందరా! మీయింటిసంగతులన్నియు

నాకుఁ జెల్లెలే పోయినది. జస్టైటు నాకన్ని విషయములు విప్పి చెప్పెను!"

"అతఁడు చిన్ననాఁటి పరిచారకుఁడు. ఏమి చెప్పఁబోయి అతఁడేమి చెప్పెనో! రాబర్టు మొద వానికి భక్తి విశ్వాసములు మెండు. కుమారి కాతఁడు వరుఁడగునని బాలుఁడు నిశ్చయించుకొనియుండెను. రాబర్టు హంతకుఁ డెట్లగునే!"

"మా నాయనగారు జా ఆతని నిల్లు సాగనంపెను. దురంతమైన చౌర్యాపరాధమా తనిపై మోపఁబడెనుకదా! మా యింటి తాళముచే నిచెడు మందసముఁ దెఱచి, బాలికప్రీతికరమగు పెట్టెక నెవరో దొంగిలించుకొనుట జస్టైటు చూచియుండెను. అపహరణవృత్తాంతము విన్నవెంటనే మీ మామగారి కెఱిఁగింపఁ గార్యదర్శి ఇంట లేనందున అతనితలమీఁదనే అపవాదభారము పడెను. చూచితిరా? నాకంతయు కరతలామలకమాయెను!"

"భిన్నహస్తవిషయము మాత్రము మీ కెఱుఁగదు. ఎఱిఁగియున్నయెడల దానియుదంతమును కూడ నేకరువుపెట్టియుందు"వని యువకుఁడు యోజించెను.

"రాబర్టు అపరాధి కాఁడని నా దృఢవిశ్వాసము. పనిపిల్ల చనినరాత్రి విహారసమయములకు ఏకాంతమున నాతనికిని, వాని ప్రణయినికిని జరిగిన ప్రసంగ మేమో తెలుపుదురా? నాకడ మీరేమియు దాపరిక మొనరింపరని నా యాశ."

"ఆమెను చూచుటకై నిరూపితస్థలమున కాతఁడు పోలేదు!"

దేవిముఖము మఱింత వివర్ణమై పోయెను. ఉత్తేజితస్వరమున నాయువిద "మీరు వచించునది నిక్కమేనా?" యనెను.

"నిక్కమని ప్రతినచేసి పలుకఁగలను."

"పదంపడి అతని యుదంత మేమియుఁ దెలియరాలేదా?"

"లేదు. చెప్పెడిదేల? ప్రాణసమానయగు ప్రణయినికైన నాతఁడు పత్రము వ్రాయలేదు."

"వాని వార్తయేమియు నెఱుఁగక, అతఁడపరాధియని కుమారి తలఁ

చెను. దానంజేసినేకదా ఆమె వానికొఱకు పరితపించెను! రాబర్టు కొన్నాళ్ళకు పిదప, అతఁడు నేరస్థుఁడని ఆమెనెంతో నిర్బంధించెను. కాని స్వాధీనుఁడు కానందున వచ్చుటకాతని కిష్టము సాధ్యముకాలేదని ఆమె యూహించెను."

"అతఁడు స్వాధీనుఁడో కాఁడో నేనెఱుఁగను కాని, రాబర్టునేనుపట్టణ మందే యుండెనని నొక్కి చెప్పఁగలను. రహస్యమైన శకటమెక్కి చను చోఁడ నేనాతనిఁ గన్నులారఁగాంచితిని. ప్రస్తుతముగ నాతఁడిచ్చటనుండి వెడలిపోవ యత్నించుచుండును."

"అట్లని నేనమ్మఁజాలను. ఎవరో అతని బంధించియుంచిరనినాదృఢ విశ్వాసము. అందుచేతనే అతఁడు స్వయముగవచ్చి నిజనిర్దోషత్వమును నిరూపించుకొనఁజాలకపోవుచుండెను. వాని నెవరైనహత్యఁగావించిరని నేఁ దలఁపను. వాని దేహ మెవరికిఁగ్గు నిహితమై యున్నదో వారే వాని కడతేర్పనీక ఒకచోఁ గైదుఁగావించియుందురు!"

"అట్లే కావచ్చును. కాని, అతఁడు సజీవుఁడై యున్నయెడల వాని వెతకి పట్టుకొనఁజాలుదుము. కుమారితో నొకమాట యేల ప్రసంగింప వాంఛించుచుంటినో గ్రహించితిరా?"

"ఇప్పుడైన బాగుగ గ్రహింపనేరనైతిని."

"నేనీపెండ్లి కంకలివెట్టెదను. ఈకల్యాణమువలన కుమారి యావజ్జీవము సుఖరహితయై, మరుభూమివలె నుండును. ఆ బాలకుసుఖముఁ గూర్చుదునంచు నేను ప్రతినపూనితిని. నేఁడుకాకున్న మఱికొంత కాలమునకైన రాబర్టు నిరపరాధియను విషయము ఋజువుకాకమానదు. అట్టి ప్రమాణము చూపుభారము మీపైనున్నది!"

"ఏమి! నాపైనా! అతఁడు నిరపరాధి. కాక, అపహరణమునఁజేయు చేసికొనెనని విశ్వసించియుంటిని. ఇపుడీయసంభవకార్యభారము నాపైఁ బడుటేమి! చాల యాశ్చర్యముగ నున్నది!"

“ఇవి కేవల మనోగతమైనవిమ్మా! కాని [illegible] మాటలు” అని చెప్పి గృహసరణమున వచ్చెను.

“నా ప్రథమ మా వృద్ధ శ్రేణము చేసెను. కాని, ఇత్తరి పెండ్లి యుం డలిక నే యెఱుగనను. ఏలనన వరుఁడగువాఁడు నాకంతరంగమిత్రుఁడు.”

“అట్టి [illegible] గాని ఈ పాణిగ్రహణము [illegible] జేయుచే మీరు ఖ్యాతిర్తవ్యము! ఈ పరిణాయమునకు తన మీనిచ్చి సుఖింపఁజాలఁడు. పెండ్లియైనపిదప రాబర్టు నిరపరాధియని బుజువై అతఁడు విరలి యును డెంచుచో కుమారిచేతను పెళ్లుండునో యోజింపఁడు. రాబర్టు నామె మనఃపూర్వకముగాఁ బ్రేమించెను. అతఁడొక ఘోరాపరాధ మొనరించెనని దురూహఁజేసి, [illegible] నాన వాపీమంతి పీడితైచియుండును కాని శైశవంపునంగడిని స్మృతి యామె హృదయమునుండి మాపుగాదు. నేనాఁడు దాసను! రమణీహృదయమందలి రహస్యమును నేను బాగుగ గ్రహింపఁ జాలుదును! నిజహృదయముతో దారుణమైన ప్రవిదారుణ మొనరించి, ఆత్మనిదళన మొనరించుకొని యడుగు నా యనద, శాంతి పడయఁజాలునాన నన్ను విషాణి బట్టి నమకెట్టుచుండెను! కాని, తాఁబసు బట్టు నామె పిరప గుటుంతుపఁగలను! అప్పుడు నెనుకొంజవేయుట కెట్టి వెరవు నుండదు! ఈ యుద్వాహబంధనమును వేమాఱు ధిక్కరించుచు నిజహృదయసముద్భూత [illegible] పానలమున నామానిని మ్రగ్గిపోవును!”

“ఇట్లు నుడువుచుండ నా శాంత కన్నులు తేజఃపూరితములై పోయెను! ఆమె దృక్కులు భావగర్భితములై యుండెను! వానిఁగాంచి, విస్మితుఁడనై యువకుఁడిట్లు యోచింపసాగెను. “ఎన్నడు నెన్నఁడుఁ గాని చూడని వానిని ఈ రమణి రక్షింప నిట్లు కృతనిశ్చయురాలగుచుండెనేల? బాలకుఁడగు జర్జియన కీ దొంగతనమునకు సంబంధముండియుండునేమో! యువమానురాలిమోల నతఁడు నిజమంతయుఁ దెలిపి యుండవచ్చును! అందుచే నిరపరాధుఁడని గాపాడఁ నామె నంసిద్ధ యగుచుండనో! కాను

చేయువున బాలకుని పాతేమో తప్ప చెప్పజాలకుంటిలేదు. కాని, వాని యొప్పమివలసి దానిన్నా మనస్సు నా యొప్పుకొనక తప్పింపవలయు చుండెను !"

"నాకీవిషయమున దోడుపడెదరా?"

"నిశ్చయముగ మీకు నే నోపిన తోడ్పాటు సలుపుదును. నేనేమి యొనరింపవలెనో తెలుపుడు. అలసినను మీరు మాననవసరము లేదు."

"మొదట రాబర్టు నెట్టులైనను గనుగొనవలయును."

"వెతుకుటెట్లో నాకు తోచుటలేదు."

"నేఁ దెలుపుచుంటిని. జ్ఞాపకముంచుకొనుడు! బాలకుఁడు కడుచతురుఁడు. బుద్ధిమంతుఁడు ! రాబర్టు నాపేరు మిక్కిలి ప్రేమించును. దురదృష్టవశాత్తు వానిచేయి విఱుగకున్న మొనల, ఇంతకుముందే బహుతఁ డాతని వెతికి కనుఁగొనఁజాలియుండును ! అట్లు కానరింపనేరకున్నను అతనికి వాటిల్లిన కీడెట్టో తెలుపనైనఁ గలిగి యుండును ! కీడులో మేలాతఁ డిపుడు బ్రతికి బయటఁబడెను! కాని, వాని కింకను జ్ఞాపకశక్తి మరలలేదు. అనతికాలములో నవశ్యముగ వాని కెప్పటివలె స్మృతి కలుగఁ వచ్చును. అందులకై ఇపుడు మీతోడ్పాటుఁ గోరుచుంటిని."

విస్మయదృష్టులను యువకుఁ డాపోలఁడిపై సారింపసాగెను.

"మీరు వైద్యవృత్తిఁ గినవారు కారని నేనెఱుఁగుదును. చికిత్స శాస్త్రానుసారముగ మీరా బాలుని కేమియుఁ జేయనక్కరలేదు. అట్లు కావింపవలయుదానిని మా భిషక్కు చేసియేయుండెను! శారీరక సంబంధము వానికిఁక జేయవలయున దేమియులేదు, ఇపుడవశిష్టమైన కర్తవ్యమును మీరు కావింపవలెను. మీరామెడ నాతఁడు మిగుల నను రక్తుఁడై యుండెఁగదా !

"అవును. ఒకనాటిరాతిరి కొందఱు దొంగలు నన్ను తఱుముకొచ్చిరి. బాలకుని బుద్ధికౌశలమే ఆనాఁడు నన్ను వారిబారినుండి కాపాడినది."

"మంచిది. మీరొక మారు వానిని చూడుడు."

"ముహూర్తము నేనాతని త్రోవను కలిసితిని కాని, వానికితామహి ఎట్టులైన నన్నాతనిఁ జూడనిచ్చినదికాదు!"

"ఇంకట్లా జేసి ఆనుమోదమున వానిఁ జూడనిచ్చితినని మీరు తెలిసినచో నా ప్రాణాంగన ఎట్టి యాజ్ఞ పెట్టును! ఒకవేళ నాపైకి సందియము కలిగినచో, నీయుంగరముఁ జూపుఁడు. ఆమె కదుంగడు గౌరవముగల దూరదుః! అంతచే ఎన్నఁడిచటికి రాదు! కాని నేనేమిచెప్పినను అక్షరాల దానినామె పాలన మొనరించును. ఈ యుంగరమును చూచినచో నాపై ఏమి రేమియు చెప్పదు."

"బాలకునికేమి చెప్పవలెను?"

"అది మీయిష్టము. వానిస్మృతిశక్తి పునరుద్దీపితమగుటకు పలయు జతనము సలుపుఁడు. రాబర్టు ఎలిసుల ప్రణయచరిత్రము స్మరణకుఁ దేఁ బ్రయత్నింపుఁడు. మొదటిసారి కార్యము సానుకూలము కానిచో, మరలమరల ప్రయత్నింపుఁడు. ఎట్టులైన మీరు కృతకృత్యులు కాక పోరని నాగట్టినమ్మిక."

"మంచిది మీరు వచించినట్లాచరించెదను."

"ఈ విషయమును మీరును నేనుదక్క నొరులెవ్వరు నెఱుంగరాదు సుడీ! మీరు నాయంతరంగమిత్రులు. జగ్గైటునఁజూడ నాలసింప కుండుమని వేడుచుంటిని."

సెలవుగైకొను సమయమాయెను; కాని, యువకుఁడా చెలువ చేత మఱికొంతసేపుండి, అసహారణ రహస్యాకంఠియై యుండ. తనయెదకాహ్లాదముఁగూర్చు నెయ్యంపుటుక్తు లేమైన వినిపోవలెనని వాంఛించెను. ఊరక మీరు నాయంతరంగమిత్రులనినంత వాని యంతరంగము తృప్తి పొందలేదు. ఏమియుఁ బలుకక యువకుఁడాజవ్వనిపై సీప్సితాభరములగు విలోకనములఁ బ్రసరింపసాగెను.

వానిభావము గ్రహించి, స్మితముఖుడై ఆకుంతలాలక "సుందరాంగా! తాము నాయెడ ననురాగము గలవారని నేనెఱుఁగకున్న మొదట చనువిచ్చి, పునసిచ్చి, మీతో యథావసరముగ నేని యేకాంతమున ప్రసంగింపఁ బూనియుందునా?" అనెను.

అనన్యసామాన్య సౌష్ఠవ సంపన్నమైన నాసుందరి నయనద్వితయమునుండి ప్రణయభావగర్భితగభీరదృక్కులు వెడలెను! పరమప్రమోద వ్యంజకదరహాస చంద్రికలచే నాసీమంతిని సముంతేయము వదనసరోజము వికసితమై, తేజాన్వితమైపోయెను? ప్రఫుల్లహృదయుఁడై, యువకుఁడా పల్లవాధరి తనువల్లరి నిజబాహుమృణాలములఁ బెనవైవ గమకింప నింతలో పరిచారిక యొకరుతుక ఆగారమునఁ బ్రవేశించెను. శిథిలమనో రథుఁడైన ఆయుందరానిగాంచి చిఱునగవు నగుచు నాచిగురుబోడి యిట్లనెను. "ఇఁక సెలవు! అనతికాలములో పెద్దల తమ సందర్శనము నేకోరు నని తలంచెద. ఈమాట మీమాతులాలమునందే మనము కలసికొనవచ్చును."

౨

దేవి రమ్యాగారమునుండి అవ్వలికేఁగిన యువకుఁడెంతకు నాత్మసంవరణ మొనరించుకొనఁజాలక పోయెను. ప్రేమముగ్ధప్రణయునివలె భావవిహ్వలుఁ డగు కవియై వడి, అతఁడు తనలోఁ దానే వచించుకొనఁదొడఁగెను! ఇంతకనుక తన చెంత చేరియున్న కాంత మనోమోహినీసౌందర్యప్రభ లాతని మోహావిష్టుఁగావించివైచెను. ఆసీమంతినీచూడామణి సూక్ష్మ దృష్టి వానిచేతనమును విస్మయపరీత మొనరించివైచెను! యోజించినకొలది ఆమణియెడ వాని మోహము వృద్ధిఁగాఁదొడఁగెను! అత్తఱి ఆ తలోదరి అతలాంబురాశిని లంఘింపుమని నుడివినను తడయక కాతఁడట్టు లొనరించి యుండును!

అయ్యల్లా జేవి వేడుకొట్లు మెక్సిము పిరి[illegible]క్ దొరసాని గృహాభి ముఖ
ముగఁజనెను. మిత్రకల్యాణార్థమై యుండఁ గనతాన్యాలోచనకు ముహ్నా
తని శక్తయైన కృతీభూతమైయున్న సంకల్పము, నిష్ఠురిణీ పోతము బలి
తృణఖండము కరణి ఎంతో కృష్ణకొని పోయెను. దేవియనుగ్రహముఁ
చాఁచూపిన కొఱకు నెమ్మనెడ విశ్వాసఘాతుకమైన రాపత్తినను,
ఇంత కేని అనుతాప కాతని హృదయమునకు తోఁచలేదు. సహనాను రాగా
రుణజ్యోతియందు మైత్రికర్తవ్యమును, సౌహార్ద్యగౌరవమును చూచుచుఁ
జూచుచుండ విగళిత తుషారకణముకైవడి అంతర్హితమై పోయెను!

ఇట్లుండఁ జౌర్యనఁఘటన మంతయు నపూర్వరహస్య కుజ్ఝటి
కమునం దాచ్ఛన్నమైయుండెను! దీనిఁగన్గొనయత్నించిన మానవ
మాత్రునకు అడుగడుగునకు భ్రాంతి కలుగవచ్చును. "కుమారి ప్రణ
యాస్పదుఁడు నిక్కముగ నిరపరాధియే యైనయెడల, ముగ్ధహృదయ
యైన నాకిశోరి, మర్మవేదనమున నస్థిరయై, మఱొకని కంఠమున
ప్రేమమాల్యమును ధరింపఁజేసి, ఒక్కుమ్మడి సంతాప సాగరమున
లంఘించుఁగదా! కిరీటుఁడైన ఒకని నిర్దోషత్వమును నేను ఋజువు
సేయఁగలిగినయెడల, మాతుల నాయెడ నేల కినుకఁ జెందును? ఇఁక
మిత్రుఁడు విగనరీవిషయము తలంతునా, కుమారి కేలును తాఁబట్టఁ
జాలునను దురాశ కలయుండైన నాకెనికిఁ గలుగలేదు. రాబట్టు
విపాదమంకాఁబడి, ఆవ్వాలి కడుగక పోయినయెడల నిప్పటి కల్యాణోద్దేశము
విగనరీచేతమున జొరకనే యుండెడిది. దానంజేసి నాపూనిక
కతఁడైన నేల కుపితుఁడగును?" అని వితర్కించుకొని కొండొక
వడికి మెక్సిము డెందమును పదిలపఱచుకొనెను. పదంపడి తెరువున
నొకబండి కుదుర్చుకొని గంతవ్యస్థానాభిముఖముగ నాతఁ డరిగెను.
అచ్చోఁ జేరినపిదప జర్జెటు గృహసమ్ముఖమున నాతఁడు బండినుండి
దిగెను. బాలకుని పితామహి చావడిముంగలఁ గూరుచుని ఏదియో

కుట్టుచుండ నాతాయన కాచకవాటమునుండి ఆతనికిఁ గన్పట్టెను. తడయకనే యంతట యువకుఁడు గృహాభ్యంతరమునఁ బ్రవేశించెను.

పితామహి ఆతనిఁ జూచినంతనే లేచి సంకోచంబందెను. ఆమె యుత్తేజముఁ జూపి బలవంతముగఁ దన్ను గేహమునుండి తొలఁగ నాయమ సంసిద్ధయైనట్లు మేక్సిమునకుఁ దోఁచెను. అవ్వాయుద్దేశము గ్రహించి యువకుఁ డిట్లనెను. "అనుమతి లేక మీ యాలయమునఁ బ్రవేశించినందులకు మన్నింపుఁడు. బాలకునిఁ జూడ నేనెన్నిమాఱు లిచ్చటికి వచ్చినను, నెపములేక, నాకు దర్శన మొసఁగితిరి కారు. నేఁ డొక ముఖ్యకారణమున నిచటికి వచ్చితిని. దానిని విన మీరియ్యకొనక పోరని నాయభిప్రాయము." యువకుఁడు సంభ్రమవ్యంజకస్వరమున మాటలాడుచుండెను. తన కపజ్ఞసూప నాతఁడు చాలేనని వృద్ధనారి గ్రహించెను; ఆత్మమనోభావము నడంచికొని, దీనతావ్యంజకకంఠమున నామె యిట్లనెను. "మీరు పొరపడితిరి. మా యాలయము మఠశాంత మెల్లరకుఁ బ్రవేశనీయమై యుండును. బాటసారులకు స్వాగత మొసఁగుటే మాకర్జము. బాలకుఁడు మంచమునఁ బడినదాది, ఎవరుగాని కొంతకాల మాతనితోఁ బ్రసంగించుటగాని, చూచుటగాని పనికిరాదని వైద్యుఁడు శాసించియున్నాఁడుగాన, మీరీవఱలో వానిఁ జూడఁజాలక పోతిరి; వ్యాధి మిక్కిలి కఠినమైనది. బాలుఁ డిప్పుడుకూడ మాటలాడఁ జాలఁడు."

"ఇట్టులా దేవితోఁ గూడ మాటలాడఁజాలఁడా?"

దేవి పేరు విని, వృద్ధాంగన చకితయాయెను. తోడనే యాత్మసంవరణ మొనరించుకొని ఆమె యిట్లనెను. "ఆమె యెన్నఁ డిచ్చటికి వచ్చునది కాదు. బాలునిపై ఆమెకు మక్కువ యెంతమిక్కుటమైనను, వానిఁ జూడ నాపెయే నేఁడిచ్చటికివచ్చినను, అందులకు నియమించుదానఁ గాను!"

"ఆమె యిచటికి రాలేదుకాని నన్నంపెను."

"మీకును దేవికిని పరిచయమున్నట్లు నే నెఱుఁగను."

"ఒకగంటకుముందే మేము కలిసికొంటిమి. బాలుని జూచిరమ్మని ఆమె నన్నెంతయో వేఁడి యాచించినది. వానిని వెంటఁగొని అవ్వాల విహారమునకుఁ దనిగూడ ఆమె చెప్పెను."

"అతఁ డజ్ఞానుఁడై యుండెను. వాఁ డట్టుండెనని ఆమె యెఱుఁగదు. ఇలువిడిచి అవ్వలికిఁ జనరాదని వైద్యులు నొక్కిచెప్పిరి."

"మీ రిట్టియద్దానెట్టుదు వినిదేవి మున్ముఁగనే గ్రహించియుండెను. అందుచే మీకుఁ జూప నీ యూర్మిక నామె నాకొసంగెను!"

ఉంగరమును చూడఁగనే వృద్ధనారి మొగము తెల్లనై పోయెను. విస్మయవిముగ్ధచిత్తయై, యువకుని దెసఁజూచి వ్యాకులస్వరమున నామె యిట్లనెను. "మీయెడ దేవికి మిక్కిలి విశ్వాసమున్నట్లు తోఁచుచున్నది. అందుచేతనే ఆమె యూర్మిక నొసఁగెను. ఆమెయభిప్రాయమేమి? నాతో నేమిచెప్ప ఆమె మిమ్మంపెను."

"నెలదినాలకుముందు యిల్లువెడలి చనిన రాబర్టును యువకునిజాడ తెలియక దేవి యాతురపడుచుండెను."

"అతఁడా! నాబాలుఁడన అతని కెక్కుడు ప్రేమ. నాకడను దేవికడను గూడ బుడుతఁ డాతని మిక్కిలి పొగడుచుండువాఁడు"

"అందుచేతనే ఆయువకుని గనుఁగొను జతనమున బాలకుని తోడ్పాటు కావలెనని ఆతొయ్యలి యోజించెను."

"నాయయ్య స్మరణశక్తిని కోలుపోయెనని దేవి మఱచియుండును."

"వానికి స్మరణశక్తి మరలఁ గలుఁగునని నాయూహ. తలఁవనితలఁపుగ నేదేని క్రొత్తసంగతి జరిగినయెడల, దానిఁ జూచినచో తనస్మరణశక్తి నాతఁడు పడయుజాలును. నాకూడ వాని నంపితిరేని వాని నెప్పటివానిఁ జేయ యత్నింతును. కొన్ని తావులఁ జూచి, కొందఱు కొందఱు లోకులఁజూచిన, వాని మనోవ్యాధి నిక్కముగ మాన్పఁగలను."

చాలసేపు చింతించి, స్వర్ణనారి, “దేవికాళీప్రాయమేమో ఎఱుం
గుదురా?” అని ప్రశ్నించెను.

“ఎఱుంగను.”

“దేవికి ఉంగరము నెవరిచ్చిరో ఎఱుంగుదురా?”

“దానిని గుఱించి నే నేమియు నెఱుంగను. తా నెఱుఁగని నే నదు
డెంచినందులకు చిహ్నముగ దాని నా కామె యొసఁగెను.”

“మీ మనుష్యులు సత్యవ్రతులు కాకపోరు. మీరు నాకు స్నేహితులు.
నన్ను వంచింపవలసినవారు కారు. కృష్ణ బ్రాహ్మణుని నాపెదిదాని యొకటి
తెలుపుదు. అనుసంధానమే బ్రతుకునకు, బాలుడు క్షేత్రకేవల మనాదప్రియునని
వ్యాఖ్యానము చెప్పుదురు.”

“మంచిది. ఈ వర్తమానము కేది జక్కుల క్షేత్రసంబంధమున్నదో
నేనును, దేవియును నేమియు నెఱుంగము.”

“నా సర్వస్వమును మీ చేతుల నర్పణ మొనరించుటకు నేను సంకో
చించుట లేదు. కృష్ణ నిప్పుడే పిలుచుచున్నాను.”

ఇట్లనుచుండ నొక్క పరుగున బాలకుఁ డచటికి వచ్చి, మిగుల
నుత్సాహమున సంక్షిప్తమున నభివందన మొనరించెను.

సాదరముగ బాలుని దగ్గఱకుఁ బిలిచి, యువకుఁడు “కృష్ణా! కుశల
ముగ నుంటివా? నే నిచటికి వత్తునని నీ వనుకొనలేదు కాంబోలు ననెను.”

“అనుకొనలేదు. కాని, మీ రెందుకు వచ్చితిరో నే గ్రహించితిని.
నిన్న నేను పనిలోనికి రానందులకు మీ మేనమామగారి పనుపున నా
చెవులు నులుముటకై వచ్చితిరి.”

“నీ చెవుల కేమియు భయము లేదు. మాసమునుండి పనిలోనికి
నీవు రాకపోవుట నీ దోసము కాదని యెఱుంగుదుము.”

“మాసమునుండియా! అవును పెద్దగాలి వాన వచ్చిన నాటనుండి
పడియుంటిని. క్రొత్తయేటియుత్సవములు ముగిసిపోయెను కాంబోలు!”

"పోయినపోవుఁగాక! నీకు రావలయు బహుమానము నీకుముట్టును. వంటయు పనిపాటలు చేయుకొనవలెనే నువ్వాఁపలికేఁ గొనిపోవుటకై వచ్చితిని."

"నాపై నూకెంతేని దయలేదు. మీ విషయము నెన్నిసారులో మా అవ్వకు చెప్పితిని. నాకు వింతాయి యిష్టము, దానిని కొనిపెట్టుఁడు. అయ్యయ్యో! ఒకమాటైనవలికిపోయితివి, తెలుపిని పనుమను. ఒకకుండ గప్పు కట్టినవాఁడు నన్ను కొట్టెనని దినంతయులుకొట్టుచున్నాఁడు. కనుపించినయెడల వాని చెవిమ్రోలను చితుకకొట్టి వేయుదును!"

క్షత్రియకోపముచే తెలుపుము, యువకుఁ డిట్లనెను. "ఏమి! పోరాడితివా! పోరాటము మాటమెత్తితివా, నీ దెబ్బలు రెండును నలిమివేయుదును. చచ్చిబ్రతికి మరల దుండగమునకుఁ దలపడితివా! పోరాటమందేకాఁబోలు నీచేయువిఱిగెను!"

"అయ్యో! ఏమిజరిగెనో నాకించుకంతైన జ్ఞాపకములేదు."

పితామహి — బిడ్డ అజ్ఞానుఁడై పడియుండెను. ఎందో పడియుండునని వైద్యుఁడు చెప్పెను. కాని ఇన్నాళ్ళు వానినోటినుండి మాటయే రాలేదు.

"శాంతముతో నెపుగాలిలో తిరిగిన, ఆరోగ్యముకలుగును. మీ రనుమతి యొసఁగినయెడల, ఒకనాఁడు బాలు నవ్వాలకి తీసికొనిపోదును."

"ఇంకొక పెండలకిడ మరలిరండు."

"చీఁకటిపడకుండఁగనే వత్తుము."

పితామహి ఇంకేమియుపలుకలేదు. అవ్వలికివచ్చి ఉల్లాసముట్టిపడ బాలుఁడిట్లనెను. "అబ్బా! ఇన్నాళ్ళనుండి కాళ్ళు గూడెక్కియున్నవి. ఒక్కొకప్పుడు తోడి బాలురతో నాడవలెనని ఉండెడిది. కాని వీలు చిక్కినది కాదు. నాయీ యాటపాటలను మా అవ్వ యొప్పుకొనదు. చెప్పకుమనుఁడీ! — విగనరీగారుకూడ —"

"ఆతఁడేమియు ననువాఁడు కాఁడు. — శాంతుఁడు."

"కా. ఆతఁడు నవ్వుచుండ నే నెన్నఁడుఁ జూచియుండలేదు. మీరొకఁడ

గాని, రాజర్షిగారి కుమారి ఉన్నదేమో నా కానందమైన వెంటనే తోచలేదు."

"నీవు చాలా నవలలు చదువుచుండి రాజర్షుని చూచుచుండుట లేదు కదా!"

"చూడకేమి? చూచుచున్నానే, అమ్మా! నీకెప్పుడీ సంశయము వచ్చెను?"

బాలకుడు స్మరణశక్తిని కల్పించుకొనుటకై ప్రయత్నించుచుండెనని యోజించి తదేకదృష్టితో యువరాజాతని జూడదొడగెను.

"అవును, జ్ఞాపకమున్నది. అదే ఆమెకు! పాలించుటకే మహారాజ్యమునకు ఏకరాజు! క్రొత్తకోట నూతనముగ కట్టబడినదట్లు వచ్చెను."

"నవవర్షోత్సవములు ముగిసినవి! ఇంతలోనే నేను చెప్పినదానిని మఱచిపోతివా? నీకు బహుమానమిత్తునంటినిగాదా! నీ మనసింకను ఎప్పటిస్థితిలోనికి రాలేదు."

"అవును. మనసులో ఆందోళనగానున్నది. గ్రహించికూడ చెప్పలేక పోవుచుంటిని."

"ఒకమారు ప్రయత్నించి చూడుము."

"ఒక్కొకప్పుడు నాచిత్తమంతయు తత్తరపడిపోవుచుండును. ఏదో చెప్పెదననుకొన, సంతలో మఱపువచ్చి మతి చలించిపోవుచుండును! ఎన్నెన్నో తలంపులు మనసునుతట్టును! ఒక్కొకవుడు నాటకములోనికి పోయినట్లును రంగము వెనుక రంగము కన్నులపండువొనరించుచున్నట్లు, నెఱిగినవారెందరేని మూకుమ్మకలుగ నడుదెంచునట్లు నకాత్తుగ మరలనంతయు జిమ్మచీకటియైనట్లు దోచుచుండును! ఏదియో కలగనుచుంటినని అనుకొందునుగాని, మరల నేమికలయో మఱచి పోవుచుందును."

బాలకుడు తెల్విబాగుగ గోలుపోలేదనియు, నెఱిగినవారిని, ఎఱిగిన తావులను జూచినయెడల వానికి మరల స్మృతిశక్తి కలుగవచ్చుననియు యోజించి వాని గొంతదవ్వుగొనిపోయి, "కృష్ణా! ఆ నాడు నీవారి నృత్యప్రాంగణమునుండి నీ వెచటి కరిగితివి?" అని మెల్లి నడిగెను.

“ [illegible]? — నీ సంగతి తెలియక పోతేనే!”

“ [illegible] నా కొడుకని చెప్పితివి!”

“ అట్టి సంబద్ధము చెప్పఁజాలకుందును, కాని ఇంచుక యోచించి చూడ నీ వొకసారి నేనటిటికి బోయినట్లు జ్ఞప్తికి వచ్చుచున్నది!”

“ బాలుని జ్ఞప్తికిఁ దెచ్చుకొమ్ము. ఒకనాఁటి రాత్రి కొండొక యామువేళ వెంటనంటి స్వప్నప్రాంగణమునుండి పోవుచుండ, చాల దవ్వు నీవుకూడ చీకటియందు నా వెన్నంటబడి వచ్చితివి గదా! ఆ త్రోవను గుర్తింపఁగలవా?”

“ కలను—జ్ఞప్తిలో! ఇంకుండి దేమో దానిపేరు తెలియకున్నది. ఆ బల్లమీఁద దానిని చదువుఁడు!”

“ ఈ త్రోవనందే నేను బండియెక్కితిని. బండి కుదిర్చినవాఁడవు నీవే! ఆ మువ్వురు గూండాలు వెనుక మొగములవైచి పలాయితులైరి కదా!”

“ అవును వారు ముగ్గురు! ఒక్క నిముసము మీరు దారిని నిలువఁబడి యున్న యెడల ఆ గూండాలు మిమ్ము తప్పక పట్టియుందురు!”

“ పట్టియుందురని ఎట్లు గ్రహించితివి?”

“ అది చెప్పఁజాలను. కాని వారి చేతులనుండి మిమ్ము తప్పింపవలె నని నేను నిశ్చయించినట్లు జ్ఞప్తికి వచ్చుచున్నది! నేనింకను పెద్దవాఁడను కాకపోయినను, మీదాపు జేరి ఆ వలుగూండాలు మిమ్ము వెంటనొరఁగొనకము న్నొకరొకనిపట్టి మట్టుపెట్టి వేయువాఁడను!”

“ నాఁగోడనున్న తోయ్యాలి, ఆ పెద్ద కన్నుల అందకత్తె సార్జెంటు దొరసాని. సుందరి ఎవరో నీకిప్పుడు జ్ఞప్తికి వచ్చెనా?”

“ లేదు—అయ్యో! ఎంత కఠిన నామము!!”

“ చాలమాఱు లీదారినుండి నీవు కచేరికి వచ్చుచుందువు కాదా?”

“ ఇది దగ్గఱత్రోవ. కాని, నే నీతెరువునఁ జనక పెక్కుసారులు

నాలుగు దారులుతిరిగి తోడిబాలురతో నాడుచును పాడుచును గడపి చేరువాడను!"

"అట్లైన నా దారులలో నెందో నీవు పడిపోయియుండువు."

"అవును, అట్లేకావచ్చును!"

"అట్లైన నిన్నాదరింపఁగఁ గొనిపోదును. తావు చూడగనే గుర్తింపఁ జాలుదువా?"

"ఏమీ చెప్పఁజాలను. గ్రామముకోడ్డుగా పడియుంటినట. అదటికి పోయినట్లు నాకు జ్ఞాపకములేదు. ఎవరో నన్నందు పడవైచియుందురు."

ఇట్లు ప్రసంగించుచుండ, వారిద్వురు సార్జెంటు దొరసానను సుందరి మేడముంగల కరుదెంచిరి. ఇంతుక తడసి, మేడను దేఱిచూచి మెక్కి యిట్లనెను. "చూడుము. ఎంత యందమైన సౌధమో! తలుపులుమూసి యున్నవి. అద్దె మేడైయుండును! ఈవైపునుండి పరికించి, ఇదెవరిదో గుఱుతుపట్టగలవా?"

బాలకుఁడు మాటలాడలేదు. తదేకదృష్టితో నతఁడు భవనమును చూడఁదొడఁగెను. చూచిచూచి, విచ్ఛిన్న చింతాసూత్రముల నొండొంటి కలుప యత్నించులాగున నతఁడు ఫాలతలమును దుడిచికొని యిట్లనెను "ఇది అద్దెమేడ ఎట్లగును? తలుపులుమూసియున్నను, లోపల లోకులు లేకపోలేదు!"

"ఎవరున్నారు?"

"నల్యానుదొరసాని — ఎట్టి గుఱ్ఱమెక్కునాఁడది!"

"గుఱ్ఱమే రమణిది?"

ముహూర్తకాలమేదియో యోచించి, పిదప తలవంచి బాలుఁడు "ఇఁక నేమియుఁ జెప్పలేకపోవుచుంటి!" యనెను.

యువకుని హతాశహృదయమున మరల నాస యుదయించెను.

"నీవు నల్యాన్‌దొరసాని నెఱిఁగియుందువా? ఆమెను చూడ నీ

కెన్నఁడైనఁ బోయియుంటివా?"

"ఆపెతో నాకంతగా పరిచయములేదు. కాని, రెండు మూఁడు సార్లామెను చూచియుంటిని. ఎట్టి సొంపైన మొగ మామెది!"

"ఆమెను జూడ నెందులకుఁ బోయియుంటివి?"

క్షణకాలము చింతించి, బాలుఁడు "ఇఁక నన్నేమడిగినను బ్రయోజనము లేదు. అంతయు మఱచితిని."

కుఱ్ఱ వీఁక ప్రశ్నించుట వృథ యని యువకు డూహించెను. మేఘమండలమున విద్యుల్లత మెఱపువలె మెఱసి యదృశ్యమగులీల, నొక్కొక్కమాఱు వాని స్మరణశక్తి యుదయించుచు మఱలనంతలో నంతర్హితమగుచుండెను! పరిచిత ప్రదేశములకుఁ డింభకుని గొని చనుచు యువకుఁడు "ఇయ్యాల్లా దేవిని నీవెఱుఁగుదువా?" అని వానిఁ బ్రశ్నించెను.

"ఎఱిఁగియేయుందును — ఆమె మా పితామహికిఁ బరమ హితైషిణి కాదా?"

"నీవామెయింటి యెడ కరిగియుందువు కాదా?"

"ఎన్నియోసారు లరిగియుంటిని. ఆమె మేడ యెంతో అందమైనది. అందెన్నియో ముద్దులు మూటఁగట్టు ప్రతిమలున్నవి. అన్ని బొమ్మలు మంత్రిగాని యింటియందైన నుండవు. ఇఁక నామె పరిచారకులు, ఆహా! ఏమి వారి వేషభాషలు! చూడవారు రాజసచివులని భ్రమపుట్టక మానదు. ఎంతయైశ్వర్యమున్నను, ఆ దేవియం దణుమాత్రమైన గరువము కానుపించదు."

బాలుని పలుకులు విని యువకుఁడించుకసాగి, మఱల నెప్పటియట్లు ప్రశ్నింపదొరఁకొనెను. "సరే, దేవిని నీవు కలిసికొనునపుడెల్ల, మీ యిరువురకు నేమి మాటలు జరుగుచుండును?"

"ఒక్కమాటేమి! పితామహి యెట్లున్నది? నాకుంబని యెట్లు తోఁచుచున్నది, రాబర్టు ఎలిను యెట్లున్నది, ఏమిచేయుచున్నది. ఆమె

యాడుచుండును. గడచిన రాత్రి నే నాతనిని జూడఁబోయినప్పుడామె పాపము సంచలము పట్టెను! రాబర్టునకేమి యని అపుడామె నన్నడిగెను."

"ఏమి! — రాబర్టు విషయమునడిగెనా?"

"అవును. అతని సంగతి నాకేమియు తెలియలేదనియు, వానిఁ జూచి మూఁడు నాలుగు దినములైనదనియు నేనుత్తర మొసఁగితిని."

"రాబర్టును నీవు చూడఁగోరుదువా?"

"నిక్కముగ."

"అట్లైన కోటకుఁ బోవుదము రమ్ము. విగసరీ మనకొకవేళ ఆతని సంగతి చెప్పవచ్చును."

ఇప్పుడు కొంతదూరము నావెంటవచ్చి. ... కత్తిని మొగము తేలిచూడసాగెను. అది సంపూర్ణము ... . అడఁగియున్న స్మృతికి ... జాగరితమై ... చున్నట్లాతనికిఁ దోఁచెను. కోటప్రదేశమును చేరినంతనే ... నిట్లనెను. "చూడుఁడడిగో! నావలెనుండు ఒకఁడొక బాలుఁడు ... కట్టుకొని తిరుగుచున్నాఁడు. అచ్చముగ వాఁడు నావలె లేఁడా?"

మెక్ని జవాబీయక, వానిచేయి పట్టుకొని, కోటప్రాంగణమునఁ బ్రవేశించెను. జర్జిటుసుగాంధి విగసరీ అబ్బురమున "కుత్తా! ఇట్లు వచ్చితివేమి? పూర్ణస్వస్థుఁడవైతివా? — అదిగో! ఇంకను చేతికి కట్టున్నదే!" అనెను.

"ఇంకను చేతినొప్పి పోలేదు. దానికేమి లెండు. నాపని ఏమైనదున్నదా?"

"నీ స్థానమున జమాని యొక కుత్తనుంచెను. ఎఱుఁగవా!"

"ఓ! తలవాకిటను మేము చూచినవతఁడే కాఁబోలు. చూడఁగ నేనాకంతయు బోధపడియెను. అతఁడు నన్ను చేర్చినంత ప్రేమ యంతయు నెగ్గిపోవుచున్నది కాఁబోలును!" మా జర్జిటు చూపు కలేరిగ దండించలి ఇనుపపెట్టెపైబడెను

యుండెను. "అజేమి! ఇప్పుడందఱిశబ్దము వేఱుగఁ గానుపించు చున్నదే! ఈవఱకో కుమారి నానాక్షరములుండెడివి. ఇప్పుడు.—"

"నీ కెట్లు తెలిసెను?"

"నేను చదివికొనినగాన తెలిసినది."

"ఎవ్వడు చదివితివి?"

"అది నేఁ జెప్పజాలను. ఇనుపపెట్టెక తలుపుపై మఱొకపేరు అక్షరములుండెడివి!"

మేక్సిము విగనరీలు అర్థపూర్ణదృక్కుల నొకరిపై నొకరు పఱపుకొనిరి.

జక్లైలు — మందసపు మర మునుపటివలెనే యున్నదా?

విగనరీ — మందసపు మరా! ఏమనుచుంటివి?

"ఎఱుఁగరా! — దొంగనుపట్టు మర అదిగో! ఆ యంత్రము మునుపట్లులేయున్నది!"

బాలుని నుడువులు వినినంతనే విగనరీకైవడి మేక్సిముకూడ విచలితచిత్తుఁడై మెల్లన నతనిని సమీపమందలి చిన్నగదిలోనికిఁ దోడుకొనిపోయెను. ఆగారమునఁ బ్రవేశించి బాలకుఁడు "గదియంతయు నిపుడు కడుశుభ్రముగనున్నది! ఈవఱలో నిందెవరును చొచ్చుటకు వీలులేనట్లు మిక్కిలిదట్టముగఁ గాకితపు దుక్కలచే నిండియుండెడిది!" అనెను.

మేక్సిము — కాని, కుఱ్ఱఁవాఁడవగు నీ వందుఁ జొరఁజాలియుందువు కాదా?

"సరిగఁ జెప్పఁజాలను. నాస్మరణశక్తి మరలఁ బోవుచున్నది."

మేక్సిము విగనరీఁ జేసన్నఁగావించి, ఆగారమున కావలిదిక్కుగ నాతనిఁ గొనిపోయెను. కవాటసన్నికటమునఁగల కొండొకకుర్చీపై జక్లైలు కూర్చునియుండెను!

విగనరీ మేక్సిములు మెల్లనిస్వరమున నిట్లు ప్రసంగించుకొనిరి.

మేక్సిము — ఈకథయంతయు నీకెట్లుతోఁచుచున్నది. దొంగ పని

యోచన జ్ఞాపకమునకు వచ్చినట్లు స్పష్టపడుచున్నది. ఇనుపపెట్టె మర నెట్లు తెరువవలెనో, ఎట్టులు దానిని మూయవలెనో, ఈ గదియందలి కాగితపుకట్టలుండుటను నాఁగి వాఁడు బాగుగ గనిపెట్టియుండును! సంకేతపదముకూడ వాఁడెఱిఁగియున్నట్లు ఇపుడు స్పష్టపడినదికదా!

“నిజమనని నిక్కము. దుండగుఁడగు నాకట్టాఁడే గట్టింతయు బయటపెట్టి దొంగలకుఁ జేయూఁత యొసఁగెను!”

“కాని రాబర్టు నిర్దోషియని వాని మాటలవలన బోధపడలేదు.”

“బాలకుని సాయమున నతఁడీపని చేసెనని నీ వనుమానించుచుంటివి. అట్లు జరిగియుండదు. కాని రాబర్టుమీఁద బాలునకు భక్తిమెండు.”

“రాబర్టిపుడెచ్చుండెనో జక్రైకెఱుఁగునా?”

“ఎఱిఁగియే యుండు ననుకొనెదను. కాని, తన యుంగలవిషయముల ల్లాసంగతైఁనూపి వాఁడు మఱచెను.”

“అట్లైన జక్రైటుస్వగతోక్తి నిక్కముగఁ గొలుపోయెనని నమ్ముచుంటివా? — అది వట్టినటనమాత్రము కాదా?”

“నటనమైనయెడల, వట్టి మొఱకువలె రహస్యముల వాఁడు వెలిబుచ్చువాఁడు కాఁడు. ఇంతవఱకు యోచింప, దోషియని వానిని పట్టి యిచ్చుట తగదనియని తోఁచుచున్నది. సరళభావమునఁ దా గాంచిన దాతఁడు చెప్పివైచెనుగదా! నిబిడ్డచిత్తుఁడై, అతఁ డెట్లు కాకితపు టోపీ చేయుచుండెనో! నటించువాని మొగ మట్లుండునా? — అరే తుడ్డా! ఏమి యాలోచించుచున్నావు?”

“ఏమియులేదు. విగనరీగారు పనిలోనికి రమ్మందురేమో అని చూచుచున్నాను!”

“నేఁడు నీ కాతఁ డేపని నీయఁడు, తెలిసినదా?”

“అట్లైన నొకేచోటునఁ గూరుచునియుంట కష్టము. నాలుఁగు తావులఁ దిరిగి కొంతయుబును పోవుదు. ఒకొక్కమాఱు విశ్రామ

మందిరమునకు [illegible] జేరిన సాహస్య [illegible] జూచుచుం

గూ[illegible]చు[illegible]ను. [illegible] తో[illegible]ను.

"నీవు [illegible]రి నూరక వెక్కిరించుచు[illegible]దువు[illegible]దా?"

"లేదు. [illegible] మొలికము [illegible] యొద్ద నాపై నూరక నిష్ఠు

రముగ మాట్లాడు నేమా చెప్పియుంటి[illegible]!"

"అది నీ వెట్లు గ్రహించితివి?"

"[illegible] సహింపలేడు. తలంచుకొంటినేని వాని

నింకుండి [illegible]జిమ్మి చెరిగా[illegible]డను."

"నిజమా?"

"అవును నేనే! [illegible] వానిసంగతి చెప్పి

[illegible] వాని రోగము [illegible] నియమాను

సారముగ వానిని [illegible]. సంధ్యానంతరమున

[illegible] తలుపుతాళము [illegible]ముగ లోపలికి ప్రవే

శింపఁగలను!"

"అట్లని నీవెట్లెఱుంగుదువు?"

"నేనే ఒకనాఁటిసాయంకాలమున బేంకులో ప్రవేశించితిని."

"నట్టి వెఱ్ఱివానివలె నున్నావు! ఆఱుగంటలు కాఁగనే ఇంటికి

మొగమువెట్టి నీవు పరుగిడుచుండవుకదా!"

"నిజము వచించితిరి. నాతో నాటలాడుటకు త్రోవలో కొందఱు

బాలురు వేచియుందురు. అందుచే వేగముగఁ బోవుచుందును. కాని,

నేనొకనాఁడు కచేరిగదియందు ప్రవేశించినట్లు నాకు బాగుగ జ్ఞాపక

మున్నది! అప్పుడు [illegible]ముందుగాని లోపలఁగాని ఎవరుఁగాఁపు లేరు.

నాకెంతో భయము వేసినది!"

"భయమెందులకు?"

"భయమెందులకో ఎంతని చెప్పుదును! రాత్రి! కచేరీగది యంతయు

దట్టమైన తమసమునే నలుముకొనుచున్నది! నాలుగైదు గోడలవక్క-నున్న గేహాంతరమునుండి [illegible] గానుపించదనంతటను! ఆ ఘోరాంధకారమున పెద్ద [illegible] కాండ కాలదైత్యాకృవలె కాన్పించెను! గోడల నా[illegible] ఎలుకలు చరలాడజొచ్చెను! ఆ భయంకర [illegible] టికి అమ్మయ్యో! ఒంటిలోని రక్తమంతయు నీరైపోయినది!"

"నీకు నిద్రపట్టలేదని నేచేసిన [illegible] బాలుడా?"

"అవును; మేల్కొనుచున్నాను."

"తలుపుతీయుచుండగ నీవు బొబ్బలుపెట్టలేదా?"

"నాకుజ్ఞాపకములేదు"

"ఎవరిని గదిలో చూడలేదా?"

"లేదు"

"అట్లైన నీవలి కెట్లు బయలుపడివచ్చితివి?"

"నాకు జ్ఞాపకములేదు."

బాలునివాక్యములు విని, మేక్సిము ఉత్తేజితుడై [illegible] ఆపాదమస్తకము [illegible] వొడలంతయు వడకిపోదొడగెను! ఈనాటి చౌర్యమునందలి రహస్యమునంతయును దాను కనుగొనజాలుదునని అతడు యోజించెను. కాని, బాలకుని "జ్ఞాపకము లే" దను పదము అతని యుద్యమమునంతయు వ్యర్థమొనరించుచుండెను! డింభకుని నుడువులు విని విగనరీ బొమముడివైచెను! మేక్సిము కఠోరస్వరమున "నీవు కర్నలు బోరిషఫ్‌ను చూచియుంటివా" అని బాలునడిగెను.

"కర్నలు బోరిషఫ్‌నా! — అథమపక్షము నాతని ముమ్మాటికిం దక్కువమాఱులు చూచియుండలేదు! యజమాని కడనుండి అతడు నగలపెట్టెను దీసికొనిపోవుటకై వచ్చినప్పుడు నేను దాపుననే యుంటిని. రష్యావాసస్థుడగు వానిపైనాకెంతేని రోతి! రష్యావారన మాపితా

మహిళకుకూడ మిక్కిలి అయిష్టము!”

“నాయనా! నాకు మీతోచేసిన పగ్గేమి!”

“ఓ! అసంగతుడైనాడు, ఆలస్యమై. కాని, వానివస్త్రములను తొలగించి పోతిని. అప్పుడువారి శరీరములు కనినంతనే నాకొడలు కంపించి పోవును. ఏనాడు తెలుపు మొదలగునట్టి వానివస్త్రము! ఆతడు వచ్చి, తలుపుదగ్గర కిటికీయండి వానిని శిక్షించుచుండెను! నాకేష్టము వారిని ఎదిరించి హింసించుచున్నాను. ఒకటి రెండుసారులు వినగరీనాయకూడ నుండియుండిరి!”

వినగరీ — అప్పుడు కన్నులు నిస్సందపడికిలి మూసికొని, నీకుత్తుక నుత్తరించిన బాగుగనుండెడిది! కోర్టులో సైకము జమసేయుటకై వచ్చు పెద్దమనుష్యులను శిక్షించుటకును, తలుపు వెనుక దాగి వారి మాటలు వినుకొనుటకును, నెలజీతమిచ్చి వర్జన్సు నిస్సపోషించుటలేదు!

వినగరీ కిన్నటికు గాలముదగిలినయెడల, దనయత్నమంతయు నిరర్థక మగునని యోచించి మేక్రిమిల్లనెను. “ఇంచుకసేపు వేడుకను గాలము గడపిన, దోసమేమి! — కుర్రా! నీవలెవాడు కన్నులనంత యొడలు మండదు. అయితే ఆదొరకు నగలపెట్టె దొరికినదా!”

“లేదు! అగ్నినుపపెట్టెలో నుండలేదు!” అని జర్జెయు అనంకోచముగ పల్కెను.

“అట్లైన, తప్పకదానినెవరో కొనిపోయిరి!”

“తప్పక నట్లే!”

“ఎవరు కొనిపోయిరి!”

“ఒకింతుక తాళుడు. జ్ఞాపకము తెచ్చుకొందును. ప్రాయశః కాదు! కాదు! మరల నాందోళన నుంకురించెను. పేరు జ్ఞప్తికివచ్చెను, కాని, మఱచిపోతిని.”

మేక్రిము — ఆమెపేరు పల్యాన్ నొగసాయా యేమి!

ఆనందమున కరతాళము వైచి జర్జెటు "అవును! అవును! ఆమెయే! ఆమెయే! మఱి యాముదుసలి చెనటి! బోరిసవ్‌ను చూచినట్లు లాతనిఁ జూడఁగనే నాయొడలు మండును!"

"ఏమహిళ సైంధవము నామె స్వారిచేయుచుండునో ఆమెకూడ నావెంట నుండెను కాఁబోలు!"

ఇంచుక యోచించి, "నేనారమణిని చూడలేదు — సన్యాస్ మాత్ర మొంటరిగ వచ్చెను!" అని బాలుఁడనెను.

"మంచిది. ఆమెమాట చెప్పుము. ఆమె నిక్కముగ బోరిసవ్ దొర శత్రువై యుండును. కాకున్న వానిపెట్టె నేల దొంగిలించును?"

"బోరిసవ్ దుష్టుఁడు!"

"అతఁడు సన్యాస్‌దొరసాని కనిష్ట మెట్లాపాదించెను?"

హతాశభావమున లలాటమునఁ జేయి వైచికొని జర్జెటు "నేఁ జెప్పలేను. అంతయును మఱచిపోతి!" యనెను.

మేక్రి మంతరంగమున మిగుల నుత్తేజితుఁడాయెను. బాలకుని సరళత సంబంధమున నాతనికి సందియము కలిగెను! నెయ్యుని ముఖలక్షణముల నుపలక్షించి విగనరీ ఆతని మఱుగునకుఁ గొంపోయి ఇట్లనెను. "అనుసంధాన మొనరించి నీవు చేయునదేమి? దుండగుఁడగు నీ బుడుతఁడు చోరుల నెఱిఁగినట్లు స్పష్టమే కాదయ్యా, వారి దుష్కృత్యమునకు వీఁడు సాయము సలిపినట్లురూఢియగుచున్నను, నీపాడు తంతునందు మనకు వచ్చిపోయెడి దేమి? నగలపెట్టె యాశను బోరిసవుదొర పూర్ణముగ వదలుకొనెను. ఇఁక దానివిషయమై మనముతల ద్రిండులు పడు టెందులకు? జరుగఁదలచిన దేమో జరిగిపోయెను! ఇఁక వృథాప్రయాసపడక నిశ్చింతుఁడవై యుండుము!"

మంచిది మేమరుగుచుంటిమి — "రారా! కుఱ్ఱా!" అని మేక్రిము జర్జెటును దోకొని అందుండి లేచెను. విగనరీ నడుమ లాతని వీన్న

లకు రుచింపకేదని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. అన్ని విషయములు బాగుగ [illegible] చెప్పజాలక [illegible]. సర్వే[illegible] యేచ్ఛ [illegible] బలము [illegible]దొడఁగెను! ఇంతటి [illegible] సంధానమున [illegible] రాబట్టుకొనుట [illegible]!

వీథిగుమ్మమునకుఁ [illegible] ఉపాధ్యాయుని సహాయమై కుమారి వారికిఁ [illegible]. [illegible] జూచినంతనే [illegible] ముఖము ప్రఫుల్లమైపోయె. [illegible] మునుపటట్లే నుండకపై [illegible], ఇంతకు [illegible]!

కుమారి — [illegible]! ఇప్పుడు [illegible]ముగ [illegible]విగదా?

బాలుఁ [illegible] నేరుపు పెట్టు నను భయమున [illegible] "అతఁడు కుశలముగనే యున్నాఁడు. స్వ[illegible]ముగనే నాతని నిలయమున కరిగి, పితామహి యనుమతిని విహారార్థమై నాని [illegible] కొనివచ్చితి" ననెను.

"మంచిపని చేసితివి [illegible] కొయిన [illegible], నేను కూడ పోయి ఒకసారి బాలుని జూచి వచ్చెదు[illegible]!"

"మీ [illegible] డెపటి [illegible]?"

"అది రహస్యవిషయము. కాని నీకడ దాపరికమేల? నా ప్రతియొకటి చిత్రింపఁజేయుచుంటిని. ప్రతి [illegible] జనకునకిఁ [illegible], అతని నబ్బురమున ముంచివైతును! చిత్రకారుని బస కరుగుచుంటిని. జడ్జీగారి యింటియొద్ద నప్పగించుటకై నీ [illegible] నాతో రమ్ము. మన యిర్వురి [illegible] యొక్కటే!"

"ఉపాధ్యాయుని అభ్యంతరము లేనిచో, నేను మీతో నచ్చెవత్తును."

ఉపాధ్యాయుని — [illegible] వ్యంగమును ప్రయోగింతురు. పరిహాసమున [illegible] జరూ[illegible] [illegible]

చూతుఁగాక! నా విభ్రమాపనోదనము. మీకు మన మనుసరించి రావలయును! మీరక వచ్చులుదురు. మన పలికినంతఁ బ్రసంగింప సన్నాహసయైన రమణి — మయూల్లా చేసిన గుఱించి కూడ మాకు మీరెఱిఁగినది చెప్పి తీరవలెను!

"ఏమి! మయూల్లా నిజమా!"

ఉపాధ్యాయుని — ఔను! గుఱించి యుండదే ఆమె మిమాతుల నిలుచుండిన కరుణాకరుని. కుమారి ప్రసంగింప నాపె ఎంతో యాతురపడెను. అశ్వముపై విచ్చేయిన స్వారీచేయుచు వచ్చు వచ్చి నట్లు తిరుగుచు నొక పడతిని తన కిచ్చుటయు దాని సంగిణి కాదని, వృద్ధుఁడు వారి సమాగమమును కిష్టపడలేదు. కాని, కుమారిని జూచి మరల నరుదెంచునని చెప్పి యానిని వెడలిపోయెను. బాలపై నాపెకింత యనురాగ మేల యుదయించెనో గ్రహింపఁజాలకున్నాము! మీకును ఆ లలనకును పరిచయమున్నదంట దాని కారణమేమో మీకుఁ దెలిసియుండును.

"మామకడ నేను నాపేరెత్తి యుండెను కాఁబోలు!"

"ఆమె మిమ్ము గుఱించి చాలసేపు ప్రసంగించెను. జర్జైటువంక నామె యరుదెంచి, మూఁడునాలుఁగు నిముషము లనంతరము కుమారిని దర్శించు నౌత్సుక్యమును ప్రకటించ మొనరించెను. వారిద్వారి సమావేశము మాకుఁగూడ సమ్మతమైనదని యామె వ్యాక్రుచ్చెను. ఆ రమణి కించుక ఉన్మాద మున్నదని మా మాతుల యోచించెను."

మేక్సిము మయూల్లా దేవి స్వభావము నెఱుఁగును. కాని, చికిత్సకుని కఠోరనిషేధము నుపేక్షింపక, అతఁడు కన్నులనుండి ధాటి చెనఁ గనే రోగశయ్యను త్యజించి, విచ్చలవిడిగ నామె యనుగున. అతఁడు స్వప్న మందైనఁ దలఁచియుండలేదు. ప్రేమలనున్న యువతుల నుద్దేశించి, అతఁ డిట్లనెను. "ఆమెను గుఱించి నేఁ జెప్పున దంతగాలేదు.

రాబర్టు యభిధేయమునంటిన కలంకమును భంజన మొనరింప నామె యుత్సుకయై యున్నది. అతఁడు నిర్దోషి యని యామె నిరూపింప యత్నించుచుండెను.''

కుసుమకోమలములై, పాండురవర్ణములై యున్న కుమారి గండ భాగములు యువకుని పల్కులు వినినంతనే కౌతూహల విరాజితము లాయెను! కాని తను ఏమియుఁ బలుకలేదు. నేఁడు మేక్సిము రాబర్టు పక్షావలంబియై ప్రసంగించుటఁ గాంచి, ఉపాధ్యాయిని విస్మయపడెను.

ఉపాధ్యాయిని భావముగ్రహించి యువకుఁడిట్లనెను. "నేను రాబర్టు పక్షమును సమర్థించుటలేదు; ఇట్టులా దేవియే అట్లొనరింప శంకణము కిట్టుకొనెను. సత్యాసత్యముల నిర్ణయ మొనరింప మాత్రము నే యత్నించుచుంటిని! జర్రెటుకడ నామె అన్నివిషయములు వినియుం డెను. చౌర్యసంఘటనమునందు దీబాలునకు సంబంధమున్నట్లు నాకు స్పష్టముగ బోధపడియెను. దురదృష్టవశాత్తు పడిన కతన నాతనికి స్మృతిభ్రంశము ఘటింపకున్న యెడల, నిజమైనచోరుని పేరింతకు మున్నే ఎఱుఁగఁజాలువాఁడను. రాబర్టు నిరపరాధ యని దేవిదృఢ విశ్వాసము. ఖైదియై యాతఁడు పేరిసు నగరమందే యుండెను. లాతివారల చేతులఁబడి ఈ మాసము దినము లాతఁ డొరుల కన్నులఁ బడజాలకుండెను!''

ఉపాధ్యాయిని — ఈయుదంతమును నేను నమ్మఁజాలను.

"జర్రెటునకు స్మృతిశక్తి కలుగుచో, నిందలి రహస్యము లన్నియుఁ బ్రకాశమగునని నాస్థిరవిశ్వాసము. అవి ప్రకాశములగుటకై నేను శక్తి వంచనలేక ప్రయత్నింతును.

"మీరు వృథాశ్రమపడుచుంటిరి. మీపూనిక మీమాటలకు నమ్మ తమై యుండదనుకొనెదను.''

"చూతముగాక'' అని యువకుఁ డందుండి బాలకునితో సభ్యాలికి

నిష్క్రమించెను.

మేస్త్రి — కుఱ్ఱా! ఈ విహారణము నీ కానంద దాయకమై యున్నదిగదా?

"పరమానందముగ నున్నది. మాయిల్లు పవలుకూడ చీఁకటి మయమై యుండును. మధ్యాహ్నము మూడుగంటలప్పుడే మా అవ్వ దీపము వెలిగించును!"

"రేపు నేను మరల మీయింటికి వత్తును. నీవు చెపు దేవినిఁ జూడఁ బోయెద ననుకొనెదను."

"ఏ దేవి?"

"ఆసుందరభవనమున నుండు నికుల్టా దేవి!"

"ఓ! ఆమెయా! నాదెజా!"

"ఏమి! నాదెజా, — అది దేవి ప్రకృత నామధేయమా?"

"మాఅవ్వ ఈ పేరున నామెనుపిలచును. మీరామెనడిగచూడుఁడు."

పిరియాకు, ఇయుల్లాల కట్టి ఘులిష్టత యుండు టెఱిఁగి మేక్రిము విస్మితుఁడాయెను. అతఁడు దేవి 'పిలుపుపేరు' నెఱుఁగఁడు. వారిద్వరు కొంతదవ్వరుగఁగనే అటూత్తుగ జర్జెటిల్లనెను. "ఇదే! ఈపథమందే నేనెన్నియో ఆటలాడితిని. చూడుడదే! ఆపెద్ద మేడ ప్రక్కనుండియే ఒకపథము పోవుచుండుటలేదా? కేవలము గోలీల నాఁడుటకే ఆతెరువు కావింపఁబడునట్లు తోఁచును. చేయివిఱిగిపడిననాఁ డామార్గమున రెండు గంటలు వరుసగ నాడితిని."

"ప్రదేశమును నీవు బాగుగ గుర్తింపఁగలుగుచుంటివా?"

"గుర్తింపగలుగుచుంటిని! కన్నులకు కట్టినట్లు లానాఁటి సంగతులన్నియు గోచరించుచున్నవి! ఆలస్యమైనందున ఆనాఁడు నేను కచేరి కరుగలేదు. నాకు సుస్తీచేసినదని యజమాని యనుకొనునని తలంచితిని."

"నీవు దినమంతయు నొంటరివై యుంటివనుకొనెదను."

"ఒంటరిగ లేను. తోడిబాలురఁ గొంచు జూచుటకై పోతిని. కోట నుండి తోడనే మరలి వచ్చిన జ్ఞాపకము మున్నది. కాని, ఏల వచ్చితినో జ్ఞప్తికి వచ్చుటలేదు."

"జ్ఞప్తికిఁ దెచ్చుకొనఁ బ్రయత్నింతము."

"ఇంక నొక ఘట్టము. ఈసౌధము నంతయుఁ బరిశీలింపవలెను!"

"సౌధము చుట్టును రమ్యముగ నున్నది! ఎట్టి యున్నతద్వారములు! ప్రాంగణ మంతవిశాలమైనది! భవనమునకు వెనుక నిజముగ నొక యుద్యానమున్నది!"

"ఉద్యానమా! ప్రాచీనమునగల ఉద్యానముకాదా?"

"అవును. చూచుకొనుచు వెనుకనున్న మేడవెనుకకుఁ గొనిపోదును. ఆరామమునకటమున నొక యిల్లున్నది. ఈమేడ యెవరిదో నీవెఱుఁగవా?"

"ఎఱుఁగను. కాని నేనొకమారు ఆ మేడలోనికి పోయినట్లుజ్ఞాపకము వచ్చుచున్నది!"

మేక్సిమోతని నుడువులు విని మిక్కిలివిస్మయపడి "కుఱ్ఱా! ఈమేడ లోనికేల యరిగితివి? ఏదేని యుత్తరము గొనిపోతివనుకొనెద" ననెను.

"కాదు! కాదు!! పత్రమేమియుఁ గొనిపోలేదు. పత్రమెందులకు పనికివచ్చినది?. నేనానాఁడు కచేరికైన పోవను."

యువకుఁడు బాలుని రాజపథప్రాంతమునకుఁ గొంపోయి "ఇందుండియే నీవు చనియుండుము" అనెను.

రాజపథముమూలకుఁ జేరినంతనే, బాలకునిముఖముజ్జ్వలమైపోయెను! అతనినయనద్వయము తేజఃపూరితమాయెను!

బాలకుఁడు "ఈమాట జ్ఞప్తికి వచ్చెను! ఈప్రదేశమును గుర్తించితిని! మీకంతయుఁ జూపుచుంటిని! చూడు డిదిగో! ప్రాచీరము! నేనా భిత్తికనుండియే పడిపోతిని! క్రిందఁబడఁగనే యిల్లదే! ఆరాతిబండ తలకు గాటముగఁ దగిలెను!"

"నీవు ప్రాచీరముపై కేల నెక్కితివి?"

"ప్రాచీరమున కావలనేమున్నదో చూచుటకు."

"ఏమి చూచితివి?"

"ఏమియు చూడలేదు. ఆ తోటయు చీకటిమయమైయుండెను!"

"నీవంత యెత్తు గోడమీఁది కెట్లెక్కఁగలిగితివి?"

"త్రాడు! ఒక త్రాడు! మా యింటి త్రాడు ప్రాకారమునపై కెక్కఁ బ్రాకితిని! త్రాటిమీఁదనే క్రిందికి దిగితిని!"

"నీకు త్రాడెచ్చట దొరకెను?"

"జ్ఞాపకమున్నది! దిగునప్పుడు త్రాడు తెగిపోయి యుండును!"

"ప్రాచీరముమీఁది కేల యెక్కితివి? నీ మనమున నీకు మరి యేదేని యుద్దేశ ముండియుండును"

"ఉన్నది. కాని, అదేమో నేనిప్పుడు చెప్పలేకపోవుచుంటిని!"

"నేను విసిగించుచుంటినని యనుకొనకుము! ఇంచుక యోజింపుము. నీపై హుకుము చెలాయించుటకు నేను వినననుకొనను! రాబర్టువలె నేఁగూడ నీహితైషినే!

అస్ఫుటప్రదీపము ననుసరించి నేలగూలెను. దానివిఖ్యాతమైన దైతునుఁ జూచినంతనే యల్లాఉద్దీను విస్మయమున కించుక మేరయే యుండెను; కాని, బాలుఁడు దగ్గుచు గజ్జెటు "ఓ! రాబర్టా! అవు నాతఁడే! ప్రాచీరముపై కెక్కి నేనాతని జూడ దొరకొంటి" నని పలుకఁగనే మేక్సిమునకుఁ గలిగిన విస్మయమునకు మేరలేకపోయెను!!

రాబర్టు కర్నలు బోరిషఫ్ యింటఁ బ్రవేశించుటయు అందు బందియై యుంటయుఁ బదంపడి బాలుఁడు మేక్సిమున కెఱింగించెను.

యువకుఁడు విస్మయవేశుఁడై చూచుచుండ బాలుఁడు మరల నిట్లు చెప్పఁదొడఁగెను. "రాబర్టు సౌధముకడకు నెక్కివచ్చిన బండి మరల నవ్వలికి రాఁగనే, అందు నాకతఁడు కాన్పింపలేదు. అతని

విషాదకూపమునఁ బడవేయుటకే అందలి దొర వానినందు నిలువు చేసియుండెనని గ్రహించి, వాని కృత్యమైన నుద్ధరింప నిశ్చయించి, తోడిబాలకు నొకని యింటికరిగి, వానికడనుండి త్రాడొకటి గొని వచ్చితిని. అపుడు రాత్రి పదునొకండు గంటలగును! పథమున నెట్టి యలికిడిలేదు! త్రాటిని గోడమీఁది కొఱకవైచితిని, తోడనే త్రాటి కొక్కెము భిత్తికశిఖరమునకుఁ దవులుకొనెను! త్రాడుఁబట్టుకొని పైకెగఁ బ్రాకి చూచునరికి నెదుట —".

"రాబర్టు కాన్పించెను కాఁబోలు!"

"అవును! చేతనొక క్రొవ్వువత్తి నిడికొని, అతఁ డొక పెద్దకిటికీ దాపున నిలువఁబడి యుండెను. చూచిచూడఁగనే నేనాతని గుర్తుపట్టి తిని. అతఁడుకూడ నన్ను గుఱుతించి యుండును! నన్ను లక్ష్యించి అతఁడు చేసన్న నొనరించెను!"

"తదుపరి?"

"తదుపరి నేను క్రిందఁబడిపోతిని, ఇఁక నాకేమియు జ్ఞప్తికివచ్చుట లేదు! మనసున నెవ్వో తలఁపులు తారుమారగుచుండెను! నేనిఁక మాయవ్వకడకుఁ బోదును."

మేక్సిము జగ్గైటును దోకొని వెడలిపోయెను. ఇన్నినాళ్లనుండి ఎవ్వనికోసరమై అతఁడు వెదకుచుండెనో, నేఁడాతనిజాడ తెలియవచ్చెను!

3

జగ్గైటునుకూడ దీసికొని మేక్సిము పేరిను పురరమ్యరాజపథమున విహరణ మొనరించుతఱి, కర్నలుబొరెవఫ్ నిజాగారమున కుసుమ కోమలపర్యంకమున నొఱఁగి పన్నుండి ప్రధానపరిచారకునితో ప్రసంగించుచుండెను.

"వైదీ యిప్పుడేమి చేయుచుండెను?"

"నిదురించుచుండెను."

"అది కపటనిద్ర."

"ఉదయమున నీతో నేమైన నన్నాడా?"

"కొలఁది దినములనుండి అతఁడేమియు ననుచుండుటలేదు. ఏమైన అడిగినను జవాబొసఁగఁడు."

"అతఁడారోగ్యముగ నుండెనుగదా?"

"ఆరోగ్యముగనే యుండెను. మీయింట బందియై యున్నను అతని ముఖవైఖరియందు మార్పేమియుఁ గన్పట్టుట లేదు. లోహాపు పైకవడి వాని మనస్సు కఠినమైనది. ఎట్టులైన నది లొంగునది కాదు!"

"పెంకెవానిని. నిజావస్థఁగాంచి ఊరకుండుటే మంచిదని అతఁడు యోచించెను. నిష్కంటకమైన పథమునే యాతఁడు పట్టెను."

"మీరతని సైబీరియా మరుభూమికి పంపినయెడల, వాని దుర్దశ ఒక్కమారుగ శేషించును; ఇందుండిన, వాని కష్టముంగళమేకదా!"

"తులువా! నీకించుకంతైన బుద్ధిలేదు."

"ప్రభూ! నేనొక మాటందును — దోసము సైరింపుఁడు. తోఁడు చోరాంగనలపేరు చెప్పినంతనే తన బాధ తొలఁగిపోవుచుండ, అతఁడు నోరుమూసికొని యుండనేల? పేరు తెలుపకున్న తనకు ముక్తిలేదని వాఁడెఱుఁగఁడా యేమి?"

"ఎఱుఁగును. కాని యెవరిపేరుల నాతఁడడంచియుండెనో వారసాధారణులు; విశ్వాసఘాతకునకు కఠోరశాస్తిచేయక వారు మిన్నకుండఁజాలరు. ఇట్లని యాతఁడెఱుఁగును. సైబీరియాకుఁ గొనిపోయి, వాని ముక్కు చెవులు కోసివైచినను అతఁడు తెలుపువాఁడు కాఁడు. అం దరుగుట కాతఁ డడలనేరఁడు."

"మీరు చెప్పుచున్నది చేయరని అతఁడు యోచించుచుండవచ్చును."

"సెంట్‌పీటర్సు బర్గునందు లోకులపై ననాయాసముగ జరుగు పీడ

నము పేరిను నగరమున జరుగనేరదని యిచటివారు యోచించుచుండ వచ్చును. నాదిగ్భ్రమ బోధోక్తినను తొలఁగును. నీవు జాడిసిద్ధము చేసి యుంచుము. దానిఁ జూచినచో వానినోరు విడవచ్చును."

"ఒకవేళ నతనికేమియుఁ దెలియదేమో!"

"నీమనసునకుఁగూడ నిట్టి సందియము తట్టెనా?"

"వలసినవారితో నభిప్రాయభేదము నాకు కలుగలేదు. కాని తాము యోచనయొసఁగుచో, నామనసునందలి మాట విప్పిచెప్పుదును."

"అదేమో చెప్పుము"

"రమ్యావిలాసినులతో వానికి గాఢసఖ్యమున్నయెడల, నీవటులొడ్డిన నాగుకళానిధిని నాతఁడు దొంగిలించువాఁడు కాఁడు! అతఁడు మిగుల సరళస్వభావుఁడని నాయుద్దేశము. అతఁడు వర్జస్యగారి కన్నియను ప్రేమించెను. ఆమెను పెండ్లియాడవలెనను యభిప్రాయముకూడ వానికిఁగలదు. ఈవిషయ మేలినవారు మఱచియుందురు. అన్యకాంతా సంసర్గము లేనివానికి చౌర్యమున నట్టిగాఢ ప్రేరణ మెందులకుండును?"

"కాశీపతి ఆకలిగానను చూపుఁజేసి నిజనిలయమునుండి నిర్వాసితుఁ గావించినపుడు ఎవనినువాఁడి తలఁపు దక్క ఉపపత్నియగు విలాసిని దురాలోచనకు పీనులొగ్గి ఆనాఁడే పత్రముల సహితముగ నగలపేటిక నాతఁడపహరించెను. విదేశమందు తనకు సాయము నలుపుదునని ఆయాఁడుది వాని కాశపెట్టి యుండును. అందుచే దొంగతనము కావించునపుడు త్రోవవెచ్చమునకై యేఁబదివేల నాణెముల మాత్ర మాతఁడు కైకొనెను!"

"ఉత్తరముతోఁగూడ పైకము నెవరు వానికడకు పంపియేయుండక పోయినయెడల నిట్టి యనుమానము కలుగకనే పోయెడిది."

"పత్రమందెవరి స్వాక్షరములును లేవు! అతఁడు తనకుఁ దానట్టి జాబొకటి వ్రాయఁజాలును! వానితండ్రి ఎవనికేని ఋణ మొసఁగు

టనునది వట్టి కల్పనమాత్రమే!"

"కోటీయందు తాము తమపత్రముల పెట్టుకొనుచుట నేనుపాయమునచో రష్యావిలాసిని యొక్క రుక్క యెఱుంగఁజాలుట మిగుల విస్మయకర విషయమే!"

"ప్రాయశః యీసంగతి రాబర్ట్సే ఆమెకుఁ దెలిపియుండును. ఈ విషయమున ననుసంధాన మొనరించు టించుకంతైన సంతోషజనకము కాదు! తృతీయదళీయులు దీని సంబంధమున నేవార్త దెలుపలేరు. పేరిసునగరమున పలువురు రష్యనులు రహస్యముగఁ గుట్రలు సల్పుచుండిరి. వారి గుట్టుమట్టు లెవరికిఁ దెలియవు! పసగౌరవము కూడ నాకాంతలకుఁ దక్కవగలేదు! ప్రాయశః వారిలో నెవరో నా పెట్టియ యునికి నెఱిఁగియుందురు!"

"నే నీయువకుని గుఱించిన యంశముల నంతయుఁ దెలిసికొంటిని. ఏ రష్యావాసినితోను వీనికి ముఖపరిచయమైన లేదని వింటిని. ఇయుల్లా దేవితో వీనికి పరిచయమున్నదా లేదా యనికూడ నేను వాకబుచేసితిని. ఆమె నీయువకుఁ డెన్నఁడు కలిసికొనియే యుండలేదని నా దృఢవిశ్వాసము."

"దేవికిని రష్యా విలాసినులకును నెట్టి సంపర్కము లేదు. నా మాటనుబట్టి మనదళీయులు ఆ నెలంతిపైఁ గన్నువైచి వచ్చుచుండిరి. ఇయుల్లావిషయమున నాకెట్టి సందియము లేదు. ఆమె యొక్క రాజన్యుని పుత్రిక. వివాహమైన కొలఁదిదినములకే ఆమె విధంతు వాయెను! తదుపరి ఫ్రాన్సు సీమ కరుదెంచి నిచపవస్తులఁ గలియుక విలాసామోదములం దాకాంత కాలముగడుప దొరఁకొనెను! పోనిమ్మా విషయ మటుండనిమ్ము. ఇపుడీకైదీని గుఱించి ఒక చూడాంతమును సిద్ధాంత మ్మనుసరింపవలెను. బాగుగ యోచించుచున్నాని వానికి నే నొక మాసము కాలము గడువొసఁగితిని. రేపటితో నాగడువు

గడచిపోవును. నన్ను గుఱించి అతఁడేమైన నడిగియుండెనా?''

"లేదు. కడుపునిండ తిని కంటినిండ నాతఁడు నిదురించుచుండెను. అంతియ!''

"అతనితోఁ బ్రసంగింప విరమించి అనుచిత మొనరించితిని. వర్జర్సు తనయ పరిణయము స్థిరమై పోయెను; రేపు వానిఁజూచి సంగతి తెలిపి చూతును. ఇంచుక పట్టు సడలునేమో చూతును.''

"రమ్యావిలాసనిపళీయుల యెడలను నాతఁ డేమియుఁ దెలుపడని యేలినవారు యోచించియుంటిరి. అట్టి యోచనకు మనసున జోటీయఁ దగదని నా యభిప్రాయము. అతని బంధింపకుండగనే ప్రకృతి చోరులఁ బట్టఁజూచు టుచితమాయెనిది.''

"తొందరపడినందున పొరపడియుంటిని. కాని యిపుడా భ్రమను సంశోధింపఁజనదు! రాబర్టు జాగరూకుఁడై యుండెను. ఇప్పు డాతని వదలివైచినను, దళీయసంగణుల నాతఁ డికఁ గలిసికొనఁడు.''

"నే నీ విషయమును బాగుగ యోచించి చూచితిని. రాబర్టున కెవరేని సహకారియున్నట్లు నేఁ దలఁపను. అతని వదలివైచుట సమంజసము. కోర్టుముంగల నెట్టి యభియోగముఁ దెచ్చువాఁడఁ గానని వానిచే ప్రతిన జేయించినయెడల అతఁడు మిన్నకుండును. ఒక మాటు మాటయిచ్చినయెడల అతఁడు దానిఁ దప్పి నడువఁడు.''

"రాబర్టు నీ మేడలోనికి గొనివచ్చినపుడు బాలుఁ డొకఁ డాతని జూచియుండెను. జ్ఞాపకము లేదా?''

"ఓ! మీ రా బాలకుని విషయముఁ జెప్పుచుంటిరా? అతఁడు ప్రాచీర మెక్కఁబోయి క్రిందఁబడిపోయెను! వాకఫుచేసి కనుఁగొనఁగా వానితలకు గాటమగు గాయము తగిలెనని దెలియవచ్చెను! ప్రాణములతో నాతఁడు నిలచినను, బ్రదికినన్నాళ్ళు మూగియైయుండవలెను!''

"అతని శిరము మరలఁ దిన్నఁబడదని చెప్పఁగలరా? వానిఁ

బోలు బాలకుఁ డిట్టి యాచరణమునకుఁ గడంగుట మిగుల నద్భుతముగ నుండెను; దొంగతనమున వానికి సంబంధముండియుండును!"

"అతఁడు దుఃఖభాజనుఁడగు నొక విశేంతువు మనుజుఁడు. రాబర్టుపై వానికి భక్తి విశ్వాసములు మెండు. అతఁడు కొస్పఁపకపోవు టెరిఁగి అకాత్తుగ వాని దెలిసికొని సంగతి సేమెరుఁగఁగోనుటకై ప్రాచీరము నధిరోహించెను. కాని యూవిస్మయమున నొక వసంతని ప్రచార మొనరింపకమున్నే పడినంతన వాని మస్తకము పగిలెను! ఇంతదనుక కార్యదర్శిని పిడిచిపుచ్చుటకు గాని, అతని వార్త నెఱుంగుటకు గాని యెవరును యత్నింపలేదు. దానంజేసి వానిసంగతి యెరికిని దెలియ లేదని స్పష్టపడుచున్నది."

"సరిగ వచించితివి. వీని విషయమున నీవు తెలిపిన విధమున యోచించిచూచెదను."

ఇంతలో భృత్యుఁ డొకఁ డొకచటికను దెంచి, "స్వామీ! మీకొరకై ఎవరో వచ్చిరి." అని యొకచీటి ఆతని కందించెను.

కిర్నలు మిక్కిలి విసుగుఁ జెంది "ఎవరు వచ్చిరి? నేనెవరిని జూడఁ జాలనని నీతోఁ జెప్పియుండలేదా?" అనెను.

"ఆవచ్చిన యాతఁడు మిక్కిలి పీడింపఁ దొడగెను; మిగుల తొందర పనియున్నదఁట ఆతనికి."

దొర చీటియం దాగంతుకుని పేరుఁ జదివి మిక్కిలి యుక్కిరిబిక్కిరిపడి "మంచి దాతని చావడిలోనికిఁ గొనిరా" మ్మని పిదప ప్రధానభృత్యు నుద్దేశించి యిట్లనెను. "ఆగంతుకుఁ డెవ్వరో యెఱుఁగుదువా? కాశీపతి మేనల్లుఁడు. ఈతనితో నా కించుకంతైన పరిచయము లేదు; ఇచటి కేల యాతఁ డరుదెంచెనో గ్రహింపఁగలవా?"

"అతని మామగారు పంపియుండును."

"కావచ్చును. కాని అతఁ డీసమయమున నరుదెంచనేల? పోయి

నాబండి సిద్ధముచేసి యుంచుమని సర్దారునకుం జెప్పెను; బందీని విడతునో విడువనో యింకను స్థిర మొనరింపఁజాలను.”

త్రోడనె కర్నలు చావడిలోని కరిగెను. గవాక్షపార్శ్వమున గంభీర ముఖుఁడై, మేక్సిము నిలువఁబడి యుండెను. ఆతని వదనమండల మువలక్షించి, ఏదేని అభము జరుగక మానదని దొర గ్రహించెను. సౌజన్యమధురస్వరమున నాతని నుద్దేశించి కర్నలిట్లనెను. “తమ రేపనిమీఁద నేఁడిచటికి దయచేసితిరి? మిమ్ముఁజూచి మిగుల నానందముఁ బడసితిని. మిమ్ముగుఱించి నేసెఱలో వినియుంటిని కాని, సమ్ముఖమున మీ పరిచయము కలుగు భాగ్య మీపరలో నాకలవడలేదు. మీమాతుల వర్జస్సుగారు కుశలముగ నుంటిరిగదా? సుశీలయగు వారి కన్నియకు మంగళమేకదా; ఆమె పరిణయదినము నిశ్చయ మైనట్లు వింటిని. నిజమేనా?”

“నేనావిషయ మెఱుఁగను. వేరుపనిమీఁద మీకడకువచ్చితిని” అని మేక్సిము పరుషస్వరమున నుత్తర మొసఁగెను.

యువకుని గంభీరాకారమునుగాంచి — ఆతని తీవ్రకంఠస్వరమును వినినంతనే దొరభావముకూడ మాఱెను. ఉద్ధతభావమున నాతఁడు “ఇచట మీపనియేమో వెంటనే తెలుపుఁ” డనెను. స్థిరదృష్టుల కర్నలుపైఁ బఱపుచు “రాబర్టున కేమి ఘటించినది నేనెఱుఁగ వచ్చితి” నని యాగంతకుఁడు పలికెను.

యువకుని తీవ్రోక్తి వినినను, దొర దృఢచిత్తుఁడై యుండెను. ఆతని లలాటమున ప్రతిభరేఖ యొకటియైన నంకితము కాలేదు. స్థిరకంఠమున నాతఁ డిట్లనెను. “మీరనుడువు అర్థమేమో నాకు బోధపడుటలేదు సున్నింపుఁడు. రాబర్టువిషయమున నన్నడుగుచుంటిరేల? మీమాతుల కచేరియందు దాతని నేనొకమాఱు చూచియుంటిని. కాని వానితో నేనెన్నఁడు ప్రసంగించియుండలేదు.”

"కాని పదపడి మీరాతని విషయమునై యాతురపడుట విలోకించితిని!"

"మీ రనున దేమో స్పష్టముగఁ దెలిపెదరా!"

"రాబర్టు యిపుడెచట నుండెనో చెప్పుఁడు"

"నేనెట్లు చెప్పఁజాలుదును? నగలపెట్టె యపహరింపఁబడిన నాఁటనుండి నేనాతనిఁ జూచియుండలేదు. అతఁడు దేశాంతరమున కరిగి యుండును"

"ఒక మాసమునకు మున్నాతని నే నీపట్టణమునఁ జూచియుంటిని."

"మాసములో ఫ్రాన్సునుండి అన్యసీమకు బోవుట సాధ్యము కాదా?"

"అతఁ డొక బండిమీఁద మీ నిలయముదిక్కుగ పోవుట నేను వీక్షించియుంటిని."

"అట్లైన మీ రేల బండిననుసరించితిరి కారు! సంగతులన్నియు బోధపడియుండునే!"

"బండిననుసరింపలేదు. కాని అది మీగృహాంగణమున ప్రవేశించుటఁ జూచితిని."

"ఏమి! మాగృహాంగణమునఁ బ్రవేశించెనా? మీరు యోచించి మఱి మాటలాడుఁడు. మీవంటివా రిట్టి యద్భుతవార్త నమ్ముటుచితము కాదు."

"అద్భుతవార్త కాదు. నా కీసంగతిఁ దెలిపినవాఁడు నిక్కమే వచించెను."

ఉబికివచ్చు నగవు నాపికొనులాగున నటించి కర్నలిట్లనెను. "పదచ్యుతుఁడై చౌర్యాపరాధియైన యనంతర మాతఁడు నన్నుఁ జూడవచ్చె నని మీరు యోజించుచుంటిరి. చోరుఁడే వచ్చి నగలపెట్టె నిచ్చివేయ నుంకించెనని మీరు తలఁచియుందురు."

"చోరుఁ డెవ్వఁడో నే నెఱుంగను. కాని రాబర్టు నిజేచ్ఛ నిచటికి రాలేదు."

"అట్లైన పట్టపవలు పేరిను వీథులఁబట్టి అతని నిచటికి గొని వచ్చితినని మీరనఁబోవుచుంటిరా? ఇట్టి సాహసము నాకాపాదించి

నా మానము మీరు పెళ్ళిల్లఁజేసితిరి! కాని, అయ్యో! అతని బట్టితెచ్చి నందున నాకు ప్రాప్తించు లాభమేమో తెలుపుదురా?"

"లాభాలాభములను నేనెఱుఁగను. అతనిని మీరిచటికిఁ బట్టి తెచ్చుట మాత్రము నెఱుఁగుదును. ఇప్పుడు కూడ నతఁడీ మేడయం దుండెను. అతఁడీ హత్యజేసి యుండునని తోఁచినను మీరే వానినెచటికైనను తొలగించియుండరా. అతనిఁబట్టి యిచటికి తేలేదని మీరు మీ వ్యాపారము మునఁ జేయుచుండి వక్కాణింపఁగలరా?"

"తేలేదని వ్యాపారమునఁ జేయుచుండి వక్కాణించుటకుండ, నేనీ విషయమున నావంతయైన నెఱుఁగనని నొక్కి చెప్పుచుంటిని."

"అబద్ధము నొక్కి చెప్పి మీ సాహసము వెల్లడించుచుంటిరి. కాని మీరాతనిఁబట్టి యిచటికిఁ గొనివచ్చుట సత్యేతరము కాదు."

కొన్ని నిముసములు కన్నులార్పకుండి పిదప అవమాన వేదనా విధుర స్వరమున గంభీర భావమున నిట్లనెను. "దుండగము మెయి నా గౌరవమునకు నిట్లు హాని యొనరింపఁ బూనికొనినందులకు నేను మీకు తగిన ప్రతీకార మొనరింపనేర్తును. కాని నా నెయ్యుఁడగు మీ మాతుల మొగముఁజూచి నేనూరకుండవలసివచ్చుచున్నది. మీతో నేనికఁ జెప్పవలసిన దేమియు లేదు. ఇఁక నీ విషయమును మీరు నన్ను పీడింపరనుకొనియెదను."

"ప్రసంగపీడనమేల? నేనన్యోపాయము నవలంబించెదను. అవసరమున్న యెడల పోలీసుల సాహాయ్యము పడయుదును!"

సగర్వమున కర్ను లిట్లనెను. "నేనిఁక నీదౌష్ట్యమును సహింపఁ జాలను. చాలసేపు మీ ప్రలాపమును వినియుంటిని; ఇఁక నేనేమియు వినఁజాలను. మీరిపుడే యింటనుండి అవ్వలికి వెడలిపొండు."

క్రోధారుణనేత్రుండై మేక్రియు "మీ సిద్ధాంతమిదియేనా?" అనెను.

"ఔను. ఇట్లని నేముందే చెప్పిన బాగుండెడిది!"

"మంచిది. నేఁగూడ మీదౌరాత్మ్యమును నీరవుఁడనై సహించు వాఁడనుకాను. ద్వంద్వయుద్ధమున దు దీని ప్రతిఫల మొసఁగుదును. రణనియమ సమయములను తెలుపుటకు రేపు నాసహకారి మిమ్ముఁ గలిసికొనును!"

"నేను సంసిద్ధుఁడనై యుంటిని!"

ఉత్తేజితుఁడై మేక్స్ మందు డి నిష్క్రమించెను.

ఇంతవనుక దొర వెలుపలికి గాత్రము గాంభీర్యముఁ జూపెను! ప్రధాన పరిచారకుఁడు గదిలోనికిఁ ప్రవేశించి ఆతని ముఖలక్షణముల నుపలక్షించి అవిలంబనమున నేదియో యుపద్రవము రానున్నదని గ్రహించెను.

కర్నలు — ఆతఁ డేలయిరు దెంచెనో యెఱుఁగుదువా? రాబర్ట్సు జాడ నతఁడు కనుగొనెను. యువకుఁ డీయింటనే యుండెనని నా ముఖము ముందు నొక్కి చెప్పెను. మాసమునకు మున్నాతఁ డీగృహమునఁ బ్రవేశించు టెవరో చూచియుండిరి.

"అతని కాబాలుఁడే యీసంగతిఁ జెప్పియుండునని తలఁచితిని. కాని అట్లని నిశ్చయముగఁ జెప్పఁజాలము. ఏలనన బాలుఁడు స్మరణశక్తిరహితుఁడై పడియుండెను!"

"సంగతి యెవరివలన వినిన నేమి? ఎట్లో అది వానికిఁ దెలియ వచ్చెను. పోలీసుల భయముఁగూడ అతఁడు నాకు జూపి పోయెను. ఫ్రాన్సు నీను దేశస్థుల కసాధ్యమైన దేదియు లేదు. ఖైదీ నిప్పుడు విడుదలఁ గావించు టసాధ్యము! వాని నిందించుటగూడ విషాదకరము! నేఁటి సాయంసమయమందే అతని నింగ్లండుతొలఁగింపవలెను. పోయి తంతిద్వారా మన యుద్యోగులకు స్టార్బుబర్గువారికి మేలుపయనము నేర్పాటుఁ గావింపుడని తెలుపుము. నే నిప్పుడే ఒకమారు ఖైదీని చూచివత్తును. పోయి వానికిఁ గబురుచేయుము."

భృత్యుఁడు వెడలిపోయెను. క్రోధక్షోభములచే నధీరుఁడై బారిషఫ్‌నోర గృహాభ్యంతరమునకుఁ బోయి జేబునందు పిస్తోలు పిశిర్యాలింపఁ దొడంగెను. బయస్తూర్త్రమున పేరిసునగరమున కరుదెంచితిని. ఈ పాపిష్టునిఁ గూల్చ చక్రతిజాలమును విస్తారముగ భేదింప సమకట్టితిని. కష్టాకీర్తి గ్రంథాలయ ముల వలలిలగ బంధింప వచ్చును. అని ఎంచుట నంతయు విపరీతముగ నుండెను. నా యత్నము విరిథ కాలములు, నెల్లయు పోలుట్ట ముట్టుఁడనని యోజించితిని. పఱుఁగు పంకిముంకు రాబర్టు ప్రాయశ్చిత్తముఁ గావించుచుండెనని తోఁచుచున్నది!"

చింతాకులచిత్తుఁడై దొర పుస్తకాగారాభిముఖముగఁ జనెను. మాసమునకు మున్ను రాబర్టు యీయాగారమందే హైకీ గావింపఁబడెను.

ఈ మాసము దినములనుండి బంధితుఁడై, మనోవ్యాధిబాధితుఁడై రాబర్టు కాలము పుచ్చుచుండెను. విగసరీ యొలిసుల ప్రణయ వృత్తాంత మాలోచించి కన్నులు తెఱచుగ వారి ఆరామ్మున నమ్మి వైచి, అతని బాలజడిఁ గాంచి ప్రమోదమానసుఁడగుచుండెను! అటుల ధైర్యోపేతుఁడగు యువకుఁడీయుత్పీడనమునంతయు సహించి సంతాపజలధి మున్గియున్నను తన వేదనమును ప్రకాశింపకుండెను! అటుల దినములు పుచ్చుచుండ నొకనాఁటి నిశీధిని ప్రాచీరమున జగ్గటాకీనికి దృగ్గోచరుఁడాయెను. నిరాశాతమసావృతమైన నాతని హృదయాకాశమున నూతనాశాలోకము సూపట్టెను! కాని ఆ యూన మాయావినియై వానినుంచి చిట్టివైచెను. దినము వెంబడి దినము వారము వెన్క వార మతీతమాయెను! ఎంత వేచినను బాలకుని సౌమ్యసుందర ప్రతిమ మరల నాతని నయనపథమునఁ బడలేదు! క్రమక్రమముగ కన్నులు రాలి పోకయుకాడ ముగిసెను! ఆశాప్రదీపము నిర్వాణమాయెను. హాతాశావ్యధితహృదయుఁడై ధ్యానమగ్నమానసుఁడై నిస్తబ్ధుఁడై

పరిణామమును ప్రతీక్షించుచు నతఁడు కాలముఁ బుచ్చఁదొడఁగెను. అతని స్థిరశక్తిని, అచంచల ధైర్యమును గాంచి పరివారకు లంత ఆశ్చర్యమగ్నమానసు లైరి!

రాబర్టిట్లు సమయప్రతీక్ష నొనరించుచుండఁ, దొర వానిఁ జూడ నాగారమునఁ బ్రవేశించి యిట్లనెను. "చాలదినములైన పిదప మిమ్ముఁ గలసికొంటిని. నేఁ జెప్పఁబోవు విషయమై యోచించి తెలుపుటకు మీకొకమాసము నిచ్చియుంటిని. ఇప్పటితో నా మితి సరిపోవును. సంగీకుల పేరులు తెలిపినంతనే మీరును విముక్తిఁ బడయుదురని నమ్ముఁడు. నా జతనముకతన మీరును మరల కౌరీపతికిఁ బ్రీతిభాజను లగుదురు."

"మీ పలుకులు ప్రలోభనీయములు! నేను నిర్దోషిని. నాకెవరును సంగీకులు కాని సహచరులు కాని లేరు. అన్యాయము వచించి నేనిందుండి దాట గమకింపను."

"కుమారి తమకు దుష్ప్రాప్యయై పోవునని మీరు యోచించుచుండవచ్చును. కాని యట్లు తలఁపకుఁడు. నేనంతయు మీకు విప్పి చెప్పుచుంటిని —"

"మీరింక కష్టపడ నక్కరలేదు. మీరేమనిన ననుఁడు. నాయొద్దనుండి ఏమాటను బడయఁజాలరు!"

"అవునుగాక, అయినను అన్ని విషయములను వినుట మంచిది. కౌరీపతి తన తనూభవను విగసరీకిచ్చు నిశ్చయించినట్లు మీరెఱుఁగుదురు. ఇన్నినాళ్ళకు వివాహదినము నిశ్చితమాయెను. విగసరీకంఠమున వరమాల్యము వేయ నెలిమి సమ్మతించెను. మీరు కార్యరంగమున లేనికతననే యింతమట్టునకు జరిగిపోయెను. నేఁ జెప్పినట్లు తాము వినుచో నీపరిణామమున కంకిలి కలుగకమానదు."

"నాపై నిట్టి యత్యాచారము చూపినందున మీకొదవు బాధ

మేమి! లేపకయే నేను విడుదలబడకపోయినను, నిశ్చితమైయున్న కల్యాణము నిలిచిపోఁజాలదు. ఆ యుద్వాహమును ప్రతిఘటింప నేనెట్టి ప్రయత్నము సలుపను!"

"ఇంకను వేళమించిపోలేదు. ఇపుడుకూడ పెండిలి యాగిపోఁజాలును. నిజేచ్ఛకు విరుద్ధముగాఁ గుమారి వివాహమునకు సమ్మతించెను. పలుదినము లాయబల నిజహృదయముతో దారుణసమరము సలుపుచు మీయాగమనమును ప్రతీక్షించి యుండెను! మీనామమునకుఁ గళంకము నాపాదించినవారినోళ్ళు త్వరలో కట్టివేయుదురని యామె యాశపడెను. కాని ఆయాశ విఫలమగుటచే, హతాశహృదయయై నియతీచరణముల నామె యాత్మసమర్పణ మొనరించుకొనెను! మీరేల సిన్నినాళ్ళు నీరవులై, నిశ్చేష్టులై యుంటిరో గ్రహింపఁజాలుట కష్టముకాదు. మీపైఁబడిన యపవాదమునుగుఱించి జర్జటను బాలకుఁడు మీకుఁ దెల్పియే యుండును."

జర్జటుపేరువిని రాబర్టించుక చకితుఁడాయెను.

దొర — ఈబాలుఁడు మీహితైషియైయుండును. మిమ్ము బండిలోఁ జూచి యతఁడరుదెంచెను. బహుకష్టమున వాని నందుండి తొలగించి వైచితిమి. నేలఁబడినందున వాని శిరమునకు బలమైన గాయముతగిలెను. పాపము బాలకుఁడు స్మృతిఁగోల్పోయెను! కావున నిఁక వానిసాయమున మీరు విడుదలబడయుదురనుమాట కల్ల!"

బాలకుని దుర్దశనుగూర్చి వినగనే యువకుని ముఖము వివర్ణమై పోయెను. దొర నుద్దేశించి యాతఁడిట్లనెను. "మీరేల యీవ్యర్థ ప్రసంగము సలిపెదరు? నాకడనుండి మీరేమియు నెఱుఁగఁజాలరు. ఇట్లని వేమాఱుచెప్పియుంటిని. ఇపుడుకూడ చెప్పుచుంటిని. మీరెట్టి ప్రలోభనమును చూపినను చూపుడు; నాభావిప్రణయ సుఖమును గుఱించి మోహమయ ప్రతిమల నెన్నేని దృష్టిసమక్షమున నంకిత

యొనరించిన నొనరింపుడు. మీ మనోరథము సఫలముకానేరదు. నిక్కముగ మీరు చెప్పవలయున దేమైన నున్నయెడల నేనేల సంకోచింతును, ప్రేమసమ్ముఖమున జీవనము తుచ్ఛమైయుండ, కుట్రయందలి సహచరులన నెంతవారు? నేను మీ పేటి నపహరించి పోరనినట్లు విలాసినుల కొసంగియే యున్న యెడల, ప్రేమార్థినియై, ఇపుడు దుఃఖితహృదయయైపోగులు నెలినుకొనదమై ఆ పేటిని మరల తెచ్చి మీకొసంగివైచువాఁడను! మీరు నాకీయదలఁచు భాగ్యమును బడయుకొఱకు ఎవరి పగగాని పాటింపక, వేయిమాఱులు మృత్యువునైన హర్షోత్ఫుల్లచిత్తుఁడనై కౌఁగలించుకొనువాడను! నే నేమియు నెఱుఁగను. నన్ను పీడించి పిప్పి చేసినను నావలన మీ రేమియుఁ దెలిసికొనఁజాలరు! నేను మిథ్య వచించుటలేదు. హృదయపూర్వకముగ నిజము చెప్పుచున్నాను. ఇపుడు మీయిష్టమెట్లో అట్లాచరింపుఁడు! నాగొంతుకోసినను, నాకంఠమునుండి యసువుల నూడబెఱికినను, నావలన నపహరణ విషయమేమియుఁ దెలిసికొనఁజాలరని మఱొకమారు నొక్కి చెప్పుచుంటిని!”

రాబర్టు నుడువులు విని దొర నిర్విణ్ణుడై పోయెను. ఇఁక నాతని నోటి నుండి యేమాటయు వెలువడలేదు. పెదవి కఱచుకొని — “ఈతని బంధించుట కానిపనియైయుండు” నని యాతఁ డనుకొనెను!

౪

మేక్సిము కర్నలును కలిసికొనిన నాఁటి ప్రభాతమున నొక తరుణి భీత హరిణమువలె చంచలచరణయై పేరిస్ రాజమార్గమునుండి చనుచుండెను. ఆమె సుందరానన మొక యవగుంఠనముచే నావృతమై యుండెను. హర్మ్యరాజి ఛాయ ననుసరించి చనుచు, చంచల విలోల దృష్టులఁ గుట్టిమంబులపై నాకుటిలాలక పఱపుచుండెను. లోకుల

కౌతూహలమ్మునఁ బాటి చేత యెత్తించుచును, నెవరైనఁ దన్నుగ మించి వత్తురేమో యను భయమున నాకంబడి బెదిరించుచున్నట్లా సారంగలోచనను విలోకింపఁగనే బోధపడుచుండెను. మార్గమధ్యమున నొక రక్షకభటునిఁ గాంచి "ఇచ్చట్లా దేవి గృహ మెచ్చట?" అని మృదుస్వరమున నా సుగాత్రి వాని నడిగెను.

"ఇదె ఆమె గృహము. కాని చూడదే ఆమెయుద్యానప్రాకారము. ఈచిన్ని గుమ్మము నతిక్రమించితిరే, తోరణద్వారము చూపట్టును. దానిగుండా లోని కరుగవచ్చును."

సీమంతిని చనెను. గమ్యస్థానము చేరుకొలఁది ఆలలన నడక అల్లన కాఁజొచ్చెను. ద్వారసమ్ముఖమున పిల్లకొండవలెనున్న స్థూలకాయుఁడగు నొక ద్వారరక్షకుఁడు నిలువఁబడి యుండెను. వానిదాపునకుఁ జన తరుణి భయమునుఁ జెంది, యటునున్న గంట మ్రోయించి, వాని నుద్దేశించి "దేవిదర్శన మపేక్షించుచుంటి" నని మెల్లగ ననెను. ద్వారరక్షకుఁడు "నేఁడామె ఎవరినిగాని జూడఁజాలదు. మీపేరేమి? ఎందులకై వచ్చితిరి? — "

"కాశీపతితనయ అరుదెంచెనని చెప్పుము. ఆమె దర్శన మీయవచ్చు" నని యించుక కంపితస్వరమున నామె జవాబొసఁగెను

"అమ్మా! క్షమింపుఁడు; నేనిపుడేపోయి కబురుఁ దెల్పెదను. ఆమెపరుండి యున్నందున నట్లుచెప్పితిని."

ఇంచుక సేపటిలో నాతరుణి దేవి శయనమందిరమునకుఁ గొంపోఁబడెను. ఇంకను మంచమువీడి నడచుటకు దేవికి శక్తి రాలేదు. తల్పమునకు నాల్గుతట్టులను విచిత్రరాగ సంశోభితములగు పట్టు తెరలు వ్రేలాడుచుండెను! వాతాయనములు నానావర్ణ రంజితకాచఫలకములతో విరాజిల్లుచుండెను! సంకేతాకుల స్వాంతయై, నిర్దేశింపఁబడిన ఒక సోఫాపైఁ గుమారి కూర్చుండ, అతికోమలమై, మధురమై

త్రిదివ సంగీతతుల్యమైన స్వరమున దేవి యిట్లనెను.

"మీరరుదెంతురని నేనెఱుంగను. అతని వివరముగా మీతో గొంత ముచ్చటించెనని యెఱుగను ముందే గ్రహించి యుందురు!"

కుమారి మొగము విడిపోయినదై నెఱ్ఱనై పోయెను. మెల్లగ నామె దేవి పాన్పు ప్రక్కకరిగి నిలుచుండెను.

దేవి — మీ రరుదెంచుటకు మిక్కిలి నానందించితిని. మీరు రాకున్నయెడల, మిమ్ముఁజూచు భాగ్యము నాకింతలో నలవడకుండెడిది! మాటలాడుటగాని, ఇటునటు జరుగుటగాని కూడదని వైద్యుఁడు చెప్పియుండెను. కాని అతని నిషేధమును చెవిఁబెట్టఁజాలనైతిని. నిన్న నించుక గుణము కాన్పించెను. కాని మీ యింటియొద్దనుండి మఱలి రాగనే జ్వరము తీవ్రమాయెను. ప్రక్కపైఁగూర్చుండి మాటలాడుఁడు."

కుమారి అట్టులే కూర్చుండి ఆవేగకంపితస్వరమున నిట్లనెను.

"ఈ యవస్థయందు దర్శన మొసఁగినందులకు మీ కనేకవందనము లర్పించుచున్నాను. మీకడ నే నేమాటయు దాఁచను. జనకుఁ డను మతిఁ గొనకయే అరుదెంచితిని!"

"అందులకు నే నాశ్చర్యపడుచుండుట లేదు. నిన్న నేను మీ భవనమునకు వచ్చినపుడు మిమ్ముఁ జూచుటకు మీ జనకుఁ డనుమతింపకుండుట జ్ఞాపకమున్నది. అన్ని యవాంతరముల నతిక్రమించి, మీ రరుదెంచినందులకు నాకు పట్టరాని ఆనందము కల్గుచున్నది."

"రాబర్టు నిరపరాధి యని ఋజువుచేయ మీరు యత్నించుచున్నట్లు మేక్రిము నాకుఁ దెలిపెను. అందుచే మీకడ కరుదెంచితిని."

"మీరాతని ప్రేమించుచుంటిరి. కాదా!"

"అవు" నని నతవదనయై కుమారి మెల్లనఁ బల్కెను.

"అట్లయ్యు మఱొకనికి మిమ్మొసఁగుటకు మాటలు జరిగెనుకదా!"

"రాబర్టు చెడుపనిచేసెనని నాకందఱు బోధించిరి. అంతియె కాక

వేగమె పెండ్లి చేసికొమ్మని జనకుఁడు పలుమాఱు నన్ను బ్రతిమాలఁ జొచ్చెను. నేనాతని మాటలు పెడచెవిఁ బెట్టఁజాలకపోవుచుంటిని. కాని నా హృదయసింహాసనమునుండి రాబర్టును దొలగింపఁజాలక పోవుచుంటిని. ఇట్లని లోకు లెఱుఁగరు."

"అతఁడు దొంగతన మొనరించెనని వారు ఋజువు చేసిరఁట కాదా? ఇది మిథ్యాకళంకముగాని వేఱుకాదు. మఱొక మాటాడుటకు మున్నె మిమ్మొక్క విషయము నడుగుచుంటిని. ఈసంగతులన్నియు మీ కెవరు తెలిపితిరి? మీ రేమేమి వింటిరి"

కుమారి తాను వినినదంతయుఁ దెలిపివైచెను.

"రాబర్టు చోరుఁడని వారలు సిద్ధాంతీకరించిరి! పత్రములతో నున్న ఒక పెట్టె నపహరించిన ఆతనికివచ్చు లాభ మేమని మీరేల నాచెనటుల నడుగకపోతిరి? మందసమునిండ మణిమాణిక్యములు ప్రోగులై పడియుండ అతఁడేల వానిం దాకలేదని వారినేల అడిగితిరి కాదు?"

"ఇనుపపెట్టెనుండి కూడ ఏఁబదివేలు హరింపఁబడె" నని ఆవేగరుద్ధస్వరమున కుమారి పల్కెను.

"అది వట్టి యబద్ధము!"

"నిక్కముగ రూపాయ లపహరింపఁబడెను. నా జనకుఁడును, దొరయు నెదుట నుండగనే విగసరీ మందసమందలి పైకము లెక్క పెట్టెను. అప్పు డొక నోటుకట్ట వానికిఁ గాన్పింపలేదు."

"అట్లైనన్నటికి జరిగియుండును. అంతకు మున్నొకమాఱు అపహరణ యత్నము జరిగియుండెననువిషయము మీ జనకుఁడు మీకుఁ దెలిపెనా?"

"లేదు. అంతకుమున్నట్టిదేదేని జరిగియే యున్న యెడల నేను తప్పక వినియుందును. విగసరీయే నాకుఁ దెలిపియుండును."

"అట్లైన బాలకుఁడు పొరపడియుండును; అతఁడే నాకీ సంగతి తెలిపియుండెను."

"జర్జిటు మేక్సీముతోఁగూడ నిన్న మా కచేరికి వచ్చియుండెను."

"బాలుఁ డెట్లుండెను?"

"ఆరోగ్యవంతుఁ డాయెననియే నా యభిప్రాయము; కాని వాని మానసికావస్థయింకను మాఱినట్టులేదు."

"అట్లైన మీమాతులనంగనున కాతనివలన నేమియుఁ దెలియరాలేదా?"

"విగనరీ సమక్షమున నపహారణమును గుఱించిన విషయముల నెన్నియో చెప్పియుండెనఁట. మఱి కుంటుబడినంతనే అతఁడు చోరుని పేరుఁగూడ జెప్పఁజాలఁడఁట!"

"అట్లే కావచ్చును. రాబర్టును గుఱించిన యుదంతము నేమయిన బాలుఁ డీవఱలోనే మేక్సీమునకుఁ దెలిపియుండునని యేనూహించితిని."

"రాబర్టు పేరిసునందే యుండెనని మీ యభిప్రాయమా?"

"ఉండెననియే నా దృఢవిశ్వాసము. మీతోఁ గలిసికొనవలసిన నాఁడే అతఁడు పగతురచేతులఁ బడియుండును!"

"మే మిరువురము కలసికొనవలసి యుండెననికూడ మీ రెఱుఁగుదురా?"

"నేనన్నియు నెఱుఁగుదును. మేక్సీము నాకన్ని విషయములు విశదముగఁ దెలిపివైచెను. ఇపుడు మంచముఁబట్టి యున్నందున నేమియు నేయఁజాలకుంటిని. ఇక సమయమాయెను. రాబర్టును వెతకి కనుగొని తీరుదును. అతనిఁ గనుఁగొనగలిగితినేని న్యాయముగ నేనాతని మీజనకునిపాలికిఁ గొంపోయి అతఁడు నిర్దోషియని వలయు ప్రమాణములను జూపుదును."

"జర్జటు దొంగతన మొనరించెనని మా మాతుల నందనుఁ డనెను."

"నే నామాట మీతోఁ జెప్పలేదు; కాని రాబర్టు నిర్దోషియని శపథపూర్వకముగ నేను జెప్పగలను!"

దేవి పలుకులవలన కలిగిన సందేహములన్నియు దూరీకృతము లాయెను. అహా! ఎట్టి నిష్కళంకుని నెట్లు నిందించితిని, ఆర రాజుని కళంకభంజనార్థ మా యువరాజుపై వారెట్టి నొప్పించిన ట్లామెయొనరించినచో ... అంతరంగమున నామె మంగళము నాకాంక్షింపఁదొడఁగెను. కాని హఠాత్తుగ నొకసందేహ మామెకుఁ దోఁచెను. దేవి కేవలము నిరపరాధికళంకమును విమోచన మొనరించుటకే యింత యాతనపడుచుండెనో, లేక ఆమె మనసున మరేమయిన నుద్దేశ ముండెనో — రాబర్టు నామె ప్రేమింప లేదుగద యను శంక కుమారిని బీడింపఁదొడంగెను!

కుమారి మ్లానముఖియై యుండుట విలోకించి దేవి యిట్లనెను. "శా మిచటి కరుదెంచినందులకుఁ జింతించుచుండుట లేదని తలఁచెదను. రాబర్టును రక్షించు నుపాయమును మనమిరువురము యోచింప వలయును గదా!"

"అతనికిని మీకును చెలిమి ఎంతకాలమునుండి యున్న" దని లజ్జాభరితమృదుస్వరమున కుమారి ప్రశ్నించెను.

"నే నాతని నెన్నఁడయినఁ జూచినట్టులే నాకు జ్ఞాపకము లేదు. అతఁడు నాకు అపరిచితుఁడు!"

కుమారి ముఖమున హాస్యదీప్తి ద్యోతకమాయెను. తన ప్రేమోదంతమును, రాబర్టుయెడఁ దనకుఁగల గంభీరానురాగవృత్తాంతమును నామె దేవి కెఱిఁగింప నుంకించుచుండ, పరిచారిక ఆగారమునఁ బ్రవేశించి, "మేక్బెత్తుగా రరుదెంచి ఇపుడే మిమ్ముఁజూడ వాంఛించుచున్నా" రనెను.

"తీసికొనిరమ్ము!"

దాసి నిష్క్రమింపఁగనే కుమారి "నామాతులనందనుని కన్నులఁబడి మఱింత సిగ్గుల పాలగుదును. ఇపు డేమిసేయుదును?" అనియెను.

"మీ రానాటి కరుదెంచిన యాత్రికుం దెలియుదురా?"

"వేలువడకముందు తెలియవలసి గూడను."

"మంచిది. మీ రీగదిలోఁ బ్రవేశింపుఁడు" అని తన తలపైనున్న కవాటమును జూపెను.

ఎలిస్ తోడనే అగారమునఁ బ్రవేశించెను. అది దేవి ప్రవాధ నాగారము. మిగులఁ బెద్దదియును నిలువుటద్దములతోడను, విచిత్ర శిల్పనైపుణ్యముఁ దెలుపు సుందరాసనములతోడను నిండియుండెను.

శయనాగారమునఁ బ్రవేశించి మేక్సి యిట్లనెను. "ఇంతి నుస్త్రీగా నున్నను, నిన్న బయటకు పోయియున్నారా!"

"అవును. కాని పని తేలినంత జరుగలేదు. ఇప్పు డందువలనఁ దగు ఫలము ననుభవించుచుంటిని. కానిమ్ము. జడ్జియును మా కేమో చెప్పును."

"చెప్పవలసినది చాలగనున్నది. కాని ముఖ్యాంశములను ముందుఁ జెప్పెదను."

"జడ్జి యెట్లుండెను? వానికి మరల పూర్వస్మృతి కలుగునుకదా!"

"కలుగుననియే నా నమ్మకము. అప్పుడప్పుడు వాని కది కలుగు చుండుగాని మరల చలించిపోవుచుండును. నేఁ డాతఁడు కొన్ని సంగతులు చెప్పినైచెను. ఇంకొకవేళ యైనచో నాతఁడు వానినిఁ జెప్పకనే పోయియుండును."

"వాఁ డేమేమి చెప్పెను?"

తాను వినినవిషయముల నాకళించి యువకుఁడు "దొంగతనమున జడ్జటు చోరులకు సాయ మొనరించెనని నా దృఢవిశ్వాస" మనెను.

"మీరు వచించినది సత్యమూర్తమై యుండవచ్చు."

"ఇట్లని గ్రహించినంతనే మీకు క్లేశ మొదవుట లేదా?"

"ఇదొక రాజనైతికవ్యాపారముకాదా!"

"రాజనైతికవ్యాపారమా! ఏమనుచున్నారు!"

ఇరువురు చాలసేపు ప్రసంగించుకొనిరి. సింహాసనప్రక్కప్రాంగణమునఁ దాను సుందరిని గాంచుటయు, ఆ కాంతయొక్క జనకహీనమయిన దివ్యహార్యముఁ జాఁ జూచుటయు, ఆ సౌధమున గాఁపుండు విదేశీయుని విలోకించుటయు, మందసమునుండి నగలపేటిక నాతఁడే యపహరించుటయు జ్ఞప్తికిఁ గించినట్లు యువకుఁ డొక్కొక్క విషయము దేవి కెఱిఁగించెను. పదఁపడి బాలకునికడ రాబర్టునుగూర్చి తాను వినిన యుదంతముఁ దెల్పుచు నాతఁ డిట్లనెను. "ఆతఁ డెవరి నిలయమందు బంధింపఁబడెనో వినినయెడల మీ రాశ్చర్యపడక మానరు. పెట్టెనుగొల్పోయిన రష్యాదేశస్థుఁడే ఆతని బందీగావించెను!"

"ఎవరు! బొరిషఫ్ కాఁడుకదా? అతఁడు కాకున్న నట్టి ఘోరపాపి మఱెవండు కలఁడు? రాబర్టు నతఁడు తన మాయావాగులఁ బడవైచి బంధించివేసెను! వాని కసాధ్యమైన కృత్య మేమియు లేదు."

"ఆదురాత్ముఁ డింకను వాని ప్రాణములను గొనకున్నయెడల, అదృష్టవంతులమే."

"ఏమి! ఆతఁడు మానవాంతకుఁడా?"

"అతఁడు రష్యాపోలీసులపత్తేదారు! ఎట్టులయిన నపహరింపఁబడిన పెట్టెను వెతుక నాతఁడు యత్నించును! రాబర్టుమీఁద నీకళంకము మోపఁబడినందుననే అతఁడు వానిని బంధించివైచెను. సాధ్యమయిన, వానిప్రాణములఁ గాఁపాడుట కిఁక నొకనిముసమయిన నాలసింపరాదు. నే నూనుకొన్న నీకార్యము కానేరదు. మీరుమాత్ర మీపనియందు చేయి జేసికొనకుఁడు."

"ఏల? నేనప్పుడే చేయిఁ జేసికొంటినే!"

"ఏమి చేసితిరి!"

కర్నలును దాను గలిసికొనుటయు నాతనితోఁ దీవ్రముగఁ బ్రసంగించుటయుఁ దేటతెల్లముగ యువకుఁ డామెకు దెలిపెను. సంగతులు

విని విచలితయై దేవి “ఇంతయు నన్నుఁ జేసితిరే!” యనెను.

“ఏమి — అట్లనుచున్నారు!”

“మీరక్కడ [illegible] మాటాడినంతనే [illegible] వదలివేయు [illegible]!”

“నేనేమి దీర్ఘాలోచన [illegible] కోపమున [illegible] అతని [illegible] నట్టితీవ్ర ప్రసంగము సలిపితిని!”

“అందులకై నేను నిన్ను నిందించుటలేదు. మేలు కోరియే మీ రట్లొనరించు [illegible]. కాని, యిక్కనైన సప్రయత్నులరై యుండుఁడు. ద్వంద్వయుద్ధమునకు డీకొనకుఁడు. దొరకడ కితని బంపిన ప్రయోజనములేదు. పత్రముల పేటికను హస్తగత మొనరించుకొనిన చోరునకు భీషణప్రతీకారము సలుప నాతఁడు బద్ధకంకణుఁడై యున్నాఁడు. అతఁడు కటువుగాఁడు దుష్టుఁడు. దొంగ తనచేతికిఁ జిక్కిన యెడలఁ దత్క్షణమే వానిని హత్య గావించుట కాతఁడు సంశయింపఁడు. మీరు జాగరూకులై కనిపెట్టుచుండుఁడు.”

“ఇది రాజనైతికచౌర్య మనే మీరు యోజించుచున్నారు. ఈ దారుణకృత్యమును జేయఁజాలినవా రెవరు?”

“ప్రాయశః విదేశీయులెవరైన నీపనిఁ జేసియుందురు. యూరపుఖండ మంతయు నిపుడు నిర్వాసితుల కాలవాలమైయున్నది. రష్యాయందు జరుగు దుర్భరమైన యత్యాచారములనోర్వనేరక పలువురు రాష్ట్రాంతరసీముల కరుదెంచి యాదురంతాపచారములకు వలయుఁ బ్రతీకారము సల్పఁ బ్రయత్నించుచున్నారు. భాగ్యవశమున నే నామేలిక యధీనమం దుండువాననుగాను. అందుచే కర్నలు వంటి వానితోఁ నాకుఁ బరిచయము కలుగలేదు. కాని దుర్బలుల పక్షము నవలంబించుట నా స్వభావము. అపరాధపరిశోధకులమని చెప్పుకొనుచు నిర్దోషులనే పీడించువాది చెడు చెయిదముల కడ్డు నిలిచి నిరీహులను

గాఁపాడఁ జాలియుండెను."

"రాబర్టు నిర్దోషియని నాకును బాగుగ నమ్మకము కలిగెను. అందుచేతనే వానిని గారాగృహమునకుఁ బంపలేదు."

"మీవలె నతడును నిర్దోషియే! దొర పత్రముల నపహరించిన మహమ్మదీయుఁడు ఆ పిస్తోలుతో బాలునిఁ జంపి జన్ని టీక్కర్యముగఁ జేసి నిట్లనుకొనెను. అతఁడిప్పుడు పూర్ణ స్వస్థుఁడు కానందున నేమియుఁ జెప్పఁజాలక పోవు చున్నాఁడు. ఇందుకు దొంగ కత్తిమును ప్రతిఘటించవలయును! రాబర్టునకు కష్టకాలము తుదకు తీరినది!"

"ఈ యుత్తరము నేను కూడ తొందరగా నంగీకరించను. ఈ భీషణ చర్యలకు సంబంధించిన విషయములు కొన్ని మీకు విప్పిచెప్పెదను. మొదటిసారి దొంగల గొట్టిన తరువాత యత్నము రెండుసారులు జరిగినట్లు మీకు తెలిసియుండును. నేను గొనెను!" ఇట్లు మేనేను అన్ని సంగతుల నొక్కటొక్కటిగ నామెకు నివేదించితిని. సుందరమగు నొక కోమల స్త్రీయొక్క హస్తము కోసిన సమయము నాతఁడు తెలుపలేదు!

"సాధారణ చోరులుగాని, చోరాంగనలుగాని యీపని సలిపెనని మీరు తలంచుచున్నారా?"

"ఏదేని విశేషోద్దేశసిద్ధికొఱకే యీపని జరిగియుండును. కాని, దురదృష్ట వశాత్తు నేను విపరీతమగు సంఘటనము నుపకల్పించితిని."

"ఇదంతయు పరిశీలించిచూడ రాబర్టు నిక్కముగ నిర్దోషియని బోధపడుచున్నది. మొదటిసారి చౌర్యయత్నము జరిగినపు డాతఁడు కోతిపతి యాగారమున నతిథుల సమూహమున నుండెను. చోరుల కాతఁడు సాయము సలిపియేయున్నయెడల సంభవించనని యొక్క చిత్రవు మరి సంగతి నిక్కముగ వారికిఁ దెలిపియుండును. ఆ యభాగిని హస్తము

భిన్నము కాకనే పోవునేమో!"

"[illegible]!"

"ఈ [illegible] [illegible] లిప్తు అంధు [illegible]
నేను [illegible] ఒక [illegible]
వలన [illegible] నా [illegible]!"

ఏ [illegible] యోజించి [illegible].

"మనమున [illegible] అంధుడై కూలిన
కౌశీపతి తన కాంక్షకు ప్రతికూలముగా తన సమాధానము పొందిలిం
గావించుకొన్న ఆశక్తించినంగలకు రాబర్టుపై నీ యానిందిన నాపా
దించుట నాకంత ఆశ్చర్యముగా తోచుటలేదు. అతడు సాధు
ప్రకృతి గలవాడే యైనను, మానవుని మనసున గల భావముల
నన్నిటిని హృదయంగమ మొనరించుకొనజాలు శక్తి యాతనికి లేదు.
ఈవిషయ మటుండ, రష్యాదేశస్థుడగు నీ గూఢచారి నిజమైన
చోరుని బట్టజాలక, మొదటగా నబడినవాడే యపరాధి అని
నిశ్చయించెను. కాని యీవిషయమున విగనరీ యాచరణ మన్నిటి
కంటె అగమ్యగోచరముగ నున్నది."

"విగనరీ యాచరణ మనించనీయుము; రాబర్టు చోరుడని మా
మాటల చెప్పినపుడు శక్తివంచన లేక విగనరీ వానిని సమర్థించి ప్రతి
వాదము సలిపినట"

"అపుడు మీరచట నేయున్నారా?"

"లేదు; ఇట్లని విగనరీ చెప్పగా వింటిని. అతడబద్ధము వచించు
వాడుకాడు. రాబర్టు వాని ప్రాణమిత్రుడు."

"కేవలము మిత్రుడుకాడు; ప్రణయమున ప్రతిద్వంద్వికూడ గదా!"

"ఎలిస్ను విగనరీ హృదయపూర్వకముగా ప్రేమించెను. కాని
ఆమె తనకు లభ్యమగునని అతడెన్నడాసించి యుండలేదు. రాబర్టు

ఎరిగియుం [illegible] తెలియదు. విగనరీ నిర్మలముగ కట్టి యుండు [illegible] రక్షింపజాలు శక్తి అతని కున్న [illegible] ముగ నాతఁడెప్పుడు భావించియుండును.”

“పాప మామిత్రుని కించుకంతైన తెలియదు. వట్టి యమాయకుఁ డను కొందును.”

“ఏమనవలెను? ప్రాణమిత్రునిపై దురంతాపవాదము పడుటనాతఁ డెదుట నిలిచి కాంచెను! కాని ఏయొక్క మాట చెప్పినంతనే యిరువుర చిత్తములను వేధించు సంశయము లుత్పన్నముగునో దాని నాతఁడు పల్కలేదు!”

దేవి యాభిప్రాయమే మెూ ఇంచుక గ్రహించి కంపితస్వరమున నాతఁడిట్లనెను. “ఉదయమే కచేరి కరుదెంచి విగనరీ చూచునరికిమందనము తెఱవఁబడి యుండెను. తోడనే యతఁడు కౌశీవతికిఁ గబురు పంపెను. అతఁడు వచ్చి చూచి ‘ఇది రాబర్ట్సుపని’ యని వ్రాక్రుచ్చెను!”

“కాని విగనరీ నోటినుండి ఏమాటయు వెలువడలేదుగా? ఈ పని రాబర్ట్సు చేసినది కాదనియు, అంతకు మున్నొకమారు అపహరణ ప్రయత్నము జరిగియుండెననియు, మందసపు మరచుంబ దొాశ యువతి ఛిన్నహస్తము కానఁబడినదనియు, ఆనాఁడత్తఱి రాబర్ట్సు అతిథిమందిరమం దుండెననియు, ఆచౌర్య ప్రయత్నముతో వాని కించుకంతైన సంబంధము లేనితఱి, ద్వితీయ సంఘటనముతో గూడ వాని కెట్టి సంపర్కము లేదనియు నీమిత్రుఁడగు విగనరీ నోరు తెఱచి పలుకలేదు. ఈయుదంత మాతనినుండి కౌశీవతి వినియున్న యెడల రాబర్ట్సుపై నావృథఁ డెట్టి దుస్సహాపవాదము నాపాదించి యుండఁడు!”

“మాతుల ఒకమా తేయభిప్రాయముఁ జెందునో దానిని మరల్చు కొనజాలఁడు. అయినను జరిగిన దంతయు తేఁటతెల్లముగఁ దెల్పిన బాగుండెడిది. కాని అప్పటికంగారున వాని కేమనుటకు నోరాడలేదు!”

"అస్వాహింపకుఁడు. ఆక్రోశనభయమునను, తనపై దోషము పడు ననుచు నెరపూటను అతఁడు మిన్నకుండెను."

"విగనరీ కున్నకుండుటకు కర్తవాఁడని నేను. ఈవిషయమును గోప్యముగ నుంచుమని నేనే అతనితోఁ జెప్పియుంటిని."

"ఇట్లు చెప్పి మీరు తప్పు మీరు రాబర్టున కెంతేని యపహాసము సల్పినారు. కాని యింత జరుగునని తాము కలనైనఁ దలంపలేదు. విగనరీ! ఒకవేళ జరిగినది తెలిపినయెడల మాయిద్దఱి సంగతులు వేఱు విధముగ మారియుండును. నిర్దోషముగ వాతని స్నేహితునిపై నీయపవాదు పడకుండెడిది. దుశ్చింతకుఁ జిత్తగున తాబిట్టియే అతఁ డుదాసీనుఁడై యుండును. శత్రువను వచ్చైరె రాబర్టున కష్టము నాపాదింపఁదలంచియే విగనరీ యీదుష్కృత్యము నొనరించియుండెను!"

"ఇట్లని యవలీలగ విశ్వసింపఁజాలము. ఇప్పుడైన జరిగినదంతయు గోతీమాక్ష్యకుని సమక్షమునఁ దెలిపివేయుమని అతనికిఁ జెప్పినట్లయిన నందులకు సమ్మతింపకపోఁడు."

"ఇఁకనైన జాగరూకులై యుండుఁడు. వేళ మించినపిదప అట్టి ప్రయత్నము సలిపిన కార్యములేదు. రాబర్టు కెట్టి యపకారము కలుగనేరదు. నాయుద్దేశము విగనరీ మొఱుఁగరాదు. వానికేమియుఁ దెలుపవని మీరు మాట యివ్వవలెను."

"ఈ విషయమున నిశ్చింతతో నుండుఁడు. అతఁడు పెండ్లితలంపులలో మునిఁగి యున్నాఁడు. ఇతరాలోచన యేమియు నిప్పుడాతని చిత్తమునఁ జొరఁజాలదు."

"కర్నలు గృహమున రాబర్టు బంధితుఁడై యుంట విగనరీ వినెనా?"

"కచేరీనుండి మరలుతఱి నేను దొరయింటి కరిగితిని. కచేరీ యందు రాబర్టునుగూర్చి విగనరీకిని నాకును ఇంచుక తీవ్రవాదము జరిగియుండెను!"

"జరిగినదేమో జరిగిపోయెను. ఇఁక మీరాదొరయొక్క యాజ్ఞా

నమున కదునఁజాలకుఁడు. హాస్పిటల్కుఁ బిన్నఁబెంది, నేఁడో మాటలాడి తీరగాని, యారోగ్యము కుదురుకొన్న మీకు పెద్ద సౌకర్యమేరపడునని దొరయనుకొనుచున్నట్లు నాకు నవుచున్నది. నేను వారలమీకే మైన తెలుపునంతాక నీకార్యము చేస్తే జాగ్రత్తతో కలుగఁజేసి కొంటున్నాను. రాబర్ట్సు నీయావరమునుండి తప్పించజాలునా లేక నైన నన్ను నేనే అనవస్థకాలనని గ్రహింతును."

"ఈయనారోగ్యావస్థయందు మీరిట్టి మహాకార్యమును జైన చేసికొనఁగలరా?"

"నా యాదేశానుసారముగ నన్నీలు పనిచేయుదురు. రాబర్ట్సు నిందుండి మటొక తావునకుఁ దప్పింప నిప్పు డాదొర యత్నించుచుండును. ఇపు డొకనిరుపమైన గాఢహారణ మొనరింపఁ జెల్లదు. మూఁడు దినములు గడచినవెనుక నీవిషయమునఁ గబురుఁ దెలిసికొనుఁడు."

"ఎట్లు తెలిసికొనఁ గలుగుదును?"

"నన్నుఁజూడ నరుదెంచిన నేను రోగపీడితనై యుంటినని ద్వార రక్షకుఁడు తెల్పుచో, నాపరిచారికను జూచిపొమ్మని చెప్పఁడు. నాకుఁ జికిత్స జేయు డాక్టరు ద్వారనిలుచుచో, మీకీనడిలో నేనొసఁగిన ఉత్తరిక నాతనికిఁ జూపుఁడు. పరిచారికను పిలిచినంతనే మిమ్మామె అన్నలికిఁ గొంపోవును. వైద్యుఁడిచ్చటికి కనుక్షణ మరుదెంచు టసంభవము. మీరిరువు రివు డొకరి నొకరు గలిసికొనుట నాయిష్టముకాదు."

మేక్సి మంత దేవి శయ్యాపార్శ్వమున గ్రేలాడు పట్టుత్రాటినిఁ బట్టుకొని ఘంటారవ మొనరింప నంకించుచుండ, నాకస్మికముగఁ బ్రక్కగదినుండి యార్తనాదము వినవచ్చెను! దేవి చకితయై తల్పమున చివాలున లేచి గూర్చుండి పరిచారిక నప్పుడే పిలువకుండ నెను.

"అదొక యాఁడుదాని యార్తధ్వనికాదా!"

"ఈగదియందొక సుందరి యున్నది. కాని ఆమెయేల ఆర్త

రవ మొనరించెనో తెలియదాయెను."

"భయమునకో, అబ్బురమునకో ఎవరో అట్లు కెవ్వున కేకవైచిరి. మీరనిన యువతిగారు ఆహ్వానించియున్నయెడల వారల నిప్పుడే అట్టి కేక వేయకపోదు!"

"ఆమె యీనాటికి రావచ్చును. తలుపు తెరచియే యున్నది."

"అట్లయిన నేనిక సెలవుగైకొందును."

జననికాంతరాశిమండలి ప్రసాధనాగారము దిక్కుగఁ జూచి దేవి యిట్లనెను. "కొంత తాళి మఱిపోండు. మీరాకస్మికముగఁ బడకుండుటకై ఒకరమణి యీగదియందుఁ దాఁగియుండెను. మీరు పోయి ఆమె నిచటికిఁ గొనిరండు. నేనామె వేఁడికోలును మన్నించుట లేదు. నన్నామె మన్నించుఁగాక!"

మేక్సియు మెల్లఁగ నాప్రక్క గదిలోఁ బ్రవేశించి చూచెను. కంపితకాయయై, వెలవెలఁబోవుచు జన్మించినట్లు నిలిచి అందు నిలువఁబడియుండెను! యువకుని విస్మయమునకు మేర లేదు. నేఁడిత్తఱి ఈస్థితియందామె తన కన్నులఁబడునని తనేఁడు కలనైన తలఁప లేదు. కుమారి యేయుద్దేశమున దేవి నిలయమున కరుదెంచెనో గ్రహించుట కాతనికి సమయమున పట్టలేదు. స్మితముఖుఁడై యువకుఁ డిట్లనెను. "నీయార్తస్వరము విని దేవి మిగుల భయముఁజెందినది. అందుచేత నామె నన్ను నీయొద్దకంపెను. కెవ్వున కేక వైచితి వేల? ఏమి జరిగెను?"

కంపిత కోమలస్వరమున నాబాల యిట్లనెను. "ఏమియూ జరుగ లేదు. హఠాత్తుగ భయము వేసినది! నేనిక నొక క్షణమయిన నీగదియందు నిలువఁజాలను! అవ్వలికి నడువుము."

యువకుఁడు మఱిఁదలిని దేవి పర్యంకపార్శ్వమునకుఁ గొంపోయెను. ఆమె స్నిగ్ధదృష్టిని కుమారి వదనముపైఁ బఱపి, ఈమచ్ఛంచల

స్వరమున నామె యిట్లనెను. "మన మిట్లు కలిసికొనిన విషయము రహస్యముగనే యుండవలెను. ఒకవేళ మన మిట్లు గలియుం జాడ బైటపడవచ్చును. మిక్సియు నీకన్న నెక్కుడు తెలివిగలది. అవసర సమయమునందుల ఆమె మన యాలోచనమునైన బోకట్టును. రాజ క్షేమకరములలో నిమగ్నము బడసి నిజకర్తవ్యమును మూ(ఖ) కొనును. సెలవు దైన విషయమునకు మెప్పు నే వేడుకొనున దొకటి కలదు. నేడు మీ రిందేమియు చూచితిరో, ఏ మేమి వింటిరో, ఏ హేతువుచేనైన నెవ్వరికిని, నెట్టి కడను తెలుపకుడు."

" మీ యాజ్ఞానుసారమే వర్తించెద" నని కుమారి మెల్లనం బలికెను.

మిక్సియు ఘంటారవ మొనరించినంతనే పరిచారిక యరుదెంచి వారి నన్యకక్ష్యకుఁ గొనిపోయెను. అరుగుచుండ దేవి వాని నుద్దేశించి యిట్లనెను. "నాకు తెలుపక ఏమాటను వెల్లడిసేయక, ఏమి గాని చేయక ఉండవలెను సుమీ! నీ వొక్కతెనే అంతయుఁ గావింతువు. నామీఁదనే భారముంచితిని సుమా."

కుమారి యువతు లిద్దఱుఁ గలిసి రాజవీథినుండి సాగి పోసాగిరి. ఉభయులు చాల సేపేమియుఁ బలుకక నడువఁ జొచ్చిరి. కుమారి దరిఁజేరి మిక్సి యిట్లనెను. "నన్ను నీవేల విశ్వసింపఁజాలవైతివి? దేవి కడకు నీవరుదెంతువని తెలిపినచో నొకతెవు భయమున రానక్కఱ లేక పోయెడిది కదా!"

"ఆమెను జూడవలెనని నిన్నరాత్రియే అనుకొంటిని. విశేషవ్యవధి లేనందున నీతో చెప్పుటకు వీలు చిక్కలేదు. నీకడ నన్ని విషయములు వినినంతనే దేవిని చూడవలెనను వాంఛ ప్రబలమైనది!"

కుమారి యనంతర మామెను నిట్లడిగెను.

" రాజు క్షేమముండెనో ఆమె యెఱుఁగునా?"

"అతఁడున్న స్థానము నే నాతనికిఁ దెల్పితిని."

"అతఁ డేమనుచున్నాఁడు?"

"నక్షత్రపతి యుద్ధమున నోడిపోయి నట్టు దేశముఁ జెప్పి యుండెను. రాష్ట్ర సింహాసనముఁ గోరి అవమానము నొందక నేను పెండ్లి గావించెదనని ప్రతిజ్ఞఁ గావించియున్నాను. దీనిని గురించి నేను వచ్చునప్పుడు కూడ దేవి మరల నాతోఁ జెప్పుట నీవును వినియున్నావు."

"తాను నన్ను గూడ శీఘ్రము పెండ్లిచేసికొనవలెనని వాంఛించెను."

"ఏమి పెండ్లి! చేయవలెనా!"

"హా! కుమారా! ఆకాంతయొక్క సౌందర్యము రహస్య పూర్ణమై యున్నది."

"నిదురపోయినది కాదు. దానిని గురించి నేను కేమియుఁ బ్రసంగింపవలదు; నిజముగా నీ వివాహమును గురించి నేమియు నెఱుఁగదు. రాబర్టు తన రాజును నీతఁడియొక్క దృఢవిశ్వాసము! నిశ్చింతచిత్తుఁడై విగనరు కూడ ఆనందమహోదధివీచికల నుయ్యాల లూగుచున్నాఁడు. నీ వాతని మిత్రుని ప్రేమించితివను సంగతియే అతఁడు పూర్తిగ విస్మరించెను! ఈవిషయమును గురించి అతనికిఁ గాని, నీతండ్రికి గాని ఏమియుఁ దెలుపకుము. వారీసమయమున విలోకించు సుఖ స్వప్నము ననారతము వీక్షింపఁజాలుదురా?"

"నేనును గుట్టుగ మెలఁగవలెననియే అనుకొనుచున్నాను. వివాహ విషయమున నామనస్సు తిరిగిపోయినది. ఇప్పుడు నేను పెండ్లి కావించుకొనను. ఇట్లని జనకునకు స్పష్టముగఁ దెలిపివేయుదును."

"విగనరీని నీవు చేపట్టనని చెప్పుచో, అతనికి, రాబర్టును గూడ గాక మఱియొక్కరి నెవ్వరినైన వివాహమాడుమని అతఁ డనవచ్చును."

"అట్లయిన నే నెవరినిఁ గూడ పరిణయమాడనని చెప్పుదును!"

"కుమారీ! నామాటవినిని, యిపు డీవిషయమున నివెట్టి యఖిమత

మును దెలుపవలెను. అందుల కిది సమయము కాదు. కతిపయ దినములవఱకు నీ తండ్రికడ నేమాటయు నెత్తకుము. ఇంకను సుస్తీగా నున్నందున కొన్ని దినములు విశ్రాంతి యావశ్యకమని చెప్పెను. ఇట్లొక వారము దినములు గడిచినపిదప రాబర్టును గుఱించి కర్తవ్యమును స్థిర మొనరించెదను."

"నీవుకూడ అతని పక్షీయుఁడవైతివా?" అని యావేగభరమునఁ గుమారి యడిగెను.

"ఆగుణవంతునిఁగూర్చి మిథ్యాపవాదము ప్రచారమాయెను! దానిని విశ్వసించినందులకు నాయంతకు నేనే యిప్పుడు మిక్కిలి యచ్చెరువొందుచున్నాను. దేవిచెప్పిన మాటలు వినినదాది, విగసరీమీఁద గల నా పూర్వానురాగము సన్నగిల్లుచున్నది."

"ఇప్పుడు నామనమునందలి మాట నీకుఁ దెలుప సంశయింపను. క్రోధక్షోభములచే నున్మాదినినై విగసరీని వివాహమాడుట కియ్యకొంటిని. ఇప్పుడు నాచిత్తము పూర్తిగ మారిపోయినది. ప్రాణము పోనున్నను సరియే నేనాతని చేయి పట్టఁజాలను! ఇసుమంతైన బుద్ధి గలవాఁడగుచో, స్వార్థకాంక్ష వీడి, అర్థాపేక్షఁ బాసి, నాపై నాస విడిచి అతఁడు మనసు మరల్చుకొనును!"

"మంచి దిప్పుడా విషయము మఱుంతము. నే నింకఁ బోవుదును. దేవి యనుమతిఁ బడసినంతనే నే నెఱిఁగిన రహస్యవృత్తాంతము నంతయు నీకుఁ జేట తెల్లముగఁ దెలిపివేయుదును."

"సరియే. అప్పుడు నే నామె భవనమునఁ గాంచిన భయదచిత్రముఁ గూడ నీకుఁ దెల్పఁ జాలుదు ననుకొనెదను."

X

తన నిలయమునకు నరుదెంచి మేక్స్వెయి భయముచూపిన నాఁటినుండి కర్నలు కడునుత్కంఠితుఁడై పోయెను! కాని యనంతర మాయువకుఁ

[illegible] జూచి పరికించి మిన్నకుంటాడని, [illegible] తుడై యుండెను. [illegible] విషయమును [illegible] మొదలిడ నూహించి [illegible] [illegible] నగనరించెను.

రాజస్థాన [illegible] [illegible] రాజ్యము లనుగాంచి చివరముగ [illegible] [illegible] పెట్టినిగరించిన యమునలో మోక్షైన [illegible] నాటికి మిన్నకుండి, అశ్వము నధిరోహించి అతఁడవ్వలి కరిగెను. బాహిరమున కరగగనే అతని హృదయమున రేకెత్తియున్న ఉత్సాహమంతయు దూరీకృతమై పోయెను! మామూలుగనే అపరాహ్ణమున క్లబ్బునకుం జని నెయ్యులంగూడి అతఁడు చెప్పటిచాట్లు ద్యూత మాడఁ దొడఁగెను. అతఁడు మొదటిపాటయందు గెలుపొంది యింక జోరుటకు పస్తులు నర్దుకొనుచుండ నింతలో నెవఁడో అతని ప్రేవాల కదుపొడిచి చేతికొక చీటియందించెను. ఎంతసేపు చూచినను అందున్న చేవ్రాలెవరిదో అతఁడు గుఱితింపఁజాలక పోయెను. కాని ఆచిహ్నము యుత్తరమం దొకవంక స్వీయదేశ రహస్యచారుల సాంకేతిక చిహ్నముండుట విలోకించి, ఆలసింపక ఆగంతుకునిఁజూడ అతఁడవ్వలి కరిగెను. హోటలునగల యొక గదియం దాగంతుకుఁడు దొర కొరకై వేచియుండెను. అతఁడు యువకుఁడు! సుందరుఁడు. శుభ్రాంబరధారి. కర్నలునుగాంచి రష్యాభాష యం దాతఁడు నంబోధించెను. లేఖయందలి సాంకేతికపదమును జూచియు ఆగంతుకుని గాంచియు అతఁడు తన దేశమునుండి వచ్చిన యొకరహస్య సైనికోద్యోగి యని అతఁడు గ్రహించెను.

ఆగంతుకుఁడు — అయ్యా! ఈతావు మనము ట్టి ప్రసంగము సలుపుకొనుటకు నమవుగలేదు. మీతో నేఁజెప్పవలసిన నంగతు లెన్నోకలవు. మన మేదేని విశ్రామమందిరమున కరిగి ఆహారముఁగొని యిష్టాగోష్ఠి

[illegible].

“[illegible].”

“[illegible] దిక్కుగ [illegible]. మహారాజు దినము లోపల [illegible] ఆ ని మన్నాఁడు [illegible].”

[illegible] ప్రవేశించిరి. [illegible] నాగంతుకుఁడు వచ్చెను. “[illegible] సేనాపతిని కలిసి మీ దుర్మార్గము చేయుచున్నపుడు నేను పొంచి యుంటిని. మీరు విదేశమున కరుదెంచినంతనే నేను వెంటబడి యిక్కడకు వచ్చితిని. మీరు నా సహాయ్యము కోరిరేని నా కర్తవ్యముగ నిర్వహించుటకు మీకింకను జూపలేను. [illegible]. ఇప్పుడు సంకేతశబ్దము వినుడు” అని నాగంతుకుఁడు చెవిలో మెల్లగ నేమియో పలికెను.

“తెలుపవలసిన అక్కర లేదు. తామేదేని ముఖ్యకార్యమున విచ్చేసితిరా!”

“సకలము కాదు ముఖ్యకార్యమునిమిత్తమనే అరుదెంచితిని. రేపు నగరమునకు వచ్చుటకు వలయు సహాయము సమకూర్చుటకు సేనాధిపతి నాకు [illegible] సమయము [illegible].”

“కార్యమేమి?”

“అది మిమ్ము గురించినదియే. జరిగినది [illegible]. మన ప్రధాన కార్యము [illegible] పరీక్షింపబడునో మీరెఱిగినదే. మీకు ప్రతికూలముగ సేనాధిపతి [illegible] భావింపఁబడెను.”

“అయ్యో! అదెట్టి యుక్తియోగము!”

“కర్తవ్యమునెడ నిర్లక్ష్యము చూపుటయే మీపైఁబడిన నేరము.

[illegible]

“[illegible] రహస్యాలోచనకు నాపై [illegible] [illegible] [illegible],”

“పెట్టె విరోధుల చేతులఁబడెనఁట గదా?”

“ఈసంగతి అధికారులకుఁ దెలుపక నే సహించి యొనరించితిని. అట్టి శీల గావింపితినో మీరు ఁ వేశించెదరు. ఈసంగతి పైకెట్లు వచ్చెనో తెలుపుదురా?”

“మీ రూహింపఁజాలకపోయినారా? ఇంటఁ దిన్నవాఁడే యింటి వాసములు లెక్కపెట్టును! దినములు చాలనప్పు డింటి కోఁకలి మొనగాఁడై ముసలము తెచ్చును! అంటినవస్తు వగ్ని గమారును! మీ భృత్యులలో ప్రధానుని విస్మృతించినారా?”

“ఏమి! ఇది నా ప్రధాన పరిచారకుని పనియా? ఆహా! ఎంతటి దురాత్ముఁడు!”

“అతఁ డేమిచేయును. అతనికి అధికారు లొసగిన రహస్యాదేశ మది. ఒకరిపై నొకరు కన్ను వైచి యుండవలయు ననువిధానము రహస్య రక్షకపతుల చిరంతన పద్ధతియే. అందుచే నించుక తొందరించిన పరిచారకుని యాపరాధ మేమియుఁ గానిపింపదు. అతఁడు పై యధికారుల యాజ్ఞ ననుసరించి యట్లాచరించెను.”

“ఇందులకు ప్రతీకారము కావింపవలయును. ఆ దురాత్ముఁడు నా కరిష్టము నాపాదించునని భయమందుచునే యున్నాను. పెట్టిపోవుట మాత్రము చెప్పి అతఁ డూరకుండ లేదని తలంతును.”

పత్రము ననుసంధాన మొనరించు ప్రయత్నమున మీరు పెరతెఁగులబట్టితిరనికూడ అతఁడు వచించెను.”

“[illegible] [illegible] [illegible] [illegible] బంధించితిని. [illegible] [illegible] [illegible] [illegible]

“[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]”

“[illegible] నే [illegible] నెఱుంగఁబాలక ఆతని నైపి రియా కంప చేను నిశ్చయించుట నిశ్చయమే కాని యున్నదా సంకోచ మును వదలుకొంటిని. ఇప్పుడు వాని మెల్లగ నావలికి నాటించ గల నుపాయ మేమైనం దొరికితే తాము నాకెనలేని యుపకారము చేసినవా రగుదురు. వినుడు మొనంగిన మొదల నెట్టి కల్లోలము బుట్టించ నని ముందుగ వ్రాసిచే వాగ్దానము చేయించుకొను టుచితమని ద్రోహియైన ఆ పరిచారకుండే సలహా చెప్పెను.”

“ఆపద్ధతి సమంజసముగనే యున్నది. భోజన సమయమున నీ విషయమై ప్రసంగించుకొందము. భోజనానంతర మొకపూటు నాట కాలక్షేపమునకుం బోవుదమా?”

“కార్య సమయమునందుకూడ తాము చిత్తమును వినోదముల దిక్కునకు మరల్పంజాలుదురే!”

“కార్యమునకును వినోదమునకును సంబంధమున్నట్లొకింత సేపు తడసినమొదల మీకే బోధపడును. వేగమె హోటలునకు నడుపుడు. ఆకలి అధికమగుచున్నది.”

వివిధపానీయములతో గూడం గడుపాఱ విందారగించిన పిదప ఆగంతుకుం డిట్లనెను. “మీ ప్రధాన పరిచారకుని పక్షమవలంబించి మిమ్ము పదచ్యుతుం గావింప నతఁడెంచితివని మీ రూహించుచుండ వచ్చును. అట్టిదన్నటికిని దలంపకుడు. మన మిద్దరము కలిసి ప్రస్తు తోచితమే మో కావించుదము. హృతము లపహరింపంబడినను వానిని

మనము నాటకమునకుఁ బోవుచుంటిమని తెలుపవలెను. కష్టపడున్న సమాళిలఁ బట్టుకొనుగాని క్రింది [illegible] [illegible] ప్రయోజనము?"

"శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] కష్టపడున్న సమాళిలనుబట్టఁ దలఁచుకొని. [illegible] [illegible] [illegible] జేయు యున్నచో అతఁ డెసుందరి [illegible] [illegible] జిక్కియుండును! ఆ సుందరి సామాన్యురాలైన యువతియా! ఉన్నతి సంఘమునకుఁ జెందిన ధన గౌరవ సమన్వితమైనదిగాను డి [illegible]!"

"మీరాడు వచించినది నిజమైనదిగాఁ గాంచుచున్నాను. కాని ఆరమణి మొదటిదియో మూరెఱుఁగరు. [illegible] రహస్యంనల నెన్నంటి తీరు గురు మీరు వృథాగా వేసారుచున్నారు! ప్రాప్తి పెట్టురాలేదా? తె వాకిట్టి విలాసినులు నాటకములైను, అమితాశ్చర్యమునకు కారకు రాలయినది! నేను నాటకాంకమున మన మూ మహిళను గాంచఁ గలుగుదుము!"

ఇట్లు ప్రసంగించుకొనుచు చౌక్కమొకట్టి స్త్రీని జట్టుటకు పెక్కు సెలవులను రోయుచు సుభయులు హోటలునుండి వెడలిరి. చాలదవ్వు నాటకమందిరముదిక్కుగఁ జనిరి. రాజపథమున నడచుచు వారిట్లనెను. "హోటలును దాటి మనము చాలదూరము వచ్చితిమి. నాటకశాల యనతిదూరమందే యున్నది"

"నేనా స్త్రీయొక్క యాసనమునకు సమీపమందేయుండు రెండు ఆసనముల టిక్కెట్టులను ముందే కొనియున్నాను."

"ముందే వలయు నేర్పాటుఁ గావించితి రే! ఒకవేళ నన్నుఁగలసి కొనకున్నయెడల మీరేమి చేసియుందురు!"

"నే నొక్కఁడనే నాటకమున కరిగియుందును. ఏమేమి జరిగినది వచ్చుపడిమీకుఁ దెల్పియుందును. మీరు క్లబ్బుకుఁ జనిరని వినియుంటిని గాన తిన్నగ నచటికి కరుదెంచితిని — ఇటీవల నించుక మనఃక్లేశము

కలిగినను మీరెల్లప్పుడు సుఖముగ నేయున్నారు. అల్లదే [illegible] నా యుక్తకర్తవ్య [illegible] యుండెను!"

"అవును. [illegible] స్థానమునందే [illegible] యున్నారు. [illegible] నెంతభద్రముగ నుండునో యింతకూడ నట్లుండును."

"ఇన్ని పరిచారకుల [illegible] రహస్యమంత మంతయు మీరు చెప్పియుంటిరా?"

"అవును. వీరందఱు పురాతన సైనికులు. రష్యాలో నంతనము వారి యధీనమున రహస్యరక్షక భటులుగ పెద్దకాలము పనిచేసి యున్నారు. విశేషవాక్య వ్యయమక్కర లేకుండగ నట్టి యాదేశము నైన నెరవేర్చుట వీరి యభ్యాసము. ఇప్పుడు బంధింపఁబడిన వారిని [illegible] సంజ్ఞామాత్రమున నీ పరిచారకుల వలన నిముసములో నతఁడు మృత్యువు పాలికిఁ జనఁగలఁడు!"

"మీ కట్టి యుద్దేశము కలుగలేదను కొనెదను. బంధించి [illegible] సంతృప్తులై తిరిగినారా?"

"అవును. ఎట్టిలయిన నవ్వలికి దాఁటిపోఁజాలకుండునట్లాతని బంధించి వేసితిమి. పైవారెవరి కన్నులబడకుండు నట్లాతఁడు గోడల నడుమ గుప్తపరుపఁబడెను. ఈ పోటున నిరుగుపొరుగునఁ గూడ నెవరును లేరు."

రాజపథమునుండి మరలి [illegible] నాటకశాలయందు బ్రవేశించిరి. వెన్క నతిదూరమునుండి నడచివచ్చు మెక్సిము వాడజాడను కనిపెట్టి కర్నలుతో నున్నవాని గుఱుతుపట్టి అతఁడు విశ్వాసఘాతుకుఁడని ఇయుల్టా దేవికిఁ దెలుపవలయునని నిశ్చయించి తాఁగూడ నాటక మందిరముఁ జొచ్చెను. బోరిసఫ్ మొరాటిన్‌లు నిర్దిష్టాసనములఁ

కూర్చుండియుండిరి. మేక్సిము కూర్చుండక మార్గమున నిలువఁబడి అక్కడను విస్తారసేవ్యులను పరిశీలింపఁదొడఁగెను. తనపై నాతఁ డట్టి పనియందుండెనని కన్ను వేసి చూచుట వారెవ్వరు కనిపెట్టఁజాలరు. ఆనంతరము నన్నుఁగని నాయొద్దకు వచ్చి మొరాలెన్ దాపున బాగుగఁ బరికించి "ఆస్త్రీ యింకను రాలేదు" అనెను.

"ఆమె వచ్చునని మీరు నిశ్చయముగఁ జెప్పఁగలరా?"

"నిశ్చయముగ నెట్లు చెప్పఁగలుఁగుదును? స్త్రీ చరిత్రమును గ్రహింపఁజాలుట యసాధ్యము. ఆవిషయము పటుండఁ, నామెవంటి స్త్రీలను గుఱించి చెప్పుట కష్టము."

"ఇదె! ఈవైపునుండి ఒకసుందరి వచ్చుచున్నది."

"ఓ! అవును! ఆస్త్రీయే! వేయిమంది నడుమనున్నను నేనా సుందరిని బాగుగ గుర్తింపఁగలను. అట్టి యాకర్ణాంతనేత్రములు మఱొక కాంతకుండవు."

"చూడుఁడు! చూడుఁడు! విద్యుత్కాంతులలో నారమణి మోము మెఱ్ఱు వెలుఁగుచున్నదో! ఆహా! ఏమిసౌందర్యము! ఏమి సౌష్ఠవము!"

ఆరమణి వచ్చి వారి సమ్ముఖమునఁగల ఒక యాసనముపై కూర్చుండెను. ప్రేక్షకులదృష్టి యొక్కసారి యాకాంత దిక్కుగ మరలెను! ఇంచుక పరీక్షించి మేక్సి మాయువతిని గుర్తించెను! విస్మయాపరీత చేతస్కుఁడై ఆతఁ డిట్లు వితర్కింపఁదొడఁగెను. "ఇదేమి! సార్జంటు దొరసాని యిచటి కరుదెంచెను! ఎట్టి సాహసురాలు! ఆనాఁడు నాకడ నట్టిమాయనుచూపి చనిన యీమె బిడియముగాని భీతిగాని లేక యిచటి కెట్లు దెంచెనో! ఈమె పేరిచు విడిచి యెందేని చనెనని నేఁదలచితిని. కూడమంతు వికారాంగు నీమె స్వీయదేశమున విడిచి వచ్చి, అట్టివాని నింకొక్కరుని మరలఁబడయ యత్నించుచుండ

వచ్చును! కాని [illegible] నాయకుల మందసము నుండి [illegible] తీర [illegible] బోరిస్ [illegible]! [illegible] చేయుచ [illegible] ఇవ్వు డీనుడని [illegible] ఇప్పడే సుందరి [illegible]"

నాటకప్రథమాంకము ముగిసెను. ద్వితీయాంక ప్రదర్శన ప్రారంభ మగుటకుఁ గొంచెము [illegible] విరామము వ్యవధియున్నది. సుందరిని గలిసికొనుట [illegible] నాతఁడా కాంత దిక్కుగ దృష్టిఁ బఱపెను. [illegible] సహాయుఁగ బోరిస్ కూయుచున్న [illegible] సుందరి మధుర మంజుల మందహాసము [illegible]! దృశ్యమంతయు కను పబ్బముగఁ [illegible]. బోరిస్ మొరాటిన్‌లు తలలు వంచి 'రావమ్మని' పిలుచుచుండిరి. ఆయాహ్వాన మెంతకో మిక్కి మునకు బోధపడదు. [illegible] అతని ఆశ్చర్యము హెచ్చు కాఁజొచ్చెను. చోరుల సహకారిణియు, అపహృతద్రవ్యమున కధికారియు ఇయుల్లా దేవి, తరవాత శిక్షకుఁడును, యీ మూవుర కిట్టి విచిత్ర మైత్రి యెట్లు సాధ్యమాయెో! వారి చర్య యంతయుఁ జూచుచు యువకుఁడు విముగ్ధుఁడై విభ్రాంతుఁడై పోవుచున్నాఁడు. దేవినిగూర్చికూడ వాని చిత్తమున పెక్కు సందియము లుదయింప నాతఁడిట్లు వితర్కింపఁ దొడఁగెను. "ఇయుల్లా దేవికి అనేక యమ్మాత వార్తలు తెలియుచుండవచ్చును! కుట్రలు సల్పుటయుం దావె యాంత రేటయుండును! ఆ రంపపమాతఁడు దేవి యుగ్రశిక్షకుఁ డీ దారి ననుసరించి యుఁడుదేంచె నేల! దేవియొక నాతఁడు విశ్వాసఘాతుకము చూపుచుండెనా! ఒక వేళ ఇయుల్లా నన్ను వంచించుచుండవచ్చును!

[illegible] గావిన్నా, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నేనవరికిని [illegible] గాను. [illegible] [illegible] సుందరిని [illegible] [illegible]”

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] శాస్త్రము [illegible] [illegible] నాట్యశాలయందు పల్వురు ద్రష్టల సమక్షమున నానావిధ కాని యింద్రియ వ్యక్తులౌ పాశ్చ్యమున [illegible] లావణ్యము [illegible] సౌభాగ్యముకాదు. అంతటిలో [illegible] చేసి యుత్తించిన అల్లరి కాంగంజు! అంగుచే [illegible] సాగ సాహసింపక నిలచిన తాపసందే నిలచి క్రోధముచే నాడలు నడచు మూపున చేష్టలు పరీక్షింపసాగెను! హాసవద్యక్రీల [illegible] బుఱవును సుందరి ప్రసంగించుచుండెను. ఇంద్రియపంచుఁబోలు [illegible] యుగళమున సత్త్వభావము సుస్పష్ట [illegible] యుండెను! కటాక్షము సూక్ష్మస్పష్ట [illegible] గావించుచుండెను! కోమల కరపల్లవముంచే దొరి మిత్రుని చేదోయి బట్టుకొని సుందరి యిట్లనెను. “మిత్రమా! నేఁడు మిమ్ము [illegible] నేనెంత యానందించుచుంటినో మీరెఱుఁగరు. వేఱ ప్రదేశమున కేగి నే నీనాఁడే మరలివచ్చితిని. ఈ దేశమున పరిచితుఁడయిన [illegible] మొకటి యయినను గానఁబడలేదు. [illegible] [illegible] మాదిరితో [illegible] గలిగి సంతలకు అచ్చెరువు నొందుచున్నాను.”

“మీ మొక్క పర్యాయము చూచిన నిజమువఁజాలు చెప్పు!”

“ఆయనెవరు నాడని వారిని పలువురు మఱచుగు. దానికేమి యిపుడు మీమిత్రునితో నాకుఁ బరిచయము గూర్తురా!”

“బారిషష్ఠదొర మా స్వదేశీయుఁడు. మిత్రమా! ఈతఁ

నామధేయము [illegible] కోరదాని. [illegible] [illegible]."
ఆస్పద [illegible] [illegible] కన్నులతో [illegible] [illegible] సౌందర్యరాశి [illegible] బొరిసఫ్ దొర [illegible] కాంచితిని. ఈ వేదనానుభవము నాకు [illegible] అసహ్యముగా నుండెను. హృత్కేశ్వర [illegible] శ్రోత్రములకు [illegible], [illegible] కుటిల [illegible], [illegible], బింబోష్ఠియు, నగు నొక సుందరితోడి సంగమును అతనికి [illegible] వింతగ నున్నది! ఏమనుటకు నేమి చేయుటకు నాకేమి తోచదాయెను. సుందరమోహనాకృతి [illegible] దృక్కులు నాటి మాటి కాతనిం దాకుచుండెను!

ఈమాటయు నామాటయుం జెప్పి సుందరి "నా యీ జీవన మెట్లున్నది" అని ప్రశ్నించెను.

మొరాటిన్ — మిక్కిల నానందమయముగ నున్నది. నిక్కముగ మీది యదృష్టజీవనము!

స్థిరదృష్టి బొరిసఫ్ దొరపైఁ బరపి కాంతి "విశ్వామిత్రుని యభిప్రాయ మేమయియుండు?" నని యెవ్వ నుద్దేశించి పలికెను.

ఇంక నూరకుండుట వలనగాదని దొర యిట్లనెను. "మిత్రుని యభిప్రాయమే నాయభిప్రాయము. కేవల సుఖానుభవమే జీవనోద్దేశము"

"నిక్కమేనా? మీరామోదము నభిలషింతురని నేను యోచించితిని. ఏదేని రహస్యకార్యము మీద రష్యాదొరతనము వారిచేత మీరు నియుక్తులయితిరని భావించుచున్నాను. దాఁచనేల. ఇట్లని నా సేనాపతి నాకుఁ దెలిపెను! ఏమేమో చెప్పి అతఁడు నాకు విసుఁగుఁ దెచ్చెను!"

"నావిషయము అతఁడు మీతో నేమేమి చెప్పెనది మీకు జ్ఞాపకమున్నదనుకొనెదను."

"జ్ఞాపకమెందుల కుండదు? మేముండు నెలవున కనతిదూరమునందే మీరున్నట్లాతఁడు తెలిపెను. దవ్వుననున్న పేటయందే నా కాపురము!"

"ఏమి! అట్లా! నేనచట వసించుచుంటినో మీకెట్లు తెలుసురా!"

"తెలుసును. ఈవరలో మిమ్ము నే ననేకమారులు చూచి యుంటిని. కుతూహలముతో మిమ్ముగురించి సేనాధిపతి నడుగ నాతఁడు తాము ధనాఢ్యులైన భద్రపురుషులని వచించెను."

"నాపై నాతనికి దయమెండు."

"కావచ్చును. తాము రక్షకభటశాఖయందుఁ బనిచేయుచుందు రని ఆతఁ డనెను."

ఈనుడువు విని దొర యించుక చిన్నబోయి "పరిహాసముగ నాతఁ డట్లని యుండును" అనెను.

మొరాటిన్ — మంచి పరిహాసమే! నేనొక రహస్య పరిశోధకుఁడ నని కూడ చెప్పియుండలేదు గదా!

"లేదు. దొరమాట మాత్రకు అతఁడు చెప్పెను. ఆతఁ డేయుద్దేశ మున నిచటికి వచ్చెనో కూడఁ దెలిపెను."

వెడగు నగవునవ్వి దొర యిట్లనెను. "అట్లయిన నాయాగమనమున కొక యుద్దేశ ముండెనా! విని సంతసించుచున్నాను. ఈ ప్రశంస నాకు మిక్కిలి గౌరవాస్పదమైనదే!"

"విలాసినులపై దృష్టివేసి యీపురికి మీరంపఁబడినట్లు వింటిని."

"అట్లయిన నాయవస్థ మిగుల శోచనీయమైనదే. పలసన విలాసిను లిప్పుడు కేవలము విలాసామోదములందే తేలియాడక పెక్కు దురంతకృత్యములను సల్పుచున్నారు"

"రష్యాయందు వారు నానాకార్యములను సల్పుచుందురు. పారిసునం దెట్లుమసలుచుండిరో చెప్పఁజాలము. అయినను వారిపై నొకకన్నువైచి మెలగుట మాకర్తవ్యము. సేనాధిపతి నాతో నిట్లే చెప్పియున్నాఁడు."

మొరాటిన్ — ఇట్లని నాకతఁడు ముందే తెలిపిన బాగుండెడిది కదా! నేఁగూడ వీరికి దోడుపడియుందును.

"నానుభావులను మీరు విశ్వసింపుట లేదు!"

"బొరిసఫ్ దొర కేవలము [illegible] సంపూర్ణము[illegible]డెను. చేతికందక నా కీ [illegible] రత్నము [illegible] కదా! హృదయంగమమగు [illegible] జాణ [illegible] ఆ ప్రధానకార్యము!"

"ఈ [illegible] కార్యము [illegible]దే! కాని - మీయందు [illegible] మాటల [illegible] తెల్లము కాలేదు"

"[illegible] నే [illegible] చెప్పవలయునా!"

"మా [illegible] నానందించితిని. [illegible] దినములు [illegible]. ఇంకను నరి నాళ్ళు మీతో ప్రమోద [illegible] నను కోరెదను."

సుందరి పలుకు [illegible] మిత్రులిద్దరు సాగిపోయిరి. బొరిసఫ్ దొర సుఖస్వప్నము [illegible] దొడఁగెను! మోహిని కీడను నాసు దరిని హస్తగత [illegible]యించుకొనిన మొదలఁ దాను కృతకృత్యుండు కాజాలునని దొర యోజించెను.

సుందరి — మిత్రమా! నీవిప్పుడేమి తలంచుచున్నావో తెలుపుదురా!

దొర — ఎట్లుగను [illegible] నేను [illegible] నేమి భావించుచున్నానో [illegible] తెలుపగలను!

"నాటక చతుర్థాంకమునందలి విచిత్ర దృశ్యములను గుఱించి నేను యోచించుచున్నాను. [illegible] జీవనమునం దట్టిసంఘటనములు ఘటించును!"

మొరాటిన్ — నాటకములం [illegible] మహాత్మ్యము [illegible] చుండును. మనుష్య ప్రకృతులు, ప్రవృత్తులు పూర్తిగ మారిన ఈనాఁ డట్టి నాని [illegible] తావులేదు.

"మానవుల చిత్తవృత్తియం దెట్టి పరివర్తనమయిన కలిగినదని నే తలంపను: ప్రేమయు [illegible] రాజనీతి [illegible] చోటున్నం [illegible], ఇట్టి వియోగాంత నాటక మొకటి అవలీలగ రచింపఁ బడవచ్చును.

మా దౌంతనము వారికి [illegible] [illegible] [illegible] రాజాజ్ఞన
ముంచెలి ఒక యుద్యోగిని బ్రేమించె [illegible]. రాజునకు విరోధు
యగు నాయకుని [illegible] [illegible] జెయ్యుటకు ప్రేరేప
గుట్రపన్నెనని రోపింప్రు. [illegible] [illegible] ఆయు
ద్యోగి ఉద్యోగ [illegible] రాజ్య[illegible] జనుల్న
మించుచుండ మనోహారుని గుణము [illegible] యత్నింప,
అంశములకు హేతుభూతుడగు దొంగయని [illegible]. అప్రమే
యము[illegible]! వలపులరాణి [illegible] [illegible] [illegible]
దాంబత్యనక్షత్ర [illegible] దేశపి వేయునా! ప్రణయము నిల్చునా!
కఠోర రాజనీతి నిల్చునా!'

దొర — రష్యారాజద్రోహులగు విలాసినులను గూర్చి మీరు కావ్యమాధుర్యముతో వివరించుచున్నారు [illegible]. వారి ప్రవృత్తులను నేను బాగుగ నెఱుంగుదును. వారి [illegible] కఠోరము; సాహసము అద్భుతము. తమ ప్రతిపాలనార్థ మన్నెన దుష్క్రియలు సలుప వారు వెనుదీయరు. వారిచేయరానిపని యేమియు లేదు.

మొరాటిన్ — ఈ ప్రసంగ మింక విరమింపుము. మా వంటి యిరువురు వీరపురుషులు మా యింటికి వచ్చి మీ మానవమున మిమ్ము [illegible] మాకేమయిన అభ్యంతరమా!

"దీనిభావము మీరు మా నిలయమునకు రా నపేక్షించు చుంటిరని కాదా!"

"మీరు నిజము గ్రహించితిరి. మేము సంతోషముతో కాలమూ బుచ్చ నువ్విళు లూరుచున్నాము. మీ యుద్దేశ మేమి!"

"నే డెచటను నృత్యసభలు లేవు."

దొర — మువ్వురము కలిసి భుజించు టానందకరము. మీ ద్వార గింప మానవదనమున కరుదెంతురా!

"స్వగృహమున తప్ప మఱొకరి యింట భోజన మొనరించు నలవాటు నాకు లేదు."

"మీకిందు సజాతీయమున్నదా?"

"ఉన్నది. అది మీవసతి కనతిదూరముందే యున్నదని చెప్పితిని గదా! నే నందొక్కతెనె వసించుచున్నాను. మీనిలయమునఁ గాక మానిలయమునకే విందారగింప రండు."

మొరాటిన్ — మీయాతిథ్యము మాకెంతయు నాహ్లాదకరమై యుండును.

సుందరి తన గృహమునకే యరుదెంచిన బాగుండునని యోచించుచు దొర యూరకుండెను.

సుందరి — నాయాతిథ్యము కర్నలుగారికి సమ్మతము కాదు కాబోలు?

"అట్లన బోకుఁడు. మీయాతిథ్యము నాకత్యంత ప్రియము. మీతో గలిసి మీయింట విందారగించుట కంటె నాకుఁ గావలయున దేమి?"

"మీకు లాతివారగు విలాసినులపై దృష్టి పఱుపుచు అన్యథా నియుక్తులగుదురని దలఁచితిని."

"ఇట్టి సుఖదినమున వారి యాలోచన మన కెందులకు?"

"అట్టి విలాసినులలో నేనొకతెను గానను నిశ్చయమేమి? వారి యం దొకతెకును నాకును బరిచయమున్నట్లు మీకుఁ జెప్పఁదలఁచి యున్నాను. ఆమె నవాకాయిల మంగళామంగళ విషయమును యోచించుచుంటిని. ఒకయుదుకుటుంబమునకు వైచిన మొదల నేఁ గూడ వారిలో నొకతెను గాఁగలుగుదును!"

మురాటిన్ — ఈసాయంసమయమున మీసౌధమున కరుదెంచిన మొదలఁ గుట్రదారులగు కొందఱు బందిపోటుల చేతులఁ జిక్కకొందుమా! మీనుడువులం దిట్టి గూఢార్థమున్నట్లు తోఁచుచున్నది.

నవ్వుచు సుందరి "విద్రోహినులగు విలాసినులు చేయరాని పను లుండవని దొరా తెలిసియుండలేదా!" యనెను.

దొర — విందారగింప నరుదెంచువారికి మాయా విద్రోహినుల యుపతేల! ప్రపంచమందలి మధ్యాంత్రిగారు లండనుకొరకే గూడి విందారగింపవలయునన్నను, మేమందులకు వెనుదీయము. విలాసినులందొకతె యాయనకు నెచ్చెలి, ఆమెను చేపట్టినవారు గూడ నాహ్వానింపుడు. అందఱము కలిసి ఎట్లానందింతుమో చూతురుగాక!

"మీయనుపువులు కడు హృద్యముగ నున్నవి. కాని నేటి విందునకై నా స్నేహితురాలు రాజాలదు. ఆమె రహస్యరక్షకభటుల చేతులంబడి సెంటిపీటర్సు బర్గునకుం గొంపోంబడి యుండును."

మరల నవ్వులాటలు, పరిహాసప్రసంగములు ఆరంభమయినవి. గార్బస్ దొరసాని సబిస్మితయై ప్రేక్షకుల దిక్కుగాం దేఱిచూడ సాగెను. నాటకము మించుమించుగ ముగిసిపోయెను. అకస్మాత్తుగ నామె తన దృక్కులను మఱొక్కదిక్కుగాం బఱపెను. దాపునాపున నున్న రెండాసనములపై నరువుర స్త్రీలు కూర్చుండియుండిరి. వారివెన్క చీకటియందొక పూరుషుని అస్పష్టాకారము చూపట్టుచుండెను.

మెల్లన గార్బను దొరసాని యిట్లనుకొనెను. "ఏమి ఆశ్చర్యము! అతం డిచటి కేతెంచెను!" అనెను.

మొరాటిన్ — ఏమి! అతండు మీ పరిచితుండా!

"అతండు నేడిచటికి వచ్చునని నేదలంచియుండలేదు."

"మీవిలాసినీ సఖమణియే అట్టి వేషమున నిలిచియుండలేదుకదా!" అని పరిహాసవ్యాజమున మొరాటిన్ పలికెను.

"ఎవ్వరైన మీకేమి!"

"ఆయిరువురి యాండువారి వెన్క నిల్చుండినవాండెవరో యొకండు నాతెఱగు వచ్చుచుంటిని ఎంత తేఱిచూచినను అతని మోమునుల్లక్ష్య

యిచట కేమియుఁ గనబడుటలేదు. ఆ యాఁడువారైనను జవ్వనులు కారు. వారిమొగమున సౌందర్యరేఖ యేమియుఁ జూపట్టుటలేదు.”

సుందరి — ఆటుఁగనల సింగారముఁ జూచి నేనెఱుఁగుదును! వారు భోగాపేక్షతో సంచరించు నీచకాంతలు. గొప్పవారి విద్యారకను చేపట్టి పరిణామమూడి నాకు తగ ప్రయత్నములు చేయుచున్నారు. వెనుక నిలిచిన వాని పోలికఁ జూడ, నే నెఱిఁగిన యాతఁడే యని తోఁచుచున్నది. ఎంత విస్మయకరము!

“మీరు తన్నుఁ జూచి నవ్వుచున్న యాతఁ డెఱిఁగినచో ప్రముదిత చిత్తుఁడై మీ మ్రోల నిలచును.”

“అట్లని తలఁపను.”

“అట్లయిన నాతఁడు చాటున దాఁగియుండుట కేదేని కారణ ముండును. అతని గుర్తింపఁగలరేమో పరిశీలింపుఁడు.”

“నేను పేసునందున మీ యిల్ల సమీపమున నుండెను. నాటకాలయమునకు వచ్చువారి నంతిగఁ గుఱుతుపట్టలేను. కర్నలుగారి నడిగిచూడుఁడు.”

కర్నలు లాఁగి పరికింపఁ జూడసాగెను.

సుందరి — దొరగారు గుర్తించియుందురు. అతఁడు రాబర్టు కాఁడా!

రాబర్టు పేరు వినినంతనే దొర యించుక చకితుఁడై “ఏమందురు! రాబర్టా!” అనెను.

“అట్లనే యనుకొనుచున్నాను. మీ రాతని నెప్పుడును జూడనే లేదా!”

“పలుమారు చూచితిని; అతనిని గుర్తుపట్టఁగలను.”

సుందరి — ఆ రమణులిద్దరు రాబర్టును ప్రేమించియుందురు.

దొర — సిరుపేద యయినను నతఁడు వారినిఁ జేపట్ట నంగీకరింపఁ డనుకొనెదను.

వారల నాతట్టుగఁ జూపులు నిలుపుచు గార్బుసు దొరసాని యిట్లనెను. “ఆశ్చర్యమాశ్చర్యము! నేను సరిగనే గుర్తించితిని. కాని

యిప్పు డందు నిలిచిన దానికయి గాని. అతఁ డచ్చటనుండి చీకటిలో వెళ్ళి పోయి యుండును. రాజభటులు నిప్పుడు కాపాడుచున్నటికిని ఎట్టిఫలిక యును లేదు."

"ఆయువకుఁడు నిక్కముగ భాగ్యశాలి యని తోఁచుచున్నది. మీ రాతని చింతయుఁ గూర్చి యున్నట్లు కేల చెప్పరు. ఆయువకుఁ డెట్లు మీ హృదయమును హరించెనో తెలిపెదను" అని మొగలతీన్ పరిహాస పూర్వకముగఁ బలికెను.

కోపదీప్తవదనయై సుందరి యిట్లనెను. "మీ ప్రశ్న మిదుంగను అనుచితమైనది. నా స్నేహితురాలొకతె నాఁడతను గూర్చిన వార్తఁ దెలుప నన్ను వేఁడినది. అందుచే నాతని విషయము ఆతురతఁ దెలిసితిని. ఆమె నాకడ నొక పెట్టెనుంచి, ఆయువకుఁడు కాపాడిన యెడల దాని నాతనికీయ వేఁడెను. నాకన్యక్లేశము లేదు."

దొర చకితుఁడై యిట్లనెను. "పెట్టెను నాకిచ్చినచో దానిని నేనాతని కడ కంపగలను. నేను వాని విలాసము నెఱుంగుదును."

"మీ అనుగ్రహమున కానందించితిని కాని పెట్టెను నేనే స్వయముగ వానిచేతికిచ్చెదనని నా హితురాలికి మాట యిచ్చితి. ఈ కార్యము నాపైఁ బడవేసికొని చిక్కులోఁ బడిపోతిని. ఏమైనను, నేను న్యాయముగ నాతని నివాసమునకు పోఁజాలను. వాని పేరున నొక లేఖ వ్రాయుదును. మా యింటికి వచ్చుట కాతఁ డంగీకరింపక పోఁడని నాయభిప్రాయము."

"ఎందుల కంగీకరింపఁడు! ఇంక కారాగార మొనరింపఁ జెల్లదు. వీలైన, అతఁ డీమహారాత్రముండైన పేరిసునగరమును విడిచిపోవచ్చును. వాని నడువులనుబట్టి చూడ, రేపు అపరాహ్ణకాలమువఱకే పేరిసును విడి చనవలెనని అతఁ డూహించుచున్నట్లు తోఁచుచున్నది."

"అతఁ డీపట్టణమువిడి చన నత్యంతము దగుట అక్కఱయము కాదు. [illegible]పాయమేమో!" అని సుందరి మెల్లగ ననుకొనెను.

దొర — అతఁడు జూచిన నిక్కముగ మీ రెంత యుద్విగ్నులై యుంటిరా! అంతగ జూడవలె నన్న నేఁడే మీకు వానిని జూపెదను.

"అట్లయిన వానితో పని వెంటనే మునిగిపోవును. మన విందున కెట్టి విఘ్నము కలుగ నేరదు."

"మంచిది. నే నిప్పుడే వాని బస కరిగి మాట్లాడుదును. నే బోవు నప్పటికి అతఁ డింట నున్న నో తప్పక మీ వాలికిఁ దోడ్కొత్తును. ఒక వేళ కాన్పించనిచో నా పేరున రెండు పంక్తులు వ్రాసి వానిని రప్పింతును."

"ఒకసారి తెల్లయిన మీ రాత్రి నా నమ్మకమునకుఁ బంపఁ గోలుచో మీ యెడ సదా కృతజ్ఞునై యుందును."

"మీ యింటికిఁ జేర్చి అతఁడు గొనివచ్చుటకై మేము వెళ్ళెదము. ఇంచుక తాళుఁడు. మే మిదే బండిని గొనివచ్చెదము!"

ఇద్దరు మిత్రులు ఆసనములనుండి చనిరి. వానిలో నెవరుగాని మేక్రిమును జూడ లేరు.

నడచుచు నడచుచు మొరాటి యిట్లనెను. "మొదటనే మీకు నేను మంచి యోచనఁ దెల్పితిని గాదా? చోరులలో నొకతె యయినను గాకపోయినను వారితో నీసుందరికి పరిచయమున్నట్లు స్పష్టము యినదికదా! ఇప్పుడు మీరించుక కౌశలమును జూపఁజాలుచో, వారి నన్నిఁట జాలమందే తన్నరుగును పడవేయఁజాలుదుము. ఇంక నెక్కడికి తప్పిపోఁజాలుదురో చూతుముగాక!"

"కాని కడు జాగరూకులము కాకపోయినచో, మన యత్నము లన్నియు వ్యర్థములగును."

ఇద్దరు పలువిధ వెరవుల నాలోచించుకొనుచు మేడమెట్లమీఁది నుండి దిగి యావలకు వచ్చిరి. "వెంటనే మన మొక బండి కుదర్చవలయును. ఇఁక నొక నిముసమయిన నాలసింపరాదు" అని దొర యనెను.

సార్జంటు దొరసాని ననుసరించిచన మేక్సిము కృతసంకల్పుఁడై హితుని సహితముగ దొర నాటకశాలయందుండి నిష్క్రాంతుఁ డగుటఁ జూచియు మఱుఁగుతావునఁ గూర్చుండియుండెను. ఆవ్యక్తి త్వర రిఁక మరల రారని అతఁడు యోజించెను. అందుచే వారింటికి నేఁటికోఁ దిరిగి వచ్చుటను జూచి అతఁ డబ్బురపడి, ఏమి జరుగునో యని చూచుచుండెను. దొరసాని ఆసనమునుండి లేచి తిన్నగ ద్వార మీవలి కరుదెంచి సోపానాభిముఖముగఁ జనెను. దొరయు, మిత్రుఁడును యిరువట్టులనుండి ఆమె ననుసరించి నడువసాగిరి.

“ఏ దిర్యాగు సుందరి వెంటనంటి ఆమె లయమున కనుగుచుండ వచ్చెను. ఈ మూవుర గళీరసఖ్యతయందు నిశ్చయముగ నేదేని రహస్య ముండియుండును. రాత్రి యంతయు వీరి వెన్నంటి వెళ్ల వలసివచ్చినను వెనుదీయక పోయి యీ రహస్య మేమో భేదించి తీర వలె” నని మేక్సిము నిశ్చయించుకొని వారి కన్నులఁ బడకుండ వెంట నడువసాగెను. ప్రాంగణద్వారమునొద్ద నిలిచి చేసన్నచే వారు రెవ తినో పిలిచిరి.

తోడనే ఒకబండి వచ్చి గుమ్మముముందు నిలువఁబడెను. మూవు రును అందు గూరుచుండిరి. ఇఁక తడయుగాదని గ్రహించి బిఱబిఱ అవ్వలికిఁ జని పథ పార్శ్వమున నిలిచియున్న యొక బండిని సమీ పించి, బండివాని చెవిలో నేమో యూది మేక్సిము చివాలున దానిలో నెక్కి కూర్చుండెను. చతురుఁడైన యాబండివాఁడు ప్రక్క నున్న చిన్నమార్గముగుండా ముందుఁ జను శకటము ననుసరించి తన బండిని పోనిచ్చెను. ముందరి శకటము కడు మెల్లఁగ నడుచు చుండెను. అందుచే దాని ననుసరించి చనుట రెండవదానికిఁ గష్టము

కాలేదు. కతిపయనిమేషములు దాఁటి శకటము నడచుచుండెను. బండివాఁడు బండితోలుటయందు బాగుగ నలవాటు పడిన గడసరి. చుట్టుఁ ద్రిప్పి యెక్కువ బాడుగ గొనుటయం దారితేరిన వాఁడు. ముందరి శకటము సార్జంటు దొరసానియొక్క నిర్జన నిలయ సమ్ముఖమున నిలుచుటఁ జూడఁగనే వేక్సీము విస్మయమునకు మేరలేకపోయెను. చతురుఁడైన యాబండివాఁడు "బాబూ! బండిని ఆపుదునా? అందుండి యా స్త్రీ గూడ నడుగ్గము దిగెరి. బండివాని నడ్డగూడ బద్దివేసెను. ఇఁక వానికి బండి అక్కఱలేదనుకొనెద" ననెను.

"త్రోవ కావలిసినంత దూరముండి మెల్లగ బండి తోలుము"

శకటమున గూర్చుండిన యువకుఁడా మువ్వురిదెస దృష్టి సారించుచునే యుండెను. ఆ చుక సేవకితో సహచరసహితయై యా రమణి సౌధమునఁ బ్రవేశించెను. మేడదాటి బండి రోడ్డుమూలను మరలినంతనే వేక్సీము బండివానిభుజముపై దట్టి "గబగబ బండిని కుడిప్రక్కకు మరల్పుము. సందుమూలనే నిలిపియుంచుము. ఈయిరు వది నాణెములను ముందు పుచ్చుకొనుము. బహుశా రాత్రి యంతయు బండి తోలవలసియుండును!" అనెను.

"బాబూ! మీ యుద్దేశము బోధపడినది. నే నింతకుముందే బండి గట్టితిని. నాగుఱ్ఱము రాత్రి యంతయుఁ బాటుపడగలదు."

"మంచిది."

"ఈసారి బైయార్డును గలసికొని వానివలన నిపు డీమేడను గుఱించిన యుదంతము నంతను దెలిసికొని అందేమి జరుగునో చూడవలయు" ననుకొని వేక్సీము జేబునందలి గడియారముఁ జూచి "పదిగంటలకు నరమాత్ర మాయియున్నది. వానిని గలసికొనుటకు వేళ మించలేదు" అని వితర్కించి, బయిడార్డు గృహసమ్ముఖమున కరిగెను. అందుండి సార్జంటుదొరసాని గృహము బాగుగ గన్పట్టు

చుండును. నిశీథమగుటచే నెల్లయెడల నిస్తబ్ధత విరాజిల్లుచున్నది. ఆ వంతయు నిబిడాంధకారబంధురమై యున్నది. ఎచ్చటను గూడ దీపకాంతియే పొడకట్టుటలేదు. బయిడార్డు మేడ క్రింది గది కిటికీనుండిమాత్రము మిణుకు మిణుకుమని యుండుక వెలుతు రీవలికిఁ గన్పట్టుచుండెను. కిటికీచెంత నిలిచి మిక్సము లోనికి తొంగిచూచెను. దీపముముందుఁ గూర్చుండి బయిడార్డు నాఁటిసాయంకాలపు వార్తాపత్రికను జదువుచుండెను. వాని ప్రక్క నొక పెద్దజాగిలము పరుండి యున్నది. పంజరమున నొక రామచిల్క నిదురించుచున్నది. కిటికీ తలుపుపై యువకుఁడు మెల్లఁగ కొట్టెను. అవల నొక మనుష్యాకారము గాంచి తలుపుదెఱచుటకై బయిడార్డు లేచి నిలఁబడెను.

“భయములేదు. నీవు నన్నెఱుఁగుదువు. ఈనెలలో నన్నొకమాఱిందే చూచియుంటివి. ఈయెదుటి సుందరి మేడలో నుండు వికారాంగుని గుఱించిన యుదంతము నీవు చెప్పియుంటివికదా! అపుడు పోలీసుల సాయమున నీయాసామిని పరిశోధించియుంటిమి. జ్ఞప్తికి వచ్చినదా?”

“చిత్తము జ్ఞప్తికివచ్చినది. ఇంతరాత్రివేళ దయచేసితిరేల?”

“నీతో కొంచెము పనియున్నది. తలుపు తెఱువుము.”

“చిత్తము. ఇష్టమువచ్చినంతసేపు కూర్చుండి విశ్రమింపవచ్చును.”

“రెండుగంటలసేపు మాత్రమిందుండి పోవుదును.”

ఇంటి యజమాని యిందుకు తబ్బిబ్బుపడుటఁ జూచి మిక్సిము “ఆయెదుటి మేడలో నిప్పుడేదేని వింత జరుగవచ్చును. ఇఁక నీవల తడయరాదు. త్వరగా తలుపుతీయుము. నేను ఆమేడలోని వారెవ్వరి కన్నులఁబడరాదు!” అనెను.

“తీయుచున్నాను, బాబూ! తీయుచున్నాను.” అని బయిడార్డు తోడనే తలుపు తెఱచెను. లోపలఁ బ్రవేశించి మిక్సిము “వెంటనే

దీపమార్పివేయుము. లేకపోయిన నొకమూలనుంచుము. నామూలముగా నెవరికిఁ గలుగు శ్రమకై ఈయిరువది నాణెములు పుచ్చుకొను" మనెను.

పైకమును జేబునందుంచుకొని, బయిదార్లు దీపము బల్లక్రింద నుంచెను.

మేక్రీసు — ఇటువచ్చి మెల్లగ కిటికిటికీతో నొదిగి కూర్చుండి కాఁపు కాయుచుందము.

యువకుని యింతకరిగి యింటియజమాని యాతఁడు చెప్పినచొప్పున నాచరించెను.

మేక్రీసు — ఆమేడలోని వారెప్పుడు మరలివచ్చిరో యెఱుఁగుదువా?

"ఎవరలివచ్చిరా! వారిజాడగాని కబురుగాని లేనేలేదు. నెలవదిహేను దినముల క్రిందట వికారాంగుఁ డెచటికో పోవుట మీరెఱుఁగుదురుకదా?"

"వారింతకుమున్నే మరలివచ్చిరి. నీవు చూచియుండవు"

"వచ్చుటెవరును జూడలేదు"

"ఇప్పుడు వారందున్నారు"

"బాబూ! పొరఁబడియుందురు. ఆమేడ చాలదినములనుండి పాడువడినది. అందుడు దయ్యములు కాపురమున్నవని అందరు చెప్పుకొనుచున్నారు. దయ్యముల మాటటుండ లెక్కలేని ఎలుకల కది నివాసమైయున్నది."

"ఇప్పుడే యిరువురు పురుషులు ఒకస్త్రీ ఆమేడలోని కరిగిరి. వారందుఁ బ్రవేశించుట నేను స్పష్టముగాఁ జూచితిని!"

"వికారపురుషుఁడు కూడ వారితోనుండెనా?"

"లేదు. ఆ యిరువురు పురుషులు విదేశీయులు. వారల నెఱుఁగుదును! ఆడుది సుందరియగు సార్జంటు దొరసాని!"

"అట్లయిన నాగృహము నిశాచరుల కనవరత మాలవాలమైనది. ఈసంగతి పోలీసులకుఁ దెలుపుదునా?"

"వలెను. ఇప్పుడంతయుజొచ్చి నాకేమిచేయుదురో చూడవలయును. అందుకొఱకే నేను మీయింటికి వచ్చితిని.

"మంచిది. ఈతావునకంతయు బాగుగ కానంబడును."

"ఆమేడనుండి అవ్వలికరుగుటకు మఱొద్వారమైననున్నదా?"

"మేడకు వెనుక నొక తోటయున్నది; ఈదినమే పోలీసు లా తోటను సోదాచేసినప్పుడు నేనుగూడనుంటిని; ఇంటి వెన్క నాకే గుమ్మము కానంబడలేదు."

"చూడుమదిగో రెండవయంతస్థుపై గదిలో దీపము వెలుగుచున్నది."

"అవునవును. పైనగల పెద్దచావిడిలోఁగూడ దీపము వెలుగు చున్నది. నిశ్చయముగా కొందఱాయింటనున్నారు. నిముసములో నా యంతస్థంతయు విద్యుద్దీపకాంతులతోఁ బ్రకాశితమయినది. ఎంత విడ్డూరము! భోజనాగారమందుఁగూడ నొక్కటొక్కటిగ నన్ని దీపములు వెలుగుచున్నవే! సుందరి నేఁడు విందో లేక నృత్య సభయో కావించును. మరికొంతలోనే యింతమంది పరిచారకులెట్లు వచ్చిరి? శంకాభయపీడితులగు నిరుపహారులవా రిప్పుడాయిం టిని జూచిరేని మేడయందు నేఁడు పెనుభూతముల మహాసభ జరుగు చున్నదని తలఁపక మానరు!"

"ఈనడుమ నా మేడలో నెవరును ప్రవేశింపలేదా?"

"మానవులమాట టటుండ, అందొక మార్జాలమయిన ప్రవేశింప లేదు. ఈమేడలోనివా రింకను నిదురింపకున్నయెడల తమ కిటికీల గుండా ఎదుటజరుగుదానినంతయుఁ జూచుచునే యుందురు! అందుచే నిప్పు డేమయిన అల్లరి జరుగవచ్చును. ఆమార్గమున వల్వారు గుంపులై చేరకమానరు!"

"చూడుము, చూడుము, పైచావడి తెరపై మనుష్యచ్ఛాయలు కాన బడుటలేదా?"

"అవును. రెండుఛాయలు పొడవుగా నున్నవి! మూడవదింతుక పొట్టిదియై యున్నది."

"ఇద్దరు పురుషులు. మూడవది వారి హితురాలు. ఇంకనువిందు సల్లాపములు శేషింపలేదు కాబోలు. వారెవ్వరికొఱకో తడయుచున్నట్లు తోచుచున్నది."

"చూడుడు, చూడుడు. ఒకరికొకరు వందనము లాచరించుకొనుచున్నారు. వారిలో నొకఁడు వెడలిపోయెను. అతఁడచటి కరిగియుండును!"

అయిదు నిముసములవరకు ఏమియు జరుగలేదు; రెండు ఛాయ లొకటితో నొకటి కలిసిపోయెను. దీపములు మునుపటట్లే వెలుఁగుచుండెను. హటాత్తుగ తలవాకిలి తలుపులు తెఱువఁబడెను. మొదట నొకఁ డీవల కరుదెంచెను. వాని వెనుక దీపము పట్టుకొని పరిచారకుఁ డొకఁ డీవలికి వచ్చెను. దీపపు వెలుతురులో మేక్సీము బోరిసఫ్ను గుర్తించెను. పరిచారకుని కేదియో చెప్పి దక్షిణాభిముఖముగ దొర చనెను. తోడ్తోడనే మేడతలుపు మూయఁబడెను. సుందరి రెండవపురుషునితో పై అంతస్తుపెంకల చావడీమూల కరుదెంచి, అందలి కిటికీగుండా మార్గమున దూరముగ దృక్కులు పఱపుచుండెను. కొండొకదూర మా చూపులు దొర ననుసరించెను. మేడపై నిలిచిన మిథున మెవరికొఱకో వేచియున్నట్లు చూపట్టెను.

"వీధి చివరవరకు నే నా పోవువాని ననుగమింతును." అని మేక్సీము మెల్లఁగ బయిదార్తుతోఁ జెప్పెను.

"మంచి దట్లే యనుసరింపుము. మెల్లఁగఁ దట్టినయెడల నేను మెల్లఁగ దలుపుతీయుదును."

ఇంటియజమాని మెల్లఁగఁ దలుపు తెఱచెను. యువకుఁ డల్లన నావలి కరిగెను. కొన్నియడుగులదవ్వున బోరిసఫ్ అతని ముందు

నడచుచుండెను. అనతిదూరముగాన మఱొకఁడు మార్గమున మెల్లగఁ బచారు చేయుచుండెను. మేక్సి మాతని గురుతుపట్టెను. వాఁడాతని బండివాఁడు. "ఇదియు నొక మేలే! దొంగ చనినతనే అతఁడే దిక్కుగఁ బోయెనో బండివాఁడు చెప్పఁగలఁడు" అని యువకుఁడనుకొని చీఁకటిలోఁ దాఁగుకొనెను

దొంగ దృతగామియై చనుచు, బండివానిఁజూచి, వాని సమీపమున కరిగెను. ఇరువురు చాలసేపు ప్రసంగించుకొనిరి. మరల దొంగ వడి వడిగ నడువఁదొడఁగెను. అతఁడంధకారమున నదృశ్యుఁడాయెను. మేక్సియు మెల్లగ బండివానిఁ జేరెను. బండివాఁడాతనిఁజూచి నవ్వి యిట్లనెను. "ఆపెద్దమనిషి నాయొద్దనుండి గుట్టు తీయ సమకట్టెను. కాని పాప మాతనియెత్తు పడినదికాదు. బుట్టలోఁ బడవైచితిని. నాబండిని జూడగనే అతనికి సందేహము కల్గెను. వైద్యుని తీసికొని వచ్చితిననియుఁ అతఁడిపెద్దయింటిలోనికి రోగిని జూడఁబోయెననియు, బండిని వానికై నిలిపియుంచితిననియుఁ తడుముకొనకుండ చెప్పితిని. నామాట లాతఁడు నమ్మెను."

"తాతా! నీతెలివితేటలు మెచ్చుకొనదగినవి. నీకు మంచి ఇనామిచ్చెదను. ఎక్కడికైన నిన్నాతఁడు బండి కట్టుమనెనా?"

"కట్టుమనినాఁడు. తనయింటికిఁ దీసికొనిపొమ్మన్నాఁడు. ఇచటి నుండి అది చాలదూరము లేదఁట."

"ఆమూల పేటలోనికిఁ దీసికొని పొమ్మనెనా?"

"అవును. సరిగ నూహించితిరి. నాకాతఁడొక మొహరు ఇచ్చినను, నేను పోవువాఁడను గాను. నావలనఁ దన కేపనియుఁ జరుగదని గ్రహించి ఆతఁడు వెళ్ళిపోయెను అతఁడిపాటికి ఇల్లు సమీపించును."

"చాల తెలివిగ మెలఁగితివి. నీకు మంచి బహుమానమిచ్చెదను.

ఇప్పుడే అతఁడు తిరిగివచ్చును. వానిపై నొక కన్ను వేసి అతనిజాడ కనుపెట్టవలయును మీరు! నేను తిరిగి రాక ... నేమేమి చూచినదియుఁ జెప్పవలయును. అవసరమయినయెడల నిన్ను బిలువ వచ్చునా?"

"తప్పక పిలువుఁడు. 'అసిస్టు' అని పిలిచిన చాలును. ఏదేని కొట్లాట జరిగిననో, కన్ను ఊరకపోల్యుడు. నా భుజ బలమెట్టిదో, నా చేతి దెబ్బయెట్టిదో మీరు కన్నులారఁ జూడఁగలరు!"

"మంచిది. అవసరమయిన యెడల నిన్ను పిలిచెదను"

అని చెప్పి యువకుఁ డందుండి తెఆలి బయిహాస్త్రు గృహమున కరిగి మెల్లఁగఁ దలుపు తట్టెను. ఇంటి యజమానుఁడు తోడనే తలుపుతీసెను. మెక్సీము లోపలఁ బ్రవేశించి "అతఁడు దగ్గర పేటలోనికిఁ బోయెను. మరల తిరిగివచ్చును" అనెను.

"అతఁడు రానంతవఱకు, వారు విందునకై కూర్చుండరు."

"కూరకొనుము. అదిగో! చూడుము! ఇద్దరు మనుష్యులీ దిక్కుగ వచ్చుచున్నారు. చీఁకటిలో మెల్లగ నడగి నడగి, పొంచి పొంచి వచ్చి యారు మేడ గుమ్మమున కిరుప్రక్కల నిట్రాతులవలె నిలువఁబడిరి."

బిఱబిఱ వచ్చు నొకబండి చప్పుడు హటాత్తుగ వినఁబడెను! చూచుచుండ జూచుచుండ పెద్దబండి సుందరి మేడకెదురుగ నిలువఁబడెను. శకటమునుండి ఒకఁడు చివాలున క్రిందికి దిగి గుమ్మమునుండి వ్రేలాడు గంటను మ్రోయించెను. తోడనే తలుపు తెఱచుకొని పరిచారకుఁ డొకఁడీవలికి వచ్చెను. ఆగంతువు వానితో నేమేమో చెప్పి బండి గుమ్మముకడ కరిగి బండివాని కేమో తెలిపి తలుపుతీసెను. తోడనే రాబర్టుబండినుండి దిగి మేడ నెక్కఁగనడచెను; ఇరువురాతని వెన్నంటి చనిరి! ఇదంతయుఁ జూచి మెక్సీము మిగులవిస్మితుఁడై పోయెను. వెన్నంటివచ్చువారితో రాబర్టేమో మాట్లాడుచుండెను. పరిశీలించి

చూడ బలవంతముగ నాకేశిపాశికిఁ గొని పోఁబడినదని తోఁచు చున్నది. మేడతలుపు తెఱచియే యుండెను. గుఱ్ఱములు గుమ్మము కడ నిలిచియే యుండెను. లోపలినుండి వచ్చిన భృత్యుఁడు రాబర్టు ఆగమనమును బ్రతీక్షించుచుండెను.

“ఈ విపరీతమంతయుఁ జూచి, మేడలోఁ జేరినా నాయకుని హత్యఁగావింపఁ దలఁచినట్లు తోఁచుచున్నది. కేఁటిపి చుట్టుప్రక్కల వారిని పిలుచుకొనివచ్చిన బాగుండునని నాకుఁ దోఁచుచున్నది!”

“ఇపుడు కాదిపుడు కాదు. వారి యుద్దేశమేమో కొంచెము కనిపెట్ట వలెను.”

“మీఁది చావడి దక్కఁగ పరికించి చూడుఁడు. తెరపై మరల నిర్వురనీడలు చూపట్టుచున్నవి!”

“మిత్రునితో సుందరి అంత నిలిచియున్నది. బండివచ్చుటమొదలు వారు మరల కిటికీచెంతకు వచ్చిరి.”

“వారింక అచటి తలుపుఁ దెఱువ నెంచుకొనెదరు”

“ఆచప్పుడేమి!”

“మన మేడ మూడవయంతస్థుపైనున్నవారు తమతలుపు తెఱచిరి. చూడుఁడు, దుండగులకు బందెపోటు లెట్లయిన గొనల కన్నులఁ బడకుండ నుండ యత్నించుచున్నారు! చూడుఁడు! తెరపైఁగల నీడలు ప్రక్కకు తొలఁగిపోయినవి. ఇపుడు మనము వీథిపైఁ గన్పించి యేమి జరుగునో పరీక్షింపవలెను.”

కాని వీథియందెట్టి యద్భుతఘటనము సంఘటింపలేదు. నిలిచి యున్న బండి అట్టులే నిలువఁబడియున్నది. ఈవలఁజేరిన మువ్వురు పురుషులు గోడనంటి నిలిచి నిరవృలై కాఁపు గాయుచుండిరి.

ఇర్వురు భృత్యులననుసరించి రాబర్టు గుమ్మము దాపునకరిగెను. మఱొకఁడు అతని వెన్నంటి నడచుచుండెను. మేక్రిము విస్మయము

నతఁడు మరలేకపోయెను. కార్యకర్త్రి బొరిపక్షే నిలయమున బంధితుండై యుండెగదా! తేనె నిశ్చయము అహో గాని పటికిఁ గొంగా నేల! యోచించినకొలఁది మేక్సిము డోలాందోలనమానసుఁడాయెను. కదలక మెదలక వంగి యటువాలి చర్యను చేసి చూడసాగెను.

పోలీసులను పిలువవలెనను మాట సతము సతము నాతని మనసున తట్టెను. కాని అంగీకరించు వేళ కాలేదనియు, నించుక తడయు లేచినను బాంపడి యోచించి అతఁడు నిల్చుకుండెను. ఏ దెబ్బ సరిగా యుండవలెనన్నను, ఇందలి రహస్యమును భేదించితీరవలెనని తోడనే నాతఁడు కృతనిశ్చయుఁ డయ్యెను.

రాబర్టు నేడకున్నముగా కాలిడగనే, నిశీథిని నిస్తబ్ధతను భేదించుచు "కొక్కొరోకో! కొక్కొరోకో! కొ — క్కొ — రో — కో!" అను కూఁత వినఁబడెను.

"మూడవయంతస్తుపై అద్దెకున్న ఒకఁడు మందివాన్యాగాఁడు. ఇపుడు జరిగే తమాషా పరీక్షింపుడు!" అని మెల్లగ మేక్సిము నుద్దేశించి బయిడార్డు పలికెను.

మేక్సిమాశ్చర్యపడెను. పిక్కిలోని పరిచారకుల కేకలువిని అదేమి యని యతఁడు పైకి తలయెత్తి చూచెను. ఎవ్వరు కాన్పించలేదు. మరలహఠాత్తుగ కుక్కుటధ్వని యయ్యెను. రాబర్టు వడివడిగలోపలఁ బ్రవేశించెను. పరిచారకులు త్రోవ విడిచిరి. రాబర్టుతోనున్న ముగ్గురుభృత్యులలో నొకఁడాతని వెన్నంటి లోనికిచనెను. తక్కుంగల యిరువురువ్యక్తులు లోపలఁబ్రవేశింప నుద్యమింప గుమ్మముకడ గల పరిచారకుఁ డేమినచించెనోగాని వారక్కడే నిలువఁబడిపోయిరి. గుఱ్ఱపు వాఁడపుడు కళ్లెమును బండి తలుపునకుఁ గట్టివైచి పైనుండి క్రిందికి గుభాలున దుమికి, గోడనంటి నిలిచియున్న పరిచారకులలో నొకని చేతియందు కొరడాయుంచెను. వాఁడు దానిని గైకొని తరగనమ్మ

ఖమున కరిగి నిలువఁబడెను. ఈవలివైపునకుఁ దిరిగి, గుఱ్ఱపువాఁడు నలుదిక్కులు పరీక్షింపఁదొడఁగెను. మేక్సిము కృత్యములాకిని మొగమున బడెను. తోడనే యువకుఁడు వానిని గుర్తించెను. అతఁడు గుఱ్ఱపువాని వేషము ధరించిన బొరిషఫ్ దొర!

వానిరూపమునుగాంచి మేక్సిము కుక్కలిచిక్కుపడెను. దాపున నున్న బయిపర్డు మిందునకుఁ దేకిచూచి యువకునుద్దేశించి యిట్లనెను. "చూడుఁడు! చూడుఁడు! పైగానుండలి దీపములన్నియు నకస్మాత్తుగ నారిపోయినవి. అతిథులు రాఁగనే లోనివారు దీపముల నిట్టె యార్పివైచిరి. ఏమి యద్భుతము. చీకటి కోణమందుండి వారందఱు కలిసి దాగిలిమూఁత లాడుచున్నారా! ఇంటియొడయుఁడు లభించిన గుఱ్ఱపువేషధారుఁ డీవిపరీతముఁజూచి విస్మితుఁడగుచున్నాఁడు. చూడుఁడు! అతఁడు వెనుకకు మరలి పైకి చూపుల నెల్లు సారించుచుండెనో! ఏమి మాయ! నిమిషములో నెట్టిమార్పు! మేడ యంతయును గాఢతమోనావృతమైపోయినది."

బొరిషఫ్ కొండొకవడి వీధిసందున నిలిచి, ఏదియో యోచించి పదఁవడి వెన్కకుఁ దిరిగి సంగికట్టుగఁ జూపులు సారింపఁదొడఁగెను. కోడికూత కూసినవాఁ డింకను ఎదుటి మేడపై నిలువఁబడియుండెనేమో పరీక్షింప నతఁడట్లు చూచుచున్నట్లు తోఁచెను. కూఁత కూసిన వ్యక్తి యూరకొనియుండెను. దొర యపుడు సుందరి మేడవైపునకుఁ దిరిగి, సగము మూయఁబడియున్న ద్వారప్రాంతమున కరిగెను. గుమ్మమున కిరుపట్టుల నపుడు కూడ వాని యనుచరులు కాపుగాయుచుండిరి. ఇంచుక తెఱువఁబడిన తలుపుగుండా అతఁడు లోపలఁ బ్రవేశింప యత్నించినంతనే, దివాలున కవాటము బంధింపఁబడెను.

"బాగు! బాగు! మంచి పరాభవమయినది. యజమాని నాశ్వ

సించినట్లు తన్నుఁగూడ విందునకై పిలిచినట్లు గుఱ్ఱపువాఁడు తలఁచెను గాఁబోలు!" అని బయిడార్లు పలికెను.

"అతఁడు గుఱ్ఱపువాఁడు కాఁడోయి" అని మెల్లగ మేక్రిమనెను.

"అట్లయిన ముందు నాకుఁ గూడ కొంచెము సంశయము కలిగెను. ఓ! చూడుఁడు, చూడుఁడు. అతఁ డెట్లు కొమ్మలు ప్రాక్కిన కోతివలె చిందులు ద్రొక్కుచున్నాఁడో! ఒకతెలుఁగుకథయందు కవాటమునెట్లు గుంజాము ద్రొద్దుమ తన్నుచు రోజును బడితెతో బాదుచుండెనో! ఈవల నున్న పరిచారకులుకూడ ఆతనితోఁ గలిసి తలుపుపై పిడిగుద్దులు కురిపించుచున్నారు. కాని వారెంత తన్నుకొన్నను ఎంత కొట్టుకొన్నను, ఆతలుపుఁ బ్రద్దలగునది కాదు. అది యుక్కుతలుపు. ఓ! ఎంత అల్లరి చేయుచున్నారో చూడుఁడు. చుట్టుప్రక్కవారందరు లేచి యిటకే పర్వెత్తికొని వత్తురు."

"వచ్చిన మేలే!"

"ఏమి యబ్బురము! మన మేడమీఁది వాఁడింకను క్రిందికి దిగి పోలీసులను పిలుచుట లేదేల!"

'ఊరకుండుము! మేడపై చావడి కిటికీ యొకటి తెఱువబడుచున్నది. ఎవఁడో ఒకఁడచట నిలుచుండియున్నాఁడు.'

"అతఁ డెవరో వెన్ను జూచి గుర్తింపఁగలిగితిని. లోనికిఁ జనిన యువతిని ననుసరించి పోయిన పరిచారకుఁడు, గుఱ్ఱపు వేషధారుఁడు కిటికీ క్రిందకి చనుచుండెను. వారేదో మాట్లాడు కొందురు."

"వారేమనుకొందురో వినవలయును. — మెల్లగ మన కిటికీ కొంచెము తెఱువుము."

మందిరి మేడపై నిలిచినవాఁడును బారిషఫ్‌ను గడు తత్తరమున నేదియో ప్రసంగించుకొనుచుండిరి. కాని రష్యా భాషయందు వారు మాట్లాడుకొనుచున్నందున, ప్రసంగమేమో మెక్రిము బయిడార్లు

లకు బోధపడలేదు.

"సార్జంటు దొరసాని, రాయన్న, శిరస్త్రాణధారులు — ఈమూవు రిచటి కరిగియుండుము!" అని మొక్కి యనెను.

"చెప్పలేము. చూడుడు. మేడమీఁద నిలిచియున్న వానికి సాయమునల్పుచున్న గాంవోలు గుఱ్ఱపువాఁడు బండిని నడిగ కిటికీ క్రిందికి తోలుకొని పోవును. పైనున్న బండిమీఁది కెగురుట కంత కష్టముగాదు. వారు మెల్లగా దుముకొనిలు పారిపోవచ్చును. ఇఁక మన కిటికీ మూసివేయుదును."

"నీవూహించినది సరికాదు, మేడమీఁదివాఁడు క్రిందికి దిగడు. బండిమీఁదివారే మేడపై కెక్కనుంకించుచున్నారు. చూడుము! ఇర్వురు మెల్లగ బండి పైభాగమున కెట్లుగ ప్రాకుచున్నారో. బండిమీఁదనుండి వారు నేర్పున పైకిఁ జేరుదురు."

"ఆహా! ఏమి! వారిసాహసము! పైకెగప్రాకి కిటికీ పగులగొట్టి లోపలప్రవేశింప నుంకించుచున్నారు. ఏమి! ఆముండగుల మొండి ధైర్యము! వారు తప్పక బందిపోటులే. ఎట్లయిన మనము దొంగల నామేడఁ జొరనీయరాదు. మీరడ్డుపెట్టని యెడల చుట్టుప్రక్కల వారిని బిలిచికొని వత్తును. అందరకిని నేఁడు నిద్రాదేవత బాగుగ నావేశించినట్లున్నది."

"నే నేల అడ్డుకొనెదను?"

"ఇపుడే వారిని బట్టఁ గలిగిన మేలు. ముండగులను పాఱిపోనీయరాదు. నేనేపోయి అంపటిని నిదురనుండి మేల్కొలుపుదును."

యువకుని పల్కులు ముగియకమున్నె మఱొకమారు కోడికూఁత వినబడినది. తోడనే "ఖూనీ!" "ఖూనీ!" "బందిపోటులు!" "దొంగలు" "దొంగలు" అను కేకలు వినఁబడెను.

గుఱ్ఱపుబండిపై నిలిచి మేడమీఁది కెక్క నుంకించువారిర్వు

రాకేకలు విని అట్టి నలువంకలనుండి పోయిరి. బయిడార్డు మేడ కిటికీలన్నియుఁ దెఱువఁబడెను. "అందఱును లేచిరి. ఇపుడు మంచి తమాషా జరుగును" అని ఆనందపూర్వకముగ, మేడ యజమానుఁడు పలికెను.

నిముసములో నా తావున పెద్ద అల్లరి పుట్టెను. ఒకఁడు పెద్దస్వరమున "ఏమి ఘోరము! ఎవరో దొంగలు బండివాళ్లు కిటికీలు తెఱచి లోపలఁ బ్రవేశించుచున్నారు. పోలీసులను పిలువుఁడు — "పోలీస్! పోలీస్!" అని కేకలు పెట్టెను. అప్పుడే నందుండియు "కూనీ చేయుము, కూనీచేయుము — తుపాకి పేల్చుము పేల్చుము" అని స్త్రీ స్వరము వినఁబడినది.

"దుర్మతీ! పోకుము! నిలువుము! ఇదె నీపాలిటి కరణచెదను. తుపాకి తుపాకీ ఎచట!" అను మఱొక శబ్దము వినఁబడెను.

మేక్ని బోరిపఫ్‌దొరపై దృష్టినిలిపి యుండెను. తాను దలంపని యీవిపరీతమునకు దొర భయము జెందెను. మొగముఁజూచిన, వాని చిత్తము విచలితమైనట్లు తోఁచుచుండెను. క్రోధముచే నతఁడు కంపించి పోవుచుండెను. అల్లరిచేయుచు చుట్టును గుమిగూడిన వారి కతఁడు పిడికిలిఁజూపుచు కనుబొమ్మలెగరఁజేయుచు లేనిగాంభీర్యముఁ జూపఁదొడఁగెను. ఇఁక పలాయనమునకన్న వేఱువెరవు లేదని త్రుటిలో నాతఁడు గ్రహించెను. అతని నౌకరు బండి మీఁదినుండి ఒకఁడు నేల కుఱికెను. మేడ యుంతస్థుమీఁద నున్నవాఁడు చివాలున బండిమీఁది కుఱికి మఱొక దుముకున నేలపైఁబడెను. అత్తఱి హఠాత్తుగ బయిడార్డు మేడక్రింది గదినుండి పిస్తోలు చప్పుడు వినఁబడెను. బోరిపఫ్ కడుతత్తరమున తన బలగముతో బండిలోనికుఱికెను. వాని పరిచారకుఁ డొకఁడు బండి ముందుభాగమున కెగిరి విద్యుద్వేగమున దక్షిణదిశగ శకటమును దోలెను. నిముసములో నది అంధకారమున లీనమయ్యెను.

"పారిపోవుచున్నారు, దొంగలు పారిపోవుచున్నారు. దాఁటిపో

నీయకూడదని. తరిమి తరిమి వారిని పట్టుకొనను. అదే సుందరి పోలీసు స్టేషను ఉన్నది. బండిని నిలుపు చేయవలెను" అని బయిబార్డు ఆజ్ఞయును మేక్సిమును ముందునకుం బురికొల్పెను. బయిబార్డు మేక్సిములు రాజపథముం బడిరి. బోర్నిషఫ్ను పట్టుకొనవలెనని యువతికి కంత యాతురత లేదు. కాని రాజద్రోహి, సుందరి, అక్రమికుఁడు — ఈముగ్గురు నేనును వారో ఎఱుంగనాతఁ డుత్కంఠితుఁ డాయెను. వారా మేడయందు బంధింపఁబడిరనియు, బయిబార్డు మేడయందున్న వారి సాయముఁ గొని వారిని విడిపింపవలయుననియు నాతఁడు యోజించెను. ఇంతలో నాతఁడీవలిలోఁ గుదుర్చుకొనిన బండివచ్చి అతనిముందు నిలిచెను. పిస్తోలు శబ్దమువిని, వేగమున బండివాఁడు దానిని తోలుకొనివచ్చెను.

బయిబార్డు — ఇదిగో బండి. ఇఁక వారిని వెంటఁబడుదము.

బండివాఁడు — బాబయ్యా! నా గుఱ్ఱపుబండి సామాన్యమైనది కాదు. దానిగుఱ్ఱము ఎక్కువ వెలగలది. శ్రేష్ఠమైనది. మంచిదయినను నాగుఱ్ఱము పందెమున దానిని గెలువనేరదు.

మేక్సి యింక ముందునకుఁ జనలేదు.

ఇంతలో పిస్తోలుశబ్దమునువిని చుట్టుప్రక్కలవారి యిండ్లఁ గోలాహల ముదయించెను. బయిబార్డు మేడలోని వారంద ఱొక్కరొక్కరుగ నీవలి కరుదెంచి గుమిగూడిరి. సుందరి సౌధమును పరిశోధింప వారి సాయముఁ బడయనెంచి మేక్సిము "ఈ యద్భుత ఘటనమును నేను కన్నులారఁ జూచితిని. ఈ దుండగ మేమో మనము కనుగొని తీరవలయును!" అనెను.

వారిలో వృద్ధుఁ డొకఁడు గంభీరస్వరమున "అయ్యా! తమ రెవరు?" అని ప్రశ్నించెను.

వృద్ధుని వాక్యంబునకు యువకునకు కినుక జనించినను దానిని ప్రకాశింపనీయక వారి నెట్టులయిన సంతృప్తి పఱుప దలంచి యాతఁ డిట్లనెను. "ఇందేమియు నాకుఁ బ్రసక్తిలేనివాఁడ నగుటచే వీరారు సందే

హించుచున్నాను. కాని నే నీ మేడయందు మానితో నించుక ప్రసంగింప వలెనని వచ్చితిని. మాటలిపోవ్వ మంచి సింహలో బందిపోటులు బండి మీఁదవచ్చినవి. వాని తోడుకోని వారికి సాయము సలుపనెంచి నేనింక వేచియుంటిని. కొంతసమయము కష్టమ్మునకు నేను మేల్కొంటిని"

వృద్ధుఁడు — ఓహో! నాణిజ్యమున వానికొంతో నేనన్నది.

బయుడాక్ష మేడలోనుండు కోఁడు "మీరాతుం కోరికముందు పనిచేయు కిరకని నేను బాగుగ నెఱుఁగుదును." అనెను.

మేక్నిము — అటులనా?

"మా యిద్దరకు బాల్య మైత్రికలదు — గోలాప్డైనా! అతని నీవుకూడ నెఱుఁగుదువుగా నా?"

రెండవపూతఁడు — ఎఱుఁగుదును.

మేక్నిము — అతఁడు నాకు ప్రియమిత్రుఁడు. నేఁ డాతని మిత్రు లిద్దరి దర్శనముచుననుకలకు మిగుల సంతసించుచున్నాను.

ఈలిగోలాహాలమించుక యుడగిన పిదప నుంకరి మేడలోనికరిగి పరిశోధనముగావింప వారు నిశ్చయించిరి నూతన మిత్రులిద్దరను దోడ్కొని మేక్నిము మేడమీఁదికెక్కి భోజనాగారమున ప్రవేశించెను. మిత్రులలో నొకఁడు దీపము వెలిగించెను. అందెవరును లేరు. అచటి బల్లపై భోజన పాత్రములు మాత్రము పేర్చబడియుండెను. కాని అందేపదార్థము గూరట్టలేదు. పైగను తలుపు లన్నియు బంధింపఁబడియుండెను. మేక్నిము నూతన మిత్రు లిద్దరు యింటివారి నుద్దేశించి కేకలిడుచుండ నింతలో పోలీసు లచటికి వచ్చిచేరు కొనిరి. క్రిందనున్న వారు దొంగల వృత్తాంతమంతయు వారికి బోధ పఱచిరి. పోలీసుల సాయముకేని దే మేడను దాను సోదాచేయు గాదని గ్రహించి మేక్నిము సహచరు లిద్దరతోఁ గ్రిందికి దిగెను.

రక్షకభటులు లోపలఁ బ్రవేశించిరి. సౌధాభ్యంతరము ఘోరాంధ

కారబంధురమై యుండెను. ఇంతలో బయిదాస్తుకూడ నొక లాంతరును గొని వచ్చెను. కచేరి, భోజనగృహము, ప్రసాధనాగారము మున్నగు తావుల పోలీసులు బాగుగ వెదకి చూచిరి. ఎందును ఎవరును కానఁబడలేదు. పడఁపడి అందఱు మేడవెనుక తట్టునకున్న ఉద్యానముఁ బ్రవేశించి, దానిని కలయ వెదుకఁ జొచ్చిరి. ఎవరును దృగ్గోచరముకాలేదు. మేక్సిము అనుచరులు లాంతరునెత్తి చెట్లకొమ్మలను, చుట్టు గోడను బరీక్షింపఁదొడఁగిరి.

"అదిగో గోడకొక నిచ్చెన యున్నది." అని మేక్సిము కేక వేసెను.

"పారిపోయిరి! గోడ కావలివైపున పెద్ద మైదానమున్నది. ఈ పాటికి వారు చాలదూరము పారిపోవుదురు" అని బయిదాస్తు పలికెను.

పోలీసు నాయకుడు ప్రాకారమెక్కి పరీక్షించెను. అవతలితట్టు కూడ నట్లే నిచ్చెన యొకటి వేయబడియుండెను. ఇంటిలోనివారు పారిపోయిరని స్పష్టముగ నందఱికి బోధపడెను. పోలీసుల యత్నమంతయు వ్యర్థమైపోయెను. అందుకూడని వారి పేరులను వ్రాసికొని భటనాయకుఁ డనుచరులతో నచ్చటనుండి నిష్క్రమించెను. మేక్సిము కూడ తనవేషమును విలాసమునకు పోవసాగెను. కాని ఆ నాఁటి రాత్రి తాను చూచిన విపరీత సంఘటనము నాతఁడు పోలీసులకుఁ బ్రకాశ పెట్టలేదు. బయిదాస్తునకు తగుబహుమానము నొసఁగి తనకై వేచి యున్న అద్దెబండినెక్కి అతఁడు వెడలిపోయెను. పోవుతఱి నూతన మిత్రుల నాతఁడు తన నిలయమునకు విందునకై యాహ్వానించెను.

౭

ఆరాత్రి తాను గాంచిన విచిత్రసంఘటనము లాశ్చర్యసంభ్రమ సంశయములకు జోటొసంగుచుఁ జిత్తమును విచలితము చేయుచుండ మేక్సిము నిజావాసముఁ జేరి పరుండెను. కాని కన్నులుమూసినను, నిద్ర

ప్రావస్థయందే యతడు శేషించిన రేయి గడపవలసి వచ్చెను. ప్రభాతమైన [illegible] కనులు [illegible] లేచెను.

అపుడు కూడ నతడు [illegible] ప్రశాంతి చేకూర్పగోన యత్నించెను [illegible] రేయి [illegible] కూర్చిన తలంపులే చిత్రమైన [illegible] నోడగెను. "నాటకశాలలో దర్శన మొసంగిన యా త్రిలోకసుందరి [illegible] ద్వార కపహృతయగుట నిజము. ద్వార పాలకుడే [illegible] కాలమున రాబర్టు నపహరించినది. మనోమోహిని యగు నా సీమంతిని [illegible] సహకారిణి యయి విభిన్నహస్తుడగు [illegible] సఖి. కాని కార్యకర్త యగు రాబర్టునకును నామెకును సంబంధమేమి? ఆమె [illegible] కోసమై దోల నామెయంత [illegible] లంఘించెను? ఇట్టి [illegible] నెట్టి బంధనము లేకున్న యెడల నిట్టి [illegible] ఘటించ జాలునా? యోచించి చూడ యతడు [illegible] కాని, ఆమె [illegible] యందు సహచరుడై [illegible] చున్నది. ముగ్ధమనోహరమైన ఎలిసు కుమారిని రాబర్టు వంచించి [illegible]. అతడా బాలపవిత్రపాణి పక్షమునందుండుట కష్టముకాదు. దొంగల నాయకియగు నా యపూర్వ సుందరియొక్క ప్రేమాభిలాషి కాకయెడల, ఆమెకతడే చిత్తవిక్రయము మొనరింపకున్న యెడల, [illegible] పిదప నామెనుగూడి యతడదృశ్యుడు కానేల? అట్లగుచో నిందొక రహస్యభావన ముండియుండును. ఆమె యా నిగూఢ ప్రదేశమునకు తన ప్రేమోపాసకుని దాచి అతనిఁ గూడి సుఖవనధి మునుఁగుచుఁ దేలుచు నుండవచ్చును. ఆహా! యోచించినకొలఁది నా హృదయము పశ్చాత్తాప పరిపూర్ణ మగుచున్నది. రాబర్టు అపరాధియనుటలో మాత్రము అన్యథా తలంపలేదు. నేనే భ్రాంతిచేతనుండనయి యీదుష్టునిఁ గాపాడ యత్నించుచున్నాను. ఆహా! ఎలిస్! కుసుమకోమలహృదయవగు

నీవు దేవునిగ భావించు యొకపరాత్పరుని నీకేనదు సర్వస్వము సమర్పణ మొనరించితివో అట్టి నిర్మల గంభీరమహోదధి మించి పైనెను! ఇంచుకైన వివేకముండు లాలోచించక యీమహాత్ముని నత్తు మును సమర్థింప దొంకొని నేనెట్టి మూర్ఖుడనైతిని! నీవు గుణము నిజముగ సంశయింపదగినది. ముందే సంశయించితి. కాని ఇమాల్డా దేవి వేఱుతలంపును నామనసునకుం జొనిపి, అమాయకురాలయిన [illegible] చిత్తమును గూడ మునుపటి తలంపునకు మరల్చెనైన, నిర్వ్యాజోత్కృష్టమైన ఆమె ప్రేమప్రదీపము నారిపోయినది. కనుకనే యీ విపరీత ఘటనములు నిస్సంశయముగ రాబట్టునట్టి ప్రతిఫలములయి కనిపించుచున్నవి.

అనుతాప విదగ్ధ హృదయుండైన మేక్బెత్ తనయొక్క ఇమాల్డా దేవి తామె యస్త్రశిక్షితుని విశ్వాసఘాతుకము నెఱింగించి, పినవ ఎలిను వాలకరిగ ఆమె మోహాపురిదికను పటుమాయము గావించి నైరాశ్యపీడిత చిత్తుండైన పిగసరీ కాశ్యాస ముసగవలెనని నిశ్చయించుకొనెను. సంకల్పానుసార మాచరింప నతండవ్వలికి జనుచుండ వలువలు ధరించుచుండ పరిచారకుండు డగ్గఱెందు ఎవరో పెద్దమనిషి అతనిదర్శన మపేక్షించుచు వెలుపలవేచి యుండెనని తెల్పి వానిచేతి యందొక చీటినొసంగెను. దాని చదివినవాఁడగు విలాగస్ పేరుజూచి అతని రాక కేదేని ముఖ్యోద్దేశ ముండునని యూహించి వానిని గొని రమ్మని యువకుడు పరిచారకుని కాజ్ఞనొసంగెను. వైద్యుడు మేక్బెమున్న యాగారమునఁ బ్రవేశించెను.

వైద్యుఁడు — హఠాత్తుగ నన్నుఁ జూచి మీరాశ్చర్యపడుచున్నారు గాఁబోలు.

మేక్బెత్ — ఆశ్చర్యమే కాదు ఆనందము కూడ పొందుచున్నాను.

“మీరు క్షుల్లక నౌకరివంటి దట్టివ వాంఛింపనియెడల నే నీనమయమున నిచటికి వచ్చువాఁడను గాను.”

"ఇప్పట్లో దేవినిగుఱించి చెప్పలే దనుకొనెదను. ఆమె యెట్లున్నది?"

"బాగుగనే యున్నదనుకొనెదను. నేటియుదయమునుండి నేనామెను చూడలేదు!"

"పాపమామె లేవలేని యవస్థయం దుండుటగూర్చి మిగుల విచారించితిని."

"అట్లయిన మీరామెను జూచియున్నారా?"

యువకుఁ డతరదంశన మొనరించుకొనెను. కాని యింక గుట్టునిలుపుకొను నుపాయములేదు. అతని సంకల్పము వ్యర్థమైపోయినది. అంతరంగమందలి భావము నాననమునఁ దోఁపనీయక అతఁడిట్లనెను.

"అవును, ఆమెను జూచితిని; కాని నేను మీమాట మఱువలేను. ఆమెతో విశేషకాలము ప్రసంగింపలేదు."

"నామాట పాటింప కున్నందుల కామెను నేనేమియు నిందలింపను. దానివలనఁ బ్రయోజనము లేదు. ఆమె నామాట వినునది కాదు. మీపై నామెకుఁ బ్రీతి మెండు. చిత్తము సవుసవు దన్యథా మరల్చుచుండినయెడల సత్వరమే స్వస్థత చేకూరుననుట ఆమె యభిప్రాయము! — నేనిప్పు డామె విషయమై ప్రసంగింప మీయొద్దకు రాలేదు."

"అట్లయిన నెవరినిగుఱించి ప్రసంగించుదురు?"

"రెండు నెలలకు మున్నొకనాటి సాయంకాలమున నాటకశాలయందు మీకొక సౌందర్యతిలకను జూపించితిని. జ్ఞాపకమున్నదా?"

"చిత్తము."

"మఱునాటి యుదయమున నాయువతి చతురతగుఱించి చెప్పుచు నామె యుదంతము నెఱుఁగ మీరు కుతూహలపడితిరిగదా! పిదప మీ రామెను కలిసికొన్నారా?"

ప్రశ్నకు యువకుఁడబ్బురపడి గుట్టుబయల్పెట్ట దొరకొనక "మఱొకమారామెను నాటకశాలయందుఁ జూచితి" ననెను.

"మీరామెతో ప్రసంగించినారా?"

"లేదు. ఆమెతో నప్పుడొక విదేశీయుఁ డుండెను."

"ఈవిషయమున నిఁక సందియము లేదు" అని పిల్లింగ్ దనలో ననుకొని చికిత్సకుఁడు ముహూర్తకాల మూరకుండి యేదియో యోచింపఁదొడఁగెను.

మేక్సిము — మీరా కాంత నెఱుఁగుదురా?

"నాకుఁ బరిచితుఁడయిన వ్యక్తియొకఁ డామె నెఱుఁగును. ఆమెను గుఱించి యతఁడొక యద్భుతమైన కథను జెప్పినాఁడు. దానిని మీకుఁ దెలుప నరుదెంచితిని. స్వచ్ఛంద విహారిణియగు నాసీమంతిని రష్యా దొరతనమువారియెడ ద్రోహమాపాదించిన విలాసినులలో నొకతె!"

మేక్సిము అబ్బురము నభినయించి "ఏమి! ఇది నమ్మఁదగినదే! ఆసుందరినిగుఱించి మీమిత్రుఁడు తెలిపినది సత్యమైన యుదంతమేనా?" అనెను.

"అతఁడు తెలిపినది సత్యేతరము కాఁజాలదు. ఇపుడే అది ఋజువు చేయఁగలను."

"సుందరి మరల తన నిలయమున కరుదెంచెనని యతఁడు తెలిపెనా?"

"తెలిపెను. దాని నెఱింగించుటకే నేనిపుడిచటికి వచ్చితిని. నిన్ననే యామె యరుదెంచెను. ఇపుడామె తన గేహమున నున్నది."

"మీమిత్రుఁడు పొరబడినాఁడు. ఆమె యిప్పుడా సౌధమున లేదు."

"నిన్న సంధ్యాసమయమున ఆమె యందుండెను. రాత్రి సమయమున నామె యవ్వలి కరిగియుండును. ఇపుడా స్త్రీ పేరినగరమున కేలయరుదెంచెనో యెఱుఁగుదురా? సహచరుల నావసరమున గలిసికొనుటకే ఆమె విచ్చేసినది. నాకీయుదంతముఁ దెల్పిన వ్యక్తి నాకెంతొ బాల్యప్రియుఁడు. అతఁడు మీయంతరంగ మిత్రుఁ డనుకొనెదను."

"ఎవరతఁడు!"

"రాబర్టు."

"ఏమి! రాబర్టా!"

"అవును. ఆ మనుష్యునికి శుభముగూర్చ యత్నించుచుండు శ్రీమతి ఎట్టా దేవి నిజముగ భ్రమలోఁ బడి నట్టి వ్యక్తి యని గ్రహింపఁగలిగినారా!"

"దేవి మతికి హితకాంక్షిణి యను సంగతి నేనెఱుంగనే యెఱుఁగను."

స్మితముఖుఁడై చికిత్సకుఁ డిట్లనెను. "అవును — అవును — సంగతి గుట్టుగనుండ నామె మీతోఁ జెప్పియుండెను. తానొనరించు పూనికకు నేనంగీకరించినందున నామె యందు నాపై విశ్వాసముంచి యున్నది. రాబర్టును వెతకి పట్టుకొనుటకు మీరు మాట యిచ్చినట్లు కూడ నేనెఱుంగుదును. నాకేదియుఁ దెలియకుండగ లేదు."

"ఆహా! మీరేమనుచున్నారో నాకు బోధపడుట లేదు" అని మేక్రి కంపితస్వరమున పల్కెను.

"మీరు కలవరాగ్రస్తులగుట విచిత్రముగనున్నది. దేవి నాకంతయు సవిస్తరముగఁ దెలిపివేసినది. అందుచే మహ్మదాసిని గురించి ఏమియు నడుగఁ బనిలేదు. మీరు మిక్కిలి యాతురతతో నెవరిని వెదకుచున్నారో, వారిని గురించి ముఖ్యవార్తఁ దెలుప వచ్చితిని. రాబర్టు పుడచట నున్నాఁడో నేను బాగుగ నెఱుంగుదును."

"ఎచటనున్నాఁడు?"

"అతనిని గురించిన జోక్యము మీకేమియు నక్కఱలేదని ఇంతకు మున్నే కదా మీకు తెల్పితిని. వాని యునికి నెఱుఁగుటకై మీరింత తొందరపడుచుంటి రేల?"

మేక్రి మస్తకము నవనత మొనరించెను. చికిత్సకుఁడు రహస్యములను జాలవఱకు భేదించెననియు, దేవి కాతఁడు విశ్వాసభాజనుఁడగుటచే నామె నిగూఢోద్దేశములను దెలిసియుండుననియు యువకుఁడు గ్రహించెను.

చికిత్సకుడు — [illegible]. [illegible] శాస్త్రమున [illegible] త్రమును నావించి దేవి [illegible] జరిగి పోయెను. ఇప్పుడు మీకు [illegible] సాధించుచున్నాను. తెలియు కొంటివేని, [illegible] చెప్పగలవారలు దురు. పాప మూలము [illegible] యున్నాడు. వాని నిప్పుడు బయటకు [illegible] అనుకొని [illegible] గలవారలు దురు. అతడు [illegible] బయట [illegible] నుండును, కాని మీరా మాంత్రికులు [illegible] కలుసుకొంటిరా?"

"నిజముగ కలుసుకొంటిని."

"మంచిది. ఇప్పుడు సుందరీమణిని గుర్తించవలయును. ఇప్పుడామె తన రెండు మేడలలో నొక దానియందున్నదని తలంచు చున్నాను"

"కథ పాత్రములందలి [illegible] సౌందర్యము నాకు తెలియ చెప్పగలరు"

"అట్టైన నాకు [illegible] జరుగుచుండు [illegible] నకు మన మరుగవలయును."

"ఎప్పుడు?"

"నేటి రాత్రికొందరు చీకటిపడిన పిదప బోవుదము. మన మాంత్రికులు సాయంత్రము లోపల [illegible]. ఈకీర్తి కుత్తరముగ గల పల్లెయందొక [illegible] యున్నది. ఆపల్లెను మీరా [illegible] యుందురు"

"ఏమి అట్టి సుందరి యీపాడు పల్లెయందు వసించుచున్నదా?"

"అవసరమైన నామెకట్టి [illegible] విభూషితయై, లోకుల చిత్తము నాకర్షించును. లేక బికారిణీ వేషముధరించి మార్గముల వెంట గ్రుమ్మరుచు బిచ్చమెత్తుచుండును. స్వార్థసిద్ధికై విద్రోహపరతంత్రులైన విలాసిను లెట్టి పనికైన వెనుదీయరు"

"నిక్కముగ వారి చరిత్ర మద్భుతముగ నున్నది. సుందరిని గుర్తించి

మీారిద్దరి వివరములను నాకు [illegible] డోలుచున్నది.”

“మిత్రమా! [illegible] అనుమానము కలిగించిన యనంతరమే నాకుఁ దెలియవచ్చినది. ఒకప్పుడు [illegible] కలప్రయత్నముగా [illegible] జిక్కినది, ఉన్మత్తునివలె నుండును. కాని [illegible] తెలియుచుండలేదు [illegible] యని యెఱిఁగినవెంటనే హత్యకు [illegible] అతఁడు [illegible] దుష్టచిత్తుఁడు [illegible] కత్తి యుపయోగము ఆపాదింప నేరదు. [illegible] ప్రాణముల [illegible] నిజవర్తనముల నృశంస క్రియాకాండములు [illegible] ఆమె నాకు తెలుపుచున్నది.”

“కొంతకాలము జరిగిన హత్యలను గూర్చి ఆమె యేమియుఁ జెప్ప లేదా?”

“లేదు. గతసంవత్సరము గ్రీష్మకాలమున నా మొదటి స్నేహితునితో నేస్తము కలిగినది. కలిగిన నాఁటి నుండియే యీ [illegible] జరిగినది. - సరే, ఆమాటకేమి కాని మీారు [illegible] చాలేదా?”

“తప్పక [illegible] మొదటఁ గలిసికొనవలెను?”

“సర్వమునందు రాత్రి [illegible] నన్నుఁ గలిసి కొనఁగలుగుదురా?”

“ఔఁ”

“మంచిది. అనుకొనినట్లు మన [illegible] గృహమున కరుగుదము”

ఏవిధముగ [illegible] ప్రసంగించుకొనిరి.

మాటల సందర్భమున [illegible] “ఇయుష్టాదేవి యుక్తిసముచిత బలి చేయు వారందఱు విశ్వాసయోగ్యులేనా!” అని యడిగెను.

“అందుకు సందేహమేమి? ఆమె కోసరమై ప్రాణముల నర్పించుట కైన వారు వెనుదీయరు.”

“ఆమె [illegible] కూడ విశ్వసనీయుఁడనియేనా మీారి యభిప్రాయము?”

"అతఁడును అందఱివంటి వాఁడే!"

"నేనాతని నొక్కరుని గూర్చి యడిగితిని. అతఁడు పోలీసు సీమవాఁడా?"

"అవును. మిగుల నుత్సాహము కలవాఁడు. అతఁడు విద్రోహుల దళములోని వాఁడు కాఁడు"

"సుందరికిని అతనికిని ఎట్టి సంబంధము లేదా?"

"వారిరువురకు నెట్టిసంబంధముగాని ఎందుకుండును! అతఁడెవరి కిని అనుగు వాఁడు కాఁడు. కాని, ఆర్యా! తామట్లు ప్రశ్నించితిరేల?"

"సుందరితో వానిని జూచినట్లు జ్ఞాపకము వచ్చినది. అప్పుడతని వేషము మిగుల నాడంబరముగా నున్నట్లుగా కూడ జ్ఞాపకము. ఒక వేళ పొరపడితినేమో తెలియదు"

"నిజముగఁ బొరపాటే. అతఁడు రాజపుత్రవేషధారియై వచ్చినను సుందరి వానిఁగూర్చి బహిరంగమునఁ జరింపదు."

వైద్యు — సుందరి నిలయము దనుక నాతఁడుకూడ చనెనని యూహించి యనుకొనెదను.

"మునుపట్లే యూహించితిని. కాని, యిపుడు నేనట్లు తలఁపను"

హఠాత్తుగ భిషక్కు నయనద్వయము ప్రదీప్తమై పోయెను. ఏదేని గూఢ విషయమునకు పలుప్రయాణములఁ బడయుచు జాల దినముల నుండి యత్నించుచు, ఇపుడు దాని నందఁజాలెనని చూచువారికిఁ దోఁచురీతి వాని మొగము కన్పట్టెను!

చికిత్సకుఁడు — ఇపుడు చదివెవ్వాడు లేకుంత మన మీపని చేయవలయును. నడిరేయి యగునరికి సర్కసులోఁ గలిసికొనవలెను. ఇదే నిశ్చయము. ఇఁక నేనరిగెదను. చాలమందిరోగులను జూడవలసి యున్నది."

"తప్పక సర్కసునందుఁ గలిసికొనెదను."

"మంచిది. ఇడుల్లాదేవి వస్త్రమార్చుటకై చనెను. నేడు వర్షము కురియుచున్నది. తోడ్తోడనే శీతవాతులను కూడ ప్రబలమైనదికాని, దేవి తనపయనము మానుకొనదు. ఇప్పుడు పదిన్నర గంటలాయెను. ఈపాటికామె గమ్యస్థానముం జేరియుండును. ఆమెను మనము రేపు కలిసికొందము."

ఇడుల్లాదేవి స్థానాంతరమునకుం జనిన కతన మేక్సిము పూర్వసంకల్పము పరివర్తన మాయెను. చికిత్సకుడు నిష్క్రమింపంగనే, అతడు మాతులాలయమున కరిగెను. వజ్రాయుధునిం జూచి, "తండ్రీ! విచ్చేసితివా? నిన్నుగూర్చి కొన్ని విచిత్రవార్తలను వింటిని" అనెను.

"అవేమి? — నేనొనరించిన దేమి?"

"చాలగా నొనరించితివి! రాజస్థ నిర్ఘోషితుని యు, నిర్మోహకముగ నతడు నిర్వాసితుండాయెననియు నీవు నాపుత్రికిం జెప్పితివి. నీ నుడువులను విశ్వసించి, విగతజీవి పరిణయమాడుట కామె యిప్పుడీయకొనుటలేదు. ఆమరణము కన్నెయై యుండునని భయసంశయములు లేక ఆమె వాక్రుచ్చుచున్నది. ఆమె నిశ్చయమట్లే యుండుచో, మాయిద్దరి సుఖజీవనముపై నిరశధార వోసినట్లగుచు, గర్వమున మెలంగు జాలుగవు మాయింటిపురమునందుండ, నీ నేస్తకాని యాశలన్నియు నడుగంటంజేసితివి. ఒక్క యాఘాతమున నా కూర్మితనయ భావిసౌఖ్యమును నష్టమొనరింప నీ వేల పూనుకొని నావు? కన్నవానివలె ప్రేమతో నిన్నుం బెంచుచు వచ్చినందులకా తండ్రీ! నీవిపుడు నాకిట్టి ప్రతీకారము గావించితివి?"

"నిజముగ నేననుచిత మొనరించితినని యొప్పుకొనుచున్నాను."

"నీవు తలపెట్టిన దంతయు, నిట్లు తప్పిదము నొప్పుకొని నంతనే తీఱిపోవునని యనుకొనుచున్నావా?"

"అట్లనుకొనుచుండుటలేదు. నేనొనరించిన శాయిదమునకుం దగు

ప్రాయశ్చిత్త మొనరింప సమకట్టియే యిచటికి వచ్చితిని. నా యుద్దేశము నిష్ఫలము కానేరదు. నేని విమర్శనముఁ జేయఁజేసికొనక ముఖ్యమైన తీఱిన సంగతులన్నియు మాఱిపోవును — నానాఁటి సమస్యలు"

"కార్యము మించినది. నీ వృత్తాంతము ప్రమదు జెస్సికా కుమారికిఁ దెలిసినను, ఇప్పుడామె నీ పై టలఁ జెప్పెను."

"ప్రత్యక్ష ప్రమాణమును బడసి, యొకఁడు, నా నడవడి నాలించి నిశ్చయముగ నామె ప్రస్తుత సంకల్పమును మార్చుకొనును. మందిరమునుండి పత్రికల పేటిక నపహరించిన దమనికుఁ గాగ్ని సహకారియునయి, ఆమె ప్రేమ భిక్షకుఁడగుటయు దూషితజనులకు వలయు ప్రమాణములు నాకడనున్నవి నేనిప్పుడు చెప్పఁబోవు గూఢవృత్తాంతమును విని మీరు మిక్కిలి యాశ్చర్యపడగలరు. ఇనుపపెట్టెనుండి పత్రికల బయటికి, పంపినవేళ నా నెమల నోటఁబెట్టి అపహరింపఁబడకముందు కొన్నిమారులు చౌర్యయత్నము జరిగియున్నది. విగనర్, నేను, అందులకు ప్రత్యక్షప్రమాణమును బడసితిమి."

"ఆవిషయమును నాతో మీరేల చెప్పితిరి కారు?"

"విగనర్ చెప్పయత్నించెను గాని వలదని నేనే వానిని వారించితిని."

పదంపడి యువకుఁడు ఛిన్నహస్త వృత్తాంతమంతయు మాతులునకుఁ దెలిపెను. అత్తఱి సేవకుఁ డొకఁ డేతెంచి "బారెమవు దొర మీ కొఱకై వచ్చి, వేచియున్నాఁడు. — మిక్కిలి యవసరమైన పనియున్నదఁట" అనెను.

మేక్సిము — రమ్మని అతని కనుమతి యొసంగుము. మీ రిద్దఱు ప్రసంగించుకొనునపుడు, నేను దాపున నుందును. అతఁడు మీ పూర్వ కార్యదర్శినిగూర్చి యేదేని చెప్పవచ్చు ననుకొనెదను.

"నీ పిల్లను గొంటివేల? నాఁడు అతని చిత్తము చాల జములో నున్నది. అందుచే నతఁడు కోరి పనిమీఁద వచ్చి యుండును."

"కోశీపతిమీఁద రాలేదని నాయభిప్రాయము. మీ రిద్దరు ప్రసంగించుకొను తఱి నన్నుఁ గూడ నిందు గూరుచుండ నిచ్చితి రేని, క్రొత్తసంగతు లెన్నేని మీకుఁ దెల్లము కాఁగలవు."

"ఒక వేళ నతఁడు రహస్యముగా మాటాడఁ గోరిన యెడల నీవు పోయి నాగదిలోఁ గూర్చుండుము. పిదప నీవిషయమున మనము మాటాడుదము." అని కోశీపతి దొరను గొనిరమ్మని పరిచారకుని కాజ్ఞ యొసఁగెను.

దొర ప్రవేశించి, అభివాదన మొనరించి, "ఆర్యా! నేఁటి సాయంసమయమున నేను స్వదేశమున కరుగుచున్నాను. పోవక మున్ను మీదర్శన మభిలషించి వచ్చితిని." అనెను.

"వచ్చేయుఁడు — ఇతఁడు నా మేనల్లుడు. మీ రిష్టపడినచో మనము మాటలాడుకొను నపుడితఁ డిటఁ గూరుచుండును."

"ఇంతకు మున్నొకమాఱు నే నీయువకునిఁ జూచితిని. నే నిపుడు చెప్పఁబోవు వృత్తాంతమున నీతనికిఁ గూడఁ గొంత సంబంధమున్నది. అందుచే నితని నిందుఁ గూర్చుండ నిచ్చి, మిగుల సంతసించుచున్నాను. — నేను నేఁడిట నుండి ఏల వెడలిపోవుచున్నానో మీ రెఱుంగుదు రనుకొనెదను."

"ఎఱుంగను."

"మాప్రభుని ప్రాణములఁ దీయ నొకకుట్ర గావింపఁబడినది. విద్రోహు లతఁడుండు ప్రాసాదమునకు నిప్పు ముట్టించిరి. అదృష్ట వశాత్తు సామ్రాట్టు జీవములతో నీవలఁబడెను. కతిపయ సైనికులు మాత్రము అగ్నియందు మరణించిరి."

"ఎంత ఘోరముఁ దలపెట్టిరి! ఎట్టి విద్రోహముఁ బూనిరి!"

"అట్టి విద్రోహుల నణఁప నిశ్చయించి, మాసార్వభౌముఁడు, ప్రభుభక్తిపరాయణుల నాహ్వానించి, వారిసాయముఁ గొనుచున్నాఁడు. అట్టి వారిలో నేనొక్కఁడను"

"మీకు మంగళమగుగాక! సుజనుల ధనప్రాణములం గొను నపరాధములెట్టి శిక్షనొందదగునవకైన నర్హములు. ఇప్పుడు మీచిత్తముం గైకొనవచ్చితి రనుకొనెదను. ఇప్పుడే మీకు దాని నొసంగుదును."

"పైకమును తీసికొనుటకే గాక, మఱొక విషయము గుఱించి మాట్లాడుటకై కూడ వచ్చితిని. రెండేండ్లనుండి నేను పేరు నగరమం దేల వసించుచున్నానో యెఱుంగుదురా?"

"ఇందు సుఖముగ, స్వేచ్ఛగా సుఖముగ కాలముం గడుపవచ్చితి రను కొనుచున్నాను."

"మీరు పొరపడితిరి. దొరతనమువారి యాజ్ఞ నొకలంబూని విద్రోహమునకుం దొడరిన విలాసినుల జాడలం గనుగొనవచ్చితిని."

"రాజనీతి విశారదులగు మీవంటివారిపై నీకర్తవ్యమిచ్చి మీ రాజన్యుడు కళంకము సముజవృత్తి సూచించెను."

"కేవలము రాజనీతిజ్ఞులవలన నీ ష్టకార్యము కొనసాగనేరదు. నేను మా దేశ రాజదూత సహాయకుడను గాను. మా దేశ రక్షకోద్యోగుల ప్రతినిధిని. పోలీసు శాఖకుం జెందినవాడను."

మొగము విరిచికొని, "ఏమి మీరు పోలీసు శాఖవారా!" అని వర్జర్సు పల్కెను.

"మీకు నేనొసంగిన నగలపెట్టెయందు దత్యావసరములైన పత్రములు కొన్ని కలవు. విదేశమందు దాగియున్న విద్రోహుల పేరుల పట్టిక, వారు కావించు కుట్రల వివరము, అందు విశదీకరింపబడియుండెను."

"అట్లని నేను ముందే ఎఱిగియున్న యెడల, — "

" — నాపెట్టెను దాచకపోవువారా. — అట్లని నేను ముందే గ్రహించితిని. పత్రముల పేటిక అపహరింపబడెను గదా. మీయుద్ధి నముం బట్టిపెట్టి మిత్రులలో నొకం దానిం గైకొనుమనియుంచెను. మీరు కూడ వచ్చెదరనుకొని, మీకార్యదర్శియగు రాబర్ట్ అనని

గావించెనని చెప్పియున్నారు.”

“ఇప్పుడు కూడ నేనట్లే తలంచుచున్నాను. ఆవొంగశేవమును రూఢిపఱచుటకు వలయు ఋజువులు నా మేజల్లులో కడనున్నవి.”

మేస్సియు ముఖమునఁ దీవ్రదృష్టి బఱపి దొర “అట్లా! అట్టైన నాయనుమానము మిథ్య కాదు. ఇతఁడు కూడ నీకృత్యమున నున్నాఁడు.”

“ఏమనుచున్నారు? అని మేస్సి మిక్కిలి క్రోధస్వరమునఁ బలికెను.

“ముందుగ నే చెప్పెదను వినుఁడు. మీకంతయు బోధపడును. రాజద్రవ్య చౌర్య మొనరించిన విద్రోహుల సహకారి యగుటకుఁ దగు ఋజువులు నాయొద్ద నున్నవి. నేనాతని వెదకిపట్టి, చాల దినములు నా యావాసమున బంధించి యుంచితిని.”

“ఇట్టివి నాకేల చెప్పితిరి కారేల!”

“తెలుపవలసిన అక్కఱ లేక పోయినది. ఈవిషయమునఁ గావింపవలసిన పరిశోధనాభారమంతయుఁ దాము నాపైఁ బడవైచితిరి. నిజాపరాధమును వానిచే నొప్పింపనూహించి, అతని మీకప్పగింప కుండ నుంచుటకు సంకల్పించుకొంటిని. కాని నిజహితవర్గమువలని భయమువలన నతఁడేమియుఁ బ్రకాశము గావింపలేదు! అందుచే నాసంకల్పము సిద్ధింపలేదు.”

“ఇప్పు డాతని నేమి చేయఁ దలఁచుచున్నారు! ఈనగర పోలీసుల కతని నొప్పగింపఁదలఁతురేని, నేనందుల కభ్యంతరము పెట్టను. కాని—”

“అతఁడు పలాయన మొనరించెను!”

“ఈవార్తఁ దెలిపి, నాకు మీ రెనలేని యుపకారముఁ గావించితిరి. ఇప్పుడు నేను జాగరూకుఁడనై యుందును.”

గత రేయి చిత్రఘటనమును, రాష్ట్ర పలాయన వృత్తాంతమును విపులముగఁ దెలిపి, దొర యిట్లనెను. “మా దేశస్థునివలె బ్రచ్ఛన్న వేషియై వచ్చి, నన్ను మోసగించినవాఁడు విద్రోహులలో నొకఁడని

నాకిప్పుడు తెల్లమాయెనని."

"నేను సరిగ గ్రహింపఁగలిగితిని." అని యువకుఁడు పల్కెను.

"అట్లైన, మీరతని నెఱుఁగుదురా!"

"ఎఱుఁగను గాని యూహించితిని."

"అనుగ్రహించి అతని నెట్టుఁ జూచితిరో తెలుపుదురా!" అని దొర వ్యంగ్యపూర్ణ హాస్యస్వనమునఁ బల్కెను.

"నిన్న మీతోఁ గలసి అతఁడు హోటలునను భోజన మొనరించు చుండఁ జూచితిని. నాటకశాలలోను నేను మీవెంటనే వచ్చితిని."

"అట్లైన, మీరు కూడ నవాబుపరిశోధనము సలుపుచున్నట్లు తోఁచుచున్నది."

"అట్లే తలఁపుము. రహస్యము భేదింపవలెనన్నఁ బరిశోధనము సలుపు టనివార్యము కాదా?"

సర్జన్ — యువకా! ఎంత —

దొర — అతని కడ్డుదాఁకెను. — చెప్పఁదలఁచిన దానిని చెప్ప నీఁడు. అతనిని గొన్ని ప్రశ్నలడుగవలయును.

"నేనెంత దూరము మిమ్మనుసరించియుంటినో యెఱుఁగ గోరు చుంటిరనుకొనెదను — అయ్యో! నేనంతయు నెఱుఁగుదును. జరిగిన దంతయుఁ గన్నులారఁ జూచితిని."

"మీరు కడు ధన్యులు. విద్రోహులు యోగ్యుడైన ఒకసహకారిని బడసిరి."

"విద్రోహులకును నాకును ఎట్టి సంపర్కములేదని తాము బాగుగ నెఱుఁగుదురు."

"'లేదు.' అని మీరు వాక్రుచ్చుచుండ, మీమాటను నమ్మి తీరవలెను. పాపము నాకుఁ దోఁచుటకే మీరు నడిరేయివఱకు మేల్కొని యుండిరి కాఁబోలు!"

"అట్లు ప్రసంగింపకుము. మీ రొక వ్యక్తిని బలవంతముగ బంధించితిరని వింటిని. అతఁడు నిరపరాధి యని భావించితిని. మీ రాతని బంధించి ఏమి చేయుదురో ఎఱుఁగఁ గౌతుకపడితిని."

"మంచిది — ఇపుడు రాబర్టు విషయమై మీయభిప్రాయమేమో ఒకమాఱు వినిపింతురా!"

"గతరాత్రి తన చాతుర్యము చూపి మమ్ము వంచించిన రమణి కాతఁడు మిత్రుఁడు."

"బాగు! బాగు! చౌర్యము, గృహదహనము నరహత్య మున్నగు ఘోరదుష్కృత్యములం దాతఁడు చేసిన విద్రోహములలో నామె యొక్కతె యని మీరు కూడ విశ్వసించుచున్నారా?"

"నిజముగ నట్లే విశ్వసించుచున్నాను. అందులకుఁ దగు ఋజువులు కూడ నున్నవి!"

"అవేమో తెలుపుదురా!"

"తెలిపినంతన ఫలమేమి! ఇతఁడు దేశమునకుఁ దిరిగిరాని నిశ్చయముతో మీ రింటినుండి వెడలిపోవుచున్నారు. కతిపయమగు ఘటనముల వలన మీకుఁ దెలిసిన విషయమున సిద్ధాంత మొనరించితిని. వాని నన్నియు నిపుడు విశదీకరింపనక్కఱలేదు. రాబర్టున కీ దొంగతనమున సంబంధమున్నదని నా దృఢవిశ్వాసము. మాయలాడి మీ చేతులనుండి అపరాధిని దప్పించివైచినది. ఇపు డతఁ డాసుందరి చెంగట నున్నాఁడు."

"తమ విషయములనే గ్రహించితిరే!"

మీకంటె నధికము గ్రహింపలేదు."

"రాబర్టు రహస్యదొరతనమువారి యెడ విద్రోహము పూనెనో, లేదో నాకిపుడది యక్కఱలేదు. కాని వర్జర్సుగా రతఁ డొనరించిన చౌర్యమునకుఁ దగు ప్రమాణముఁ గోరుచుండె ననుకొనెదను."

వర్జర్సు — నిశ్చయము వచింపితిని. కుట్రలు నెఱుగు కౌతుకము కంటె దొంగయని విశ్వసించుటకు మఱియు బుజావును యోచించుచున్నాను.

దొర — అతఁడు నాచేతులలో బడినప్పుడు పోలీసులవలె వాని కొండలంతయుఁ బరీక్షించితిని. అతని జేబునందే పదివేల నాణెముల నోట్లకట్ట యొకటున్నది.

"ఆ కట్టయే నా మందసమునుండి అపహరింపఁబడినది. ఇది తిరుగని ప్రమాణమే!"

మేక్రిము — అట్లని నే నవలీలగ విశ్వసింపఁజాలను.

దొర జేబునుండి నోట్లకట్ట నీవలికిఁ దీసి "ఈకట్టను జూడుఁడు. రాబర్టుకడనుండి నేఁ బుచ్చుకొనినప్పుడుకూడ నిది యిట్లే యున్నది."

మేక్రిము — ఇది యనేకయనుకొను టెట్లు?

వర్జర్సు — ఈవిత్త మెందుండి వచ్చెనో బుజావుతో విశద మగునంతవఱకు నీవిది గ్రహింపను.

"ఈవిత్తము నాదికాదు. దీని గైకొనుట కిష్టపడలేని. బీద సాదల కిప్పుడే దానముగా వింటివను. రాబర్టు కానక నాపాలింవ దీనిని నేను సంగ్రహింపలేదని బుజావువలుచఁగలను." అని దొర కార్యదర్శి జేబునందు దొరకిన పత్రమును వృద్ధునిచేతి కందించి "ఇప్పుడీయుత్తరమును గూర్చి యేమి యోచింతురో చెప్పుఁ" డనెను.

జాబునుజూచి, కౌశిపతి "ఇంక దీనిని స్వాక్షరములు లేవు; ఊరు పేరులేని యిట్టి యుత్తరముద్వారా పెద్ద చిత్తము బనులు తీర్పఁబడు నని నమ్మఁజాలము — యువకా! నీవేమందువు?" అనెను.

"కార్యసిద్ధికొఱకై, ఈకమ్మ సృష్టింపఁబడినట్లు నాకుఁ దోచు చున్నది." అని మేక్రి యనెను.

కౌశిపతి — వర్తకులందుఁగాని, విశేషవిత్త మిచ్చి పుచ్చుకొను వడ్డీవ్యాపారస్తులందుఁగాని రాబర్టు జనకున కిట్టి మిత్రులు లేరు. నతు

శ్రేణివారితోఁగాని అన్యులతోఁగాని ధనవిషయమున నతఁ డెట్టి సంబంధము కలుగఁజేసికొనువాఁడు కాఁడు. ఏ వ్యాపారస్థుఁడును దొంగజాబు వ్రాసి ఏఁబదివేల నాణెముల ఋణముఁదీర్పఁడు."

దొర — ఈ యుత్తరముఁబట్టి మాకు న్యాయపథమున నీవిత్తము రాబట్టఁబడినది కాదని స్పష్టపడినది కదా?

కాశీపతి — స్పష్టపడినది.

దొర — మీ సాక్షికోద్యోగులలో నొకఁడు వ్రాసిన దుండగమునకుఁ దగు శాస్తిగ వానిని బీల్చి పిప్పిఁ జేయుటకు వలసిన అస్త్రమును మీకిదే యిచ్చి పోవుచున్నాను. ఈయుత్తరమును, విత్తమును మీయొద్ద నుంచుకొనుఁడు.

"అర్థము బుచ్చుకొని నేనేమి చేయుదు!"

"ఎప్పుడిష్టమో అప్పుడు దానముఁ జేయుఁడు. ఇఁక సెలవు. మరల నేనీదేశమునకు రాను. మీకుమారికి నా యాశీస్సులు తెలుపుఁడు. మీ సంతతి సుఖముగాక!" ఇట్లని దొర మేక్రమునుద్దేశించి, "అయ్యా! కాబట్టి నిర్ధరింప యత్నించువారి ననుసరింపకుఁడు. వారు మీ ప్రాణములు దీసివేయుదురు. నా సలహా పెడచెవిఁ బెట్టకుఁ" డని, అందుండి నిష్క్రమించెను.

కాశీపతి — ఈ పాపపు విత్తమును నాకడ నుంచుకొనఁజాలను. తిరిగి దీనిని దొరకిచ్చివేయు టుచితము కాదా?

మేక్రము — తొందర పడకుఁడు. విత్తమునుగూర్చి నాకుఁ గూడ మొదట నించుక సందియము కలిగినను, దొర విశ్వసనీయుఁ డనియు, అతఁడు వచించినది నిక్కమే యగుననియు నేనిప్పుడు తలంచుచున్నాను. కాబట్టి నకుఁ గళంకము నాపాదించుట కాతఁడే యీమొత్తము నిచ్చిపోయెనని మీరూహించుచున్నారా?"

"అతఁడు సత్యమే వచించెనందువా?"

"అవును. ఇపు డీయుత్తరము వ్రాసిన దెవరో యూహింప వలెను."

"రాబర్టునకును, వ్రిదోవాలుకును గాఢమైత్రి యున్నట్లు మీరు చెప్పిన యుదంతమువలన దెల్లమగుచున్నది. కాని, ఈపనిలో నీ వొనరించిన యుపకారము మాపకు చెప్పుము? సత్యవాక్యము నిప్పటికి నొక్కి చెప్పవలెను. ఇప్పుడు నాయక్ష యెట్లున్నదో నిజముగ చెప్పుము. నా బ్రదుకు దుర్భర మయిపోయినది. కుమారి వాలుమైన దినము నిద్రాహారములు విడిచి, దుఃఖితమైన మనస్తాపమున కృంగుచు విచారించుచున్నది. వికసరీ వికసజీవుని కైవసీ యున్నాను. నా తాత శుద్ధుడై యతఁడు దున్మార్గుఁడై పోవునని భయ మందుచున్నాను.

"నా శోక దినము గడచినంతు — ఇరువురకుఁగూడ నేను సంగతు లన్నియుఁ జక్కగ బోధపఱతును."

"ఆలస్య మేల? రమ్ము! కుమారికడ కరుగుదము."

"తొందరపడకుఁడు. నేఁడు సంధ్యానంతరమున హేతులతోఁగూడ రాబర్టును బట్టి తీరవలెను."

"నీ కీసాహస మెందులకు? దొర నేమనెనో మఱచితివా?"

"భయములేదు. నాప్రాణముల నెప్పుడో దీయుదు."

"ఎట్టి విక్రోవాలు! రష్యాసామ్రాట్టు దివ్యభవనమును బుగ్గి గావించిరఁట!"

"నేను సామ్రాట్టును గాను. రష్యాదేశస్థుఁడను గాను. నాకేమియు భయములేదు. ఒక్కఁడనే పోయెదను."

విచారవ్యాపారవశా యనునట్లున్న వికసరీ యపు డచటి కరుదెంచెను.

శ్రీపతి — ఓ! రమ్ము నీతో మాట్లాడవలసియున్నది.

వికసరీ "ఏమో చెలవిండు" అనెను.

"మందసమునుండి ధన మపహరింప నుందొకసూరు యత్నము జరిగినట్లు చెప్పితివి కాదేల? విస్మయము నభినయింపకుము. నా కంతయుఁ దెలిసినది! ఛిన్నహస్తోదంతము నంతయు మేక్బ్రును నాకుఁ దెలిపెను!"

"ఆమాట నేను ముందే చెప్పవలసినది, కాని దానిని గూఢముగ నుంచుమని అతఁడే నన్ను బలవంతపెట్టె" నని విగనరీ తత్తరమునఁ బలికెను.

మేక్బ్రును బొమలు ముడిచి వైది అతని ముగము పరీక్షించెను. మిత్రునిపై దోషభారమంతయుఁ బడవేసి నిజాపరాధమును ప్రతి పన్న మొనరించుకొనవలెనను వాంఛ అతనికి మిక్కిలి కలదని యువకుఁడు గ్రహించెను.

కౌశీపతి — అట్లని యెఱుఁగుదును. అందుచే నీపై నంతగా గోపించుటలేదు. ఇపు డీనోట్లకట్ట నొకసూరు పరీక్షింపుము!

నోటులను లెక్కపెట్టి అతఁడు "వేయినాణెముల నోటు లేఁబది యున్నవి. ఇవి ఎచట లభించెను?" అనెను.

"ఇవి నామందసమం దున్నవి. మూల గుండుసూదితో మొదట నెట్లు గ్రుచ్చఁబడెనో, కట్టఁ జూచినంతనే స్పష్టముగ బోధపడినవి. దొంగతన మెట్లువరివలన జరిగెనో యిపుడు తెల్లమాయెను. ఈపని తా నొనరింపలేదని తెలుపుట కిఁక రాబర్ట్సు కెన్ని వేల గుండెలుండును!"

"అతఁడే —"

"అతఁడే యీపని చేసియుండెను. ఇపు డాతనిఁ బట్టి పోలీసులచే సంకెలలు వేయించవలెను. అతఁ డిపుడు పేరిసునందే యుండెను. వాని దుష్కర్మమునకుఁ బ్రమాణము మా చేతులందే యున్నది. అతఁడు జనకుని మిత్రులలో నెవఁడైన ప్రాఁతఋణముఁ దీర్ప డీని నాతనికడ కంపియుండునని నీవు యోచింతువా? — ఇట్లన నతఁడు

సాహసించునా? ఈ భావము వెలిబుచ్చుచు, అతఁ డొక దొంగజాబు వ్రాయించెను. ఇదిగో ఆ యుత్తరము. దీని జదివి నీ యభిప్రాయ మేమో చెప్పుము."

శేఖుఁ జూడఁగనే విగనరీ మొగ మెలవెల్లనై పోయెను! కత్తి వ్రేటు వేసినను, నొక్క రక్తపుఁజుక్క పడని ట్లతని యానన మంతయుఁ దెల్లవారిపోయెను! కంపితకరములఁ జతఁడు నమ్మను గైకొని యిట్లనెను. "ఇది వట్టి మోసమని తెల్లమగుచున్నది! రాబర్టు మిత్రులలో నెవరో అతని యభిప్రాయమును దీని లిఖించియుందురని తోఁచుచున్నది. కాని యీ హస్తాక్షరము లెవ రివో నేను గుర్తుపట్టలేకపోవుచున్నాను."

"నీవు రాబర్టుమిత్రుల నెఱుఁగుదువుకదా మీ ఇద్దరకుఁ జాల మైత్రి యుండెడిదికదా."

"అతని మిత్రుల సంఖ్య మిగుల నధికము! కళాశాల సహాధ్యాయులు పలువురున్నారు. ఇందెవరి వ్రాతయో నేనిట్లు చెప్పఁజాలుదును!"

మేక్సిము — పత్రలేఖకుని వెతకిపట్టఁజాలము, మన యత్నము వృథయగును.

విగనరీ — నేనుకూడ నట్లే యోచించుచున్నాను. కాని, యుత్తరము నా కొకమా ఱొసఁగితిరేని —

"వలదు. వృథా కాలహరణ మేల? నా యభిప్రాయమును గుఱించి సంశయమున్నచో మీకది సత్యేతరము కాదని రూఢి చేయఁగలను. ఈ యుత్తరమును నాయొద్దనే యుంచుకొందును."

ఆ సమయమున కుమారి ఆగారమునఁ బ్రవేశింప నుంకించి, అందున్న యన్నకతన మరలిపోవుచుండెను. "అమ్మా! లోనికి రమ్మా!" అని తండ్రి ఆమెను బిలిచి మేక్సిము సమ్ముఖమందే ఆమె

వృథాభిప్రాయమును సడలింపనెంచెను.

విగసరించి ముఖముగొంచెము బిగించి 'యువరాజా! నీరాకకె జెందకుము. త్వరలో పెండ్లికొమరవు కాఁగలవు' అని వృష్టుఁడనెను. గర్భకచింతా శరధిని మునిఁగిన [illegible] అపరిమితానందయుక్తుఁడై ముందుంచి సప్రక్ర-మించెను. కన్నియ నుద్దేశించి శ్రీపతి "అమ్మా! శుభక్షణమున నీవు గదిలోనికిఁ బ్రవేశించితివి. ఇంతకు మున్నే వచ్చియుంటివేని దౌర్భాగ్యము నాకు లభించియుండెడిది" అనెను.

"సంశయమున్నది [illegible] సంశయించుచున్నాను — అతని సందర్శనము నేనపేక్షించుచున్నాను."

"అవునది వినుచుంటిని. ఏమైనను, నావలె నతఁడుకూడ రాబర్టు హార్దమును విశ్వసించియున్నాఁడు. ఇఁక నాకేమి మేలు! హృదయపూర్వకముగ నిన్ను నీవనిఁ బ్రేమించినచో వాఁడు నీవల్లభుఁడగుట కెంత మాత్రము తగఁడు!"

"ఇట్లని మీరు పలుమారులు పలికియున్నారు. కాని, మీ మాటలు విశ్వసింపఁజాలను. మేక్సిముకూడ మీ పల్కులను విశ్వసింపలేదు."

శ్రీపతి — అట్లా! అయినను రాబర్టు విషయమై ఇపుడాతని యభిప్రాయమేమో యడిగి చూచెదము. ఇదే మంచితరుణము.

ప్రశ్న జిజ్ఞాసువైనదై, కుమారి రాబర్టువంకఁ జూచెను. మేక్సిము ముఖము మారక్తిమమై పోయెను. అతఁడేమియుఁ బలుకక అట్లేకూరుచుని యుండెను.

శ్రీపతి — నాయనా! ఇపుడు దూరకొనకుము; ఈ యమాయిక బాలికకు ఏమియు దాపక సత్యము వచింపుము. కార్యదర్శి రాబర్టు విద్రోహాలఁ గూడి చరించుటలేదా? — నా బిడ్డ ముందర మాటలఁ గ్రప్పుకొనకుము.

"ఏల గ్రప్పుకొందును! నే నసత్యము వచింపను."

నిర్విణ్ణయై, మృగనయనయగు కుమారి యిట్లనెను. "ఏమి! నీవుకూడ అతని ద్వేషించి [illegible] పక్షపాత్వము [illegible] నీవు —"

"అతనిపై నత్యాదరముగ [illegible] నిన్న నమ్మి యుంటిని. కాని, పౌరజనులందఱు [illegible] ఒక యౌవనుని వెన్నంటి అతఁడు పాఱిపోవుటఁ గన్నారఁ జూచిరి. అతని హితురాలు గౌరాంగి! [illegible] చేసినదే!"

విచలితహృదయురాలై కుమారి "ఏమి! — ఆ యువతి! — హితురాలా" అనెను.

"అవును. ఆయువతియే! అతనితో [illegible] స్త్రీమాత్రము. సరసాంతరాలై, విప్లవమం దాఱితేఱిన వీరాంగన [illegible] సహకారిణి!"

"అతఁ డాయువతితోఁ గూడి పాఱిపోయెనా! పాఱిపోవలసిన యవసరమేమి కలిగెను?"

"అభాగినీ! అప్రియములగు నీ విషయములన్నియు నెఱుఁగ నాతురపడకుము. నీవు వలచిన యువకుని ప్రకృతి మంచిదికాదని మాత్రమెఱుఁగుము. ఇంకేమియు నడుగకుము."

"ఏమి! మంచి ప్రకృతి గాదా!"

"కాదు. దుండగముల దాఱితేరిన అట్టి వ్యక్తి నీపాణిపంకజమందుకొనఁ దగఁడు. నామాట నమ్ముము. అతని పక్షము నవలంబింప సాధ్యమైనంత వఱకు నేను ప్రయత్నించితిని. [illegible] గుఱించి నింద చాటవలె ననుద్దేశము నాకు లేదు."

పొరలి పొరలి వచ్చు దుఃఖము నతికష్టమున నడఁచుకొని, కుమారి డగ్గుత్తికతో "ఎట్టి మాటలాడుచుంటివి! అతఁ డిప్పు డెచట?" అనెను.

"ఎచటా! అతనిఁజూడఁ [illegible] నేమి!"

"నామనఃకాంతుఁ డెచటుండెనో నాకు దెలుపవలెను."

"ఎఱుంగుటకై నీకంత యాతురమా! అతఁ డారణి [illegible]

మంచే యున్నాము!"

"నీవలుకులు నిక్కములని ఋజువు సేయుము."

"ఎట్లు ఋజువుచేయఁగలను? నిన్ను నే నాప్రదేశమునకుఁ గొని పోవలెను. అది అసాధ్యము. నేఁటి సాయం సమయమందే నే నచటికిఁ బోయెదను. నేను, మద్వృత్తి జరించు నామిత్రులను గలిసి కొందును. పరంపరి వారి చెడు చేయువులను గురించి మీకుఁ దెలుప నక్కఱయున్నచో, తప్పక తెలుపుదును. వారెవరు నాపిలుపుకై నడఁగి యున్నారు."

"ఇప్పుడు చెప్పినది చాలును. ఇంకేమియుఁ జెప్పనక్కఱలేదు. ఇప్పుడు మృత్యువునకు నాకింక వేఱు తెరువులేదు."

గౌరీపతి — ఏమీ! మృత్యువా! ఇట్టి కృతఘ్నుఁడయ్యా! పుట్టిన దాది నీకు తల్లియుఁ దండ్రియు నేనయై యుంటిగదా ఇట్టి సాహసమా! ఇంక నీవు నన్ను ప్రేమించుటలేదని స్పష్టమగుచున్నది. అందుచేతనే మరణము మాట యెత్తుచున్నావు? నీకు నేనేమి ద్రోహ మొనరించితినని నాహృదయమున కిట్టి నిశితాఘాతము వేయుచున్నావు? ఇహలోకమునుండి పరమేశుఁడు నన్నుఁ గొనిపోవునంత కాలము నిన్ను విడువను. తల్లీ! నీ ముసలి బిడ్డపై నించుక జాలిఁజూపలేవా?"

జనకుని యాలింగనమున బంధింపఁబడి కుమారి వెక్కి వెక్కి యేడువ దొడఁగెను. ఆదృశ్యమును విలోకించినంతనే ప్రేమ నున్న యువకుని కన్నులనుండి బాష్పశైవలిని పొంగిపొరలసాగెను. ఆవేగభరమున నాతఁడాననమును వంచుకొనెను.

"నాయనా! నాహృదయమునకుఁ గ్లేశమొనగూర్చుట తనకు ధర్మము కాదని నాకన్నతల్లికి నచ్చఁజెప్పుము. పరిణయమాడుట కియ్యకొనక ఈముసలితనమున నాకు మనస్తాపము కలిగించుట తన కుచితము కాదని యామెతోఁ జెప్పుము" అని గౌరీపతి కన్నీరు నించుచు

మేనల్లు నుద్దేశించి పల్కెను.

జనకుని బాహుపాశమునుండి విడివడి గద్గదకంఠియై కుమారి యిట్లనెను. "తండ్రీ! నీకు నే నెన్నడును మనఃక్లేశమును గూర్పను. యీ చరణ తలమున నాత్మసమర్పణ మొనరించుకొనఁగలను; కాని, నాహృదయ పీఠమున నాసీనుఁ గావించి, భక్తిప్రసూనముల నెవని నశ్రాంతము పూజించుచున్నానో వానిని నాకంఠమున నసువు లున్నంతవఱకు విస్మృతింపఁజాలను. అయినను నతని పవిత్రనామము నిఁకఁ గన్నతండ్రి వగు నీమ్రోల నుచ్చరింపనని ప్రతిన చేయుచున్నాను. మీ యిచ్ఛయుగూడ నిఁక నీమాటను నాకడ నెత్తకుఁడు. మిమ్ము నేగోరు భిక్ష యిదియే!"

"జననీ! మే మిఁక నప్రియములైన మాటలు నీమ్రోల నెత్తము. నీయిష్టమెట్లో యట్లే మెలఁగుము. కొంతకాలమునకు నీమనసు మారక యుండదు. నేఁజూచుచు మిన్నకుందును. అమ్మా! ఇఁకఁ బోయి విశ్రమింపుము."

కుమారి వెడలిపోయెను. తోడనే కాశీపతి మేనల్లు నుద్దేశించి యిట్లనెను. "తండ్రీ! మున్ను నీయెడల నాకెట్టి మక్కువ యున్నదో, యిపుడు కూడ నట్టి మక్కువ కలిగినది. - మరల నీవు పూర్వమట్లు నా ప్రేమ భాజనుఁడ వైతివి. నీవిట్లు తోడ్పడకనే పోయినయెడల, ఈసంకటమున నింకేమెరవు నుండకపోయెడిది."

"నాతోడ్పాటు వలన నేమైన మేలుకలిగెనని తలఁపను."

"నాయనా! అట్లు తలఁపకుము. నీనుడువు లామె హృదయమున బాగుగ నాటినవి. కాని కొంతకాలము జరుగవలయును అపుడామె హృదయావేదన నుపశమించును. అత్యాచారియెడ నామె యనురాగము చిరకాల ముండ నేరదు."

"అట్లే యగుఁగాక! కాని నామనసున నట్టియాశ పొడముట లేదు. ఆమె చాలవట్టుదలకలది. కాని ఇందులకొక యుపాయము —"

"నాయనా! అదేమో చెప్పఁజాను. — నానస్వప్నము వ్యాకులపఱచిన యెడల, ! నాకూర్మి తనయుని హృదయవ్యథ నంతరింపఁజేసి, చిత్తపరివర్తన మగునేని యంగలకు సంకీర్తించెదను."

"వ్యయమునకలన నీపని నానుకూలపడదు. నా ప్రార్థన మొకటి కలదు. నాయిచ్ఛవచ్చిన వారిప్రమాలకు నేఁగోరినప్పు డామెను బంప నంగీకరించుదువా?"

"సరి యగుఁగ నంగీకరించెదను."

"పదను సెలవొసఁగుము. ఇకఁ గాలహరణ మొనరింపఁజెల్లదు."

"మరల నెప్పుడు కాన్పింతువు?"

"నాఁడని మఱచినంతనే వత్తును." అని మేక్రిమునండి వెడలి పోవుచు "ఇటాల్యా దేవిత్వ మెవ్వరును నీమె మనసు ద్రిప్పఁజాల" రని యనుకొనెను.

౨

వ్యాకుల చిత్తుఁడై, వ్యథిత హృదయుఁడై, మేక్రిము మాతులాలయమునుండి నిష్క్రమించిననాఁటి మాధుర్య ప్రతిమయగు ఎలిన యొకానొక యతని మనోవీథిని సుడిదిరుగుచుండెను. తోట్టోడనే భగ్నాంగనయగు ఇటాల్యాదేవికూడ చిత్తచక్షువున నాతనికి ద్యోతక మగుచుండెను! "మనుహారిణియగు దేవియొకతెయే కుమారి దగ్ధహృదయమున సాంత్వనసుధాధారవోయఁజాలును. తాను ప్రేమించిన యువకునకుఁ బ్రతికూలముగ నీ యనద విషమవిషయముల నెన్నేని వినినను, ఆతఁడెడగల నిస్తులభక్తి నామె కోలుపోలేదనియు. దుస్సహదురంతగాథతమ దుఃఖితమనముచే నామె హృదయకుహరము నిండియున్నను, అంబాశాస్వర్ణ ప్రదీపము వెల్గుచునే యున్నదనియు బోధపడుచున్నది. కాని, యాయభాగినియొక్క అంత్యాశను, ప్రేమ

మరీచికను దూరీకృతి నొనరింపఁజాలెను. దేవితప్ప నొరులెవ్వరు [illegible] కావింపనేరరు. ఈదుష్కర కార్యమున నేనామెకుఁ జాలనంత సాయము సలుపుదును." అని నిశ్చయించుకొని దేవిని [illegible] నాతురపడుచు యువకుఁడు బజ్జటు గృహాభిముఖుఁడై చనుచుండెను. చింతామగ్నుఁడై యుండ హఠాత్తుగ [illegible] వినఁబడె తలయెత్తి చూచెను. ఎదుట శకటము [illegible] కించు గుఱ్ఱము నొకరమణీలలామ అతికష్టముగ వగ్గములు లాగి పట్టి నిలుప యత్నించుచుండె. అశ్వము [illegible] నిష్కారణముగ యువకుఁడు దాని కాలిక్రిందఁ బడి ప్రాణములఁ బోయువాఁడు. యువకుఁ డొక్కసారిగ [illegible] తన యులక్ష్యమునకై యామెను [illegible] నుంకించి, ఆమెను జేతఁ జూచెను. అరమణి అంగవతికాదు. ఇదిల్లా దేవియే. అతికష్టమున గుఱ్ఱపు కళ్ళెము నొడిసిపట్టుచు, భీతపాండురవదనయై ఆమె "మీరా!" యనెను.

విస్మయమున యువకుఁడును "ఇదేమి! మీరా!" అనెను.

కంపితకంఠయై దేవి "త్వరగా బండిలోనికి రం" డనెను.

మేక్సిమొక్క యూటకేఁన దేవి పార్శ్వమునఁ గూర్చుండెను. అంతట నామె కళ్ళెమును విడిచెను. అశ్వము తిరిగి వేగముగఁ బర్వెత్తసాగెను.

దేవి — చాల భయమైనది. మీరొక యుముఖ ముందు పైఁబడి యున్న యెడల గుఱ్ఱము కాళ్ళక్రిందఁ బడిపోయెడి వారు.

మీరు నా ప్రాణములఁ గాపాడినారు. మీకొఱకు వేచియుండుట చాల కష్టము. అదృష్టవశాత్తు వెంటనే తిరిగివచ్చినారు."

"తిరిగి వచ్చుటేమి! ఒక గంటకుమున్న కదా నేనిల్లు కదలితిని."

"పేరిమిన కనతిదూరమందున్న యొక దుర్గముఁ జూచుటకై నేటి యుదయమున మీరు నగరము వీడిపోలేదా!"

"లేదు, లేదు!"

"మీ చికిత్సకుఁడు విలాగస్ అట్లని నాతో నేల చెప్పియుండెను?"

"మీ రాతనిఁ జూచితిరా యేమి?"

"అవును. నేఁటి యుదయమున నతఁడు నాకడకు వచ్చెను.

"మీతో నతఁ డేమేమి చెప్పెనో దాపక విప్పి చెప్పుఁడు."

విస్మితుఁడై యువకుఁ డంతయుఁ దెలుపఁదొడఁగెను.

"బాగు! బాగు! ఇపుడు నాకేమి మూడనున్నదో బోధపడినది" అని దేవి తనలో మెల్లగ ననుకొనెను. ఆమాట యువకుని చెవిఁ జొచ్చెను. ఆబ్బురపాటున నతఁడు, "మీ రేమనుకొనుచున్నారు?" అనెను.

"ఏమియును లేదు. చెప్పకోసింది; ఇంతకు మున్నే కదా, రాబర్టు దుర్మతియని మీ రంటిరి? వైద్యుని యుద్దేశ మదియే కాఁబోలు!"

"నే నతని మతావలంబిని. ఈవిషయమున నతఁడు నానందియముల నన్నిఁటిని బారఁద్రోలెను. బంధితుఁడై, పదంపడి సౌధమునుండి పలాయన మొనరించిన యనంతరము రాబర్టేమేమి యొనరించెనో అతఁడు నాకుఁ జెప్పివేసెను. ఆరేయి జరిగినదంతయు మీకు దెలుపుట యావశ్యకము."

"అది తెలుప నక్కఱలేదు; తరువాత నేమి జరిగెనో చెప్పుడు."

"మీ రడుగుచున్నవి దూరకొనుల యనుచితము. రాబర్టు తన యుపపత్నితోఁ బలాయన మొనరించెనని వైద్యుఁడు చెప్పెను. అరమణి అతనిని నిజాలయమున నుంచుకొనెనఁట !"

"ఈవృత్తాంతము సత్యమని మీరు నమ్మినారా ?"

"నమ్మకపోవుటేమి ? — నేఁటి రాత్రి వైద్యుడు వన్నాసుందరి భవనమునకుఁ గొనిపోవుదునని చెప్పెను."

"మీరు పోకుఁడు. నామాట వినుఁడు."

ఏల నన్నిట్లు వారించుచున్నారు ?"

"పోయితిరేని మృత్యుముఖమున నుఱుకవలసివచ్చును !"

"ఏమి !"

"వైద్యుఁడు మిమ్ము వలలోఁబడవేయఁ బ్రయత్నించుచున్నాఁడు. నేఁటిరాత్రి మీరాతని వెన్నంటి పోయితిరేని జీవములతోఁ దిరిగిరాలేరు."

"నా ప్రాణములను దీసినందున వానికొదవు లాభమేమి?" అని యువకుఁడు నవ్వుచుఁ బలికెను.

"మీ కాతఁడు తెలిపిన సంగతులన్నియు నాప్రియురాల మీ రేకరువుఁ బెట్టుకొనుటయు, మరల మీరు నన్నుఁ గలసికొనకుండుటయు నతనికిఁ గావలసియున్నది. మిమ్ము నావాలికి రాకుండఁజేయుటకే మీకడ కరుదెంచి అతఁడబద్ధములు చెప్పెను. అదృష్టవశమున నాకస్మికముగ మన మిందుఁ గలిసికొనకయుండకపోయినయెడల మరల మిమ్ముఁ జూచు భాగ్యము నాకుఁ గలుగకుండెడిది. తెల్లవారకమున్నె మిమ్మిహలోకము నుండి వెడలనంప నతఁ డూహించెను."

"ఏమీ! మీకు మిగుల విశ్వాసపాత్రుఁడై యుండువాఁడే ఇట్టి దుండగమునకుఁ బాల్పడఁజూచెనా! అతఁడు మీకుఁ బ్రతికూలముగఁ గుట్ర పన్నెనా? నన్ను మీరు మీపక్షములోనికిఁ దీసికొనినను అతఁడు మనకు విరుద్ధముగఁ గుట్ర యేల పన్నుచుండెనో నాకు బోధపడుచుండుటలేదు."

"నా పలుకుల నాలింపుడు — భయంకరమైన విషమావస్థ తటస్థమగుచున్నది. సంగతి యేమో బోధపఱచుచుంటిని. ముందుగ నా మాటలకుత్తరముల నొసఁగుఁడు. నిన్నరాత్రి అట్లు జరిగిన పిదప నేఁడు మీరు మీమామ కుమార్తెను గలిసికొనినారా?"

"ఇంతకుమున్నె ఆమెను గలిసికొంటిని. మిమ్ము త్రోవలో జూచినపు డచటినుండియే వచ్చుచున్నాను. మా మామగారు కూడ నపుడు కుమారికడ నుండెను. రాబర్టును గుఱించిన నా యభిప్రాయము

నా కెకడ దాపలేదు. నా మాటల కామె యెట్టి ప్రతివాదము పలుక లేదు. కాని, తా నిజీవితమున నింకెవనిఁ గాని పెండ్లి చేసికొనననని చెప్పినది."

"ఈ మాటల యర్థమామె మీ వాక్యముల నేమియు విశ్వసింపలేదని కదా? ఆమె తన ప్రియుని యాగమనమును నిరీక్షించుచునే యున్నది. కుమారి ప్రేమమయి. దృఢచిత్త. పవిత్రహృదయ. ఎందఱెన్ని యుక్తులను పలికినను, ఎట్టి యపవాదము వేయుచున్నను, ఆమె తన విశ్వాసమును గోల్పోలేదు."

"ప్రేమ ముగ్ధయైన స్త్రీ లోకనింద్యుడైన నుత్తముడైనవాడే మీ యభిప్రాయమా? నిప్పు చెప్పి ఆమె మనస్సును మీరు చల్లపఱచ లేరని నేనంటిని. మీ మాటలం దామెకు గాఢవిశ్వాసమున్నది. వలననే తన ప్రియుని విషయమై తిరస్కారముగల వారివలెఁగాక మీ కెట్టి దురభిప్రాయము లేదని ఆమె యెఱుఁగును."

"నా పలుకులను చెవిఁ బెట్టిన యెడల ఆమె తన ప్రియుని బడయఁగలదు — ఆ విషయ మటుండనిండు; ముందు సంగతులను మాట్లాడుకొందము."

ఇంతలో దేవి యశ్వశకట ముద్యానద్వారమునఁ బ్రవేశించినది. అందుండి వారిరువురు దిగి యారామమునఁ బ్రవేశించిరి. యువకుఁ డామె వెన్నంటియే యుండెను. కొంతవరకుఁ బచారుచేసి కొండొక వృక్షవాటికయందు వారిరువు రుపవిష్టులైరి.

అంత దేవి "మన మీ శాంతి నికేతనమున స్వచ్ఛందముగఁ బ్రసంగించుకొనవచ్చును. మనకెవరు నడ్డురారు" అనెను.

"మీ వైద్యుఁడు కూడ రాలేఁడా" అని యువకుఁడు నవ్వుచుఁ బలికెను.

"రాలేఁడు. అతఁడు నా కొఱకై వచ్చినను, నే నింట లేనని విని పోవును."

"మీ రతనిఁ గలిసికొనరా?"

"మఱొకమాఱు కలిసికొంటిను. అదే కడపటితూరి!"

"అట్లైన నతఁడు ఇంకనూ కోవిద స్థిరపఱచుకొనియుండ్యాగా!"

ప్రశ్నవిని దేవి ఇట్టుల చకితయై "లేదు. నేనే అతనిని గ్రహింపఁ దలఁచుచున్నాను" అనెను. కన్నులు మిఱుమిట్లుగొన్నవాఁడై యువకుడు తనవంక దృష్టినిమొగిడించుచుండుట గాంచి దేవి "రంగు! మీ కన్నిసంగతులు తేటతెల్లముగఁ దెలుపుము" పలికెను. అంత జన్మను లగు నా యిద్దఱు దేవి యొక్క శయనాగారమునకు గల యొక కుంజకుటీర మందలి రమ్యాసనములపై నాసీనులైరి. "అట్లైన దాము నిన్న రాత్రి రాజర్షిను జూచితిరా!" అని దేవి యువకుని నడిగెను.

గతరాత్రి తాను గాంచిన సంతతము సంక్షేపముగఁ దెలిపి మెక్కి మిట్లనెను. "ఆ మాయలాడి ఎట్టి కౌశలమున రాజర్షి నపహరించెనో తెల్లముగఁ గాకున్నది. ఈ సందర్భమున మీ కొకమాటఁ దెలుప వలయుఁ - మీ యాత్రికకుఁ డా మాయలాడికిఁ దోడ్పడిమొనసుడి!"

ఈ వార్త వినను దేవిమొగమున నబ్బురపాటుమియుఁ దోఁప కుంకుట గాంచియువకుఁడు విస్మితుఁడై పోయెను.

దేవి — అట్లైన మీరు మా యాత్రికుని గుర్తించినారా?

"ఆతఁ డేటిన విలాసపురుషునివలె నతఁడు వేషము వేసెను, నే నాతనిని గుర్తుపట్టితిని. బోనిపఫను దోవ్వాని హెూటలున కాతఁడు చనినపుడు, దొరమనసున నాపంతయేని సందియము కలుగలేదు"

"అతఁడు మిగుల చతురుఁడు!"

"అట్లనియే గ్రహించితిని, కాని అతఁడు మీయొక విశ్వాసఘాతకుఁడై మెలఁగలేదా?"

"మీ రిట్లూహించితి రేల!"

"విద్రోహినియగు విలాసినితో నతఁడు సఖ్య మొనరించెను. ఆమె గలిసి నిన్న నిశీథిని నతఁ డొనరించిన యద్భుతకృత్యము ఇంకను న్నా

కన్నులకుఁ గట్టినట్లున్నది."

"ఆమె విద్రోహిణియో కాదో నేనెఱుఁగను; కాని ఆమెకుఁ దోడ్పడిన యాతఁడు నిర్వ్యాజితుఁడైన పోలండు వాసియని నేనెఱుఁగుదు. రష్యాగూఢచారుల కుట్రలను వ్యర్థముచేయు నధికార మాతనికిఁ గలదు!"

అట్లైన నతఁ డా దొంగలకు సాయము సలిపినందులకు మీ కాతనియెడఁ గోపము గలుగుటలేదా? సుందరనుఁ దెచ్చి వస్త్రముల పేటిక నపహరించినవారికి మీ యాప్తశిక్షకుఁడును, రాబర్టును నిశ్చయముగ సాయ మొనరించియుందురు."

"ఇది కేవలము భ్రమ. రాబర్టునకును, అతనికిని బరిచయమేలేదు. మఱి యా సుందరి మీ కార్యదర్శి నిన్నటిరాత్రియే మొదటిసారి చూచెను."

"కాని సుందరి చోరాంగన యని యొప్పుకొనవలెను."

"రాబర్టెట్లు చోరుఁడు కాఁడో సుందరికూడ నట్లే చోరాంగన కాదు!"

"అపహరింపఁబడిన యేబదివేల నాణెముల నోటు లా దురాత్మునొద్ద లభించినసంగతి మీ రెఱుఁగరు. నేఁటి యుదయమున దొర యా నోట్లను మా మామకుఁ దిరిగి యిచ్చివేసెను. తన యకృత్యమును గప్పిపుచ్చ నాతఁడు సృష్టించిన దొంగజాబొకటి నోట్లకట్టతో దొరికినది. తన తండ్రి మిత్రుఁ డెవఁడో తన కా విత్త మంపెనని యొరు లనుకొనుట కతఁ డట్టి మాయఁ గల్పించెను.

"ఎవఁడో పగతుఁ డతని మట్టుబెట్ట నమకట్టి నోటులకట్ట వాని కడ కంపెననికూడ మనము యోజింపవచ్చును; రెంటిలో నేదియో యొకటి సత్యమగుట నిస్సంశయము."

దేవి యీ విధమున రాబర్టుపక్షమును సమర్థించుట జూడఁగనే మిస్టరు విస్మయమునకు మేరలేకపోయెను. అబ్బురమున నించుకసే పాతఁడూరకొని పిదప దేవి నేమో యడుగ నుంకింప నింతలో నేదియో చప్పుడు వాని చెవులఁ బడెను. తోఁటమాలి యొకఁడు

[illegible] యున్న [illegible] నను [illegible] నాతోపాటు [illegible] [illegible] [illegible] పై [illegible] [illegible] [illegible] పేరు [illegible] [illegible] [illegible] స్వభావమును జూచి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నతడు వేష వేషము [illegible] నిలుచుండెను.

దేవి — ఏమి ఉలికిపడితివి?

కంపితస్వరమున యువకుడు "అతడు — అతడు — ఎవరు!" అనెను.

"అతడు నా [illegible] సూర్యమాలి. [illegible] [illegible] వచ్చుచున్నాడు. [illegible] [illegible] నతను [illegible] [illegible] పోవుచున్నాడు."

"అతడుకూడ దొంగ [illegible]. గతరాత్రి గాంచబడిన అస్త్ర శిక్షకునకును సుందరికిని ఎంతస్నేహ మున్నదో, ఇతనికిని ఆమెకును గూడ నంత స్నేహమున్నది. చెప్పనేల? మొదట నతడు సుందరి సిద్ధభవనమున వసించుచుండువాడు. [illegible] రష్యా[illegible] [illegible] వేషుడై బౌరిషఫ్‌ను మాయము జేసి సుందరీవిహితుడై [illegible] విడిచిపెట్టెను. [illegible] కలహించుకొంటిమి. [illegible] నేడు ద్వంద్వయుద్ధమునకు దొడర మేము యత్నించితిమి."

"అతనితో యుద్ధమునకు దొడరియున్న యెడల నొక సామాన్య భృత్యునకు [illegible] క్షత్రియుండువారని ఇట్లు గ్రహించితిరా?"

"కార్యదర్శి హితురాలగు సుందరికి సీమాలి దొంగతనములో సహాయుడని వినినను మీరు విస్మయపడుటకేల?"

"విస్మయపడుటేల! ఇంతదనుక మీయొద్దనే నడచియున్న [illegible]

యమములు [illegible] ప్రకారి [illegible] ఉనవు [illegible] దెలియదు. ఎవరు, తను [illegible] [illegible] నాటికి మాతులు [illegible] రష్యా గూఢచారుని చేటిమాత్ర [illegible] . [illegible] చిత్రముకూడ [illegible] [illegible] [illegible] విచిత్రము [illegible] [illegible] పైని [illegible] యున్నది."

'అట్టైన చాక్యము [illegible] యున్నది. నేనూవ వప్పు కొంటిని."

"బోరిసు ఘోసు తను గూఢచారునిగ నియుక్తుఁ గావించిన దొర తనము వారికి రష్యావిప్లవోద్యమములోని అన్యోన్యవృత్తులుకూడ గలవు. ఒకప్పుడు దొరతనము వారలను దేశముకొరకై వ్యాపారము రుధిరమును జిమ్మి నేఁడు దేశాంతరగతులై యున్నారో వారిని రష్యాదొరతనము వారికి యొప్పగించుటకు [illegible] జాగుప్త [illegible]. కేవలము రష్యా బిలా సముల పై గవర్ను మెంటు పెట్టుటకు [illegible] దొర యుండుటకే రాలేదు. [illegible] స్వదేశీయుల [illegible] చేతులనుండి రక్షింప నిర్భయు కూడ యున్నదు [illegible] జాడలనుగూడఁ గనిపెట్టుటయే యుద్దేశము. రష్యావలెనే [illegible] ప్రతికూలములగ దేశ మంతటను ప్రబలిన కుట్రలను రూఢిపఱచు లిఖిత ప్రమాణములు [illegible] పెట్టియుండెను. కృతఘ్నుఁడైన ఒక దేశద్రోహి యుపపత్రములను రష్యాదొరతనము వారి కిప్పగించెను. కాని అట్టిపని కిట్టి యపరాధమునకుఁ దగు ప్రాయశ్చిత్తమును బడయుట తప్పించుకొనిపోలేదు. పత్రములు రష్యావారలకు కరముల బడినంతనే విషాద భావమున బడియున్న దేశభక్తులు కాని నెట్లయిన హస్తగత మొనరించుకొని యుండి తమ సంకల్పసిద్ధికై ప్రాణములను సయితము

తము [illegible] స్వదేశమును [illegible]
చిన [illegible] మొదలు [illegible]
[illegible] మొత్తి
చో[illegible] [illegible]."

"అ[illegible] [illegible]."

"ఉండదేదని [illegible] చోరుల
సహాకారి [illegible] దేశ
[illegible]! [illegible] హరించ,
నాదేశభక్తులలో [illegible]."

"ఆయు[illegible] [illegible] స్త్రీ [illegible]."

"అవును. స్త్రీయే! [illegible] సంశ
యమేల? స్త్రీ. నాటి జీవన [illegible] సహోదరుని [illegible]
భూమి మాంగల్యము [illegible] [illegible]మైన
[illegible]! — ఈ సాహసకృత్యము [illegible] మునకు
సాయము నలుప [illegible] వ్యక్తి [illegible]. స్వదేశము
కొఱకై తీవ్రగాలము పైబోసి [illegible] సితులై పీడింప
బడిన యనాథహృదయుడు. [illegible] యత్యాచార
మునకు [illegible] రష్యాప్రాంత[illegible] మృత్యువునకు దగు
ప్రతీకారము నలుప. కృతసంకల్పుడైన శూరశిఖామణి."

"బాగుగ వచించితివి. పగతుకకుడగు ప్రతీకారము నలుపు కృత
సంకల్పుడైన ఆ శూరశిఖామణి హృదయము [illegible] నిష్ఠుర
యాతనలను జూచినంతనే ద్రవీభూతమైనను, గాకపోయినను, ధనమున్న
[illegible] గాంచినంతనే [illegible] యుండునటుల [illegible] లేదు."

[illegible] మాటలను [illegible], ఇట్లు పలుకసాగెను. "తన
యుద్దేశసిద్ధికై [illegible] కొకనాటి సంధ్యాసమయమున [illegible]

త్యాగలి మీా మామ కచేరియందు ప్రవేశించిరి. ... వారొక్కరై వేచి యుండి, వారు రాఁగనే మాందసము బీగము తీసి ... దెఱచు సంకేత పదమును వారికిఁ దెలిపి వేసెను. ... స్త్రీ యుపాయపెట్టెను దెఱువ దొరఁకొనెను. ప్రమాదకరమైన యొక యంత్రము దానికి సంలగ్నమై యుండుట యామె యెఱుఁగదు. తాళముచెవి త్రిప్పినంతనే యంత్ర మామె చేయిని బలముగఁ బట్టుకొనినది. ప్రయత్నము నొక్కి దానిని దెఱచుట మానెను. ఎంత యత్నించినను చేయి రాలేదు. కాలము గడచిపోవుచుండెను. ... వచ్చి పడుదురో యను భయము వారిని వేధింపఁజొచ్చెను. ... నగుబాటుగాక వారి మహాకార్యము చెడకుండుటకు, వారు శిష్టాచారములకు ... ప్రయత్నించుచు ... ఆ కాంత ... ముంజేతి ... హస్తపల్లవమును శీఘ్రముగఁ ఛేదించి ... పుత్రులుగఁ బాల్పడు.”

“అట్టి భయంకర కృత్యము నొనరింప నాతఁ డీయకొనెనా?”

“అతఁడామె యాజ్ఞానువర్తి — ... ఆజ్ఞాపాలన మొనరించి తీరెను. వానికడ గాఢమైన యొక ఖడ్గము కలదు. తోడనే యతఁ డాకాంత కరమును ఛేదించి వేసెను.”

“అట్టి దారుణకృత్యము జరుగగా నావీరనారి మూర్ఛితయై నేలఁ గూలలేదా? ఆమె ప్రాణములు పోలేదా?”

“ఎట్టిబాధనైన సహింపఁజాలుశక్తి ఆవెలఁదికిఁ గలదు. సహాయకారుఁ డొకప్పుడు సైన్యమునఁ బనిచేసినవాఁడు. అస్త్రసంచాలనమున నాతనికిఁ దగు అభిజ్ఞత కలదు. మానిని మణిబంధమునకుఁ గట్టుగట్టి తోడనే అతఁడు రక్తప్రవాహము నరికట్టెను. కాంత లేచినిలుచుటకైన నశక్తయగుటచే, మెల్లగ నాపూరుషుని బుజము బట్టుకొని యెట్లో యవ్వలికి దాఁటెను.”

“ఆరమణి యపుడు పురుషవేషము ధరించియుండెను గదా?”

“అవును.”

“అట్లైన విశారదుని కలిసి నేను నా తమ్ముని గౌతమీవ్యాఘ్రమునుజేసి లోప లకుఁ బోయినంతనే యెంత్రైన నారికుప్పలే తాంత నాంచాలు!”

“కావచ్చును. పిదప వాంఛితము జరిగిన గదిలో మీరు ప్రవే శించితిరా?”

“ప్రవేశించితిని — అచ్చోటనే నుంచి అచేతనా యుండి తొయ్యలిగ విగతజీవ కాంత్కాంతిని కంటిని.”

“మీరంత భిన్నహస్తమును జూచి యుంటిరి. చేయి నీవలికిఁ దీయు మున్ముందే పెట్టి నంతటన గౌరకూటమును నొక్కెను గదా! అత్తఱి మీరిద్దరు మహాత్రము [illegible] తీరని [illegible] కొంచెపటిరి. కాని మాటలకు [illegible] పోలేటి [illegible] మనోవ్యథ [illegible] చుండెను. మీరు తమనెరిగిన [illegible] ద్వారా చొరబడు టకు బిడవ తెలిసి నది. కంకణము మీ [illegible] పూర్వము, భిన్నహస్త రమణికై పలకుటము [illegible] మీ ప్రయత్నము లన్నియు నెప్పటి కప్పుడా నాకుఁ దెలియుచుండెను.”

“ఆ విశ్వాస ఘాతకుఁ డెవఁడో మీమాటలను విని, ధనాశచే వాని నామె కెఱిగించుచుండువాఁడు.”

“అతఁడు ధనాశచే సహింపలేక సంగతులన్నియుఁ దెలిసి కొని కంకణమును మరల తిరిగి గ్రహించుకొనునని ఆరమణి ప్రతిజ్ఞఁజేసి, తన కార్యనిర్వాహణార్థము అతులసాహస సంపన్నయైన యొక సాహసీమణిని నియమించినది. నిర్జనసౌధమున మీరు చూచి యున్న సుందరి యామె. ఎన్ని చిక్కులఁ బడియును, దన సంకల్పమును వీడక తుదకు సుందరి కంకణమును సంగ్రహించియే తీరెను. తదుపరి జరిగిన సంగతులన్నియు మీ కెఱుఁగనే యెఱుఁగుదురు.”

“అవును! నేనొక్కటియు మరువలేదు. సుందరి, చోరాంగన కాదనియు, అన్యుల యాదేశమున నట్లు ప్రవర్తించుచుండెననియు, నేను

ముందే యూహించితిని. ఏలనన నాకెం రెండు హస్తములు సూచయో
గించి ధైర్యవంతునైన నవలోకించు జేయుచుండెనిది. యూహముఁ బట్టిమాడ
నామె దుష్టస్త్రీయని నాకుఁ దోచుచున్నది.''

"ఆమె ఫ్రాన్సుదేశపు స్త్రీయే. ఒకటో లండను పని దెట్టి వచ్చినది."

"ఎట్టి దౌర్భాగ్యము నామనమున నొక సందియమున్నది.
సుందరి కాపాడిన శీఘ్రప్రవాహినాభిమానమును మోసగించి తుది
పలుకు ... ట ... వరి ... బాపె నెవరోని?"

"అతఁడామె జీవితేశ్వరుఁడు."

"జీవితేశ్వరుఁడా! కళత్రమును మొక్క... ఇటువంటి చరిత్రముఁ జూచియు
అతఁడు నిర్మలుండెనా! నిర్మలుఁడుగాఁ గాక సాహసము కూడఁ జేసెనే.
అతఁడు పట్టి నెత్తిపాఁ గనుకొనెను."

"ఆ కాంత విషయమై మీరనుచిత మూహించితిరి. ఆమె చరిత్ర
మతినింద్యమైనది. ప్రాణపతిమీఁద నామె కడు ననురక్తయై మెలఁగు
చుండును; పతి యొక్క కీర్తియును, దన యజమానురాలి యానను,
ఆచాన పాలించును అంతియే!''

"గ్రహించితిని — కాని ఆమె రాబర్టును దాగియుంచ నేల? దొర
వారినుండి అతని రక్షించు మహోపాయమే యొనరించెను. కాని,
పరపురుషు నొక్కనిఁ దన చెంత దాఁచియుండుట అగాధపతిభక్తితో
నెట్లు సరిపడెనో నాకు బోధపడుట లేదు!''

"మీరు వినినది సంపూర్ణమిథ్య. సుందరి రాబర్టు నొక భద్ర
ప్రదేశమునకుఁ గొంపోయెను కాని, అతనితోఁ గలసి కాపురము
చేయుట లేదు. దళితభూముల్లమునకు అస్పృశ్యమునకు చికిత్సకుఁడు
మీతోఁ జెప్పినాఁడు. మిమ్ము ఏ పాపకూపమునఁ బడద్రోయ
... అతివృత్తి యాత్రా సంగతిని గల్పించెను. మీరాతనిత్రోవ
కడ్డయితిరి. మీ రెదుట నున్నచో, దన సంకల్పము సిద్ధింపదని

గ్రహించి అతఁడు మిక్కిలి దొంగిలించునని [illegible]”

“వ్యాఖ్యానార్థకముగా నేను [illegible] సాకల్యముగ నర్థము చేసికొనలేదు. వాని సాకల్యమేమి? అతఁడు కూడఁ గుట్రదారుఁ [illegible]”

“ఔను. చెప్పిన కుట్ర కంతటికి అతఁడు ప్రధానాధికారి. రష్యా గవర్నమెంటు [illegible] నాతఁడు సహాయము చేయుచుండెను. [illegible] వాఁ డెవఁడును లేఁడు. అతఁడు [illegible] అని యందఱు తలంచుచుండిరి. కాని, అతఁడు రష్యా దేశస్థుఁడు. వాని పేరు మిలాంగన్ కాదు — గ్రినేస్కీ! అతఁడు [illegible]ఁడు!”

“సుందరీమణీ! యాదరమందుచు, ప్రీతిపాత్రుఁడగు చుండు నీయువాయువని హృదయమున కంతె గరళమున్నదా? ఇట్టి కల్పనైన దలఁపలేదు. చౌర్యమున నతఁడుకూడ నుండెను కాఁబోలును.”

“పత్రములపేటిక నపహరించు కుట్ర నతఁడే పన్నెను. రాబర్ట్సు అదృశ్యుఁడైనట్టును, అపరాధములేని అతనిపై దోషారోపణము గావింపఁబడెను కావును, నుండే మాతఁ డెఱిఁగెను. నిరపరాధులను నిగ్రహించుటలో నాతని కంతేని యానందము. నిజముగ దోషి యగు వానిపై నెవరికిని సందియము కలుగలేదు. పత్రములను బడయ నిశ్చయించిన ప్రధాననాయిక నిర్దోషికిని హితైషిణియై, అతనిపైఁ బడిన అపనిందను బాపఁ గృతనిశ్చయురాలై ఆనిజాడ నన్వేషింప దొడఁగినది.”

“ఉదారస్వభావురాలగు నామె పరపిశాచమునుఁ జికిత్సకు నొద్ద తన యుద్దేశమును బ్రకాశ మొనరించెనా?”

“లేదు; కాని రాబర్ట్సు దుస్థితికి దురపిల్లు నామె మనోనిశ్చయము నాతఁ డెఱుఁగుట కాశ్యము కాలేదు. కతిపయదినములలో కార్యదర్శియునికి నెఱిఁగి దొర చేతులనుండి యాతని తప్పింప నాస్త్రీ తగు ప్రయత్నాహిరాము చున్నదని వైద్యుఁ డెట్లో ఎఱిఁగెను. నేఁటి యామయ

మాటలకు [illegible] రాజర్షి [illegible] చెప్పి [illegible] దానో?"

"తప్పు [illegible]"

"ఏమని పాటుపడ [illegible] నున్నాను. [illegible] ఏమియు పాయమున మీ [illegible] మాటలు తీసివేయ [illegible]."

"నా మనస్సులోని మాటలు దీయుటకు నే నంత మూర్ఖుడనా?"

"జీవనమంతయును గుణములేని సన్నాసులయు ఇతరుల [illegible] వెలువరించిన [illegible] యుండలేదా? నీ చిత్తములోని భావమును బైటకు వెలువరింపక, ఇతరుల మనసు తెలిసికొనెదవు? అతనితోఁ బ్రసంగించునప్పుడు [illegible] చెప్పియుండ లేదా? రాజర్షి నిర్జనభవనమునకుఁ బోయిన సంగతి మీ రాతనికిఁ దెలిపియుండలేదా?"

"ఈసంగతి అతఁడే తెలిపెను. 'పౌరవనిధి' రని మాత్రమే నేనంటిని."

"రాజర్షికి నిర్జనసౌధమును లేనట్లు మీరు తెలిపి యుండలేదా?"

"తెలిపినమాట నిజమే; కాని యతఁడీసంగతి ముందే యెఱుఁగును."

"నా యుద్ధశిక్షకునిగూర్చి మీరేమి యతనికిఁ దెలుపలేదా?

"నేను — కాదు, నేను —"

"చెప్పినదేమో దాచక తెల్పుఁడు. మీ రిరువు రేమేమి యనుకొంటిరో నేనెఱుఁగవలయును."

"నిర్జన భవనమున నిన్న రాత్రిజరిగిన సంగతులు నేనాతనికిఁ జెప్పలేదు. నాటకమందిరమున మీ యుద్ధశిక్షకుని సుందరకాంతి చూచితి నని మాత్ర మంటిని."

ఆమె యనింద్యసుందరముఖము పాండువర్ణాంకితమైపోయెను. మెల్లని స్వరమున నా కిట్లనెను. "మీకు వందనములు — వైద్యునితో మాట నల్పిన ప్రసంగఫల మేమిటో గ్రహించితిని!"

“అత్రు శిక్షకుడు [illegible], అతనికిని సుందరికిని ఎట్టి సంబంధము [illegible]”

“నేను వర్ణించినట్లు చెప్పినచో అతఁ డట్లనును గదా?”

“అవును.”

“మీ యొద్దనుండి గుట్టునంతయు తెలిసికొని, అట్లని మీరు నా యొద్దఁ జెప్పుమనుచున్నాఁడు, నాకును, రాబర్టు నర్ధాంగిగ నిశ్చయించిన మానినికిని, గల చెలిమిమెయి తన యుద్దేశమును నేను ప్రత్యేకిం దెలిపివేసి తన యత్నమును శిథిల మొనరింతునని గ్రహించి, మన యిరువురము కలిసికొనకుండుటకై చికిత్సకుఁ డీయుపాయమును బన్నెను.”

“ఏమియు నెఱుఁగనివాని యట్లున్న వాని పొట్టలోఁ దెట్టి కుతంత్రములు నిండియున్నవి! — అట్లని యెఱుఁగను. ఇఁక నాకడ నీయాటలు సాగవని రెండు పిడిగ్రుద్దులతో వానికి బోధపఱతును.”

“త్రాఁచుతో చెలగాట మాడుదురా! ఇంతు నేనొక తెనే కలుగఁ జేసికొందును. మీరు ఊరకుండుఁడు. — మీ పరిచితుండు రాబర్టు నిరపరాధియని యెఱుఁగుఁడు. రెండవసారియు కోఠిఁ జొచ్చి, పత్రముల పెట్టెను దొంగిలించినది మొకటి [illegible] విచ్ఛిన్నహస్తయగు రమణితోఁ గూడ నున్నవాఁడే!”

“రాబర్టునకు నోట్లకట్ట యెట్లు దొరకెను! — మందసమునుండి అపహరింపఁబడిన దదియేయని వికసరీ యనెను.”

“అతఁడు పొరపడి యుండును. లేక అసత్యము వచించియుండును!”

“అట్లని చెప్పిన కోశీవతి విశ్వసింపఁడు. కాని, మీహితులు లాతని ప్రేమాలకరగి చెప్పిన నతఁడు విశ్వసించును. తన తప్పు నొప్పుకొన సాహసింపనిదే చోరాంగన అట్లొనరింపఁజాలదుగదా.”

“ప్రజలకు శాత్రవులైన పాతకులకు, ప్రతికూలముగఁ గావింపఁబడిన కుట్ర నొప్పుకొన నామె యిష్టపడనిచో, గోశీయధినాథుని

ప్రోల కామె పోఁజాలఁగనికదా మీరనుచున్నారు! ఈవిషయమున నామె కావంతేని భయములేకుండు టటుండ, — ఇత్తఱి దన చేయువు నడంగియుంచుట కామె యిచ్ఛగింపకుండు టంటుడ, గర్వమున నుత్తమాంగమెత్తి, తన మహోద్దేశము నామహిళ నలువంకలఁ జాటి నిజోద్యమమును సాధించుకొనును!"

"రాబర్టు నిక్కముగ నిర్దోషియే యైనయెడల ప్రజల ప్రోలకు వచ్చుట కాతఁడేల వెఱచుచుండెను?"

"నాచెలికత్తె వారింపకున్న యెడల నతఁడింతకుమున్నే తాను నిరపరాధినని యెల్లఱప్రోల బుజువుఁగావించియుండును!"

"అట్లైన రాబర్టు హితురాలియింట విడిసియుండెనా? — చోరాంగన మీహితురాలేనా?"

"అవును. గతరేయి నీవుగాంచిన యద్భుతసంఘటనముల యనంతర మాతఁడెందుఁ బలాయించికొనునని తలఁచితిరి?"

"నిరపరాధి అపరాధినికడ దాఁగియుండి తన నిర్దోషత్వమును నిరూపించుకొనుటా? — బాగు!"

"నాసఖి యుద్దేశ ముదారప్రాయమైనది. — చౌర్యమున పాలుగొనినవా రామెపనుపునఁ గౌశీపతి ప్రోలఁ దమ దోసము నొప్పుకొని రాబర్టు నిరపరాధియని నిరూపింతురు."

"మీ రాతనిఁ జూచియుంటిరా!"

"నా నెచ్చెలియింటఁ జూచితిని."

"కౌశీపతినిజూడ నాతఁడు సంసిద్ధుఁడగుచుండెనా?"

"నేఁడే అతఁడు వర్గర్సుపాలి కరుగును. — నేఁ గూడ వెళ్లుదును. మీరుకూడ రండు."

"నేఁ గూడవచ్చిన కార్యమేమి! రాబర్టు అపరాధియని వర్గర్సు పోలీసులతో నొక్కిచెప్పితిని."

"అప్పటి మీ విశ్వాసము ననుసరించి మీ రట్లు వచించితిరి. ఇప్పుడు మీకు సత్యము తెలిసినపుడు మిన్నకుండుటేల? మీ రెన్నఁడేమాటయు జాఱఁగవిడువలేదు. ఈ సారి మానుషమును నమ్మితిని."

"నమ్మవచ్చును. కాని, కుమారినిఁజూడఁ గోటపతి మన కనుమతి యొసఁగునా?"

"ఈ విషయము ముందే యూహించి, యామె ప్రాణపతిని రక్షించు వెరవు జూపుమని తెలుపుచు రహస్యపు కుమారికిఁ జాబు వ్రాసితిని. ఆమె తప్పకవచ్చును."

యువకుఁడు కుమారిని బాగుగ నెఱుఁగును; సరళస్వభావయైన యాబాల తొందఱవడుచుఁ దన రాజాజ్ఞకు వీడవని అతఁడు యోచించుచుండ నాకస్మికముగ నెవరియలికిడియో అతని చింతా స్రోతము నరికట్టెను. ప్రాంతమున్న నికుంజాంతరాళమునుండి ఎవరో యరుదెంచుచున్న ట్లాతఁడు గ్రహించెను. దేవి చింతామగ్నయై యుండెను; అకస్మాత్తుగ నొక లతాంగి కరపద్మము లతాయవనికను దప్పించెను. అపుడు పుష్పిత లతాజాలము మధ్యమున పుష్పాధిక సుందరానన మొకఁడు లోనికిఁ దొంగిచూచెను.

"ఓహో! స్వాజెంటుదొరసాని! — సుందరి! సుందరి!" అని యువకుఁ డనెను.

దేవి చకితయయ్యెను. కాని, ఆ విహ్వలత క్షణికము మాత్రమే! — "జష్టాయిన్!" అని యామె పిలిచెను.

ప్రకృతీవాగురమును దప్పించుకొని, సుందరి వాని ప్రోలు కరుదెంచెను. ప్రజాపతి వట్టుపడ్డైనట్లు అపూర్వసౌందర్యసంశోభితయైన రమణి దాసీవేషమున దృగ్గోచరమయ్యెను. మేక్రీము జాడి ఆమె యక్కజము చూపలేదు. అతఁడు మాత్రము విస్మయచేతస్కుఁడయి పోయెను!

దేవి — ఏమివార్త?

"ఆకాంత జ్వరముదించి, మూర్ఛాక్రాంతయై పడియున్నది."

"వైద్యుఁడు కూడ వచ్చెనా?"

"లేదు. — కాని, అతనికడనుండి ఒకచిన్న పేటిక వచ్చినది. అది మీశయనమందిరమున నున్నది."

సుందరి ఆనతమస్తకయై యావలి కరిగెను.

నిరవనిశ్చలముగా రాత్రివేళ యువకుఁడు కూర్చుండియుండెను. దేవి నేమి యడుగుట కాతనికి సాహసము చిక్కలేదు. అందుమూలమునఁ జింతించుచుండె, అతఁడా లోలాక్షిని విలోకింపనోడఁగెను.

"కుమారి ఎట్లు జ్వరపడెనో చూచెదను. పదమ్ము, పోయివచ్చెదను. మీరుకూడ వత్తురా?"

"నేనిప్పుడామెను జూచుట యుచితముగునో కాదో యని సంశయించుచున్నాను."

"సంశయింపకుఁడు. మీరుకూడ నుండుట మంచిది."

"మీరు చెప్పినచొప్పున నాచరింప సంసిద్ధుఁడనే. చోరుల సహకారిణియైన యీసుందరి — నాపరిచారిక! ఇఁక నాలసింపక రం"డని దేవి లేచి నిలువఁబడెను. ఇఁకేమియు మాటాడక యువకుఁడామె వెన్నంటి చనుచు, "నాకడనుండి కంకణముఁ గైకొని చనిన యీయామెయు, నీమె సహకారిణియగు వనమాలియు దేవి యాధీనమున నుండిరి. చౌర్యమున వారొక వీరాంగన యాదేశమున పనిచేసి యుండిరని దేవి చెప్పినది. దేవియే ఛిన్నహస్తయగు నా వీరకాంత కాదుకదా!" అని వితర్కింపఁదొడఁగెను.

రాజహంసియై పని దేవి యున్నతగ్రీవయై, ప్రశాంతముఖియై, కుంచితభ్రూలోచనయై, ధీరపాదవిక్షేపమున నగ్రసరయయ్యెను. ఇరువురు ఉద్యానభూమి నతిక్రమించి, కొంతకొక కుటీరద్వారము సమీపా

పించిరి. పదంపడి దేవి [illegible] వస్త్రపైఁగల ఒక యాగారములోని కీలశిని గొంపోయినది. యువ[illegible] డాగ[illegible]డుఁ బూర్వదినమున నొక యున్నతపర్యంకమును జూచెను. యువతి [illegible] ద్వారము దిక్కుగ నంగుళి నిర్దేశించి, యిట్లనెను. "[illegible] ఇందే యున్నది. [illegible], నా యభిప్రాయము నాకుఁ దెలిపిన బాగుండెడిదా?'

"అవును. నేను తన చెప్పుని ప్రతీక్షించుచుంటిని ఆమె యభిప్రాయము. [illegible] నాకు [illegible]. [illegible] [illegible] గలదు మను."

"అట్లైన [illegible] బోధమగుచున్నది."

[illegible] ఒక [illegible] పెట్టెపైఁ [illegible]. పేటిక [illegible].

[illegible] "ఇది [illegible] చికిత్సకుఁడంపిన పెట్టెయై యుండు" ననెను.

మ్లానవదనయై, పెట్టె తెఱచి దేవి యొక పుష్పగుచ్ఛము నీవలికిఁదీసెను.

యువకుఁడు — ఓహో! ఎట్టి హారము.

దేవి మాటాడలేదు. పూగుత్తి ఆమె చేతినుండి జారిపడినది. ప్రభాత ప్రసన్న పద్మసౌమ్యమైన యా మహిళముఖము పాండురమై పోయినది. ఇంచుక సేపట్లుండి "ఇది ప్రాపించునని యనుకొనుచునే యున్నాను" అని యామె వచించెను.

"చికిత్సకుఁ డీహారము నేలపంపెను?"

"నా మరణశిక్షఁ దెలుపుటకు."

"ఏమి! — ఎందుకు? ఈకఠోర[illegible]జ్ఞ నొసఁగు[illegible] డా నరాధముఁడా?"

"ఆన యొసఁగినది విద్రోహులు, - [illegible]డు వారి నాయకుఁడు. [illegible] విశ్వాస[illegible]నైతిని!"

"మీరా?"

"వారిలో నాకు సంబంధమున్నది. దానికిఁ దగిన ప్రతిఫలమిది"

యువకుఁ డేమో పక్కనున్న సంకెలలోఁ బెంచాలిక ప్రవేశించి, ఆతనికిఁ దెలియని భాషలో నేమో చెప్పెను. దృఢస్వరమున దేవి యువకు నుద్దేశించి, "ఇంచుక తడయుఁడు ఇప్పుడు శ్రుతమగు ప్రసంగము వలన మీ కంతయు బోధపడును. రాబర్టు నిర్దోషియని మీకును, కుమారికిని గూడఁ దెల్లమగును. తోడనే గదిలోఁ బ్రవేశింపుఁడు"

"మీ కేమియు నాపద రాదని శపథ మొనరించి చెప్పెదను"

"ప్రస్తుత మేమియు భయము లేదు. యవనికాంతరమున నిలిచి, చెవియొగ్గి మా ప్రసంగము వినుఁడు"

"మంచిది. అవసరమైన మొదల, మీకుఁ దోడ్పడుదును."

తోడనే వైద్యుఁడు విలాగను గదిలోఁ బ్రవేశించెను. అతని యాకారము స్థిరమై గంభీరమై యున్నది. కన్నోయి యుజ్జ్వల జ్వాలాభాస్వరమై యుండెను! అతని భీకరాకారముఁ జూచి, దేవి యించుకైన భయపడక స్థిరస్వరమున "బాబా నాకు మరణశిక్షవార్తఁ దెలిపితిరి. ఇపుడు మీ యిచ్ఛయేమి? ఏల వచ్చితిరి!" అనెను.

"మిమ్ము కొన్ని విషయములు ప్రశ్నింపవలసి యున్నది"

"మరణదండనము విధింపఁబడిన వెనుక, నిఁక ప్రశ్నల ఫలితమేమి?"

"మీకుఁ గొందఱు సహాయకు లున్నారు. వారెవరో నాకు జెప్పి తీరవలెను. మాకు విశ్వాసఘాతుకము చేసినందుకు మీరు తగిన దండనము పడయవలెను."

"నా యపరాధమేమో తెలిపినపిదప మీ కేమి సమాధానమునఁగ వలయునో యోచింతును"

"ముందు వెనుక లాలోచింపక మా మార్గమును గంటకితమొనరించి, మా నిశ్చితసంకల్పమున కడ్డునిలుచుటయే మీ యపరాధము."

గోశీపతియింట దొంగతన మొనరించెనని, ఆ గాలిగోపాలము లోకు లెవనిపై దోషారోపణ మొనరించిరో, వానిని కాతుకపలుకని ఎన్ని సారులు వారించినను, మీరు నా సుభాషితము చెవిబెట్టితిరి. అంతియొగాక ఒక ప్రాస్పానిని సహచరునిగఁ గైకొని చిరకాలమునుండి మన సంఘతి కోసరమై తన రక్తమును జిమ్ము పనిచేయువారిని గూడ మీయనుచితకృత్యమున నియోగించితిరి. ఒక్క విదేశీయుఁడు గాఁపాడు టకై మీయత్రీకృతసంఘము, సుందరిగాను, మీపను మొక్కవోని శౌర్యముతోఁ బనిచేసెను! తన నిర్దోషత్వమును రూఢిపఱచుట కా విదేశీయుఁడు ప్రకృతచోరుల పేరులే తెలిపివేయును. అతనికి విద్రోహుల పేరు లన్నియుఁ దెలియునున్నను, వానిని రక్షింపఁ గంకణముఁ గట్టుకొనిన మీరు విద్రోహుల నామములు పేర్కొని మా కెంతేని యాపద నాపాదింతురు. అందుచే మిమ్ము సుజ్ఞులతో సంధిసేయు టుచితముకాదు”

“రాబర్టును రక్షించుట కొఱకు చౌర్యోదంతమును గోశీపతికిఁ జెప్ప వలసియున్నను నా పేరు తక్క సేనోరుల పేరులను జెప్పను”

“ఇఁక మిమ్ము నమ్మఁజాలము. అత్యాచారియగు రష్యాయేలి కకుఁ బ్రతికూలముగఁ జాలకాలము హృదయపూర్వకముగ మాతోఁ బని సలిపి, మీరేల మాయాన జవదాటి మాకెదురు నిలిచిరి?”

గర్వవిస్ఫారితనయనయై వైద్యుని దేఱిచూచి, గంభీరస్వరమున దేవి యిట్లనెను. “రష్యాసామ్రాట్టు ప్రాసాదమున కగ్ని దరికొల్పి, మానవప్రకృతికి ప్రతికూలమైన దుర్దాంత దుష్కృత్య మొనరింప వెనుదీయుని వారితో నింకెట్టి సంబంధము నిలుపుకొనుటకును ఇయట్టా అంత తుచ్ఛురాలు కాను!”

బుజము నించుక సంకుచిత మొనరించి, చికిత్సకుఁ డిట్లనెను.

“మీనోటినుండి యీపలుకులు వినవచ్చునని నేఁదలఁచియుండలేదు.

బహిష్కరింపబడినపుడే మీ మనస్సున నీ ధర్మజ్ఞాన ముదయించినది. ఆ స్వాతంత్ర్యమును విరుద్ధముగ దలచి, అపాయకరమైనదని [illegible] కేవల మొనరించినపుడు, ఆత్మాభిమాన[illegible] [illegible] యాత్ర [illegible]ము గొనవలసి వచ్చినది మీ రెట్లు [illegible]."

"ప్రజలను పీడించు రష్యామన్త్రిని [illegible], [illegible] కోటల శాంతిస్థాపన మొనరించుటకు మీరు నడుముకట్టితిరి. కాని, ఆ యుద్దేశసిద్ధిం గావించుకొన మీ రవలంబించిన యుపాయములు మిగుల హేయములు [illegible] నుపేక్షించి మిగుల విచారించితిని. హత్యాకర[illegible]ముం జేయం జేసికొని, రాజ్యాంగమునందున్న గొప్ప గొప్ప సాహసవంతులైన సేనానుల ప్రాణములదీసి భయదకృత్యములకు మీరలు పాల్పడుదురని నే నూహింపనైతిని. ఘోరసంకటమునందుం బడి, అనన్యోపాయులై, మనసమితివారీ తరలో హత్యాకృత్యము లొనరించిరి. కాని సాహసమే తమ కార్యసిద్ధి యని యోచించి యుద్దేశపూర్వకముగ దానికి వారు చేయుం జేసికొనలేదు. సెంటిపీటర్సుబర్గునందు నేడు విన్నవార్త నా హృదయమును విదీర్ణ మొనరించివైచినది. మీ చిత్రము లిపుడు నాకు బాగుగ బోధపడెను. నిలువబెట్టి, నా ప్రాణములను గూడ మీరు గూడ వెతుకంజాలుదు రేమో కాని, నన్ను మరల మీదళము లోనికిం జేరదీసికొనంజాలరు!"

"అట్లైన నొక యపరిచిత విదేశీయునికొరకై మీ యాసువులను బాయ కృతసంకల్పులైతిరా? దుర్నయమునకుం బ్రతీకార మూహించి, నిరీహరక్షణ మొనరింపంబూనిన ట్లభినయించుచున్నారు గాని మీ ప్రకృతో ద్దేశ మన్యమైయుండును. — చెప్పనేల! రష్యా సామ్రాట్టును గలిసి మాయందరిని మట్టుపెట్ట మీరు సమకట్టుచున్నారు."

క్రోధకంపితస్వరమున దేవి యిట్లనెను. "దురూహాలకు మనసునం జోటిచ్చి, యనుచితములు నుడువుచు, నాకిక నవమానము జరుప

కుందుము. అట్లొనరింప మీకెవ్వరికి శక్యముకాదు. నాయతీత జీవన మంతకు లకు సాక్షి! నేనెందరు దేశస్వాతంత్ర్యము కొరకై అసిహస్తులై, బంధితులై, దారుణనిష్పీడనములను శక్తిమై సహించి, సైబీరియా మంచుదేశము ప్రాణములను స్వేచ్ఛాసుఖముకై పరిత్యజించిరనో, ఆత్మ త్యాగధనులై జన్మించి, స్వీయదేశమును శాంతిస్వాతంత్ర్యసౌఖ్యములనుండి విముక్తి చేయుటకు మరి సంభవించుబాధలను నిర్భీతితో జోలంకురు, సాహసోపేతులై వీరనాయకులై స్వాతంత్ర్యయాత్ర నుపదేశించి తిరి. ఈ మహోద్యమమున నేనే అనన్యభక్తిమానులై, అహింసాశీలు దీక్షగాయి తాము ప్రాణాహుతి నిచ్చుచున్నారు. కాని, యుద్ధమున ఉద్య ప్రయత్నము సఫలము చేసి, నిరంకుశత్వములకు దొరకగ స్వాతంత్ర్యము నంతనే పీడనము తొలగిపోవుచున్నారు. నా యుద్ధ శిక్షణ నాకు విశేష సహాయకారులై మొలకెత్తుచు దాను కోరిన స్వాతంత్ర్య నిరంతరకృషి సల్పుచున్నట్లు నమ్ముచున్నారు. జస్టావస్ ఫేస్ సుందరి — విజేతలగు మన, జనసంఘము మొదలగు సీమాస్థలు కావ్యన స్వాతంత్ర్యమంత్రము నానావిధముల ప్రచారము జరిపించుచున్నది. — నిజము నుండకు జన్మయు నన్నుగాఢముగ తన స్వాధీనత, — స్వాధీనత తోడ యుండి, నిజజీవనమును సహితము విస్మరించి మురిసి మరచెను. అతని దొరకన ఫ్రాన్సు భద్రపదుతుని సమయమందు. ఆ భద్రపదుతుడు పోలండు దేశ మునకుయు సమరమొనరించి, తననుగన వృషభ స్వాతంత్ర్యసూత్ర కర్త్రుగా మొనరించెను. సంభ్రాంతమన ప్రఖ్యాతమైన పరిన్ సిద్ధాదేవి క్రీ శ. 1831 వ సంవత్సరమున విప్లవము ముగియు నా మహోత్సవములు జరిగినదు మారిని, సుఖదుఃఖములు దాతి సహభాగినినై, దేశనిర్మాణమై నిజ సుఖసౌభాగ్యాది సమస్తభోగములకు జలాంజలి యొసగి నంబవదేశ్ర నుండి సామాన్యమానవిమాని. ప్రజలకును, ఇప్పుడుకూడ దేశా భ్యుదయమున కయి పరిశ్రమసల్ప విముఖ యగుటలేదు! కాపురము

లై, నరహత్యాకృత్యముఁ గల్పితులైన మూర్ఖకుల చేతుల కాకు లోఁబడుదునని ఆశపడుచుంటిరా?"

"కౌశీచార్యున సాయమొనరింపఁ బాత్రున కామె అనుమతి యొసఁగెనుకదా!"

"శత్రుహస్తగతములైనంగునవే పత్రముల మూలమునఁ బెక్కండ్రు స్వదేశస్థుల జీవనము లాపదపాలుగానుండెను గాన వాని నెట్టులైనఁ బడయుటకై నే నొనరించిన యత్నమున నాతఁడు నాకు సాయము నలిపి, తుదయునపుడు నాయాజ్ఞ పాలించెను. ఈ కర్తవ్యనిర్వహణార్థమై నేను నా జీవనము నుత్సర్గమొనరించితిని. కాని, ఈ కార్యసాధనమున నేనెట్టి యాతనను సహించియుంటినో మీ రెఱుఁగకపోలేదు."

"అవును — మీ రసాధారణ వీరత్వమును బ్రకాశ మొనరించితిరి! ఇంతకాల మనిర్వచనీయమైన నిపుణత చూపి, మొక్కవోని ధైర్యమును గనపఱచి, సంతతికి శుభదాయకులయి వర్తించి, తుదకిపుడేల, నిట్టి యనార్యదమున లోఁడి వారందఱిని ద్వజించినైచిరో నాకు బోధపడలేదు. కౌశికుం దట్టి భయానకకృత్యము జరిగిన దాది, మీరెన్ని యద్భుత కార్యములను సల్పియున్నారు. శయనాగారమునుండి మీ వశమునొంది ఛిన్నహస్తము నపహరించెను. నీడవలె మిమ్మనుసరించు సుందరి మాయోపాయమునఁ గంకణముఁ గొనివచ్చెను. ఈ కార్యములన్నియు మీ ప్రతిభ యొక్క యద్భుతఫలరూపములే! ఒక్కమాఱుగ మన సమితియందుఁ జెలగ్రపాణము లూడనున్న తఱి కౌశలముతో మీరు వారినిఁ గాపాడితిరి! కాని, ఆకస్మికముగ మీ యాచార్యము నేలఁగలిపి, ఎన్ని పర్యాయములు వారించినను వినక లోఁడి ప్రాంత్రదత్తోఁ గర్యమునకుఁ దొడరి, ఇంతకుమున్ను పడిన కష్టము యొక్క ఫలమును నష్టమొనరింప మీ రుద్యమించినారు. అకస్మాత్తుగ మీ మనసున నిట్టి భావాంతరమేల ఘటిల్లెనో తెలుపుదురా?"

"ఒక నిరపరాధిని రక్షించుటకంటె నిందులకు వేఱు కారణము లేదు. నిర్హేతుకముగ రాబర్టుపై దురంతాపవాద మారోపింపఁబడిన ముహూర్తమందే, అతని నెట్లయినఁ గళంకవిమోచను గావించి, వాని కిని వాని ప్రణయభాగినికి నజ్ఞాతినై కావించిన యనిష్టమును మాపు చేయ నిశ్చయించితిని."

"అట్లైన మీయాపదను ఆహ్వానించుకొనుటకే చూచుచున్నా రా? — మీయపరాధమునకు క్షమాపణ లేదు అయినను, రెండు షర తుల కంగీకరించుచో, మిమ్ము మన్నింతును."

"శ్రమపడి తా మేషరతులను దెలుపనక్కఱలేదు. నే నే సంబంధ నమునకు సమ్మతింపను."

"ఇఁక నెన్నఁడును దిరిగి రాన షరతుపై తోడనే మీరు ఫ్రాన్సు దేశమును వీడిపోవలెను! ఇది మొదటిషరతు. రెండవది అప్రతిక కుని తోడ్పాటున సుందరి నన్న సఖీయుం రాబర్టుయుగోవచ్చి మీయింట నుంచినది. బ్రతుకవలెనను వాంఛయున్నయెడల, వెంటనే అతని నా కప్పగించవలెను."

జుగుప్సఁజూపుచుఁ జిఱునగవునవ్వి దేవి "ఏమీ! రాబర్టును మీ కప్పగింపవలెనా? అతనిగుండెలుతీసి గుమ్మమున దగ్గఱఁగుమురా యేమి?" అనెను.

"అతనిపైఁ గూడ మరణశిక్ష విధింపఁబడినది. మీ రెంత యత్నించి నను, అతనికి నిష్కృతి లేదు!"

"ఘృణితమై, కాపురుషోచితమైన ఈ నుడువుల నాశ్రమోల నుచ్చ రింప నిచ్చేసితిరా? నన్ను మీరు బాగుగ గుర్తింపఁ గలిగితిరని యనుకొంటిని."

"ఈ నిబంధనములకు సమ్మతించుట లేదా? ఈమాత్రైన యోచించి యుత్తర మొసఁగుడు."

దేవి ఉత్తర [illegible] నొసంగక, ఘంటాదర్జున్నను లాగి, అం[illegible] లిచే జతనకి ద్వా[illegible] [illegible]. దాని [illegible] చికిత్సకై [illegible].

“[illegible] దేవి [illegible] యాశీర్వదించుచున్నారా? నే నీక సీ ప్రదేశమునకు [illegible] మీరు న[illegible] జూచి గిలుకుట కేమి తు[illegible]! [illegible] [illegible] జనములలో మీ [illegible] నుండి [illegible] [illegible]. మీ [illegible] మీకు దోడుపడి, [illegible] విశ్వాస[illegible] నా [illegible] [illegible] నరలోకము నకు [illegible]! [illegible] నా [illegible] వ్యథమే [illegible]! [illegible] నా [illegible] [illegible] మీ [illegible]! [illegible], అట్టి [illegible] — [illegible] మహాద్భుత [illegible] విశ్వాస[illegible] వలసిన [illegible] మీకు [illegible]! అదియే నా వాంఛ [illegible]!”

[illegible] [illegible] [illegible]. అచ్చట వేచియున్న వనమాలి [illegible] [illegible]. తోడనే [illegible] [illegible] [illegible]. కుమారి అతని [illegible] నిలిచియుండెను. [illegible] [illegible]. ఆమె ముఖము విషణ్ణమై [illegible]. [illegible] ఆమెను [illegible].

“దేవీ! మీ ప్రసంగము నంతయు వింటిని” అని విషణ్ణముఖుడై [illegible].

అతికోమలకరుణార్ద్రవాసనము దేవి యక్షరము [illegible] మౌన [illegible]. మెల్లనిస్వరమున నామహిళ “ఇపుడు నా మృత్యు[illegible] వాసన్నమైనది!” అనెను.

“మృత్యువా! — ఆ దురాత్ముని మృత్యువే [illegible]యాసన్నమైనది!

నాతఁడు వారిచే శిరము వేఱు ఖండము లొనరించి, నిముసములో వానిని యమసదనమున కంపియుండును?"

"ఈ దురాత్ముని జంపి, మీ యమూల్యజీవన మాపదలపా లొనరింపకొనకుఁడు. అయినను రాబర్టు నిర్దోషియని యిప్పుడు మీ రెఱుంగ గలిగితిఁగదా! ఇఁక నేను మరణించిన నేమి?"

"మీరేల మరణింపవలెను? — ఇట్టి దుర్మతి యింక మనియుండఁ గూడదు — రాబర్టునుగూర్చిన సందేహము నా మనసునుండి తొలఁగిపోయినది. తగు బుజువు జూపఁజాలితిమేని, నిష్ఠురుఁడుగూడ రాబర్టు నిర్దోషియని నమ్మును. రాబర్టు దాఁగియున్న గృహమునకే నే నాతనిఁ గొనిపోవుదును. నేఁ డాతఁ డున్మత్తముగాఁ గోటీ మధ్యమునఁ బ్రవేశించును. అతఁ డిప్పు డెందున్నాఁడో? లేక యెట్టి ప్రదేశమున నుండెనో!"

"ఇందే యున్నాఁడు. స్వయముగ నే నాతని గోటీపతి పాలికిఁ గొనిపోయెదను. వానికి నే నొసంగిన యుపకారమునకుఁ దగు ప్రతీకారము సలుపుదును."

"కాని, నా మాతులుఁడు —"

"నమ్మఁ జూచుట కిష్టపడఁడేమో యనియా? — అందులకు మీ రాతని సంగీకరింపఁ జేయవలయును. నిముసమైనను మున్ను మీరు వినిన యుదంతము సంతయు అతనికిఁ దెల్పుఁడు. ఇఁకఁ దాఁచియుంచవలసిన దేమియు లేదు. దేశభక్తులను నమ్మి, నిష్ఠురులైన విద్రోహుల సముఖమునఁ గలిసి యీ తమ్మవసానము సలిపికొంటినని లోకు లెఱుఁగుదురని విచారపడను. విద్రోహులు చూపు భయప్రదర్శనమునకు భయపడుదానను గాను! చెప్పనేల! ఈ రహస్య వృత్తాంతము నెల్ల తావులఁ బ్రచార మొనరింపుమని కోటీపతిని వేఁడుదును."

"అట్లొనరింపబూనుకొనకుఁడు. ఇచ్ఛాపూర్వకముగ మీ రేల

విపదమహార్ణవమున లంఘించెనుగదా? రాబర్టు కళంకముక్తుండైన జాలుఁగదా! నేఁ జని మీ ప్రాణేశునకీ వార్త మాతులునకుఁ దెలుపుదును. ఇఁక నన్నాలోచన నావశ్యకము."

దేవి కుమారిని జేతులం బట్టుకొని కంపితస్వరమున "మీ హృదయమునకు నే నెంతేని క్లేశము గలిగించితిని. నా యపరాధమును మన్నింతురా?" అని దేవి పలికెను. కుమారి యేమియుఁ బలుకనేరక పోయెను. ఆమె కోమలకపోలంబుల వెంబడిగ నశ్రుబిందువులు జాలువాఱుచుండెను!

దేవి — "నిక్కముగ నేను మీయెడ నపరాధినైతిని. మీ ప్రేమాస్పదుని నామము కళంకితము గాఁట విచారించనే, మీ జనకుని మ్రోల నా యపరాధము నొప్పుకొనియుండిన యెడల, అతని హృదయమును బీడించిన సందేహము మాయమయ్యెడిని. ఉదాసీననైయుండి కలుష మొనరించితిని — నా పాపమునకు వలయుఁ ప్రాయశ్చిత్తము చేసికొందును. నా ప్రాణములపై నాకిఁక నధికారము లేదు. పగతుఁ డా యధికారముఁ గొనెను! అందుచే మీ మ్రోల నేను నాజీవనము నుత్సర్గ మొనరింపఁజాలను. కాని మీ దేశాధికారుల సమక్షమున నాత్మసమర్పణ మొనరించుకొనినయెడల, నా పాపమునకుఁ దగు ప్రాయశ్చిత్త మగునని యోచించితిని, అందులకు సంసిద్ధనై యుందును. జగతీసమ్ముఖమున నిలిచి యుచ్చస్వరమున 'నేనా నరపిశాచుల సహకారిణి' ననియు 'వారి కార్యనిర్వహణమునకై గురుతర పాప మొనరించితి' ననియుఁ బల్కుదును.

"వారికి సాయపడితిరా?" అని కంపితకంఠయై కుమారి యనెను.

"ఇంకను సంశయ మందుచున్నారా? ముహూర్తమునకు ము న్నానరాధమునితో నే నొనరించిన ప్రసంగము మీకు బాగుగ శ్రవణగోచరము కాలేదు కాఁబోలు. మీ జనకుని కోఠీయందు చౌర్య

కొనసాగింప యత్నించెదవు గదా! — [illegible] మూర్ఖుడా!"

అని ఇయాల్లాదేవి నిజహస్తము [illegible] ఒక బీరువాలో (వ్రేలాడు కృష్ణయవనిక నొత్తిగించెను. [illegible] చిత్రము పోయెను. ఆవేగకంపితసర్వాంగయై దేవి "[illegible]! ఇదే ఛిన్నహస్తము" అనెను.

"అక్కైన [illegible] ఛిన్న [illegible]?" అని [illegible] చేక్కి చూసెను.

వాసు భావావేశ ప్రసారమొనరించి, "అక్కడి నొక్కుగా!" యని దేవి [illegible] కృత్రిమ హస్తమును [illegible] విషయములు [illegible] కరపల్లవ దయావరణిని [illegible]! [illegible] దింకేమియు లేదు!

దేవి — హస్తచ్ఛేదనమైన [illegible], మరణాధిక యాతనను సహించితిని. [illegible] గలిగిన బాధ కంటె చికిత్సకుని కుట్రను [illegible] క్లేశము గలిగినది. దేశముకొరకు రక్త [illegible] నొసంగుదును! అపూర్వసుందరి యగు [illegible] రూపము దిక్కుగ మీ దృష్టి మరల్చి, మిమ్ము [illegible] మాయాపాశముల బంధింప చికిత్సకుడు మొదట యత్నించెను. ఆ సంకల్పము వ్యర్థము కాగనే సుందరచే విఫలమైన కార్యము నావలన నెరవేరునని యోచించి, అతడు మిమ్ము నాలయమునకు గొని వచ్చెను. ఆ యత్నమున నా మనువు లూడవలసినదే! అప్పుడు కూర్చుండుటకైన నాకు శక్తిలేదు [illegible] నే కొనసాగించిన యత్నమువలన నా బాధ వృద్ధి యయ్యెను. నే బ్రదికినను, చచ్చినను అతనికి బోవునదేమి? — చౌర్యమునకు సంబంధించిన వస్తు

నా యభిప్రాయము లన్నియు నిష్ఫలములైన మొదలఁ దాను కృతార్థుఁడ నగుచున్నట్లతఁ డూహించెను. నేను తప్పించిన మొదట, నీపుత్ర కంతకుఁ దానే నాయకుఁడని ప్రజలు గ్రహింతురని యతఁడు భయపడెను. రాష్ట్ర విప్లవ సమయమున నాకుఁ దోడ్పడెదరనియు, నిరవద్యాధికారులకు త్రాలమునకుఁ గేఁ బూనినవారనియు అతఁడు కలవరపడెను. తనయొక్క మొదల, మిత్రులు నా నివాసమునకుఁ గొని రాకనే యుండను. — రాష్ట్రము రక్షింపఁ బూనినవాఁడు, ఎటువంటి వాఁడైన అతఁడు నాకు శత్రువై, రహస్యముగా నాయొక్క సౌందర్యమును సిద్ధించె, నాపై దివారాత్రములు కన్ను వేసియుంచుము మనీ మానుగత్యముగా జాడను, గూఢచారులను చక్కిలిగానఁ బెట్టి ప్రచ్ఛన్న వేషమున నియమించెను కాని నన్ను నా తల్లి బరాజిత మొనరించి నను, నైతే నిన్ను మాటఁ బడి సెనరియు, సురక్షితముగా సాక్ష్యము బయలుపరచుటకు నా స్వాధీనము లేదనియు, గ్రహించిన తనే హింసకు ధన్నవేసముగ బహిష్కరించి వెళ్ళి, అతఁడు నాపై మారణదండనము జారీచేసెను!"

"మీ హింసకాంతస్వభావము, మీ శీలమును దూషించెదను గా గర్తి మఱచెను. అతని యందా దేశము కేవలము రహస్యముగనున్నది. వ్యర్థ మైనదో తీరెను."

అతని మాటలు కుశ్యక మొనగక సుకుమారివలెఁ దిగి దేవి యిట్లనెను. "గుణవతీతిలకమా! నీకా ప్రాణము ఉదారస్వభావము. ఉన్నతవ్యవహారయుక్తమా. పవిత్రనాగరికులు. మీ యువకు దేవమై నుతించు కొలఁదికిఁ బ్రపుల్ల హృదయమునై నా ప్రాణములను బాయుచున్నాను. పరస్పరానురాగబద్ధులై, పవిత్రచిత్తులైన మీరిద్దరు సఫలీకృత మనోరథులగుచున్నారు గాన నా యుపకారధమును సైరింపుఁడు. ఇంచుక సేపటిలో మీ నాథుని మీ జనకుని పాలికిఁ గొని

వచ్చెదను. నమ్మితివేనా?"

ఏమనుటకు ఎవరికిని తోఁచుటకు శక్తి లేకపోయినది. ఆమె హృదయమున తుముల ఝంఝానిలము విజృంభించిపోయినది. అప్పుడు మఱఁదలి సమ్మతిని నేత్రమే సంజ్ఞాపూర్వకముగాఁ దెలిపెను.

దేవి — తాము కుమారిని జననియొద్దకుఁ గొనిపోయి, యాతనికి నా యాగమనవార్తఁ దెలుపుఁడు. కాలహరణము కూడదు. నేఁ డాచరింపఁజాలిన కార్యము లేదు. నా కసాధ్యము కానిమ్ము. నా జీవనపరిమితి నిముసనిముసమునకు సన్నగిలుచున్నదని గ్రహింపుఁడు.

దేవి పదములు యువకుని వీనుల సంకెళ్లగా జొచ్చుచుంటెను. అనాలోచన ఘనాత్మని మనసున బిగించుకుంచెను. యువక తండ్రి "నాల్గు కట్ట రాజ్యసేతు న్యాయపడెనో తెలియకుండ నాందలఁ గోటపతి రాబర్టు నిరపరాధియని విశ్వసింపఁడు" అని యాతఁడనెను.

దేవి — ఎవఁడో శత్రువు అతని కార్ద్రమునఁ దలపెట్టి ఆ పైకము నాతనిపాలి కంపెను. అది చికిత్సకుని కృత్యమే యై యుండును. ఆ దినపు కస్వర్ధ్యమైనదని యెంచుకొనలేదు. — అగ్రాహ్యమునకూడ నాతనికి లేదు. రాబర్టు పడసిననత్రము మీ యొద్దనున్నదికదా! నా కార్యము చూపుఁడు. మన విశ్వాసయమునకుఁ దగు పరిశోధన సాగవలయును. అకస్మాత్తుగ నతని కింత దుర్దశ లభించుట ఘోర కుతంత్రఫలమని మనము ఋజువు సేయఁజాలకపోయితిమి. రెండుగంటల సేపటిలో నేను మీ మాతులాలయమునకు వచ్చెదను."

అని యామె దక్షిణహస్తమునఁ గుమారి కరపల్లవమును గైకొనెను. హృదయావేగము నడఁచుకొనఁజాలక ఆ పవిత్రచిత్త వెక్కి వెక్కి యేడ్వఁదొడఁగెను.

యువకుఁ డింకేమియుఁ బలుకక, కుమారిని వెంటఁగొని దృఢగాముఁడై ఆయాగారమునుండి నిష్క్రమించెను.

సన్నిహితః కర్తవ్యము నిర్వహించుచుఁ బవిత్రహృదయపారశుద్ధులైన రాబర్టు పోలీసుల తోడ్పడుటకై గుణాకరుఁడగు తన యంతరంగ మిత్రుఁడు విశ్వనాథ శాస్త్రులైన దళపతిఁ దన వెంట గొనుచు, శక్తి మాతని యింటికిఁ బోఁగా జూచుచు, ప్రసన్నవదనులై, ఆనంద ప్రదీపవిలోచనులై ప్రఫుల్లవదనులై బాలుఁడు చేతుల నిడుకొని యానందాశ్రువులఁ బూర్ణానందమున బుజ్జగించి గలిసికొనెను — బాలకుని దూరమంతయు సంపూర్ణముగ మారిపోయెను

శక్తి — కృష్ణా! ఇపుడు పూర్వారోగ్యమును బడసితివి గాదా!

“అవును — నే నీనెలలో వ్యాధిగ్రస్తుడనై యున్నట్లు నాకిపుడు తోఁచుటలేదు జ్ఞాపకశక్తియు గూడ మరలఁ బొందఁగలిగితిని. అన్ని విషయములు జ్ఞప్తికి వచ్చినవి.”

“అట్లైన నిన్ను వివాహమాడు నీతోఁ జాల మాటాడవలసియున్నది. ఇంత తొందరగ నేల యడుగుచున్నావు!”

“ప్రతినమునే చేసిన సమ్మతించినవారికి మందసము నెట్లు తెరువవలెనో నేను జెప్పితిని అట్లని కాశీనాథునకు జెప్పఁబోవుచున్నాను.”

నేనట్లే యనుకొంటిని. నీవు నీవైపున నిట్లు చెప్పఁదలఁచుచున్నావా?”

“లేదు — అట్లు చెప్పుమని నాయవ్వ నన్నంపినది.”

ఇది నిక్కముగా దేవి ప్రేరణమని యువకుఁడు వెంటనే గ్రహించెను. ఆమె యీవల ననుసరించియే వృద్ధాంగన బాలు నంపెనని యతఁ డూహింపఁజాలెను.

యువకుఁడు — ఇట్లు నీవు కాశీపతికిఁ దెలిపితివేని, నిన్నాతఁడు పోలీసుల కప్పఁజెప్పును. నీ కేమియు భయములేదా.

“భయమేల? కర్తవ్యము పాలించి, ఖైదీ కావలసివచ్చినను నట్లగుటకు వెనుదీయను. కాని, కుమారి నామాటాడి, అట్టి దండనము

విధింపక క్షమింపుమని జనకుని వేఁడుము."

"వర్జన్యుగారి హృదయమున దయ జనింపజేయుటకే కాంబోలు బాగుగ ముస్తాబై వచ్చితివి. నీమాటలు విని యతఁడేమి యోచించునో చెప్పఁజాలను."

"నాకీమనుష్యులను దేవి యొసగినది. నేఁడు సాయంకాలము మా యవ్వను, నన్ను, ఆమె వెంట నిడుకొని పోవును. ఇంక మిమ్ము జూడఁజాలను. అందుచేఁ జింతగానున్నది."

"ఇప్పుడు కొరతపడి యుండలేను. ఒక మాత్రము నటుపోయి తిరిగివత్తుము."

ఇరువురు పరిసరప్రదేశముల భ్రమణ మొనరించుచు, పిగసరీ గృహద్వారమును సమీపించిరి. అందొక దీర్ఘకాయుఁడు ద్వారపాలునితో ప్రసంగించుచు, మెక్కుము జూచి జోహారొనరించి యిట్లనెను. "స్వామీ! నన్ను గుర్తింపఁగలిగితిరా. ఆనాఁటి సంధిని సిద్ధనసాధనమ్ముశూనమునకు పంచముము కలిగినదికదా! కోడిసాంతఁ గూసినది నేను. జ్ఞాపకము లేదా? నన్ను గుర్తింపలేకపోవుచున్నారా!"

"గుర్తింపలేక పోవుటేమి? — గుర్తించితిని!"

"నా పేరు గొలొవార్డన్. బాల్యమిత్రుఁడు పిగసరీని జూచివచ్చితిని. రెండు నెలలనుండి యతఁడు నాసంగతినే కనుఁగొనుటలేదు. నేఁడింటికి పత్రిక నొకటి పంపినను, అతఁడు జవాబు లేకపోయెను. —"

"నేఁగూడ అతని జూచుటకే వచ్చితిని. నాకును చిక్కు కలిగినది."

"అయ్యైన మీయొద్దఁ గూడ నతఁడు చలాకిఁ జూపుచుండెను. పైకము కొంత చేతికి చిక్కునయెడల, ఎంతటి వానికైనఁ గన్నులు మూఁడకివచ్చును. రెండు నెలలక్రితము అతనిగర్వమంతయు నణఁగిపోయెనో కాని తనపత్రికలకై నాయింటిచుట్టును దిరిగి, నే నన్నఁ దన కెంతో యభిమానమున్నట్లు నటించెను. చెప్పనేల! — నాచే నొక దొంగపత్రముకూడ వ్రాయించుకొనెను."

"ఏమి! — ఏమంటిరి?"

"వజ్రప్పగారి కోటీయందు పైకము జమచేయువారిలో నొక పెద్దమనిషి మఱొకనివద్ద ఏబదివేల నాణెములప్పుదీసికొనెను. తన పేరుఁ దెలుపక బాకీనిచ్చు నేర్పాటున దొంగజాబుతో నతఁడు ధన మంపెను. ఓయయ్యా! మా గోప్యమండీ! ఏమనుకొనవలెను. ఆ యేర్పాటంతయుఁ గూడ నవి దొంగసొమ్ముతోఁ జేసినది."

"పైక మొసఁగి రంపని వినగిరీ మిమ్ము వేఁడెనా?"

"అవును — స్వామీ! నేను నిరుపేదను. కాని, నాకు ధర్మజ్ఞానము లేకపోలేదు. చెప్పినట్లు పైకమును పెద్దమనిషి చేతి కిచ్చితిని. సొమ్ముతో నిచ్చిన జాబును వినగిరి యనురోధమున నేనే వ్రాసితిని. నేకోటీయందుండి వచ్చెనో పైకమందుకొనిన పెద్దమనిషికి దెలియకుండవలెనని యిచ్చినవాని యుద్దేశము. అందుకొనిన యాతఁడు తన చేవ్రాత గుర్తించునని వినగిరి నన్నుఁ బట్టెను. సొమ్మొసఁగు పెద్దమనిషి నాకిందుకు బహుమాన మిచ్చునని వినగిరి యాసపెట్టెను. ఆబహుమాన మేమో నేటివరకు నాకందఁబడలేదు."

ఉదంతమంతయు వినినంతనే మీస్రియు ముఖము వెల్లనై పోయెను. అందలి రహస్యమును బాగుగ వ్యాకరింపఁగను మొదలించుకొని "ఆ యుత్తరమును మీరిప్పుడు గుర్తింపఁగలరా?" అని యాతఁడనెను.

"నేను వ్రాసిన యుత్తరమును నేనే గుర్తింప లేనా?"

"నాతో రండు."

"స్వామీ! ఎచటికి?"

"వజ్రప్పగారి యింటికి — మీరాకకు కోటీపతి సంతసించును."

"వచ్చుటకు నా కేమియు నభ్యంతరము లేదు. కాని, వినగిరి కిష్టము లేక —"

"అయ్యా! దయచేయుఁడు; మేము పెద్దమనుష్యులు — పెద్దమనిషి

వలెనే ఆచరింపుఁడు. మీకు తప్పక గొప్పబహుమానము ముట్టును. నామాట నమ్ముఁడు."

గొలాపాడ్డిన్ మేక్సిము ననుసరించి చనెను — జర్జెటు వారివెంటనే యున్నాఁడు. అతని శంకయు బోధపడిన ట్లాతని మొగము చెప్పక చెప్పుచున్నది. కోటి చేరుటకుమున్ను పిగనకీ వారికి దృగ్గోచరుఁ డయ్యెను. ఇంచుక వారి వెనుక నడచెంది, ముప్పురిని గుర్తించి తోడనే వారి మార్గమునుండి మరలెను!

"అయ్యో! చూడుఁడు. వాని గర్వ మెంతవరకుఁ దల కెక్కెనో! మనలను జూచి గిఱ్ఱునఁ దిరిగెను! ఈపెనవానితోఁ దనకుఁ బరిచయము మున్నట్లు కూరెత్తిగినయెడలఁ దన గౌరవమునకు హాని కలుగునని సిగ్గుచేఁ దలవంచుకొని ఎట్లు పర్విడుచున్నాఁడో! — మంచిది! ఈ కుట్ర పా లెంతకాలముండునో చూతునుగాక" అని మేక్సిము వెంటనున్న నూతనవ్యక్తి పలికెను.

"అవును. తప్పించుకొని చన నతఁడు యత్నించుచున్నాడు. మనము చేతులు గలుపుకొని వచ్చుటఁజూచి, అతఁడు నాయుద్దేశము గ్రహించెను. వేగనడువుఁడు. కాలహరణ మొనరింపరాదు."

నూతనవ్యక్తి ఇఁకేమియుఁ బలుకక, యువకు ననుగమించి నడువఁ దొడఁగెను. ద్రుతగతివచ్చి మేక్సిము కోటిఁ బ్రవేశించెను. మాతులుఁ డరుదెంచి, కచేరియందుఁ గూర్చుండెనను కబురు వెంటనే అతనికిఁ దెలియవచ్చెను. అతని వైఖరిజూచిన పరిచారకుల యుద్వేగమునకు మేరలేక పోయినది. నిముసములో నొకనుంగర శకలమువచ్చి ద్వార సమ్ముఖమున నిలిచెను. — చివాలున రాబర్టుంఁడు యీవలికివచ్చి యొకనుంగరాంగిలి గరముఁబట్టుకొని బండినుండి దింపెను. రాబర్టు యిత్తుల్లాల సిరువురను సాదరముగ నాహ్వానించి మేక్సి మిట్లనెను. "ఇపుడే మనకుఁ గోటీ యధిపతి దర్శనము లంభించును. — సఫల మునో

రహస్యమునకు కేసుయము నొడియనుటేమి. జడ్జిటుమునకు సాహాయ్యము నలుపుము. — అంతేయుకాక, దైవకృపవలన మంత్రాకవ్యక్తి మనకు లభించెను. అతనియొద్ద నుండి బయటపున్నది.”

సహజ సౌందర్య సంశోభితమైన యామెముఖము వివర్ణమై పోయియున్నది. రాబర్టు ముఖమంతకంటె నెక్కుడు వెల్లనైపోయెను. దీర్ఘకాలము బంధితుండైయుండిన యామెసహిత దుఃఖాతిశయానుభవమున నాతడు ఖాగిలసని వాని ముఖముం జూచినగనే స్పష్టముగ బోధపడుచున్నది! దేహ మెల్లగ కుంచించుకుపోయెను. రాబర్టు ఆత్మగర్వము పూర్వ మట్లు అప్రకటితమై యున్నది. న్యాయమూర్తియైన నాయన నారాభవనమును జొచ్చెను, అనంతమగు ప్రమాదమునకే వచ్చితిననియు వారినిం జూడంగనే బోధపడుచుండెను. వారి సమ్ముఖమున నడచు అటల సంకల్పశాలియగు సేనాని కెమిలీ మందహాసమునకంటె ముందు నడువ దొడంగెను. సోపానముల వెంట, కడపొంతంగల గదిదాపు వారుచేరిరి. ఇద్దఱు గదతలుపుం దెఱచెను. అందఱును లోనికేగిరి. ప్రక్కనుండి కాంతివతి కంఠధ్వని వినంబడియుండెను. రంగస్థలమునం బ్రవేశించియున్న నూతన వ్యక్తి నుద్దేశించి మెక్ ప్రశ్నించెను. “అయ్యా! ఇత్తఱి మాతో డెప్పటు మీదనే యూపవయినట్టు నాకొఱకు నున్నది. నామిత్రుని కొఱకు నిర్హేతుకముగ దుష్ప్రాణులకు న్యాయపాలించిన. ఇపు డాకళంకము బాపవలెను. బాలునితో తా మూగదలంచి గూర్చుండి, నే బిలిచినంతనె లోనికి దయచేయుడు.”

ఇంతదనుక మెక్ నుకిపెరంగుదేఱిన ప్రక్కనిలిచి, దేవిచేయిం బట్టుకొని రాబర్టు గృహమునం బ్రవేశించినంత, లోపలంజొచ్చెను. ఒక సోఫాపై గూర్చుండి ఎలియ బహుకష్టమున ముఖమునుంచి, శిలమై వావపుచుండెను; అగంతుకుం జూచి అప్పటివాని లేచి నిలువం బడెను. గళముత్తి జనముం డామన్న గద్దించుచుండెను. వచ్చినవాని

జూడఁగనే అతనిక్రోధ మధికమయ్యెను. రాబర్టెంత మిగిలినవారు లేనివాఁడలె నటించు, కోపము [illegible] కొంచెము [illegible] మర్యాద లాండి యుండును. [illegible] యోగ్యము మును గొంతనఁజకొట్టెను. ఇంతవఱకు [illegible] ప్రబల మానస్థానమున నాటకము [illegible].

ఇంకను సడలక వృద్ధుని క్రోధోద్రేకము మిక్కుటము పెరిఁగెను. ఆసక్తుఁడయినవాఁడై [illegible], క్రోధకంపితస్వరమున "ఇంకేమి మిగులలేఁదు వారిని నీవేల ద్రోహకారిరా నావానిఁ జేసితివి?" అని యతఁడనెను.

"వీరిని గూర్చి నిర్ణయము గలదు మరికొంత సేపటిలో మీరు నన్నుఁ బ్రశంసింపక మానరు."

"ప్రశంసయా! — ఏమి పరిహాసము ?"

దేవి — మహాశయా! మీతోఁ గొన్ని మాటలు చెప్పవలసి యున్నది; దయయుంచి నా పలుకుల నాలింపుఁడు.

"ఆలసింపవలసినది లేదు; మీరేమి చెప్పఁగోరో ముందే యెఱుఁగుదును. వలయువానిని నాతనయ చెప్పియేయున్నది. మీరు రచించిన యద్భుత నాటకమంతయు యక్షరముగ నేను నమ్మఁజాలను; నాయింటినుండి తఱిమివేయఁబడిన దుర్మతిని మరల నాగృహమున నడుగు బెట్టనీయనని నొక్కి చెప్పుచున్నాను!" అని చెప్పి యతఁడు రాబర్టు దిక్కుగ నాల్గంజెలు వేసెను.

రాబర్టు చకితుఁడై పోయెను. వృద్ధుని తీవ్రోక్తుల కాతఁడు తగు సమాధాన మీయ గమకించెను; కఠినోక్తులు వానిముఖమునుండి కూడ వెలువడినయెడల వారి సఖ్యత యింక గగనకుసుమమే యయ్యెడిది. ఆకస్మికముగ నాతనిదృష్టి ప్రియురాలగు కామారిపై నిక్షేపమగుటచే నేమియుఁ బలుకక మిన్నకుండెను.

రాబర్టు నిర్లక్ష్యముగ నున్నట్లు విలోకించినంతనే కోటీపతి క్రోధ తామ్రాక్షుండై దేవి నాక్షేపించి యిట్లనెను. "ఎంత లజ్జావిహీనత — ఎంత భయరాహిత్యము! — నీనిగర్వ మెంతవఱకు బెచ్చు పెరుగునో ఇప్పుడే చూతునుగాక! — కాంతా! నాకుమార్తెకు నేర్పుతో మీరు చెప్పినకథను సావధానుండనై వింటిని — నామందసముం దెఱచినట్లు నాకును తెలిసెనఁట! ఆకార్యమొనరించిన సుమనను బిడియముతోఁ దల వాల్చుకొనవలెనో వానిని సల్పినవారలకై మీరు గర్వముం జెందుచున్నను, నాకవసరము లేదు. కాని యీయనేరమునకుఁ గార్యదర్శియై మెలఁగిన యీపురుషుని దొంగతనమునకుఁ దోడ్పడలేదని నాకుఁ జెప్పగోరుదును. నేనాతని గుఱించిన మాటలేమియు విన నొల్లను. క్షమింపరాని దుష్కృత్యమును క్షమింప సంసిద్ధుండనై యున్నాను; కాని మీవచనము లేమియు నేను వినఁదలఁచుకొనలేను. మీపల్కులు దోషి కళంకమును మాపఁజాలవు. బాలికద్వార పత్రములను హస్తగత మొనరించుకొన మీరు యత్నించుట నిజమే యైయుండును. పైక మపహరించినది రాబర్టుగుటకూడ నిజమే! నోట్లుకట్ట నాతఁడు దొంగిలించెనని నాకిచ్చిన కల్పితయుత్తరమే తెలుపక తెలుపుచున్నది. ఆవ్యక్తియే వానికలుషమునకు ప్రత్యక్ష ప్రమాణము! నిరపరాధుని వంచియుంచుటకే అతఁ డాపత్రమును సృష్టించెను. సాహసమున్న వాఁడైనచో పైక మునఁగిన వాఁడెవఁడో —వాఁడు వ్రాసిన వాఁడెవఁడో యతనిని జూపమనుఁడు. ఇదిగో, ఆయుత్తరము బల్లపై నున్నది."

మేక్సిము వడిగా ద్వారము దిక్కుగాఁ జని "నిశ్చయముగ మీరు వ్రాసిన వానిని జూడఁ గోరుదురా ? —అతఁ డీ చెంత గదియందే యున్నాఁడు. మీ రనుమతి యొసఁగుఁడు-ఒసగక పొండు. నే నిపుడే అతనిఁ బిలిచెదను." అని గంభీరముగఁ బల్కె, అవ్వలికిఁ దొంగి

చూచి, "మీ రొకమాఱు లోనికి దయచేయుఁడు" డని నూతనవ్యక్తి నుద్దేశించి పల్కెను.

తోడనే యతఁడు గదిలోఁ బ్రవేశించెను. నేలవఱకు వంగి యతఁ డందఱికినమస్కరించి వెడఁగుచూడ్కులు పలువంకలకుఁ బఱపసాగెను.

కాశీపతి — అయ్యా! తమ రెవరు?

"గాలోపార్డిన్! నే నొక గొవ్వ —"

"ఇచటి కెందుకు వచ్చితిరి?"

"అదండి—నే—నేను—నే—ను—ఎ—ఱుఁ—గ—నండి!"

మేక్రిము — నే నెఱుఁగుదును. అయ్యా! ఇటువచ్చి బల్లపైఁ గల జాబు నొకమాఱు తేఱి చూడుఁడు.

చివాఱున లేఖను గైకొని "ఇది నే వ్రాసిన యుత్తరమే" అని నూతనవ్యక్తి యనెను.

కాశీపతి — మీరు వ్రాసినదా? మంచిది — చూతును గాక! ఈకలముఁ దీసికొని దీని నకలు వ్రాయుఁడు.

తన కేదేని యుద్యోగమిచ్చుటకై కాశీ యధ్యక్షుఁ డట్లడుగు చుండెనని తలఁచి అతఁడు నకలు వ్రాయఁదొడఁగెను. కొన్ని పంక్తులు వ్రాసినంతనే వ్యజర్సు "చాలును! మీ గీయుత్తరము నీపెద్ద మనిషి యాదేశానుసారము వ్రాసియుండలేదా?" అని రాబర్టు వంకఁదర్జని నిర్దేశించి పల్కెను.

"అయ్యా! ఇతఁ డెవరో నే నెఱుఁగ" నని నూతవ్యక్తి కంపిత స్వరమునఁబల్కెను.

ముఖవైఖరిఁ జూడఁగనే అతఁడు నిక్కమే వాక్రుచ్చెనని యందఱు గ్రహించిరి.

కాశీపతి — అట్లైన నెవరి మాట చొప్పున, మీరు దీనిని వ్రాసినారు?

"మీకాశ్రితుఁడు విగనరీ మాట చొప్పున"

"అసత్యము — "

"అసత్యము కాదని ప్రమాణపూర్వకముగఁ జెప్పుచున్నాను. విగనరీ నా బాల్యమిత్రుఁడు. ఒకనాఁటి సంధ్యాసమయమున నతఁడు నకలు వ్రాసి తెచ్చి, ఒకహోటలున నన్నుఁగలిసికొని నాచే దీని వ్రాయించెను మీయాజ్ఞానుసారమే తా నిట్లు — "

"ఏమి! — ఇంత సాహసమా? — ఇది నిన్నఁటికి జరిగియుండదు. విగనరీ సచ్చరిత్రుఁడు. అతని ముందు మీరిట్లు వచింపజాలరు."

'అనుమాన మున్నచోఁ దోడనే వానినిచటికి రావింపుఁడు — నాయెదుట నతఁడు సత్యము పలుకక మానఁడు నామాట లబద్ధములు కావు."

ఈసరళోక్తులు ముసలి పూర్వవిశ్వాసము నించుక విచలిత మొనరింప నేమియుఁ బలుకఁజాలక భ్రాంతుని చందమున నటుండట్టె నిలువఁబడి పోయెను.

"ఈవిషయమున మీ యభిప్రాయమేమి!" అని మేక్సిము మాతులు నుద్దేశించి పల్కెను.

"ఇదంతయు మీ కుట్రయని తోఁచుచున్నది. —— విగనరీని స్వయముగ నడుగక——"

అతని నుడువులు ముగియకమున్నె జర్జటాగదిమధ్యమునఁ జివాలునఁ బ్రవేశించెను. కోపమున మండిపడి ముదుసలి "నీవిచటి కేల వచ్చితివిరా పాజీ!" అనెను.

మేక్సిము——కొత్తా! నిన్నుఁ బిలువకయే ఏల వచ్చితివి?

వర్జర్సు——తలువా! నిన్నుఁ గైదునఁ బెట్టించు టుచితము. నీవేమేమి చేసితివో నాకు మూర్తి చెప్పినది. శ్రోత్రభంగముతో మందసముఁ దెఱచిన దొంగలకు నీవు తోడ్పడితివి.—— ఈ వయసునందే

ఎట్టివిమర్శార్హుఁ గావలెనో!

ఏస్పష్టస్వరమున బాలకుఁ డిట్లనెను. "కొందఱు వీరులను మారణముచేయ నొక గూఢచారుఁడు మీయొద్ద దాఁచి యడఁచియుంచిన పత్రములను బడయఁ దలఁచు నుదారులను హాయముచేసితిని. అట్లొనర్చుట యనుచితమని తలఁచితేని, నిస్సంశయముగ మీరు నన్నుఁ గైదులోఁ బెట్టించవచ్చును?"

మేక్సిమ్— అనుమతిలేని దే యిచటికి రావలదని నీతోఁ జెప్పలేదా?

బాలుఁడు—మహాశయా! కోపింపకుఁడు. విగనరీగారు నన్నిచటి కంపిరి.

"ఎవరు!—ఏమంటివి? మరల నీకు మతిపోయెనా?"

"మతిమాలినవానివలె గదిలోఁ బ్రవేశించి మీకిమ్మని అతఁడీజాబును నాచేతికిచ్చి నిముసములో నదృశ్యుఁడయ్యెను."

కౌంటెస్— జాబా!—విగనరీయిచ్చిన జాబా! ఏదీ!

జార్జెటు లేఖను ముదుసలిచేతికిచ్చెను. కంపితహస్తుఁడై కౌంటెస్ దానిని దెఱచెను, రహస్యమేమో యందు నిహితమైయున్న దని యెల్లరు గ్రహించి యుత్సుకులై చూడఁజొచ్చిరి. ముదుసలి మెల్లగ జాబుఁ జదువఁ దొడంగెను. చదువుచుండ నతని ముఖమున భిన్నభావములు ప్రతిఫలించుచుండెను. అతని చిత్తమందలి యావేగ మెల్లఱకు దృగ్గోచరమయ్యెను. నిముసములో వృద్ధుని మొగము వెల్లనైపోయినది. లలాటము కుంచితమయినది. ముకుపుటము లెగురసాగినవి. తోడనే అతని కపోలములనుండి కొలఁది యశ్రుబిందువులు జొటజొట రాలెను. పదపడి యతఁడు తలయెత్తి కంపితబాష్పరుద్ధగళమున "వినుఁ"డని జాబు నిట్లు చదువఁదొడంగెను.

"మహాశయా!

ఈపత్రమున నా యపరాధము నంగీకరించుచున్నాను.

ఘోరదుష్కృత్యమున నేను జేయి జేసికొంటినని యింతకుమున్నే తాము వినియుందురు. ఎట్లనగ నాకు సాయము సలిపిన వ్యక్తి జర్జెయు మేక్రిముల ననుగమించి మీ యాలయమున, బ్రవేశించుటఁ గాంచి నాదుష్ప్రయోజనము కొంతకుఁ దెలుప నాతఁడు చనుదెంచెనని గ్రహించితిని. మగల నీప్రియభూమిని గన్నులతోఁ జూడక యీవిధమున నిందుఁడి వెడలిపోవుట తక్క నాకు వేఱు వెరవులేదు. నేఁటి సాయం సమయముననే పేరిసునుండి బహుదూర మరుగఁగలను; ఇదియే నాకుఁ దగు శాస్తి! అందులకు నేను దుఃఖించుటలేదు. ఉత్తరము వ్రాయుచున్నను నిజకళంకమును మఱుగుపఱచుకొనుట నాయుద్దేశము కాదు. జరిగినదంతయుఁ దెలిపివేసినయెడల నన్ను నిరంతరగ దూషింపరని యాసించియే మీకు దీనిని వ్రాయుచున్నాను. పత్రముల పేటికను గొనిపోవుటకై బొరవస్వార కొఠీ కరుదెంచిన నాఁటియుదయమించుక పెందల కడ నేను కచ్చేరికి వచ్చితిని. అపుడు చూచుసరికి మందసము తెరువఁబడియుండెను. మొదటి మాఱు జరిగిన చౌర్యయత్నమును గుఱించిన వృత్తాంతమును మీకు దెలుపనందులకు నన్నే నేఁ జాలఁగఁ దూఱుకొంటిని. రెండవపర్యాయము చోరుల యత్నము విఫలమగుటఁ గాంచఁగనే నామనను నాయందు లేక పోయెను. నోట్లు కట్ట అపహృతమయ్యెనని నేఁ జెప్పినది వట్టి మాట. కొఠీయందు విత్తము జమ చేయు నొక పెద్దమనిషి కీయఁ దలఁచి గతదినము సాయంసమయమున నినుపపెట్టెనుండి నోట్లు కట్ట నీవలకీఁ దీసి నాడ్రాయరులో నుంచిన సంగతి మఱచిపోతిని. మూఁడు నాళ్లైన పిదప నోట్లకట్టను జూచుకొంటిని, దానిని జూడగనే నామనమున కానందము కలిగినది. పైకముఁజూపి, నామిత్రుఁడు నిరపరాధియని ఋజువు సేయఁజాలుదు ననుకొంటిని. కాని, దురదృష్టవశాత్తు ఆనాఁడు మీరు కచేరికి రాలేదు. ఎంత యత్నించినను,

ఆనాఁటి సంధ్యాసమయమందైన మిమ్ముఁ గలసికొన లేక పోతిని యందుచే నోటులను మీకు మరునాఁడు చూపఁదలఁచితిని. కాని కోశాధ్యక్షుఁడనగున నేను, పంచవేల నాణెముల నొక డ్రాయరులోఁ బెట్టినందున నాతప్పు క్షమింపరానిదగుయు, అంత ధనము నీయుగంతముగ దాఁచి యుంచినందున నామీఁద మీరు కోపించుదురనియు నే భయపడితిని. పిదప నామనసున నొక కుచ్ఛితబుద్ధి యుదయించి నది. నన్ను మీకు మీజామాతనుగాఁ జేసుకొని, మీవిపుల సంపత్తిని నాయధీనము సేయ మీరూహించుట లేనెఱుఁగుదను,—

ఈమనోరథము సిద్ధించుట గగన ప్రసూనమును బడయుట యని [illegible]డపుడు నేను యోజించినను, నాయెడ మీరు చూపు అవ్యాజప్రేమవలన నావాంఛ నెఱవేరవచ్చునేమోయని యాశపడితిని. కాని యిట్లని యెవ్వరికిఁ దెలుపక, నాయాశను నాహృదయమందే గుప్తముగ నుంచుకొంటిని. నేను మీతనయ యెడ గాఢానురాగము గలిగియున్నాను. అనురాగమే నాజీవన పరమావధియని యెను కొంటిని. స్వార్థపరవశవర్తినై గాని, ధనలోభమునకు లోఁబడి గాని నే నాసుందరిని ప్రేమింపలేదు. నాప్రేమయు స్వార్థశూన్యమైనది. నావలె నామెకూడ నిరుపేదరాలై యున్నయెడల నేసంశయము లేక, ఆమె సమక్షమున పరిణయప్రస్తావము నెత్తి యుందును. నాహితుఁడగు రాబర్టును బరిణయమాడుననని రహస్యముగ నామె వాగ్దాన మొసఁగెనని వినినంతనే నాపరితాపమునకు మేర లేకపోయినది.

మీనిలయము వీడిపోవునప్పుడు తానిఁక ప్రాన్సునకుఁ దిరిగి రావని రాబర్టు చెప్పియుండెను గదా! అతఁ డంశ్వాగ్రీతుఁడైనందున, మీకుమార్తెకును నాకును నడుమ గల వ్యవధానము కూడ నంతర్హితమైనదనియు, నందుచే నామె నిరాటంకముగ నన్నుఁ బెండ్లి యాడ సమ్మతించుననియు జడమతినై నమ్మితిని. ఇట్లుండ నొక్క

కట్టు నాకుఁ గనుపించిన నాఁడే రాబర్టుయొద్ద నుండి నాకొక యుత్త
రము వచ్చినది. 'కొలఁది దినములు బ్రిటనీయందుండి, కెరియునకు
మరలివచ్చితి ననియు, దేశత్యాగ మొనరించుటకు మున్నొకసారి
ఎలిను కుమారిని జూతు' నని వ్రాసి, తన విలాసముఁ దెలుపుచుఁ
దన్నొకసారి చూడ రమ్మని యతఁడు నన్నుఁ గోరెను. అతని లేఖ
నందుకొని నంతనే తాను నిర్దోషి యని యతఁడు ఋజువుచేసికొనునని
కోపపడితిని. చెప్పనేల? నాహృదయమంతయు నిరాశాప్రపూర్ణమై
పోయినది. ఈర్ష్యవలన నాచిత్తమున నొక పైశాచిక సంకల్పము నుద
యించినది.

నోట్లు కట్ట నిక నాకడ నుంచుకొనవలెనను వాంఛ. నాకు లేదు
కాని మీకోపభయమున దానిని మీకొసఁగుటకు నాకు సాహసము
చాలలేదు. నోట్లను మరలఁ బడవైచెదనను నిచ్ఛయే మీకు లేదు.
ఆనాటి సొమ్మును మీరంతగ లెక్కచేయరని నేనెఱుఁగుదును.
ఋణముఁ దీర్చు సాకున నోటులను రాబర్టున కొసఁగవలెనని నేను
సంకల్పించుకొంటిని. ఈవిత్త మాతని చేతులఁబడిన మొదల యథే
చ్ఛగ నతఁడు విదేశావాసము, చేయఁజాలుననియుఁ దనకాలమున
ధనికుఁడు కాఁజాలుననియుఁ దలఁచితిని. ఎవ్వఁడు దేశత్యాగియై
నందున నాజీవనకాంక్ష చరితార్థమగు పథము నిరంతరాయమగునో
అతని నివిధమున దారిద్ర్యదేవి కబళమునుండి కాఁపాడ నేఁ గావిం
చిన యత్నమే నాపాపప్రాయశ్చిత్తమని యనుకొని, ఆత్మ ప్రవం
చన మొనరించుకొంటిని. కడుంగడు హేయమైన దురభిమానమున
కవశవర్తినై, ఈకార్యమునకుఁ గడఁగితినను తలఁపును నాచిత్తము
నుండి తుడిచివేయ యత్నింపసాగితిని. అందుచే రాబర్టు మరల నరు
దెంచిన మొదల, నతని కాపద నాపాదింపఁజేయుట నాదృఢేచ్ఛ
యయ్యెను. బోరిసవు ద్వార యతని నన్వేషించుచుండెనని నేనెఱుఁ

గుదును. తన పరిశోధనమున నాతఁడు కృతకృత్యుఁడైన యెడల రాబర్టువద్దనుండు నపహృతచిత్తముఁ బడసి, దొంగ యతఁడే యని నిశ్చయించునని యు, దోడనే మీకును మీదుహితకును నావిష యము విదితమగుననియు, కళంకితుఁడైన వ్యక్తి కర్ధాంగిగాఁగుటకు మీరాపత్తి యిచ్చుకొనదనియు నే నూహించితిని.

నా యీ పాపసంకల్ప మతిహేయము; నీచము; అతి కాపురుషోచి తము కాని దైవకృపవలన నాకలుష సంకల్పము వ్యర్థమైపోయినది. మీ యల్లుని యత్నమున రహస్యమంతయు బయట పడినది. ఇపు డది యందఱకుఁ దెల్లమయినది రాబర్టేమయ్యెనో నే నెఱుఁగను; కాని నాయీజాబు తగు వేళ మీచేతుల, బడుననియు. నొక నిరప రాధి యెడ ఘోరదుర్న్యాయము జరుపకుండుననియు హృదయపూర్వ కముగ నాశించుచు దీని నంపితిని. ధర్మమును జేర్కొని ప్రమాణ మొనరించి యేమి వచించుటకు నాకిఁక నధికారము లేదు. ప్రాణము లుండగాఁ దిరిగి రాకుండుటకై దేశత్యాగినై పోవుచుంటి నీసత్యము వచించి మిమ్ము వంచింపఁ బూనుకొననని తాము గ్రహింతురు గాక!—రాబర్టు నిర్దోషి యనియు, నిర్దోషియే గాక మహోత్కృష్ట గుణోపేతుఁడనియు సత్యము వ్రాయుచున్నాను. బోషపు దొర పెట్టెను నాతని శత్రువులు దొంగిలించిరి. మీయధీనమున నున్న వారిలో జజైటు మాత్రము వారికి సాయము జేసెను. నేఁ జెప్పవలసిన దంతయు ముగిసినది. ఇపుడు మీయొద్ద నా ప్రార్థన మొక్కటి మాత్రమున్నది.— మిమ్ము క్షమాభిక్ష వేఁడుచుండుట లేదు. ఏల యన, క్షమాపణకు నేను పాత్రుఁడను గాను—ఈయధము బూర్తిగ విస్మృతించుటయే నాకడ గొట్టు కోరికయని వినీతుఁడనై తెలుపుచున్నాను. ఇంక సెలవు చిరకరుణామయా! హితకాంక్షీ! మహానుభావా! సెలవు. ఈజీవనమునఁ బ్రాణములకన్న నధిక

ముగ నెవరిని ప్రేమించితినో వారందరిని కూడ సెలవు వేడుచున్నాను. ఈదౌర్భాగ్యుని దుఃఖము నిక పీడింపజాలదు; మీయందరికిని శుభమగు గాక! సకలైశ్వర్యసుఖములకు మీరధిపతు లగుదురు గాక! సెలవు—తుది సెలవు. ఆశాశూన్యుఁడై, ఆనందశూన్యుఁడై, అస్తిమాత్ర శూన్యుఁడైన నీదుర్భాగ్యునికిఁక భగవానుఁడే శరణ్యము!"

అపరిత్యాగ్రహిత బాష్పపూరిత లోచనుఁడై, స్నేహార్ద్రహృదయుఁడై, ప్రసారిత బాహుయుగళుఁడై సర్జను గాంట్టును కౌగలించుకొనెను. తదుపరి వాత్సల్యపరవశుఁడుగ నతఁడు తన ముద్దుపట్టి లలాటమును జుంబించి, యా పవిత్రాత్మల పాణులు రెంటిని గలిపెను! ఆదృశ్యమును విలోకించినంతనే మేస్సను శుష్కనేత్రములు కూడ ఆర్ద్రము లైపోయెను. అస్రుసిక్తనయనుఁడై యాతఁడు ఇయాల్డా దేవి దిక్కుగఁ గృతజ్ఞతాపూరిత దృక్కులను పఱపెను!—అమితాహ్లాదమున నస్తమితుఁడై జగ్గెటు గంతు లిడసాగెను.

అకస్మాత్తుగ దేవి ముఖము వివర్ణమైపోయినది.—స్ఖలితచరణయై ఆమె వెనుకకుఁ దూలెను. నేల వ్రాలు నామె నెవరల్లరిచిఁ బట్టుకొన మేస్సను చివాలున ముందున కురుదెంచెను. "అంకెయు ముగిసెను. దురాత్ముఁడు నాకెట్లో విషము ప్రయోగించెను—" అనుచుండ దేవి దేహము సుడివడి పోయెను.

ఉపచారము లొనరింప నందఱా మెదిక్కుగఁ బరువిడిరి. కాని వారి ప్రయత్నములన్నియు వ్యర్థమైపోయెను! ఆమె రమణీయ నయన యుగళము మూసికొని పోయినది! దేహపంజరము నుండి ప్రాణశకుంత మెగసిపోయినది.

* * * *

ఒక మాసము గడచెను. రాబర్టు యెలిసను కింకను వివాహము

కాలేదు. తను ప్రేమ నుద్ధరించి భౌతికసుఖసాధకురాలైన దేవి పరలోకగత యాత్రయెడ సన్మానము చూపుచు నెలపటకు వారు శోకసూచకవస్త్రములను దాల్చిరి. రాబోవు మాసమున వారి యుద్వాహమహోత్సవము జరుగును. దేవి ప్రాణములు గొని ఘోరాపరాధ మొనరించిన చికిత్సకుడు హత్య జరిగిన దినమునందే యదృశ్యుడై పోయెను! ఎంత యత్నించినను, ఆపాపి జాడ తెలియ రాలేదు. దేవి పానీయమున నాతడు విసముం గలిపినట్లు పరిశోధన వలనం దెలియవచ్చెను ఆసన్నవిపత్తును గుర్తించిన దగుటచే దేవి ముందే వీలును వ్రాసియుండెను.

తన సంపత్తియం దధికాంశము నామె రాబర్టునకు దాన మొసంగినది, విశ్వసనీయులైన నిజభృత్యులను గూడ నామె సంతసపెట్టెను. అమూల్యమగు దన యూర్మికను, కంకణమును ఆసీమంతిని మేక్సిమునకు నొసగినది. ఆరెండును దేవి కతిప్రీతిపాత్రములుగా నుండినవి. పావన గుణశోభితయైన నావధూటి పవిత్రస్మృతి నిజహృదయ ఫలకముల ననారతము స్మరించుకొనుచు వెలలేని యాయావస్తువులను తన ప్రాణములకన్న మిన్నగం జూచుచు మేక్సిము హృదయశాంతి నపేక్షించి ఇటలీ రమ్యాద్రికి నూతన వధూవరులతోం గూడి వెడల నిశ్చయించెను.

సంపూర్ణము

ఈపుస్తకము వ్రాసిన జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిచే
రచియింపబడిన యితర పుస్తకములు :

1.	ఆటీన్‌మణేలా	(డిటెక్టివు నవల)	డెమ్మీ	రు 1-8-0
2.	ఛిన్నహస్తము	1 భా. డిటో	డిటో	రు 1-8-0
3.	డిటో	2 భా. డిటో	డిటో	రు 1-8 0
4.	హాత్యాభ్రమ	డిటో	డిటో	రు 1-8-0
5.	లవంగి	(సాంసారికము)	డిటో	రు 1-8-0

కథలు, నవలలు :

6.	సుశీల	రు 0-12-0
7.	శ్యామల	రు 1—0—0
8.	కాలసర్పి	రు 0-12-0
9.	మాధవి	రు 0-12-0
10.	లలిత	రు 1—0—0
11.	పెండ్లిదండ	రు 1—0—0
12.	నాలుగు కథలు	రు 1—0—0

నాటకములు :

13.	మేవారుపతనము	డెమ్మీసైజు	రు 1—0—0
14.	షాజహాను	,,	రు 1—0—0
15.	నూర్జహాను	,,	రు 1—0—0
16.	దుర్గాదాసు	,,	రు 1—0—0
17.	చంద్రగుప్త	,,	రు 1—0—0